

RNI NO. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY
నిజం మా విజన్

తెలుగు దినపత్రిక

17వ వసంతంలోకి దిగ్విజయంగా..



అడ్వర్టైజ్మెంట్ ఇన్చార్జిలు కావలెను...
తెలంగాణ వ్యాప్తంగా వెలువడుతున్న "తెలంగాణ పత్రిక"కు రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాలకు అడ్వర్టైజ్మెంట్ ఇన్చార్జిలు కావలెను. ఎలాంటి టార్గెట్స్ ఉండవు.ఆసక్తిగల వారి నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నాం... వివరాలకు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు : 9177006871 - 8919586239



కరీంనగర్ | సంపుటి : 16 | సంచిక : 257 | ఎడిటర్ : బి. వెంకటేశం | గురువారం, డిసెంబర్,19, 2024 | పేజీలు : 12 | వెల : రూ. 5 /-




## సుప్రీం కోర్టులో ఫోన్ ట్యాపింగ్ కేసు..

### జనవరి 2వ తేదీకి విచారణ వాయిదా..

**హైదరాబాద్,డిసెంబర్,18, తెలంగాణ పత్రిక :** ఫోన్ ట్యాపింగ్ కేసు ఆసక్తికరమైన మలుపు తీసుకుంది. కేసులో కీలక నిందితుల్లో ఒకరుగా ఉన్న అదనపు ఏస్పీ తిరుపతన్న బెయిల్ కోసం సుప్రీం కోర్టును ఆశ్రయించారు. బుధవారం జరిగిన విచారణ సందర్భంగా తిరుపతన్న పిటిషన్ పై రాష్ట్ర ప్రభుత్వం కౌంటర్ దాఖలు చేసింది. అయితే కొన్ని సాంకేతిక కారణాలతో విచారణను ఎల్లుండికి వాయిదా వేయాలని తిరుపతన్న తరపు న్యాయవాదులు కోర్టును అభ్యర్థించారు. ఎల్లుండి హాజరు మాకు సాధ్యం కాదని, క్రిస్మస్ సెలవుల అనంతరం విచారించాలని ప్రభుత్వం తరపు న్యాయవాదులు కోరారు. దీంతో జస్టిస్ బీ.వి. నాగరత్నం, జస్టిస్ కోటేశ్వర్ సింగ్ ల ధర్మాసనం తదుపరి విచారణను జనవరి 2వ తేదీకి వాయిదా వేసింది.

## అదానీతో ప్రధాని మోడీకి లాలూచీ ఒప్పందం..

### అదానీ-మోడీ సంబంధం.. దెబ్బతీస్తున్న దేశం ప్రతిష్ఠ.. చలో రాజ్‌భవన్ కార్యక్రమం రోడ్డు పై బైఠాయించిన కాంగ్రెస్ నేతలు బీఆర్ఎస్‌పై సీఎం రేవంత్ మండిపాటు

**హైదరాబాద్,డిసెంబర్,18, తెలంగాణ పత్రిక :** అదానీ-మోడీ సంబంధం దేశ ప్రతిష్ఠను దెబ్బతీస్తున్నాయని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. బుధవారం హైదరాబాద్ నెక్లెస్ రోడ్డులోని ఇందిరా గాంధీ విగ్రహం నుంచి రాజ్ భవన్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. అదానీ వ్యాపారాలు, మోడీ ప్రభుత్వం మీద కాంగ్రెస్ పార్టీ పెద్ద స్థాయిలో నిరసన కార్యక్రమాన్ని చేపట్టింది. టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన చలో రాజ్ భవన్ కార్యక్రమంలో తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి,డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కతో పాటు మంత్రులు, ఎమ్మెల్యేలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నెక్లెస్ రోడ్డు నుంచి కాలినడకన రాజ్ భవన్ వద్దకు కాంగ్రెస్ నేతలు చేరుకున్నారు. రోడ్డు పై బైఠాయింపు: ఈ క్రమంలో రోడ్డుపై బైఠాయించిన కాంగ్రెస్ నేతలు.. అదానీ, మణిపూర్ ఘటనలకు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ పార్లమెంట్ లో ఈ అంశాలపై చర్చించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. రాజ్ భవన్ ముట్టడికి వెళ్తున్న తమను హైదరాబాద్ పోలీసులు కూతవేటు దూరంలో అడ్డుకున్నారని.. ఈ క్రమంలోనే రోడ్డుపై బైఠాయించి నిరసన తెలుపుతున్నామని సీఎం చెప్పారు. ప్రభుత్వంలో ఉండి తాము చేస్తున్న ఈ నిరసన కొంత మందికి నచ్చొచ్చు, నచ్చకపోవచ్చని అన్నారు. అలాగే పార్లమెంట్‌లో అదానీ వ్యవహారంపై జేపీసీ వేయాలని, అలా చేస్తూ అదానీ కచ్చితంగా జైలుకు వెళ్తారని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. అదానీ వ్యవహారంపై తెలంగాణ అసెంబ్లీలో చర్చించేందుకు తాము సిద్ధంగా ఉన్నామని, సభలో అదానీ అంశంపై తీర్మానం చేసి పార్లమెంటుకు పంపుదామన్నారు. లంచాలు ఇవ్వాల్సిన పరిస్థితి సృష్టించారు: అదానీ-మోడీ సంబంధం దేశపరంగా ప్రతిష్టను దెబ్బతీస్తోందని సీఎం రేవంత్ రెడ్డి ఆరోపించారు. ఈ దేశంలో వ్యాపారాలు చేయాలంటే లంచాలు ఇవ్వాల్సిన పరిస్థితిని మోడీ-అదానీ సృష్టించారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అదానీ అవకతవకలపై జాతీయ పర్యవేక్షణ కమిటీ (జేపీసీ) ను ఏర్పాటు చేయాలని



డిమాండ్ చేసారు. అదానీ విషయంలో ప్రధాని మోడీ కనీసం మాట్లాడటానికి కూడా సిద్ధపడడం లేదని ఆయన అన్నారు. కాంగ్రెస్ నేతలు, ఈ నిరసన కార్యక్రమంలో భాగంగా ఈ వ్యవహారాన్ని రాజ్యసభలో లేవనెత్తాలని కోరారు.
వారు చేయరు.. మేము చేస్తే తప్పు పడతారు: ఈ ధర్నాలో బీఆర్ఎస్ పార్టీపై కూడా సీఎం విమర్శలు గుప్పించారు. బీఆర్ఎస్ నేతలు చెయ్యరు తాము చేస్తే తప్పు పడుతారని ఆరోపించారు. తాము నిరసన చేస్తుంటే తమ్ముల్ని అవహేళన చేస్తున్నారని, వాళ్ళు అదానీకి, మోడీ కి లొంగిపోయారని విమర్శించారు.

## దమ్ముంటే ఫార్ములా-ఈ రేస్ అంశంపై అసెంబ్లీలో చర్చ పెట్టాలి

### - సీఎం రేవంత్ రెడ్డికి కేటీఆర్ లేఖ



**హైదరాబాద్,డిసెంబర్,18,తెలంగాణ పత్రిక :** దమ్ముంటే ఫార్ములా-ఈ రేస్అంశంపై రాష్ట్ర శాసనసభలో చర్చ పెట్టాలని సీఎం రేవంత్ రెడ్డికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్లేఖ రాశారు. ఫార్ములా-ఈ రేస్ వ్యవహారంలో మీ ప్రభుత్వం కొన్ని నెలలుగా గత బీఆర్ఎస్ ప్రభుత్వం మీద, ముఖ్యంగా నామీద అనేక నిరాధార అరోపణలు చేస్తున్నదని మండిపడ్డారు. ఈ విషయం మీద ఈ వారం మీ ఆధ్వర్యంలోజరిగిన కేబినెట్ సమావేశంలో గంటన్నర సేపు చర్చ కూడా జరిగినట్టు వార్తా కథనాలు వచ్చాయన్నారు. నాపైన కేసులు నమోదు చేస్తారని, గవర్నర్ ఆమోదం వచ్చిందని రకరకాల లీక్కు ముఖ్యమంత్రి కార్యాలయం నుంచి మీడియాకు ఇస్తున్నారని కేటీఆర్ పేర్కొన్నారు. ఈ అంశం మీద నాలుగు గోడల మధ్య చర్చ కన్నా రాష్ట్ర శాసన సభలో నాలుగు కోట్ల మంది ప్రజల ముందు చర్చ జరిగితే నిజానిజాలు ఏమిటో అందరికీ తెలుస్తాయన్నారు.
తెలంగాణ రాష్ట్రానికి, హైదరాబాద్ నగరానికి మంచి జరగాలనే సదుద్దేశంతో గత ప్రభుత్వం ఫార్ములా-ఈ రేస్ నిర్వాహకులతో ఒక ఒప్పందం చేసుకుందని గుర్తు చేశారు. 2023లో రేస్ విజయవంతంగా జరిగిందన్నారు. ఈ రేస్ వల్ల రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు సుమారు రూ. 700 కోట్ల రూపాయల లబ్ధి చేకూరిందని నీల్సన్ సంస్థ నివేదిక స్పష్టం చేసిందన్నారు. మీప్రభుత్వం వచ్చిన వెంటనే దాన్ని ఏకపక్షంగా రద్దు చేయడం జరిగిందన్నారు. అప్పటి నుండి రాజకీయ కక్ష సాధింపు చర్యల్లో భాగంగా ఈరేస్ గురించి అనేక అవాస్తవాలను మీడియా ద్వారా ప్రచారం చేసి, ఇందులో ఏదో అక్రమాలు జరిగిందనే అపోహలు సృష్టించే ప్రయత్నం మీ కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్నదని ఆగ్రహం వ్యక్తం చేశారు.ఫార్ములా-ఈ రేస్ ఒప్పందం అంతా పారదర్శకంగా జరిగిందని, రేస్ నిర్వాహకులకు చెల్లింపులు కూడా పారదర్శకంగానే జరిగాయని ఇదివరకే నేను వివరంగా చెప్పడంజరిగిందన్నారు.

## అంబేద్కర్ ఆశయాల సాధనకే నిరంతర కృషి

### అమిత్‌షాపై ప్రతిపక్షాల విమర్శలను తిప్పికొట్టిన మోదీ

న్యూఢిల్లీ, డిసెంబర్ 18: కేంద్ర హోం మంత్రి అమిత్ షాపై ప్రతిపక్షాలు చేస్తున్న విమర్శలపై ప్రధాని నరేంద్ర మోడీ స్పందించారు. అంబేద్కర్ వారసత్వాన్ని తుడిచిపెట్టేందుకు కాంగ్రెస్ చేసిన కుట్రలను ప్రజలు చూశారని మండిపడ్డారు. ఈ విషయంపై సోషల్ మీడియా ఎక్స్ లో పోస్టు పెట్టారు. 'కొన్నేళ్ల పాటు కాంగ్రెస్ సాగించిన అరాచకాలు, ముఖ్యంగా అంబేద్కర్‌ను అవమానించిన తీరును అబద్ధాలు చెప్పి దాచలేరు. అలా భావిస్తే వారు పెద్ద పొరబాటు చేసినట్లే. ఎస్సీ, ఎస్టీ వర్గాలను అణగదొక్కేందుకు రాజవం శం నేతృత్వంలోని ఒక పార్టీ చేసిన ప్రయత్నాలను దేశ ప్రజలంతా చూశారు. మనం ఇలా ఉండటానికి అంబేద్కర్ కారణం. గత దశాబ్దకాలంగా ఆయన ఆశయాన్ని నెరవేర్చేందుకు మా ప్రభుత్వం విపరీతంగా కృషి చేసింది. 25 కోట్ల మందిని పేదరికం నుంచి బయటకు తీసుకొచ్చాం. ఎస్సీ, ఎస్టీ చట్టాన్ని బలోపేతం చేయడం, స్వచ్ఛ భారత్, పీఎం ఆవాస్ యోజన వంటి ప్రధాన కార్యక్రమాలు ప్రతిఒక్కరికీ యూజ్ అయ్యాయి. దశాబ్దాలుగా పెండింగ్ లో ఉన్న భూసమస్యను మేమే పరిష్కరిం చాం. తన చివరి క్షణాల్లో అంబేద్కర్ గడిపిన ఢిల్లీలోని 26 అలీపూర్ రోడ్డుని మేమే అభివృద్ధి చేశాం. లండన్ లో ఆయన నివసించిన ఇంటిని మా ప్రభుత్వమే కొనుగోలు చేసింది. ఆయన్ను సంపూర్ణంగా గౌరవిస్తుంది మేమే. పార్లమెంటులో హోంమంత్రి అమిత్ షా మాట్లాడి కాంగ్రెస్ చీకటి చరిత్రను బయటపెట్టారు. ఆయన మాట్లాడిన వాస్తవాలను చూసి ఆ పార్టీ నేతలు సైతం షాక్ అయ్యారు. అందుకే డ్రామాలు చేస్తు న్నారు. నిజయం అందరికీ తెలుసు' అని మోడీ చెప్పుకొచ్చారు.రాజ్యసభలో రాజ్యాంగంపై



చర్చ సందర్భంగా మాట్లాడిన అమిత్ షా అంబేద్కర్ ని ఉద్దేశిస్తూ వ్యాఖ్యలు చేశారు. అయితే, ఆ వ్యాఖ్యలపై కాంగ్రెస్ చీఫ్ మల్లికార్జున్ ఖర్గే, లోక్ సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ సహా ప్రతిపక్షాలు విమర్శలు గుప్పించాయి. అమిత్ షా దళితులను అవమానిం చారంటూ కాంగ్రెస్ దాని మిత్రపక్షాలు ఆరోపించారు.
బుధ వారం పార్లమెంటు ఆవరణలో అంబేడ్కర్ ఫొటో పట్టుకొని నిరసన తెలిపారు. ఆయన హోంమంత్రి పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశాయి.

## జాయింట్ పార్లమెంట్ కమిటీలో ప్రియాంకకి చోటు..!

**న్యూఢిల్లీ,డిసెంబర్ 18:** ఒకే దేశం-ఒకే ఎన్నికపై నియమించిన జాయింట్ పార్లమెంట్ కమిటీలో కాంగ్రెస్ అగ్ర నేత, వయనాడ్ ఎంపీ ప్రియాంకాగాం ధీకి చోటు దక్కినట్లు తెలుస్తోంది. ప్యానెల్‌లో ప్రియాంకను భాగం చేయాల ని కాంగ్రెస్ భావిస్తున్నట్లు సమాచారం. ప్రియాంకతో పాటు మనీష్ తివా రీకి చోటు లభించనున్నట్లు పార్టీ వర్గాలు చెబుతున్నా యి. అయితే జమిలి ఎన్నికల బిల్లు పరిశీలనకు కాంగ్రెస్ నుంచి ప్రియాంకా గాంధీ, మనీష్ తివా రీ, రణదీప్ సుర్జేవాలా,సుఖ్‌దేయో భగత్ సింగ్ పేర్లను కాంగ్రెస్ ప్రతిపాది ంచినట్లు సమా చారం. అయితే, ఇండియా కూటమిలో మిత్రపక్షమైన తృణమూల్ కాంగ్రెస్ కూడా పలు పేర్లు ప్రతిపాదించింది.



## ఫోక్ సింగర్ శృతిది హత్యే!?

### - వరకట్నం కోసమే చంపారని ఆరోపిస్తున్న శృతి తల్లిదండ్రులు - పరారీలో ఉన్న శృతి అత్తారింటివారు

సిద్దిపేట జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 18 (తెలంగాణ పత్రిక): వివాహిత (ఫోక్ సింగర్) శృతి అనుమానస్పదంగా మృతి చెందిన సంఘటన సిద్దిపేట జిల్లా జగదేవపూర్ మండలం పీర్లపల్లి గ్రామంలో బుధవారం చోటుచేసుకుంది. నిజామాబాద్ జిల్లా తిమ్మాపూర్ గ్రామానికి చెందిన ఫోక్ సింగర్ శృతి.. సోషల్ మీడియాలో (ఇన్స్టాగ్రామ్)లో పరిచయమైన పీర్లపల్లి గ్రామానికి చెందిన దయాకర్.. లకు పరిచయం ఏర్పడింది. సుమారు 20రోజుల క్రితం.. నవంబర్ 27న ప్రేమ పెళ్ళి జరిగిందని.. శృతి మృతికి కారణం ముమ్మాటికి వరకట్నం వేధింపులేనని శ్రుతి కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు. గత కొన్ని రోజులుగా తన భర్త దయాకర్ బంగారం, కట్నం తీసుకురావాలని ఒత్తిడి చేస్తున్నట్టు తల్లిదండ్రులతో శృతి తెలిపారని.. ఇది కచ్చితంగా హత్యేనని బావిస్తున్నారు. శృతి మృతి చెందినట్లైతే మృతదేహాన్ని వదిలిపెట్టి భర్త, అత్తింటివారు ఎందుకు పరారీలో ఉన్నారని ప్రశ్నిస్తున్నారు. తమ కూతురు ధైర్యశాలి అని... తాను ఎన్నడు భయపడేది కాదని... తనకు తాను ఆత్మహత్య చేసుకోదని తమ కూతురు శృతిని చంపారని ఆరోపిస్తున్నారు. శృతి మృతిపై పలు అనుమానాలు రేకెత్తిస్తున్నాయి.



## మేడిగడ్డ కుంగిపోవడంపై కాళేశ్వరం కమిషన్ ప్రశ్నల వర్షం



**హైదరాబాద్,డిసెంబర్,18,తెలంగాణ పత్రిక:** కాళేశ్వరం ప్రాజెక్టు లోపాలు, అందులో భాగమైన మేడిగడ్డ ప్రాజెక్టు కుంగుబాటుపై ఏర్పా టైన కాళేశ్వరం కమిషన్ విచారణను వేగవంతం చేసింది. హైదరాబాద్ బీఆర్కే భవన్‌లో బుధవారం రిటైర్డ్ ఐఏఎస్ అధికారులు, ఇరిగేషన్ శాఖ మాజీ కార్యదర్శులు ఎస్కే జోషి, రజత్ కుమార్‌ను కమిషన్ విచారించింది. ఈ మేరకు ఓపెన్ కోర్టు నిర్వహించిన కమిషన్ ఛైర్మన్ పినాకి చంద్రఘోస్ మాజీ అధికారులను ప్రశ్నించారు. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల నిర్మాణాలకు సంబంధించి ప్రభుత్వపరంగా విధానపరమైన నిర్ణయాలు తీసుకోవడంలో భాగస్వామ్యం ఉన్న నేపథ్యంలో కమిషన్ వీరిని విచారించింది. అలాగే మరికొంత మంది అధికారులను సైతం గురువారం విచారణకు పిలిచే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. స్మితా సబర్వాల్, రిటైర్డ్? సీఎస్? సోమేశ్?కుమార్, మాజీ ఫైనాన్స్‌సెక్రటరీ రామకృష్ణారావు సహా పలువురిని విచారణకు పిలిచే అవకాశం ఉంది.కాగా, నీటి పారుదల శాఖ మాజీ కార్యదర్శి రిటైర్డ్ ఐఏఎస్ రజత్ కుమార్‌ను కాళేశ్వరం కమిషన్ విచారించింది. మేడిగడ్డ బ్యారేజీ కుంగిపోవడానికి కారణం గేట్ల ఆపరేషన్స్ సరిగ్గా లేకపోవడమేనని కమిషన్‌కు రజత్ కుమార్ తెలిపారు. 2015లో అసెంబ్లీలో ప్రాజెక్టుపై ప్రజెంటేషన్ ఇచ్చిన కేసీఆర్ 2016లో ప్రాజెక్టుకు అనుమతి ఇచ్చారని ఆయన కమిషన్‌కు తెలిపారు. బ్యారేజీల్లో నీళ్లను ఎందుకు స్టోర్ చేశారని కమిషన్ చీఫ్ ప్రశ్నించారు. మూడు బ్యారేజీల్లో నీళ్లను లిఫ్ట్ చేయడం కోసమే స్టోరేజ్ చేసినట్లు రజత్ కుమార్ వెల్లడించారు. ఎన్నికల కోడ్ వల్ల బ్యారేజీల్లో జరిగిన డ్యామేజీలను రిపేర్ చేయలేకపోయామని ఆయన చెప్పారు. ఫియర్స్ కుంగిపోవడానికి కారణమేంటని కమిషన్ ప్రశ్నించగా.. బ్యారేజీ ఫౌండేషన్ కింద ఇసుక కొట్టుకపోవడంతో వల్లే పియర్స్ కృంగిపోయాయనే అనుమానం ఉందని, అలాగే క్వాలిటీ కంట్రోల్ సరిగ్గా లేకపోవడం వల్ల కూడా ప్రమాదం జరిగి ఉంటుందని ఆయన కమిషన్‌కు తెలిపారు. మేడిగడ్డ బ్యారేజీ డ్యామేజ్ తర్వాత మరమ్మతుల విషయంలో అధికారుల పాత్ర ఏంటని రజత్ కుమార్‌ను కమిషన్ ప్రశ్నించింది. 2019 నుంచి 2022 వరకూ మూడు సంవత్సరాలు వరసగా వరదలు వచ్చినా బ్యారేజీలు తట్టుకున్నాయని ఆయన తెలిపారు. మూడు సంవత్సరాలలో ఎక్కడా ఇలాంటి లోపాలు లేకుండా బ్యారేజీలు ఉన్నాయని ఆయన వెల్లడించారు.

# పోలీసులు మీకోసం కార్యక్రమంలో భాగంగా దుప్పట్లు వాలీబాల్ కిట్లను ఉచితంగా పంపిణీ

**- జిల్లా ఎస్పీ డివి శ్రీనివాసరావు**



**కొమురంభీమ్ ఆసిఫాబాద్ సిర్పూర్ యు డిసెంబర్ 18,తెలంగాణ పత్రిక** ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ యు మండలంలోని పవర్ గూడా గ్రామంలోని పోలీస్ మీకోసం కార్యక్రమం లో ముఖ్యఅతిథిగా జిల్లా ఎస్పీ డివీ శ్రీనివాసరావు పాలుగోన్నారు, ఎస్పీ శ్రీనివాసరావు మాట్లాడుతు చదువు ద్వారానే అభివృద్ధి సాధ్యం అని ప్రతి ఒక్కరూ వారి కుటుంబంలో పిల్లలను పాఠశాలకు పంపడం ద్వారా వారి జీవితాలలో వెలుగు నింపిన వాళ్లు అవుతారని వారి భవిష్యత్తును మంచి భాటలు వేసిన వారు అవుతారని తెలియజేశారు.మారుమూల ఆదివాసి గిరిజన గ్రామ ప్రజలకు, పోలీసులకు మధ్య సత్సంబంధాలు మెరుగుపరచాలని అన్నారు,కార్యక్రమంలో భాగంగా వాసవి క్లబ్ వారి సహకారంతో ఆ గ్రామ చుట్టుపక్కల పేద ఆదివాసి మహిళలకు వృద్ధులకు ఉచితంగా దుప్పట్లు,యువతకు వాలీబాల్ కిట్లను పంపిణీ చేయడం జరిగింది.ఆదివాసి ప్రజలు చదువుపై ప్రాధాన్యత కేటాయించి ప్రభుత్వ, ప్రైవేటు ఉద్యోగాలను సాధించి ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. యువత ముఖ్యంగా మాదకద్రవ్యాల వ్యసనాల బారిన పడకుండా చదువుపై దృష్టి సారించి తమ కుటుంబాల అభివృద్ధికి పాటుపడాలని ఆకాంక్షించారు. రైతులు దళారుల మాయమాటలు నమ్మి మోసపోకుండా గంజాయి పండించడం, సేవించడం, అమ్మడం లాంటి వాటికి దూరంగా ఉండాలని కోరుకున్నారు. జిల్లా వ్యాప్తంగా జైనూర్, సిర్పూర్ యు, లింగాపూర్ మూడు మండలాలలో అధికంగా గంజాయి కేసులు నమోదు అవుతున్నట్లు తెలిపారు. యువత గంజాయికి బానిస కాకూడదని గంజాయి స్వీకరించడం ద్వారా కలిగే అనర్థాలను పోలీసులు అనేక కార్యక్రమాల లో తెలియజేస్తున్నట్లు తెలిపారు. ఎవరైనా గంజాయి కేసులో పట్టుబడినట్లయితే వారు కఠినమైన జైలు శిక్షలు ఎదుర్కోవడంతోపాటు భవిష్యత్తులో కూడా అనేక సమస్యలు ఎదురవుతాయని తెలిపారు.యువత వ్యసనాల బారినబడి తమ భవిష్యత్తును కోల్పోకుండా వాటికి దూరంగా ఉండాలని తెలియజేశారు.అదేవిధంగా సంఘవిద్రహ శక్తులకు ఎవరు సహకరించకూడదని, అలాంటి వారికి ప్రస్తుత సమాజంలో మనుగడ లేదని తెలియజేశారు. మన ఊరిలో ఎవరైనా కొత్త వ్యక్తులు ప్రవేశించినప్పుడు వారి పట్ల అనుమానం కలిగినట్లయితే వెంటనే 100 కి డయల్ చేసి సమాచారం తెలియజేయాలని తెలిపారు. అదేవిధంగా ఆదివాసీలు అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలని, వారి అభివృద్ధికి పోలిస్ శాఖ ఎప్పుడు అండగా ఉంటుంది అని తెలియజేశారు. ఈ మధ్యకాలంలో మనం ఎక్కువ చూస్తున్నా మోసాలలో సైబర్ నేరాలు ఎక్కువగా నమోదు అవుతున్నట్లు



తెలిపారు.ఇటీవల కాలంలో ప్రతి ఒక్కరి చేతుల్లో ఆండ్రాయిడ్ మొబైల్ ఉంటుందని దాని ద్వారా సులభంగా హ్యాకర్లు డబ్బులు మన అకౌంట్ నుంచి మాయం చేయడం జరుగుతుందని, ఎవరైనా సైబర్ నేరానికి గురి అయినట్లయితే వెంటనే 1930 కి కాల్ చేసి తెలియజేసినట్లయితే వారు నష్టపోయిన సొమ్మును తిరిగి వచ్చే ప్రయత్నంజరుగుతుందని తెలిపారు.ఇటీవల కాలంలో మనం చూస్తున్న మరణాలలో ఆత్మహత్యలు ఎక్కువగా నమోదవుతున్నట్లు గుర్తించడం జరిగిందని , ఎవరికైనా ఏదైనా సమస్య ఉంటే అధైర్య పడకుండా మానసికంగా దృఢంగా ఉండాలని , పోలీసు వారు ఎల్లవేళలా తోడుగా ఉంటారని వీలైనంతవరకు సమస్యను పరిష్కరించేందుకు కృషి చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆసిఫాబాద్ డిఎస్పి కరుణాకర్, జైనూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ విశ్వనాథ్, జైనూర్ సీఐ రమేష్, చుట్టుపక్క గ్రామాల ప్రజలు, ఆదివాసీలు, పటేళ్లు, సార్ మేడిలు,పోలీస్ సిబ్బంది లు పాల్గొనడం జరిగింది.

## ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షునిగా ఈదునూరి వెంకన్న ఎన్నిక

**నర్సంపేట డిసెంబర్ 18( తెలంగాణ పత్రిక ప్రతినిధి)**నెక్కొండలోని బుధవారం అంబేద్కర్ భవన్లో జరిగిన ఎమ్మార్పీఎస్ సమావేశంలో ముఖ్య అతిథులుగా జాతీయ నాయకులుప్రణీదీప్ మాదిగ, విజయ్ మాదిగ, రాష్ట్ర నాయకులు మారంపల్లి. కొమ్మాలుమాదిగ కట్ట రాజశేఖర్ మాదిగమ తదితరులు హాజరై మండల కమిటీని ఎన్నుకోవడం



జరిగింది జరిగింది. మండలంలోని 21 గ్రామాలలో గల దళితులు 15 గ్రామాల దళితులు హాజరై ఈదునూరి.వెంకన్నను ఏకగ్రీవంగా మండల అధ్యక్షులు ఎన్నుకోవడం జరిగింది. ఎమ్మార్పీస్ మండల ప్రధాన కార్యదర్శిగా కొంగర కార్తీక్ ను ఎన్నుకోవడం జరిగింది. మండల ఉపాధ్యక్షులుగా ఏడంపాక స్వామి,బిర్ర యాకయ్య బిర్రు. కమలహాసన్,చెరుకు వెంకటాద్రి,అలువాల లక్ష్మణ్ తదితరులుఎన్నుకోవడం జరిగింది. కమిటీ సభ్యులు మరియు ఆర్గనైజర్ లో సలహాదారులుగా ఇటికాల ఇటికాల భార్గవ్ కందికే వీరస్వామి గందికే వెంకటయ్య, అడుగుల జనార్ధన్ ఎన్ని కోవడం జరిగింది. జిల్లా కమిటీకి మాజీ ఎంపీటీసీ సభ్యులు ఈదునూరి. ప్రభాకర్ జంజాల. యాకోబును తదితరులు ఎన్నుకోవడం జరిగింది.

# అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో ఆశాలకు రూ.18000 ఫిక్స్డ్ వేతనం నిర్ణయించాలి

**ఆశా వర్కర్స్ యూనియన్ సిఐటియురాష్ట్ర అధ్యక్షురాలు పి. జయలక్ష్మి డిమాండ్**

**సిరిసిల్ల, డిసెంబర్ 18. (తెలంగాణ పత్రిక):**ఆశా వర్కర్ల హక్కుల సాధన కోసం ఆశా వర్కర్స్ యూనియన్ సిఐటియు రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో చేపట్టిన బస్సు జాత బుధవారం రోజున రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రానికి చేరుకుంది సిరిసిల్ల అంబేద్కర్ చౌక్ వద్ద బస్సు జాద బృందానికి పెద్ద ఎత్తున ఆశ వర్కర్లు స్వాగతం పలికారు అనంతరం సిరిసిల్ల అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి అక్కడి నుండి గాంధీ చౌక్ మీదుగా పద్మశాలి కళ్యాణ భవనం వరకు పెద్ద ఎత్తున బతుకమ్మ బోనాలతో ఆశ వర్కర్లు ర్యాలీగా తరలి వెళ్లారు అనంతరం పద్మశాలి కళ్యాణ భవనంలో బహిరంగ సభ ఆశ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు బదవేని మంజుల అధ్యక్షతన జరిగింది.బస్ జాత బృందంలో ఆశా వర్కర్స్ యూనియన్ సిఐటియు రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు పి. జయలక్ష్మి, ఆర్.నీలాదేవి,కోశాధికారి గంగమణి ,ఉపాధ్యక్షులు ఆర్ సాధన, రాష్ట్ర సహాయ కార్యదర్శి సునీత, పద్మ,రాష్ట్ర నాయకురాలు బాలమణి విప్లవ అభినందనలు ఆశా యూనియన్ జిల్లా కమిటీ తెలియజేసినది.ఈ సందర్భంగా ఆశా వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు పి. జయలక్ష్మి గారు మాట్లాడుతూ ఆశ వర్కర్ల సమస్యల పట్ల రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరిని నిరసిస్తూ ఆశలకు ప్రస్తుత బడ్జెట్ సమావేశాల్లో ఫిక్స్డ్ వేతనం 18000 నిర్ణయం చేయాలని, ఇతర సమస్యలు పరిష్కరించాలని డిసెంబర్ 15 నుంచి 31 వరకు బస్సు జాత నిర్వహించడం జరుగుతుందన్నారు.%చీఎవీ% స్కీం లో భాగంగా గత 19 సంవత్సరాల నుండి రాష్ట్రంలో ఆశా వర్కర్ పనిచేస్తున్నారు కానీ ప్రభుత్వం ఆశలకు చెల్లించేది పనిని బట్టి పారితోషికం మాత్రమేనని ప్రతిరోజు ఉదయం నుండి రాత్రి వరకు పనిలో ఉండాలని లేకపోతే పారితోషకాలు తగ్గించి రాస్తామని ఆశలను అధికారులు బెదిరిస్తున్నారన్నారు ప్రతి దాంట్లో టార్గెట్స్ పెట్టి ఆశలను ప్రభుత్వం టార్చర్ చేస్తుందని ఆశాస్త్రీమైన పద్ధతిలో టిబి , స్ఫూటం డబ్బులను ఆశాలతో మో రిపిస్తున్నారన్నారు ఇంత వెట్టి చాకిరి చేసిన నేటికి రాష్ట్ర ప్రభుత్వం ఆషాలు అడుగుతున్న రూ.18000 ఫిక్స్ వేతనం మాత్రం నిర్ణయం చేయడం లేదని మండిపడ్డారు,కరోనా సందర్భంగా ప్రజల ఆరోగ్యాన్ని కాపాడడం కోసం తమ ఆరోగ్యాలను సైతం లెక్కచేయకుండా ప్రాణాలకు తెగించి పనిచేసిన ఆశా వర్కర్ల సేవలను %ఔనూ% ప్రపంచ ఆరోగ్య సంస్థ ఆశా వర్కర్లను గ్లోబల్ హెల్త్ లీడర్లుగా ప్రకటించిందని కానీ ప్రభుత్వం ఆశ వర్కర్ల శ్రమను గుర్తించడం లేదని పారితోషకం లేని అనేక పనులను ఆశలతో రాష్ట్ర ప్రభుత్వం చేపిస్తున్నదన్నారు ఆశా వర్కర్లకు పనికి ప్రతిఫలం లేనందున ఆశలు ఆర్థికంగా నష్టపోవడంతో పాటు తీవ్రమైన పని భారం పెరిగి అనేకమంది ఆశాలు చనిపోతున్నారని ఇప్పటికైనా ప్రభుత్వం ఆశా వర్కర్ల పనిని గుర్తించి పెరిగిన ధరలకు అనుగుణంగా 18000 పెంచి ఫిక్స్డ్ వేతన నిర్ణయించాలని గత బిఆర్ఎస్ ప్రభుత్వ కాలంలో 15 రోజుల సమ్మె సందర్భంగా ఇచ్చిన హామీలు, ప్రస్తుత కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం తన ఎన్నికల మేనిఫెస్టోలో ఆశలకి ఇచ్చిన హామీలు, ఫిబ్రవరి



9, జూలై 30న ఆరోగ్యశాఖ కమిషనర్ ఇచ్చిన హామీలను అమలు చేయాలని లేకుంటే రానున్న రెండు రోజుల్లో పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు చేపడతామని అవసరమైతే నిరవధిక సమ్మెకు కూడా వెళ్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు ఎగమంటి ఎల్లారెడ్డి , జిల్లా కార్యదర్శి కోడం రమణ , జిల్లా ఉపాధ్యక్షులు మూషం రమేష్ , శ్రామిక మహిళ జిల్లా కన్వీనర్ సూరం పద్మ సిఐటియు జిల్లా ఆఫీస్ బేరర్స్ అన్నల్దాస్ గణేష్ , ఎలిగేటి రాజశేఖర్ , గురజాల శ్రీధర్ , ఆశ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు భారతి , యూనియన్ కార్యదర్శి జయశీల సిఐటియు నాయకులు బిక్షపతి , లక్ష్మణ్ , సంపత్ , పోచమల్లు జిల్లాలోని మొత్తం 15 %ూఎజ% ల లీడర్లతో పాటు దాదాపు 400 మంది ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ములుగు జిల్లాలో జరిగిన గణిత ఒలింపియాడ్‌లో జెడ్‌పిహెచ్‌ఎస్ చల్వాయి విద్యార్థిని డి. కారున్యా ప్రతిభ చాటింది

ములుగు,తెలంగాణ పత్రిక డిసెంబర్ 18,(ములుగు జిల్లా ప్రతినిధి )ములుగు జెడ్ పి హె ఎస్ బాలుర ప్రధాన కార్యాలయంలో నేడు జరిగిన గణిత ఒలింపియాడ్‌లో జిల్లాలోని ప్రతిభావంతులైన విద్యార్థుల మధ్య కఠినమైన పోటీలో, జెడ్‌పిహెచ్‌ఎస్ చల్వాయి విద్యార్థిని ప్రదర్శించిన ప్రతిభ శ్లాఘనీయమైనది. మా పాఠశాల 10వ తరగతి విద్యార్థిని జిల్లా స్థాయిలో 3వ స్థానాన్ని సాధించి పాఠశాలకు ఘనత తీసుకొచ్చిందని సంతోషం వ్యక్తం చేశారు. ప్రధానోపాధ్యాయులు కె. మల్లారెడ్డి



విద్యార్థినికి హృదయపూర్వక అభినందనలు తెలిపారు. విద్యార్థిని కృషి, పట్టుదల, మరియు ఉపాధ్యాయుల ప్రోత్సాహం ఈ విజయానికి కారణమయ్యాయని అన్నారు. ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు చంద్రా రెడ్డి, బి. శ్యామసుందర్ రెడ్డి, ఎ. రమాదేవి, ఎస్. శ్రీనివాసరావు, ఎం. వెంకటంరమణ మూర్తి, సి. హెచ్. శంకరయ్య, ఎం. సుధాకర్, జి. సారయ్య, సి. హెచ్. బాబు దొర, వి. అన్నపూర్ణ, పి. శ్రీదేవి, డి. స్వాతి, కె. అవంతిక ఈ ఘనతను ప్రశంసించారు,

# గ్రామస్థాయి నుండి క్రీడాకారులను వెలికి తీయడమే చీఫ్ మినిస్టర్ కప్ లక్ష్యం

**జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో చెస్ క్రీడలు ప్రారంభం**

**పాల్గొన్న జిల్లా చెస్ అసోసియేషన్ అధ్యక్షులు గండూరి కృపాకర్, సీఎం కప్ జిల్లా క్రీడల ఇంచార్జ్ ఆదాంబాబా**





**సూర్యాపేట జిల్లా ప్రతినిధి డిసెంబర్ 18(తెలంగాణ పత్రిక ):** గ్రామస్థాయి నుండి క్రీడాకారులను వెలికి తీయడమే లక్ష్యంగా రాష్ట్రవ్యాప్తంగా చీఫ్ మినిస్టర్ కప్ పోటీలను నిర్వహిస్తున్నట్లు సూర్యాపేట జిల్లా చీఫ్ మినిస్టర్ కప్ క్రీడలు ఇంచార్జి ఆదాం బాబా, జిల్లా చెస్ అసోసియేషన్ అధ్యక్షులు గండూరి కృపాకర్ లు తెలిపారు. బుధవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో జిల్లా స్థాయి చెస్ క్రీడలను వారు ప్రారంభించి మాట్లాడారు. విద్యార్థులు ఉన్నత చదువుల్లో రాణించాలంటే తప్పనిసరి క్రీడలను అలవర్చుకోవాలన్నారు. ముఖ్యంగా చెస్ క్రీడ మెదో సంపత్తితో ఆడటం జరుగుతుందని చెస్ క్రీడ ల ఏదో సంపత్తి పెరిగి చదువులో రాణిస్తారు అన్నారు. ఉమ్మడి నల్గొండ జిల్లాకు చెస్ క్రీడలకు ఎంతో అభినావ సంబంధం ఉందని మేకల అభినవ్ చెస్ క్రీడల్లో రాణించారని జాతీయస్థాయిలో రాణించారు అన్నారు.ప్రపంచ వ్యాప్తంగా చెస్ ఆటల్లో భారతదేశం ముందు వరసలో ఉందని కొనియాడారు. చెస్ లో ప్రపంచ విశ్వ విధేత గా విశ్వనాథన్ ఆనంద్ తో ఐదు సార్లు గెలుపొందారు అని అన్నారు. వారి తర్వాత భారత సంతతికి చెందిన గుకేష్ చెస్ పోటీల్లో ప్రపంచ రికార్డు సాధించడం గర్వకారణం అన్నారు. జిల్లావ్యాప్తంగా చెస్ క్రీడలను అభివృద్ధి చేస్తున్న గండూరి కృపాకర్ ను పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల హెడ్మాస్టర్ గోలి పద్మ జిల్లా చెస్ అసోసియేషన్ సెక్రటరీ లో డే సతీష్ కోశాధికారి మురళి నల్గొండ జిల్లా చేస్ కార్యదర్శి కరుణాకర్ రెడ్డి పీడీలు విశ్వజ్ఞ చారి, వెంకటేశ్వర్లు రామ్మోహన చారి, విజయ్ కుమార్ నాగేందర్ ఉపాధ్యాయురాలు అరుణ భారతి ,బిక్షం, వెంకటేష్ చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## కోల్ బెల్ట్ ప్రాంతమైన సింగరేణి సూపర్ బజార్ను

# బెల్లంపల్లి పట్టణంలో పునరుద్ధరించాలి

**- టిఎన్టియుసి ప్రధాన కార్యదర్శి టీ మణి రామ్ సింగ్**

**బెల్లంపల్లి, డిసెంబర్ 18 తెలంగాణ పత్రిక**బెల్లంపల్లి పట్టణంలో .సింగరేణి సూపర్ బజార్ ను పునరుద్ధరించాలని, టి ఎన్ టి యు సి ప్రధాన కార్యదర్శి మణిరాం సింగ్ తెలిపారు, ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, సింగరేణి సూపర్ బజార్ ను ప్రదక్షణ చేసి కార్మికులకు కొన్ని సంవత్సరముల క్రితం నుండి సేవలందిస్తున్న బెల్లంపల్లి ప్రాంతంలో కార్మిక కుటుంబాలకు పట్టణ ప్రజలకు సరసమైన ధరలకు నాణ్యమైన నిత్యవసర సరుకులను అందించేందుకు సింగరేణి యజమాన్యం బెల్లంపల్లిలో సూపర్ బజార్ ను ఏర్పాటు చేయడం జరిగింది, అని సింగరేణి కాలర్స్ లేబర్ యూనియన్ టి ఎన్ టి యు సి ప్రధాన కార్యదర్శి మని రామ్ సింగ్ తెలిపారు. కానీ అది కొంతకాలంగా నడిచి నా తరువాత సిబ్బంది యొక్క నిర్లక్ష్య కారణంగా సింగరేణి యాజమాన్యం శిథిలావస్థకు చేరిందని సూపర్ బజార్లు మూసి వేయడం జరిగింది. అయినా సింగరేణిలో గెలిచిన గుర్తింపు కార్మిక సంఘం గానీ ప్రాతినిధ్య సంఘం గాని సూపర్ బజార్ విషయంలో మొద్దు నిద్ర వీడి బెల్లంపల్లి సూపర్ బజార్ తెరిపించే వరకు యజమాన్యంపై ఒత్తిడి తేవాలని కోరారు. అలాగే సర్వే చేసి



బడ్జెట్ కేటాయించి బెల్లంపల్లి సూపర్ బజార్ ను పునరుద్ధరించాలని ఇక్కడ నివసిస్తున్న కార్మిక కుటుంబాలకు కాంట్రాక్ట్ కార్మికులకు రిటైర్మెంట్ కార్మికులకు కూడా నిత్యవసర సరుకులు సూపర్ బజార్ ద్వారా అందించాలని మూసివేసిన సూపర్ బజార్ సీ అండ్ ఎండి కూడా చొరవ తీసుకొని తెరిపించాలని లేనియెడల అన్ని జిఎమ్ ఆఫీస్ లో ముందు ఆందోళన కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో టి ఎన్ టి యు సి నాయకులు టీ మణి రామ్ సింగ్ ఎస్సీ ఎల్ యు ఉపాధ్యక్షులు గద్దల నారాయణ బుల్లు మల్లయ్య ఎస్ ఎస్ పాండే జీ తిరుపతి డి వంశీ మందమరి బ్రాంచ్ వైస్ ప్రెసిడెంట్ డి చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు

**తంగళ్ళపల్లి తెలంగాణ పత్రిక డిసెంబర్ 18**తంగళ్ళపల్లి మండలం జిల్లెల్ల గ్రామంలో బుధవారం కమిటీ మెంబర్స్ ఆధ్వర్యంలో ఇందిరమ్మ ఇంటి సర్వే నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలోని అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇంటిని అందించడమే తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లక్ష్యమని అదే సందర్భంగా ఇందిరమ్మ ఇంటింటా సర్వేని నిర్వహించడం జరిగిందని త్వరలోనే ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చే కార్యక్రమం చేపడతారని ఈ సందర్భంగా తెలియజేశారు. ఇట్టి కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు ఇట్టి రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, కమిటీ మెంబర్స్ కందుకూరి మనోజ్ గౌడ్, బత్తుల వర్ధస్వామి, ఆసరి రేణుక, కందుకూరి మాధవి, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆసరి బాలరాజ్, బాలసాని తిరుపతి గౌడ్, పబ్బతి లింగారెడ్డి, బాలసాని నరసయ్య గౌడ్, ఎండి సర్దార్, సలీం, పబ్బతి శ్రీనివాస్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, మాదారపు



నర్సిరెడ్డి, ఎండి అరిఫ్, భరణ్ తుపాకుల శోభ మరియు గ్రామపంచాయతీ కార్యదర్శి రాజు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు ఉపాధ్యాయుల పట్ల తల్లి,తండ్రుల పట్ల క్రమ-శిక్షణ కలిగి ఉండాలి:

**- ఇంప్యాక్ట్ ట్రైనర్ పట్లోల సంగీత పాటిల్**

తెలంగాణ పత్రిక డిసెంబర్ 18రాయికోడ్ విద్యార్థులు ఉపాధ్యాయుల పట్ల క్రమశిక్షణతో కలిగి ఉండాలని గురువులు చెప్పిన విషయాలను పాటించి ఉన్న స్థానం నుండి ఉన్నంత స్థానం వరకు ఎదగాలని ఐ ఎం పి ఏ సి టి ట్రైనర్ పట్లోళ్ల సంగీత పాటిల్ తెలిపారు బుధవారం నాడు మండల కేంద్రమైన రాయికోడ్ లో జిల్లా పరిషత్ ఉన్నంత పాఠశాలలో మరియు తెలంగాణ బాలికల గురుకుల పాఠశాలలో విద్యార్థులు ఏలా ఉండాలని విద్యార్థులకు సూచించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పిల్లలు చెడు వ్యసనాలకు అలవాటు కాకుండా మరియు ఫోన్ కాల్ కు దూరంగా ఉండాలని సూచించారు విద్యార్థులు సమయపాలన పాటించి సమయాన్ని వృధా చేయకుండా శ్రద్ధగా చదువుకోవాలని సూచించారు ఈయొక్క కార్యక్రమంలో ఎంఈఓ




అంజయ్య, ప్రిన్సిపాల్ దత్తు రాణి, వైస్ ప్రిన్సిపాల్ సౌమ్య ,ప్రైమరీ స్కూల్ ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు

# ఆర్ఎంపి,పిఎంపి వైద్యుల నూతన కార్యవర్గం ఎన్నిక...

**నిర్మల్ జిల్లా లోకేశ్వరం డిసెంబర్ 18 (తెలంగాణ పత్రిక)** ఆర్ఎంపి,పి.ఎం.పి వైద్యుల మండల నూతన కార్యవర్గాన్ని బుధవారం మండల కేంద్రంలో జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ సాగర్ ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.అధ్యక్షులుగా గంగాధర్ (గుడిసెరా), ఉపాధ్యక్షుడిగా భూపేష్ (పొట్పల్లి),ప్రధాన కార్యదర్శిగా విక్రమ్(గడ్చంధా), సహాయ కార్యదర్శిగా శ్రీనివాస్ గౌడ్ (ధర్మోరా),కోశాధికారిగా ప్రవీణ్( పుష్పూర్ ), సలహాదారూలుగా రాజేశ్వర్,రాంప్రసాద్,సుభాష్ ప్రవీణ్,సంజీవ్,రతన్ లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆర్.ఎం.పి,పిఎంపి వైద్యుల సమస్యల పరిష్కారానికి, అభ్యున్నతికి పాటుపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పిఎంపి వైద్యులు తదితరులు పాల్గొన్నారు.



# సంపాదకీయం

## సవాలుగా మారుతున్న వృద్ధుల సంరక్షణ..!

భారతదేశంలో వృద్ధుల జనాభా గణనీయంగా పెరుగుతోంది. అరవై ఏళ్ల దాటిన వారు 2021 నాటికి మొత్తం జనాభాలో 10.1 శాతం ఉండగా, 2036 నాటికి 15 శాతానికి, 2050 నాటికి 20.8 శాతానికి పెరుగుతుందని 'ఇండియా ఏజింగ్ రిపోర్టు 2023' వెల్లడించింది. అయితే వృద్ధులకు తగినట్టు నగరాలు, గ్రామాల్లో వాతావరణం ఉండడం లేదు. నీరు, గాలి అంతా కలుషితమై చాలా సమస్య లను తెచ్చిపెడుతోంది. స్వల్ప, మధ్య ఆదాయ దేశాల్లోని ప్రజలు 89 శాతం కాలుష్యాన్ని భరిస్తున్నారు. కాలుష్య పీడిత ప్రాంతాల్లో వృద్ధుల బతుకు నరకయాతన అవుతోంది. నగరాలు, గ్రామీణ ప్రాంతాల్లో వాయు కాలుష్యంతో ఏటా 4.2 మిలియన్ల అకాల మరణాలు సంభవిస్తు న్నాయని 2019లో చేపట్టిన అధ్యయనంలో వెల్లడైంది. హృదయ, శ్వాసకోశ వ్యాధులు, క్యాన్సర్ లకు కారణమయ్యే కాలుష్య సూక్ష్మకణాల బారిన పడడం వల్లనే ఈ మరణాలు సంభవిస్తున్నాయని అధ్యయనాల్లో నిర్ధారణ అయింది. 60 ఏళ్ల దాటిన వారిలో కాలుష్యం వల్ల వారి దైనందిన జీవన కార్యకలాపాలు సాగడం లేదని ఒక కొత్త అధ్యయనం వెల్లడించింది. అమెరికాలో సుమారు ఎనిమిది సంవత్సరాల పాటు నగటున 15,411 మందిపై నిర్వహించిన అధ్యయనంలో ఈ వివరాలు బయటపడ్డాయి. అరవై ఏళ్లు పైబడిన వారిలో కనీసం 48 శాతం మంది కాలుష్యానికి గురి కావడం వల్ల రోజువారీ కార్యకలాపాలను నిర్వహించలేక అనేక ఇబ్బందులకు గురవుతున్నారని తేలింది. వాయు కాలుష్య ప్రభావాన్ని పరిశీలిస్తే పర్టిక్యులేట్ మ్యాటర్ (పిఎం2.5, మరియు పిఎం 102.5) తోపాటు నైట్రోజన్ డయాక్సైడ్ (ఎన్ఓ2) అధిక సాంద్రతలు వృద్ధుల దైనందిన కార్యకలాపాలకు తీవ్ర రిస్కు కలిగించేవిగా ప్రభావం చూపిస్తున్నాయి. వాయు కాలుష్యం వల్ల వచ్చే ఇబ్బందులను వృద్ధుల్లో చాలా మంది అంతగా పట్టించుకోవడం లేదు. పిఎం2.5, పిఎం 10, నైట్రోజన్ డయాక్సైడ్ వంటి వాయు కాలుష్య రేణువులను పీల్చడం వల్ల ఊపిరితిత్తుల్లో మంటపుట్టి ఆక్సీకరణ ఒత్తిడికి దారి తీస్తుంది. శరీర కండరాలు నిరసపడి పోతాయి. శ్వాసకోశ వ్యవస్థ మాత్రమే కాదు, శరీర వ్యవస్థ కూడా దెబ్బతింటుంది. 65 ఏళ్ల కన్నా ఎక్కువ వయసు ఉన్న వారు అవయవ పనితీరులో, రోగ నిరోధక స్థితిస్థాపకతలో సహజమైన క్షీణతను అనుభవిస్తున్నారు. ఈ వయసు వారు గుండె జబ్బు లు, క్రానిక్ అబ్‌స్ట్రక్టివ్ పల్మనరీ డిసీజ్, మధుమేహం వంటి వ్యాధుల పీడితులై గడుపుతున్నారు. ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మంత్రిత్వశాఖ నిర్వహించిన లాంగిట్యూడినల్ ఏజింగ్‌స్టడీ ఆఫ్ ఇండియా 2021 నివేదిక భారత దేశం లోని వృద్ధాప్య జనాభా ఎదుర్కొంటున్న పరిస్థితులు బయటపెట్టింది. ఈ నివేదిక ప్రకారం 75 శాతం మంది వృద్ధులు ఒకటి లేదా అంతకంటే ఎక్కువ దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్నారు.. ఇంకా 24 శాతం మంది డైలీ లివింగ్ కార్యకలాపాల్లో (ఎడిఎల్ ) కనీసం ఒక పరిమితిని కలిగి ఉన్నారు. 48 శాతం మందికి తమ దైనందిన వ్యవహారాల్లో ఎవరో ఒకరి సహాయం కావలసి వస్తోంది. కుటుంబాల ఆసరా లేక ప్రతి ముగ్గురిలో ఒకరు కుంగుబాటుకు గురవుతున్నారు. 32 శాతం మంది అసంతృప్తి జీవితాన్ని గడుపుతున్నారు. మాజిక రక్షణకు సంబంధించి 18 శాతం మంది వృద్ధులకు మాత్రమే ఆరోగ్య బీమా ఉంటోంది, 28 శాతం మంది వృద్ధులకు రాయితీల గురించి తెలిసినా, 70 శాతం మంది వృద్ధులు రోజువారీ అవసరాల కోసం ఇతరులపై ఆధారపడుతున్నారు. 78 శాతం మంది ఎలాంటి పెన్షన్ సౌకర్యం లేకుండా జీవిస్తున్నారు. ఈ నేపథ్యంలో దేశంలో వృద్ధుల సంరక్షణ సేవలు అందించే ఎల్డర్ కేర్ స్టార్టప్ ( అంకుర పరిశ్రమ)లు తెరమీదికి వస్తున్నాయి. ముఖ్యంగా కోవిడ్ మహమ్మారి ఎదురైన తరువాత వృద్ధుల సంరక్షణ ఆయా కుటుంబాలకు ఒక సమస్యగా తయారైంది. అందువల్ల వృద్ధుల సంరక్షణ కేంద్రాలను ఆశ్రయించడం తప్పనిసరి అవుతోంది. ఈ సంరక్షణ కేంద్రాలన్నీ కేవలం సేవా సంస్థల్లా కాకుండా ఎంతో కొంత నగదు చెల్లింపుల ఆధారంగా పనిచేస్తుంటాయి. అయితే పేదలైన వృద్ధులకు ఈ ఎల్డర్ కేర్ స్టార్టప్ నుంచి సాయం పొందడం సాధ్యం కాదు. ఎందుకంటే ఇవి ఒక విధంగా వాణిజ్యపరమైన సంస్థలు అయినందున ప్రతినెలా వారు ఛార్జీ చేసిన మేరకు డబ్బు చెల్లించ వలసి వస్తుంది. ఆర్థికంగా స్థితిమంతులైన కుటుంబాలలో వృద్ధులను సంరక్షించ చడానికి ప్రయివేట్ రంగంలో అనేక స్టార్టప్(అంకుర పరిశ్రమ)లు ఉన్నాయి. పేషెంట్ కేర్, ఫెసిలిటీ మేనేజ్‌మెంట్‌వరకు సకల సౌకర్యాలు సమర్థవంతంగా ఇవి అందజేయగలుగుతాయి.వైద్యులు, నర్సులు అందుబాటులో ఉండి వృద్ధుల ఆరోగ్యభద్రతను నిర్వహిస్తుంటారు. పాశ్చాత్య దేశాల్లో ఒంటరి వారైన వృద్ధులకు ఈ స్టార్టప్ కేర్ సెంటర్ల ద్వారా సంరక్షణ అందించాలంటే నెలకు రూ.90,000 వరకు ఖర్చు చేయవలసి వస్తుంది. అలాగే వృద్ధులైన తల్లిదండ్రులకు సంరక్షణ కోసం నెలకు రూ.2 లక్షల వరకు భరించవలసి వస్తుంది. రానున్న 30 ఏళ్ల లో ఈ ఖర్చు అమాంతంగా పెరిగే అవకాశం ఉంది. మనదేశంలో వృద్ధుల సంరక్షణ కేంద్రాలు సేవా దృక్పథంతో నామమాత్రం గా నెలకు రూ.15,000 నుంచి 25,000 వరకు ఛార్జి చేస్తున్నాయి. అయినా ఆమేరకు కూడా చెల్లించలేని నిరుపేద వృద్ధులు దేశంలో చాలా మంది ఉన్నారు. నగటు భారతీయులకు ఈ సేవల ఖర్చు తగ్గించాలనుకోవడం ఒక సవాలే. వృద్ధుల సంరక్షణలో విప్లవాత్మక మార్పులు తీసుకురావడానికి ఆర్థిక అడ్డంకులను పరిష్కరించాల్సిన అవసరం ఉంది.

# క్రీడాకారులకు గెలవాలనే తపన ఎక్కువ

-ఏసీపీ దేవేందర్ రెడ్డి
ఎస్వీఎస్ ఇనిస్ట్యూషన్స్ ఆధ్వర్యంలో అండర్ 18 క్రికెట్ పోటీలను ప్రారంభించిన ఏసిపి
-ఉత్సాహంగా క్రికెట్ ఆడిన ఏసిపి,సీఐ, చైర్మన్ తిరుమల్ రావు
-క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడతాయి
-ఎస్వీఎస్ ఇనిస్ట్యూషన్స్ గ్రూప్స్ చైర్మన్ తిరుమల్ రావు

హనుమకొండ జిల్లా ప్రతినిధి : డిసెంబర్ 18 (తెలంగాణ పత్రిక)ఆటల పోటీల్లో పాల్గొనే క్రీడా కారులకు గెలవాలనే తపన ఎక్కువ ఉంటుందని, క్రీడాకారులు జీవితాన్ని చాలెంజ్ గా తీసుకొని ముందుకు సాగుతారని, అలాంటివాళ్లు భవిష్యత్తులో ఉన్నతులుగా ఎదుగుతారని ఏసిపి దేవేందర్ రెడ్డి అన్నారు. భీమారం ఎస్వీఎస్ క్యాంపస్ లో ఎస్వీఎస్ ఇనిస్ట్యూషన్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన అండర్ 18 క్రికెట్, స్విమ్మింగ్ పోటీలను ఏసీపీ దేవేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏసీపీ దేవేందర్ రెడ్డి కి ఘన స్వాగతం పలికిన ఎస్వీఎస్ గ్రూప్ చైర్మన్ ఎర్రబెల్లి తిరుమల్ రావు ఏసిపి నీ ఘనంగా సన్మానించి మెమొంటోను ప్రధానం చేశారు. టార్చ్ వెలిగించి క్రికెట్ పోటీలను ప్రారంభించిన ఏసిపి, క్రికెట్ ఆడి క్రీడాకారులు ఉత్సాహం నింపగా వారితోపాటు చైర్మన్ తిరుమల్ రావు, సీఐ రవికుమార్ క్రికెట్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏసిపి దేవేందర్ రెడ్డి మాట్లాడుతూ చదువుతోపాటు ఆట పాటల్లో రాణించాలని, విద్యార్థులు ఒక చదువుపైనే దృష్టి సారించకుండా, క్రీడల వైపు కూడా ప్రత్యేక శ్రద్ధ కనబరచాలని, కష్టపడితే ఉన్నతంగా ఎదగవచ్చు అనడానికి ఎస్వీఎస్ కాలేజీలే నిదర్శనం అన్నారు. చైర్మన్ తిరుమల్ రావు మాట్లాడుతూ క్రీడలతో విద్యార్థులకు మానసిక ఉల్లాసం కలుగుతుంది, ప్రస్తుత పోటీ ప్రపంచంలో చాలామంది విద్యార్థులు క్రీడలకు దూరమవుతున్నారని, వారిలోకి క్రీడా భావం నింపేందుకే ఈ పోటీలను నిర్వహిస్తున్నామని చెప్పారు. ఈ పోటీల్లో పలు కాలేజీల నుండి వచ్చిన విద్యార్థులు పాల్గొని క్రీడా స్ఫూర్తిని చాటారు. ఈ కార్యక్రమంలో ఎస్ఆర్ఎఫ్ వ్యవస్థాపక అధ్యక్షులు తుమ్మ అమరేశ్, వివిధ కళాశాలల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.






# జిల్లా స్థాయి క్రీడా పోటీలను విజయవంతం చేయాలి

- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



మంచిర్యాల జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 18 (తెలంగాణ పత్రిక):- సిఎం కప్ -2024 పోటీలలో భాగంగా జిల్లాలో కొనసాగుతున్న జిల్లా స్థాయి క్రీడా పోటీలను విజయవంతం చేసేదిశగా అధికారులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. బుధవారం జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల మైదానంలో కొనసాగుతున్న జిల్లా స్థాయి క్రీడా పోటీలను జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్, జిల్లా యువజన క్రీడాభివృద్ధి అధికారి కీర్తి రాజ్ వీరు, జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వరరావు, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి గణపతి లతో కలిసి హాజరై పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, క్రీడారంగ అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని, ఇందులో భాగంగా ప్రభుత్వం చేపట్టిన సిఎం కప్ -2024 పోటీలను జిల్లాలో విజయవంతం చేసేదిశగా అధికారులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. క్రీడా పోటీల నిర్వహణ కొరకు పూర్తి స్థాయిలో ఏర్పాట్లు చేయడం జరిగిందని, జిల్లా స్థాయి పోటీలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన వారిని రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక చేయడం జరుగుతుందని తెలిపారు. ఈనెల 27వ తేదీ నుండి జనవరి 2, 2025 వరకు రాష్ట్రస్థాయిలో జరుగనున్న పోటీలలో జిల్లా క్రీడాకారులు రాణించి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. విద్య, ఉపాధి రంగాలలో క్రీడలకు ప్రత్యేక కోటా కేటాయించడం జరిగిందని, క్రీడలతో ఆరోగ్యంగా ఉండడంతో పాటు విద్య, ఉపాధిలో రాణించేందుకు ఏకాగ్రత పెంపొందుతుందని, జీవితంలో ఎంచుకున్న ఉన్నత స్థానానికి ఎదిగేందుకు దోహదపడుతుందని అన్నారు. ఈ నెల 19న జిల్లా కేంద్రంలోని ఉపోదయ ఉన్నత పాఠశాలలో ఖోఖో, రెజ్లింగ్, బేస్‌బాల్, చెస్, సెవన్‌హిల్స్ పాఠశాలలో అథ్లెటిక్స్, ఫుట్‌బాల్ పోటీలు, 20వ తేదీన కరాటే, జూడో, హ్యాండ్‌బాల్, ఉషూ, 21వ తేదీన హైటెక్ సిటీ క్లబ్‌లో బ్యాడ్మింటన్, స్విమ్మింగ్, హత్యపతియా, టేబుల్ టెన్నిస్ ఇతర క్రీడాంశాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. గెలుపు, ఓటములను సమానంగా తీసుకుని క్రీడా స్ఫూర్తితో క్రీడాకారులు ముందుకు సాగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, శిక్షకులు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రాథమిక పశువైద్య కేంద్రం చౌలమద్ది మరియు కోరుట్ల సందర్శించిన

- జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్

కోరుట్ల డిసెంబర్ 18(తెలంగాణ పత్రిక )జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ , ఆకస్మికంగా మెట్పల్లి మండలంలోని చౌలమద్ది గ్రామంలో గల ప్రాథమిక పశువైద్య కేంద్రాన్ని సందర్శించడం జరిగింది. సందర్శనలో భాగంగా ప్రాథమిక పశువైద్య కేంద్రంలో జరుగుతున్న పశువైద్య సేవలు గురించి ఆరా తీయడం జరిగింది. అలాగే పశు వైద్య కేంద్రంలో రిజిస్టర్ లను తనిఖీ చేస్తూ పశు వైద్య ఆరోగ్య కేంద్రంలో ఉన్న అన్ని వసతుల గురించి పరిశీలించడం జరిగింది ముఖ్యంగా వ్యాక్సిన్ స్టోరేజ్ మందుల యొక్క స్టోరేజ్ ని సందర్శించడం జరిగింది. మందుల యొక్క వివరాలు తెలుసుకోవడం జరిగింది. ప్రస్తుతం శాఖా పరంగా జరుగుతున్న అఖిలభారత పశుగణన మండలంలో ఏ విధంగా సాగుతుందో తెలుసుకొని ఆన్లైన్లో దాని పరిశీలించడం జరిగింది పశువులను ప్రతి గ్రామంలో కచ్చితంగా పశుగణన చేయాలని చెబుతూ దాన్ని త్వరితగతంగా పూర్తి చేయుటకు ఆదేశాలు ఇవ్వడం జరిగింది. తర్వాత వ్యాక్సినేషన్ ప్రోగ్రాం కింద చేపట్టిన పలు టీకాల వివరాలను రిజిస్టర్ లో మాత్రమే కాకుండా ఆన్లైన్లో నమోదు గురించి వెరిఫై చేయడం జరిగింది తదనంతరం పశు వైద్య సేవలు మరింత పెంచాలని కృత్రిమ గర్భోత్పత్తి ప్రత్యేక శ్రద్ధ వహించాలని మేలు జాతి అభివృద్ధి జరిగేటట్టు చూడాలని ఆదేశించడం జరిగింది. తదనంతరం జిల్లా కలెక్టర్ గారు కోరుట్ల పట్టణంలోని ప్రాథమిక పశువైద్య కేంద్రాన్ని సందర్శించి ప్రాథమిక పశువైద్య కేంద్రం మొదటి అంతస్తులో ఉండడంవల్ల పశుపోషకుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని పూర్తి ఏర్పాట్లు చేయాలని మండల తాహసిల్దార్ మరియు పట్టణ మున్సిపల్ కమిషనర్లను ఆదేశించడం జరిగింది. అలాగే కోరుట్ల మండల పశువైద్యాధికారిని కూడా తాసిల్దార్ తో కలిసి కోరుట్ల పట్టణంలో తాత్కాలిక నిర్వహణకు అనువైన ప్రభుత్వ భవనాన్ని ఏర్పాటు చేయమని ఆదేశించడం జరిగింది.ఈ కార్యక్రమంలో జిల్లా పశు వైద్య పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ ఎస్ ఎల్ మనోహర్, సహాయ సంచాలకులు డాక్టర్ బి నరేష్, పశువైద్య కేంద్ర పశువైద్యాధికారి డాక్టర్ మనీషా, డాక్టర్ సంతోష్ మరియు పశు వైద్య సిబ్బంది, మెట్పల్లి ఆర్డీఓ శ్రీ శ్రీనివాస్ , కోరుట్ల ఆర్డిఓ జీవాకర్, సంబంధిత తహసిల్దారులు, ఎంపీడీవోలు మరియు తదితరులు పాల్గొన్నారు






# అర్హులైన ప్రతి ఒక్కరికి పరిహారం అందజేత

- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్





మంచిర్యాల జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 18 (తెలంగాణ పత్రిక):- జాతీయ రహదారుల నిర్మాణంలో భాగంగా మంచిర్యాల, వరంగల్, ఖమ్మం, విజయవాడ జాతీయ రహదారి 163జి నిర్మాణంలో భూములు కోల్పోయిన అర్హులైన ప్రతి ఒక్కరికి పరిహారం అందించే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని రాజస్వ మండల అధికారి కార్యాలయంలో జాతీయ రహదారి విస్తరణలో బాధితులు కోల్పోయిన వివరాలను మంచిర్యాల రాజస్వ మండల అధికారి శ్రీనివాస్ రావు తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జాతీయ రహదారి 163జి 384 కిలోమీటర్ల మేర ఉంటుందని, రహదారి నిర్మాణంలో భూములు కోల్పోయిన వారి జాబితా ప్రకారం బాధితులకు నష్టపరిహారం చెల్లించడం జరిగిందని, ఆర్బిట్రేషన్ కొరకు దరఖాస్తు చేసుకున్న వారికి పరిహారం అందించేందుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. మొదటి జాబితాలో పరిహారం అందని అర్హత గల వారు సంబంధిత పత్రాలు, బ్యాంక్ పాస్ పుస్తకాలతో సంప్రదించినట్లయితే రికార్డులు పరిశీలించి సరిగ్గా ఉన్నట్లు నిర్ధారణ జరిగితే సంబంధిత లబ్ధిదారుల నుండి అక్విటెన్సీ తీసుకొని పరిహారం చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ధరణి పోర్టల్ లో అందిన దరఖాస్తులను త్వరగా పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని, రాజస్వ మండల అధికారి పరిధిలోని దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గడుగు కు శుభాకాంక్షలు తెలిపిన ఎం.ఏ ఖుద్దూస్...



నిజామాబాద్ (తెలంగాణ పత్రిక) జిల్లా ప్రతినిధి డిసెంబర్:18 తెలంగాణ రాష్ట్ర రైతు కమిషన్ మెంబర్ గా నియమింపబడిన సందర్భంగా స్థానిక 58వ డివిజన్ కార్పొరేటర్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఎం.ఎ ఖుద్దూస్ గడుగు గంగాధర్ ను శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. నిజామాబాద్ జిల్లా పట్టణ రైతుల సమస్యలను తీర్చాలని విన్నవించారు.

# ఉప తహసిల్దార్ లక్ష్మీకాంత్ ఆర్ ఐ రాఘవేంద్ర లకు ఘనసన్మానం



వనపర్తి జిల్లా ప్రతినిధి డిసెంబర్ 18 తెలంగాణ పత్రిక వనపర్తి జిల్లా పెబ్బేరు మండలం బుధవారం పెబ్బేరు తహసీల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ లక్ష్మి ఆధ్వర్యంలో తహసీల్దారు కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న ఉప తహసిల్దార్ లక్ష్మీకాంత్ తెలంగాణ రెవెన్యూ సర్వీస్ అసోసియేషన్ వనపర్తి జిల్లా అధ్యక్షుడిగా అదేవిధంగా ఆర్ ఐ రాఘవేందర్ రావు వైస్ ప్రెసిడెంట్ గా నియామకం అయిన సందర్భంగా వారిని ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిబ్బంది మదన్,సురేష్,శ్రీనివాసులు,పరమేష్ మరియు గ్రామ రెవెన్యూ సహాయకులు రమేష్,ఓంకార్ తదితరులు పాల్గొన్నారు.

# తోటి ఆర్.ఎం.పి మిత్రుడికి ఆర్థిక సహాయం అందించిన యూనియన్ సభ్యులు

మేడిపల్లి, భీమారం. డిసెంబర్ 18 (తెలంగాణ పత్రిక) భీమారం మండలం మన్నెగూడెం గ్రామానికి చెందిన పదాల గంగాధర్ (ఆర్.ఎం.పి)క్యాన్సర్ వ్యాధితో బాధపడుతుండగా, భీమారం మండల ఆర్.ఎం.పి. పి.ఎం.పి సభ్యులు 10,000/- రూపాయల నగదును అందించారు. జీవన్ స్వచ్ఛంద సంస్థ వెంకట్రావుపేట అంగడి ఆనంద్ 2000/- రూపాయల నగదును గంగాధర్ కి అందించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు అందె మహేష్, నరహరి, ప్రధాన కార్యదర్శి చిగురు మహేష్, కైలాసం, బక్కురి నరేష్, నాగరాజ్, ఇస్మాయిల్, నరసింహ చారి, గణేష్, చిలుక నరేష్, సతీష్, వేణు తదితరులు పాల్గొన్నారు.



# సి.ఎం.కప్ -2024 పోటీలలో జిల్లాను ప్రథమ స్థానంలో నిలపాలి

## - జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే





**కొమురంభీమ్ ఆసిఫాబాద్ డిసెంబర్ 18, తెలంగాణ పత్రిక** జిల్లా క్రీడాకారులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి సి.ఎం. కప్ -2024 పోటీలలో జిల్లాను ప్రథమ స్థానంలో నిలవాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. సి.ఎం. కప్ -2024 పోటీలలో భాగంగా బుధవారం జిల్లా కేంద్రంలోని ఆదర్శ గిరిజన పాఠశాల మైదానంలో జిల్లాస్థాయి క్రీడా పోటీలను జిల్లా గిరిజన సంక్షేమ అధికారి, జిల్లా యువజన క్రీడాభివృద్ధి అధికారి ఆర్. రమాదేవితో కలిసి క్రీడాజ్యోతిని వెలిగించి క్రీడా పతాకాన్ని ఆవిష్కరించి వాలీబాల్, 800 మీటర్ల పరుగు పందెం పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సి.ఎం. కప్ పోటీలలో భాగంగా జరుగుతున్న జిల్లా స్థాయి పోటీలను విజయవంతం చేయాలని తెలిపారు. గ్రామపంచాయతీ, మండల, మున్సిపల్ స్థాయిలలో పోటీలను ముగించుకొని ఉత్తమ ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను జిల్లా స్థాయి పోటీలకు ఎంపిక చేయడం జరిగిందని తెలిపారు. ఈ పోటీలలో జిల్లాలోని 15 మండలాలు, కాగజ్ నగర్, ఆసిఫాబాద్ మున్సిపాలిటీల జట్లు పాల్గొంటున్నాయని, ఈ పోటీలలో 17 రకాల క్రీడా అంశాలకు సంబంధించి పోటీలు నిర్వహించడం జరుగుతుందని, జిల్లా స్థాయిలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ నెల 27 నుండి జనవరి 2, 2025 వరకు హైదరాబాద్ లో రాష్ట్రస్థాయి పోటీలు నిర్వహించడం జరుగుతుందని, ఈ పోటీలలో జిల్లా క్రీడాకారులు ఉత్తమ ప్రతిభ కనబరిచి జిల్లాను ప్రథమ స్థానంలో నిలపాలని ఆకాంక్షించారు. క్రీడలు ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడంతో పాటు ప్రతిభను మెరుగుపరచుకోవడానికి దోహదపడతాయని, క్రమశిక్షణ అలవడడంతో పాటు దేహదారుఢ్యాన్ని మెరుగుపరుచుకోవచ్చని తెలిపారు. గెలుపు, ఓటములను సమానంగా తీసుకుని క్రీడాకారులు క్రీడా స్ఫూర్తితో పోటీలలో పాల్గొనాలని, 18 సంవత్సరాల వయసు ఉన్న గుకేష్ ప్రపంచ చెస్ ఛాంపియన్షిప్ పోటీలలో విజేతగా నిలిచి దేశానికే గర్వకారణంగా నిలిచాడని అన్నారు. క్రీడలు స్నేహభావంతో పోటీలలో పాల్గొనాలని, ప్రత్యర్థి జట్టులోని క్రీడాకారులను గౌరవించాలని తెలిపారు. అనంతరం క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. ఈ సందర్భంగా క్రీడాకారులు చేసిన ప్రదర్శన అందరిని ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో గిరిజన క్రీడాభివృద్ధి అధికారి మీనారెడ్డి, గిరిజన సంక్షేమ శాఖ అధికారులు, ఫిజికల్ డైరెక్టర్లు, శిక్షకులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# గవర్నర్ పర్యటన ఏర్పాట్లు చెరుకుగా సాగాలి

# అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



**నర్సాపూర్ ప్రతినిధి డిసెంబర్:18( తెలంగాణ దినపత్రిక )**కృషి విజ్ఞాన కేంద్రం ఉప రాష్ట్రపతి జగదీప్ ధన్కడ్, గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ పర్యటన ఏర్పాట్లు చురుకుగా సాగాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులను ఆదేశించారు. బుధవారం క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా. మెదక్ జిల్లా కౌడిపల్లి మండలం తునికి కృషి విజ్ఞాన కేంద్రంలో సభా ప్రాంగణం, మరియు ఎలిప్యాడ్ ను, సేంద్రియ ఉత్పత్తుల ఎగ్జిబిషన్ ఏర్పాటు చేయు స్థలాలను నర్సాపూర్ ఆర్డీవో మహిపాల్ రెడ్డి, ఆర్ అండ్ బి ఈ ఈ సర్దార్ సింగ్, జిల్లా వ్యవసాయ అధికారి గోవింద్, కృషి విజ్ఞాన కేంద్రం సీనియర్ సైంటిస్ట్ డాక్టర్ సంబాజీ దత్తాత్రేయ నల్కర్, కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త డాక్టర్ రవి కుమార్, సంబంధిత అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ముందుగా సీటింగ్ ఏరియా, సభా ప్రాంగణం, ఏలిఫ్యాడ్, సేంద్రియ ఉత్పత్తులు ఎగ్జిబిషన్, తదితర ఏర్పాట్లపై ప్రణాళిక బద్ధంగా అధికారులకు తగు సూచనలు సలహాలు అందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 25న ఉప రాష్ట్రపతి జగదీప్ ధన్కడ్, తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ పర్యటన నేపథ్యంలో సమయం దగ్గర పడుతున్నందున ఏర్పాటు చురుకుగా సాగాలని విజ్ఞాన కేంద్రం నిర్వాహకులు, ప్రభుత్వం తరపున చేస్తున్న ఏర్పాటులపై ప్రణాళిక బద్ధంగా వివరించారు. కౌడిపల్లి మండలం రైతుల భూములలో ఎలిఫాడ్స్ ఏర్పాటు చేయుచున్న సందర్భంలో కార్యక్రమం అనంతరం. వారి భూమిని వారికి అప్పజెప్పాలన్నారు. సేంద్రియ విధానం ద్వారా సాగు చేస్తున్న పంటల వివరాలు రైతులతో ముఖాముఖి కార్యక్రమాలు, ముఖ్య అతిథులను ఆకట్టుకునే విధంగా ఉండాలన్నారు. సేంద్రియ వ్యవసాయంపై 500 మంది రైతులు ఇతర రైతులు-300 మంది, ఈ కార్యక్రమంలో పాల్గొంటారన్నారు. అనంతరం తూప్రాన్ డిఎస్పి వెంకట్ రెడ్డి, నర్సాపూర్ సిఐ జాన్ రెడ్డి, కౌడిపల్లి ఎస్సై రంజిత్ రెడ్డి, సమావేశం ఏర్పాట్లను సందర్శించారు.

# విద్యార్థులకు చదువుతోపాటు క్రీడలు కూడా ముఖ్యం

## -అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్







**నిర్మల్ జిల్లా ప్రతినిధి-తెలంగాణ పత్రిక-డిసెంబర్ 18 :-** పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో మూడవ రోజు కొనసాగుతున్న సీఎం కప్ పోటీలను సందర్శించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, గ్రామీణ స్థాయి విద్యార్థుల్లో ఉన్న క్రీడా నైపుణ్యాలను వెలికితీసేందుకు ఈ సీఎం కప్ పోటీలు దోహదపడతాయని తెలిపారు. అన్ని రంగాల్లో విద్యార్థుల మధ్య ఆరోగ్యకరమైన పోటీ తత్వం ఉండాలన్నారు. క్రీడల ద్వారా శారీరక, మానసిక ఆరోగ్యం మెరుగవుతుంది తెలిపారు. క్రీడాకారులంతా జిల్లా స్థాయిలో ఉత్తమ ప్రదర్శన కనబరిచి, రాష్ట్ర స్థాయిలో జరిగే క్రీడల్లో స్థానం సంపాదించాలని ఆకాంక్షించి, వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. క్రీడాకారులకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా చర్యలు చేపట్టాలని సూచించారు. పట్టణంలోని ఎన్టీఆర్ మినీ స్టేడియంలో మూడవ రోజు జరుగుతున్న పోటీలను జిల్లా జిల్లా యువజన క్రీడల అధికారి శ్రీకాంత్ రెడ్డి, పలువురు అధికారులతో కలిసి సందర్శించారు. ఈ కార్యక్రమంలో డిఎస్పి గంగారెడ్డి, క్రీడాకారులు, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు వార్షిక పరీక్షలకు సన్నద్ధం కావాలి

## జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి



**కొమురంభీమ్ ఆసిఫాబాద్ డిసెంబర్ 18, తెలంగాణ పత్రిక** విద్యార్థులు వార్షిక పరీక్షలకు సన్నద్ధం కావాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి అన్నారు. బుధవారం సిర్పూర్-టి మండలం వేంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసి తరగతి గదులు, వంటశాల, మధ్యాహ్న భోజనం నాణ్యత, పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని, నూతన మెనూ ప్రకారం విద్యార్థులకు పోషక విలువలు కలిగిన ఆహారాన్ని సకాలంలో అందించాలని తెలిపారు. సమ్మేటివ్ అసెస్మెంట్ కు సంబంధించిన 10వ తరగతి విద్యార్థుల ప్రగతి నివేదికలను పరిశీలించి, 10వ తరగతి విద్యార్థులకు భౌతిక శాస్త్రములో వారి పఠన సామర్థ్యాన్ని పరీక్షించారు. విద్యార్థులు ప్రతి రోజు క్రమం తప్పకుండా పాఠశాలకు హాజరు కావాలని, ఉదయము, సాయంత్రం వేళల్లో మరింతగా సాధన చేయాలని, ప్రత్యేక తరగతులలో విద్యార్థులు తమకు కలిగిన సందేహాలను ఉపాధ్యాయులను అడిగి నివృత్తి చేసుకోవాలని, అప్పుడే 10వ తరగతిలో మంచి ఫలితాలు సాధిస్తారని తెలిపారు. అభ్యాన దీపికలలో ఇచ్చినటువంటి ప్రతి ప్రశ్నను సాధన చేయాలని, వార్షిక పరీక్షలను ఉత్తమ ఫలితాలు సాధించి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ క్వాలిటీ కో-ఆర్డినేటర్ ఉప్పులేటి శ్రీనివాస్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మైనార్టీ పాఠశాల వసతి గృహ విద్యార్థుల అనారోగ్యానికి ఫుడ్ పాయిజన్ కారణం కాదు

## -జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

**నిర్మల్ జిల్లా ప్రతినిధి-తెలంగాణ పత్రిక-డిసెంబర్ 18:-** మైనారిటీ పాఠశాల విద్యార్థుల అనారోగ్యంపై ప్రాంతీయ స్థాయి సమన్వయకర్త విచారణ నివేదిక ప్రకారం, నిన్న సాయంత్రం ఐదుగురు విద్యార్థులు స్నాక్స్, ఆహారం అతిగా తీసుకోవడం వల్ల స్వల్ప అనారోగ్యానికి గురి కావడంతో వెంటనే జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రికి తరలించి చికిత్స అందించినట్లు తెలిపారు. జిల్లా వైద్యాధికారి, ఆర్ బి ఎస్ కే బృందం, ప్రత్యేక అధికారి, సారంగాపూర్ మండలం డిప్యూటీ తహసిల్దార్, ఇతర అధికారులు వసతి గృహాన్ని తనిఖీ, చేసి విద్యార్థులతో మాట్లాడి ఎటువంటి ఫుడ్ పాయిజన్ జరగలేదని నిర్ధారించినట్లు తెలిపారు. అధికారులు ఆసుపత్రిలో చికిత్స తీసుకుంటున్న విద్యార్థులను కలిసి వారి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారని, విద్యార్థుల అనారోగ్యానికి ఫుడ్ పాయిజన్ కారణం కాదని, ఫుడ్ పాయిజన్ వదంతులను, అసత్య ప్రచారాలను నమ్మవద్దని కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.

# సిరిసిల్ల జిల్లా ప్రాజెక్టులో 31 అంగన్వాడి కేంద్రాల భవన నిర్మాణాలు మంజూరు



**ఎల్లారెడ్డిపేట మండలం తెలంగాణ పత్రిక డిసెంబర్ 18**ఎల్లారెడ్డిపేట మండల కేంద్రం లో చెందినమండలానికి ఐదు గ్రామాల అంగన్వాడి కేంద్రాల భవన నిర్మాణానికి భూమి పూజకేకే మహేందర్ రెడ్డి,కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ మరియు పై అధికారులకు కృతజ్ఞతలు తెలిపిన సి.డి.పి.ఓసి.డి.పి.ఓ గుర్రం ఉమారాణి మరియు కేకే మహేందర్ రెడ్డి చేతుల మీదుగా భూమి పూజరాజన్న సిరిసిల్ల జిల్లా: ఎల్లారెడ్డిపేట మండలం బొప్పాపూర్ గ్రామంలో నూతనంగా మంజూరైన అంగన్వాడి కేంద్రానికి సి.డి.పి.ఓ గుర్రం ఉమారాణి, సిరిసిల్ల కాంగ్రెస్ పార్టీ శాసనసభ ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డి చేతుల మీదుగా భూమి పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు.సి.డి.పి.ఓ గుర్రం ఉమారాణి మాట్లాడుతూ... సిరిసిల్ల జిల్లా ప్రాజెక్టు తరఫున 31 అంగన్వాడి కేంద్రాల భవన నిర్మాణానికి ఒక్కో అంగన్వాడికి 12 లక్షల నిధులు మంజూరు అయ్యాయని (8 లక్షలు %వీ+చీ=జు+టా%,2 లక్షలు 15 వ ఆర్థిక సంఘం నిధులు,2 లక్షలు %ఔణ,జఔ% నిధులు), నిధులు మంజూరుకు సహకరించిన కేకే మహేందర్ రెడ్డి, కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ మరియు పై అధికారులకు సి.డి.పి.ఓ కృతజ్ఞతలు తెలిపారుఈ కార్యక్రమంలో ఎల్లారెడ్డిపేట మండల సూపర్వైజర్ నాంపల్లి రాజేశ్వరి, ఎమ్మార్వో రామచంద్రం, డిప్యూటీ ఎమ్మార్వో బొబ్బిలి సత్యనారాయణ,కార్యదర్శి పంతులవారి సంతోష్ స్పెషల్ ఆఫీసర్ సంతోష్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దొమ్మాటి నర్సయ్య, మండల అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి,తాజా మాజీ సర్పంచ్ కొండాపురం బాల్రెడ్డి, జిల్లా మైనార్టీ అధ్యక్షులు షేక్ సాహెబ్, ఎల్లారెడ్డిపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ షేక్ సబేరా బేగం-గౌస్ బాయ్, గంభీరావుపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొమిరిశెట్టి విజయ- తిరుపతి పటేల్,కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు చల్ల పద్మారెడ్డి, మాజీ అధ్యక్షులు కొంగరి కిష్టారెడ్డి, నంది కిషన్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు పొత్తూరి శివకుమార్ గౌడ్, ప్రైమరీ స్కూల్ హెడ్మాస్టర్ సయ్యద్ సాదియా, అంగన్వాడీ టీచర్ బొప్పవరం పద్మ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సుడిది రాజేందర్, మేడిపల్లి రవి తదితరులు పాల్గొన్నారు

# ట్రాఫిక్ పెట్రోలింగ్ మోటార్ సైకిల్ లో ప్రారంభం

## - పట్టణ సీఐ చంద్రశేఖర్ రెడ్డి



**తెలంగాణ పత్రిక కామారెడ్డి జిల్లా ప్రతినిధి డిసెంబర్ 18:**కామారెడ్డి పట్టణంలో రెండు ట్రాఫిక్ పెట్రోలింగ్ మోటార్ సైకిల్ లను,ఒక బ్లూకోల్ట్ ను ప్రారంభించడం జరిగిందని పట్టణ సిఐ చంద్రశేఖర్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కామారెడ్డి పట్టణంలో రోజురోజుకు పెరుగుతున్న ట్రాఫిక్ రద్దీ దృష్ట్యా, పట్టణము విస్తరిస్తున్న కారణంగా, నేరాలను అదుపు చేయుటకు గాను జిల్లా ఎస్పీ ఆదేశానుసారంగా పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో రెండు ట్రాఫిక్ పెట్రోలింగ్ మోటార్ సైకిల్ లను, అశోక్ నగర్, స్నేహపురి కాలనీ, శ్రీరామ్ నగర్, వివేకానంద కాలనీ, శ్రీనివాస్ నగర్, మొ.గు. కాలనీలను కలుపుకొని ఒక బ్లూకోల్ట్ రెండు షిఫ్ట్ లు 24 గంటలు అందుబాటులో ఉండేట్లుగా బుధవారం నుండి ప్రారంభించడం జరిగిందన్నారు. పట్టణంలో ఉన్న ముఖ్యమైన చౌరస్తాలలో ట్రాఫిక్ కి ఇబ్బంది కలగకుండా ఉండేందుకు గాను, అశోక్ నగర్ ఎక్స్ రోడ్, నిజాంసాగర్ ఎక్స్ రోడ్, పాత బస్టాండ్, రామారెడ్డి చౌరస్తా, సుభాష్ రోడ్డు నందు ట్రాఫిక్ నీ క్రమబద్ధీకరించేందుకు సిబ్బందిని నియమించడం జరిగిందని, కావున ప్రజలందరూ పోలీసు వారి యొక్క సేవలను వినియోగించుకోవాలని, పోలీస్ వారికి విధి నిర్వహణలో తప్పనిసరిగా ప్రజలు సహకరించాలని కోరుతున్నాము అన్నారు.

# కుమార్తె జన్మదినం సందర్భంగా

# రక్తదానం చేయడం అభినందనీయం

## -రక్తదానంతో ఆదర్శంగా నిలుస్తున్న రక్తదాత ఎడ్ల రాజు.

## -ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్, రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు.

**తెలంగాణ పత్రిక కామారెడ్డి జిల్లా ప్రతినిధి డిసెంబర్ 18:**కామారెడ్డి జిల్లా టేక్రియాల్ గ్రామానికి చెందిన ఎడ్ల రాజు వారి కుమార్తె ఎడ్ల జ్ఞాన శ్రీ జన్మదిన సందర్భంగా రక్తదానం ఎంతో అభినందనీయమని ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్,రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు అన్నారు.ఈ సందర్భంగా డాక్టర్ బాలు మాట్లాడుతూ ఎడ్ల రాజు ఓ నెగటివ్ రక్తం కలిగిన రక్తదాత అని చాలా సందర్భాల్లో అత్యవసర పరిస్థితుల్లో ఉన్న వారికి సకాలంలో రక్తాన్ని అందజేసి మానవత్వాన్ని చాటడం జరిగిందని,అదేవిధంగా ఈ రోజు తన కుమార్తె ఎడ్ల జ్ఞాన శ్రీ జన్మదినము సందర్భంగా రక్తదానం చేయడం సమాజానికి స్ఫూర్తిదాయకంగా నిలుస్తుందని అన్నారు,వీరిని స్ఫూర్తిగా తీసుకొని రక్తదానానికి ముందుకు రావాలని అన్నారు.రక్తదానానికి మించిన దానం ప్రపంచంలో మరొకటి లేదని రక్తానికి ప్రత్యామ్నాయ మార్గాలు లేవని మంచి మనసుతో రక్తదానానికి ముందుకు వచ్చి ప్రాణదాతలుగా నిలవాలని అన్నారు.రక్తదాత ఎడ్ల రాజుకు ఐవీఎఫ్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ ఉప్పల శ్రీనివాస్ గుప్తా తరపున అభినందనలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో శ్రీశైలం,చంద్ర గౌడ్ బ్లడ్ బ్యాంక్ సిబ్బంది జీవన్, వెంకటేశ్ లు పాల్గొనడం జరిగింది.




# పర్లపల్లి నాగరాజును అభినందించిన కవ్వంపల్లి

## - యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన పర్లపల్లి నాగరాజుకు శాలువాతో సత్కారం



**హుజురాబాద్ డిసెంబర్ 18 (తెలంగాణ పత్రిక)**ఇటీవల జరిగిన యువజన కాంగ్రెస్ ఎన్నికలలో జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన పర్లపల్లి నాగరాజు గారిని జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు మానకొండూరు శాసనసభ్యులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ గారు శాలువా కప్పి సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. యువకుల సమస్యలు తెలుసుకొని పరిష్కారం దిశగా కృషి చేయాలని ఎమ్మెల్యే నాగరాజు కు సూచించారు ఈ సందర్భంగా పర్లపల్లి నాగరాజు మాట్లాడుతూ యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా నియామకమైన తర్వాత మొట్ట మొదటిసారి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి మానకొండూరు శాసనసభ్యులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ గారిని కలిసి ఆశీస్సులు తీసుకోవడం ఆనందంగా ఉందని అన్నారు కచ్చితంగా యువకుల సమస్యలపై దృష్టి సారించి వాటిని పరిష్కరించడానికి తన వంతు కృషి చేస్తానని యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఎన్నికవ్వడం మరింత బాధ్యతను పెంచిందని అన్నారు ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ జిల్లా నాయకులు టేకుల శ్రావణ్,చెంచల మణిదీప్, ఆకునూరి అజిత్,అన్వేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఆగి ఉన్న కారుపై దుండగుల దాడి, బంగారు అపహరణ



**పెబ్బేరు, డిసెంబర్18 ( తెలంగాణ పత్రిక)**పెబ్బేరు పట్టణ శివారు పాలిటెక్నిక్ కళాశాల ఎదురుగా ఉన్న మూత్రశాలల వద్ద ఆగి ఉన్న కారుపై గుర్తుతెలియని దుండగులు కత్తులు,రాళ్లతో దాడి చేసి బంగారం చోరీ చేసి దారి దోపిడీకి పాల్పడ్డారు.స్థానికులు, బాధితులు తెలిపిన వివరాల ప్రకారం జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలం కూజన్ కొత్తూరు గ్రామానికి చెందిన 3 కుటుంబాలకు చెందిన 8 మంది తిరుపతి, అరుణాచలం తదితర తీర్థయాత్రలకు వెళ్లి తిరిగివస్తున్నారు.ప్రయాణం చేసి అలసిపోగా నిద్రపోదామని,వనపర్తి జిల్లా పెబ్బేరు పట్టణ శివారులోని పాలిటెక్నిక్ కళాశాల ఎదురుగా ఉన్న భారీ వాహనాలు నిలిపే స్థలంలో కారుని ఆపారు.అర్ధరాత్రి సమయంలో కొందరు దుండగులు అకస్మాత్తుగా కత్తులు,రాళ్లతో దాడి చేసి కారులో ఉన్న 8 మంది వద్ద 14 తులాల బంగారం చోరీ చేశారు.వెహికిల్ టాప్ పైన ఉన్న బ్యాగులను ఎత్తుకెళ్లారు. బండిలో ఉన్న మగవారు దుండగులపై ప్రతి దాడి చేయగా వారు రాళ్ళతో దాడిచేశారు.తెల్లవారుజామున 3:30 గంటలకు ఘటన జరిగింది. వెంటనే బాధితులు 100 కు డయల్ చేయగా స్పందించిన పోలీసులు వెంటనే ఘటనా స్థలానికి చేరుకున్నారు.ముగ్గురు తీవ్రంగా గాయపడగా మహిళలకు మెడలపై గాట్లు పడి స్వల్పంగా గాయపడ్డారు.క్షతగాత్రులను 108 వాహనంలో వనపర్తి జిల్లా ఆసుపత్రికి తరలించారు.ఘటనా స్థలాన్ని వనపర్తి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ పరిశీలించారు.వనపర్తి డీఎస్పీ వెంకటేశ్వర్ రావు, సీఐ రాంబాబు,ఎస్ఐ హరిప్రసాద్ రెడ్డిలు ఘటనా స్థలాన్ని పరిశీలించి విచారణ చేపట్టారు.క్లూస్ టీమ్ వారు రక్తపు మరకలు,వేలిముద్రలు వంటి వివరాలను సేకరించారు.

# ప్రజలకు ఎల్లప్పుడూ అండగా పోలీస్ శాఖ

### ప్రజల సంక్షేమం, అభివృద్ధి కోసం నిరంతరం కృషి
### రామగుండం పోలీస్ కమిషనర్ ఎం శ్రీనివాస్
### ఐపీఎస్, ఐజిమావోయిస్టు ప్రభావిత ప్రాంతంలో
### మెగా హెల్త్ క్యాంప్



**మంచిర్యాల జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 18 (తెలంగాణ పత్రిక):-** ప్రజల సమస్యలు, అవసరాల కోసం, భద్రత కోసం ఒక అన్నలాగా, కుటుంబ పెద్దలాగా పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని రామగుండం పోలీస్ కమిషనర్ ఎం శ్రీనివాస్ ఐపీఎస్, ఐజి తెలిపారు. జిల్లాలోని మారుమూల మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో నీల్వాయి పోలీసుల ఆధ్వర్యంలో బుధవారం దస్నాపూర్ (క్రాస్ రోడ్ వద్ద గల ఆశ్రమ పాఠశాలలో నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై, వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఈ వైద్య శిబిరంలో వేమనపల్లి మండలం కల్లంపల్లి, రాజారాం, సంపుటం, దస్నాపూర్, గొర్లపల్లి, కొత్త కాలనీ, జిల్లెడ, జక్కేపల్లి, బుయ్యారం, రాచర్ల, ముల్కల్ పేట్, ముక్కిడి గూడెం, సీతారాం, చామనపల్లి, బద్దంపల్లి, బమ్మెనా, ఒడ్డుగూడెం, నాగారం, కేతన్ పల్లి, కల్మల్ పేట్ గ్రామాలను చెందిన సుమారు 800 మంది ప్రజలు వైద్య శిబిరానికి హాజరు కాగా వారికి అన్ని విభాగాలలో నిపుణులైన వైద్య బృందం సహాయంతో వైద్య పరీక్షలు నిర్వహించి, ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సిపి శ్రీనివాస్ మాట్లాడుతూ, మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో నివసించే ప్రజల సంక్షేమం, అభివృద్ధి కొరకే కమిషనరేట్ పోలీస్ శాఖ నిరంతరం శ్రమిస్తుందన్నారు. అనారోగ్య సమస్యలతో బాధపడుతూ, మారుమూల ప్రాంతాల్లో నివసిస్తున్న ప్రజలు ప్రజా శ్రేయస్సును, ప్రజల సమస్యలను దృష్టిలో ఉంచుకుని, వైద్య శిబిరాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. ఆదివాసి గ్రామస్తులకు, మహిళలకు పోలీసులపై ఉన్న సదాభిప్రాయాన్ని, ప్రభుత్వం పట్ల ఉన్న నమ్మకాన్ని మరింత పెంపొందేలా గ్రామస్తుల సహకారంతో ఇలాంటి కార్యక్రమాలను నిరంతరం కొనసాగిస్తామన్నారు. మారుమూల ఆదివాసీ గ్రామాల్లో అభివృద్ధికి, చాలా దూరంగా బ్రతుకుతున్న ఆదివాసీలను అభివృద్ధి మార్గం వైపు పయనించేలా పోలీసు శాఖ నిరంతరం కృషి చేస్తుందన్నారు. ఎవరైనా అనుమానస్పద వ్యక్తులు తమ గ్రామంలో కనిపించినా పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. పోలీసులు ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ, వారి సమస్యలను చట్ట పరిధిలో పరిష్కరించి, ప్రజలు తమ ప్రశాంతమైన జీవితాన్ని శాంతియుత వాతావరణంలో గడిపేలాగా చూడడమే పోలీసుల ప్రధాన లక్ష్యమని తెలిపారు. చదువు, క్రీడల్లో ప్రతిభ కలిగిన యువకులను ప్రోత్సహించడానికి, పోలీస్ శాఖ, అదేవిధంగా ప్రభుత్వం తోడుగా ఉంటుందన్నారు. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే నిషేధిత మావోయిస్టులకు ఎలాంటి సహాయ సహకారాలు అందించకూడదని సూచించారు. ఎలాంటి సమస్యలు ఉన్నా స్థానిక పోలీసు అధికారులకు పల్లె నిద్ర కార్యక్రమంలో భాగంగా మీ వద్దకు వచ్చిన అధికారులకు తెలియజేస్తే, వాటిని పరిష్కరించడం జరుగుతుందని తెలియజేశారు. గ్రామాల్లోని యువత బాగా చదువుకుని మంచి ఉద్యోగాల్లో చేరి, ఏజెన్సీ ప్రాంత అభివృద్ధికి తోడ్పడాలని, తమ గ్రామానికి, జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని కోరారు.



అనంతరం అక్కడ పాల్గొన్న ప్రజల సమస్యలను స్వయంగా అడిగి తెలుసుకుని, ఆ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. అనంతరం వృద్ధులకు దుప్పట్లను, యువతకు వాలీబాల్ కిట్లను పంపిణి చేశారు. ఈ సందర్భంగా మెగా వైద్య శిబిరంలో కార్యక్రమంలో పాల్గొన్న ప్రజలకు భోజన సౌకర్యం కల్పించడం తో పాటు వైద్య సేవలు అందించడానికి వచ్చిన వైద్యులు, వారి బృందానికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ అడ్మిన్ సి రాజు, జైపూర్ ఏసీపీ వెంకటేశ్వర్లు, చెన్నూరు రూరల్ సిఐ సుధాకర్, చెన్నూర్ టౌన్ ఇన్స్పెక్టర్ రవీందర్, నీల్వాయి ఎస్ఐ శ్యామ్ పటేల్, కోటపల్లి ఎస్ఐ రాజేందర్, జైపూర్ ఎస్ఐ శ్రీధర్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



## హన్మజీ పెట్ గ్రామాన్ని మండల కేంద్రంగా ఏర్పాటు చేయాలి

### చందూరి హన్మాండ్లు బీజేపీ
### కామారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి



**బాన్సువాడ ఆర్ సి డిసెంబర్ 18 తెలంగాణ పత్రికకామారెడ్డి జిల్లా** బాన్సువాడ నియోజకవర్గం బాన్సువాడ గ్రామీణ మండలం లోని హన్మజీ పేట్ గ్రామాని బి ఆర్ ఎస్ ప్రభుత్వం లో మండలానికి సంబంధించిన ప్రక్రియ మొదలై మధ్యలోనే ఆగిపోయింది అపుడే సార్వత్రిక ఎన్నికలు నోటిఫికేషన్ విడుదలైంది కావున హన్మజీపేట్ మండలం ప్రక్రియ ఆలస్యం అయినందున స్థానిక ఎలక్షన్స్ కు ముందుగానే హన్మజీ పెట్ గ్రామం నీ మండల కేంద్రం గా ఏర్పాటు చేయాలి నిన్న జరిగిన శాసన సభలో కొందరు శాసన సభ్యులు ఆయా నియోజకవర్గ పరిధిలోని గ్రామాలను మండలం గా ప్రకటించమని శాసన సభలో తెలపడం జరిగింది కావున ఎన్నో రోజుల నుండి హన్మజీ పేట్ గ్రామని మండలం గా ప్రకటిస్తారేమోన్నని గ్రామ ప్రజలు ఎదురు చూస్తున్నారు కావున బాన్సువాడ శాసనసభ్యులు పోచారం శ్రీనివాసరెడ్డి ఆ దిశగా ప్రయత్నం చేయాలని కోరుతున్నాము ఇంకో విషయం గత కొంతకాలం క్రితం నేడు వ్యవసాయ ఆగ్రో ఆగ్రో ఇండస్ట్రీస్ కార్పొరేషన్ చైర్మన్ గా ఉన్న కాసుల బాల్ రాజు హన్మజీ పేట్ గ్రామానికి ఒక్క కార్యక్రమనికి వచిన్నపుడు మా కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత హన్మాజిపేట్ గ్రామని మండలం గా ప్రకటిస్తాం అని చెప్పడం జరిగింది కావున వారు కూడా ఈ విషయం లో ప్రయత్నం చేయాలని కోరుతున్నాము.

## బొప్పాపూర్ గ్రామంలో ట్రాక్టర్ సామాన్లు దొంగతనం

### వరుస దొంగతనాలతో
### భయభ్రాంతులకు గురవుతున్న గ్రామస్తులు

**ఎల్లారెడ్డిపేట మండలం తెలంగాణ పత్రిక డిసెంబర్ 18రాజన్న సిరిసిల్ల జిల్లా:** ఎల్లారెడ్డిపేట మండలం కేంద్రంలోని బొప్పాపూర్ గ్రామంలో బుధవారం అర్ధరాత్రి భారీ దొంగతనం జరిగింది, మొడుసు వెంకటేష్ (29) తండ్రి తిరుపతిరెడ్డి కి సత్తపీరీల దర్గా వద్ద వ్యవసాయ భూమి కలదు వీరి యొక్క ట్రాక్టర్ %ూ్రా 15 దీవీ% 8499 నంబర్ గల ట్రాక్టర్ మంగళవారం రోజున పొలం దున్ని ఈ యొక్క ట్రాక్టర్ ను పొలంలో వదిలి ఇంటికి రావడం జరిగింది నేడు ఉదయం



వెంకటేష్ పొలం దున్నేందుకు వెళ్లగా ట్రాక్టర్ యొక్క బ్యాటరీ, సెల్ఫ్ మోటర్, లివర్ పట్టీలు సుమారు 20వేల రూపాయల ఖరీదు చేసే సామాన్లు గుర్తుతెలియని వ్యక్తులు దొంగతనం చేయగా వెంకటేష్ వెంటనే పోలీస్ స్టేషన్కు వెళ్లి పోలీసులకు ఫిర్యాదు చేశాడు, పోలీసులు దర్యాప్తు చేసి కేసు నమోదు చేస్తామని తెలిపారని బాధితుడు తెలిపారు

# ROR చట్ట ఆమోదం ఆదివాసీలకు చీకటి రోజు..

### జి ఎస్పీ దీక్షకు మద్దతు ప్రకటించిన ఏ ఎన్ ఎస్ రాష్ట్ర అధ్యక్షులు కొర్స నర్సింహా మూర్తి...

**వెంకటాపురం (తెలంగాణ పత్రిక) డిసెంబర్ 18** షెడ్యూల్డ్ చట్టాల పైన ఉక్కు పాదం మోపుతూ ఆదివాసీల భూమి హక్కును కాల రాస్తూ ఉన్న రేవంత్ రెడ్డి ప్రభుత్వం పైన ఏ ఎన్ ఎస్ రాష్ట్ర అధ్యక్షులు కొర్స నర్సింహా మూర్తి మండిపడ్డారు. జీఎస్పీ ఆధ్వర్యంలో పూనెం సాయి చేపట్టిన రిలే నిరాహార దీక్షకు నర్సింహా మూర్తి సంపూర్ణ మద్దతు ప్రకటించారు. దండ వేసి మూడో రోజు దీక్ష ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పైన కీలక వ్యాఖ్యలు చేశారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం బుధవారం అసెంబ్లీ లో ప్రవేశ పెట్టిన బిల్లు గిరిజనుల అస్థిత్వాన్ని బొంద పెట్టే విధంగా ఉ ఒదని అన్నారు. 2020 లో కేసీఆర్ తెచ్చిన భూ చట్టాన్ని షెడ్యూల్డ్ ఏరియాలో యదా తదంగా కొనసాగిస్తూ ఉన్నారని ధ్వజం ఎత్తారు. ఆనాడు ఎల్ టి ఆర్ చట్టాన్ని ఉల్లంఘించి గిరిజనేతరులకు ఇచ్చిన భూమి హక్కులకు కొనసాగింపు గా రైట్స్ ఆఫ్ రికార్డ్స్ చట్టం ఉ ఒదన్నారు. కెసిఆర్ నియంతృత్వ వారసత్వ విధానాన్ని రేవంత్ రెడ్డి కొనసాగిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా గిరిజనుల అంత కాంగ్రెస్ పార్టీ పక్షాన నిలబడ్డారని తెలిపారు. కానీ రేవంత్ రెడ్డి గిరిజనులకు వెన్నుపోటు పొడిశాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. నూతన భూ చట్టం లో గ్రామ కంఠ భూములకు, అక్రమంగా గిరిజనేతరుల సాగులో భూములకు హక్కులు షెడ్యూల్ ఏరియాలో కల్పించడం అంటే గిరిజనులను నయ వంచన చేయడమే అన్నారు. ఈ బిల్లు, అప్పీల్ మరియు రివిజన్ అధికారుల ద్వారా విచారణల కోసం 1908 సివిల్ ప్రొసీజర్ కోడ్ సిపిసి నుండి నిబంధనలను వర్తింపజేస్తుంది. అయితే షెడ్యూల్డ్ ప్రాంతాలకు సి.పి.సి. సి పి సి. వర్తించదు, ఇక్కడ సివిల్ వివాద విచారణ కోసం ఏజెన్సీ రూల్స్, 1924 అమలులో ఉన్నాయి అని తెలియజేసారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీ ప్రవేశ పెట్టిన %=ూ=% చట్టం బిల్లును తక్షణమే ఉప సంహరించు కోవాలని డిమాండ్ చేశారు. కొమరం భీమ్ కాలని ఆదివాసీలు సాగు చేసుకుంటున్న భూమి పైన కుట్ర చేసి ఆడవాళ్ళ పైన అత్యంత పాశవికంగా దాడి చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆదివాసీ మహిళల పైన దాడి చేస్తే ఏ ఒక్క రాజకీయ పార్టీ అండగా నిలవలేదన్నారు. వలస గిరిజనేతరులకు పదవులో ఇచ్చే రాజకీయకులు ఆదివాసీలను వలస వాదులు అనడం దుర్మార్గమైన చర్య అన్నారు. ఆదివాసీలు ఈ దేశంలో ఎక్కడున్నా ఆదివాసీలే అన్నారు. సాగులో



ఉన్న భూములను గుంజుకొని పల్లెప్రకృతి వనాన్ని ఏర్పాటు చేయడం లో గిరిజనేతరుల కుట్ర దాగి ఉందన్నారు. 145 సెక్షన్ తహసీల్దార్ పెట్టడం లో అంతర్యం ఏమిటన్నారు. గిరిజనేతరుల కబ్జాలో ఉన్న భూముల పైన 145 సెక్షన్ ఎందుకు పెట్టడం లేదో ఆదివాసీలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. పూనెం సాయి చేస్తున్న దీక్షను భగ్నం చేయాలని చూస్తే ఉపేక్షించేది లేదన్నారు. కొమరం భీమ్ ఆదివాసీలు చేస్తున్న పోరాటం న్యాయమైనది అన్నారు. తహసీల్దార్ స్పందించి ఆదివాసీలకు న్యాయం చేయాలన్నారు. నాయకులు మహేష్, రవి, ప్రజలు పాల్గొన్నారు.

# ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

### జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి

**డిసెంబర్ 18, 2024:** ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి అన్నారు. బుధవారం జిల్లాలోని సిర్పూర్– టి మండల కేంద్రంలోని సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా సందర్శించి ఆసుపత్రిలోని వార్డును, మందుల నిల్వలు, రిజిస్టర్లు, పారిశుద్ధ్య నిర్వహణ, రోగులకు అందించే భోజనం నాణ్యత, పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని తెలిపారు. ఆసుపత్రి పరిసరాలలో పారిశుద్ధ్య నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని, అవసరమైన మందులను అందుబాటులో ఉంచుకోవాలని, వైద్యులు, సిబ్బంది విధుల పట్ల సమయపాలన పాటిస్తూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని తెలిపారు. అనంతరం



రోగులతో మాట్లాడుతూ వారికి అందిస్తున్న వైద్య సేవలు, భోజనం ఇతర వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి పర్యవేక్షకులు కేశవరావు, మండల పరిషత్ అభివృద్ధి అధికారి సత్యనారాయణ,హౌ డా. అనూష, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ళ సర్వే వేగవంతం చేయండి

### -జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్



**తెలంగాణ పత్రిక కామారెడ్డి జిల్లా ప్రతినిధి డిసెంబర్ 18:** ఇందిరమ్మ ఇళ్ళ సర్వే వేగవంతం చేయాలనీ జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. బుధవారం రామా రెడ్డి మండలం పోసాని పేట్ గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ళ సర్వే తీరును కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా



కలెక్టర్ మాట్లాడుతూ, ఇళ్ళ సర్వే కు సంబంధించిన యాప్ లో లబ్ధిదారురాలు యొక్క సమాచారం, ప్రస్తుతం ఇంట్లో నివసిస్తున్న ఫోటో, భూముల వివరాలు, కుటుంబ వివరాలు, వితంతువులు, దివ్యాంగులు ఉంటే వారి వివరాలు నమోదు చేయాలని తెలిపారు. ప్రతీ రోజూ 20 నుండి 30 ఇండ్ల వరకు సర్వే చేయాలని తెలిపారు. సర్వే పనులను వేగంగా నిర్వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ సువర్ణ, ఎంపీడీఓ తిరుపతి రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# మాలెపు ధనుష్ రెడ్డి సంప్రియ యొక్క రిసెప్షన్ హాజరైన

### మాజీ ఎమ్మెల్యే ఏనుగు రవీందర్ రెడ్డి
### కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ బాన్సువాడ

**బాన్సువాడ ఆర్ సి డిసెంబర్ 18 తెలంగాణ పత్రికకామారెడ్డి జిల్లా** బాన్సువాడ పట్టణంలో రెడ్డి సంఘంలో మాలెపు వెంకట్రెడ్డి వనజ ద్వితీయ పుత్రునివివాహ అనంతర విందుకు హాజరై నూతన వధూవరులను లక్ష్మీనరసింహ కళ్యాణం మండపం లో ఆశీర్వదించిన ఏనుగురవీందర్ రెడ్డి. ఈ కార్యక్రమంలో నూతన మార్కెట్ కమిటీ చైర్మన్ మంత్రి అంజవ్వగణేష్,ఆల్ఇండియాబంజారా సేవా సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ప్రతాప్ సింగ్ రాథోడ్,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పాతబాలక్రిష్ణ,కాంగ్రెస్ పార్టీ టౌన్ ప్రెసిడెంట్ మాసానికి చంద్రశేఖర్ రెడ్డి,పట్లోళ్ల దేవేందర్ రెడ్డి,వర్ని మండల్ యూత్అధ్యక్షులు హర్షవర్ధన్ బాన్సువాడమండల కాంగ్రెస్ యూత్ అధ్యక్షులు భానుగౌడ్,డిసిసిబి జిల్లా డైరెక్టర్ కమలాకర్ రెడ్డి,సీనియర్ నాయకులు



మాసాని శ్రీనివాస్ రెడ్డి, పఠాన్ అంజాత్ ఖాన్ ఇబ్రహీంపేట్ కాంగ్రెస్అధ్యక్షులు బండి సాయిలు,మాజీ సర్పంచ్లు బోనాల సుభాష్,రూప్ సింగ్,మైనార్టీనాయకులు రఫిక్.బోర్లం మాజీ సదర్ గడిగే హైమద్, అక్బర్,లాయక్,మజీద్ సెక్రెటరీ సయ్యద్ మంజూర్ రంజిత్ కుమార్ గుజ్జరి కొద్దారం నవీన్ రెడ్డి,అంబర్ సింగ్ తదితరులు పాల్గొనడం జరిగింది.

# రాజ్ భవన్ ముట్టడి కార్యక్రమంలో పాల్గొన్న ఆగ్రో ఇండస్ట్రీ చైర్మన్ కాసుల



**బాన్సువాడ ఆర్ సి డిసెంబర్ 18 తెలంగాణ పత్రిక** ఏఐసీసీ పిలుపుమేరకు తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి, పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ అధ్యక్షతన బుధవారం హైదరాబాద్లోని రాజ్భవన్ ముట్టడి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో



తెలంగాణ రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ చైర్మన్ కాసుల బాలరాజు,కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కైలాస్ శ్రీనివాస్, వడ్డేపల్లి సుభాష్ రెడ్డి,మాజీ జడ్పీటీసీ నా రెడ్డి మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బ్యాంకు లింకేజి, శ్రీనిధి రుణాల పంపిణీ త్వరితగతిన చేపట్టాలి

### -జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన

తెలంగాణ పత్రిక కామారెడ్డి జిల్లా ప్రతినిధి డిసెంబర్ 18:బుధవారం కలెక్టరేట్ ఛాంబర్ లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ తో కలిసి సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో మహిళా సంఘాలకు బ్యాంకు లింకేజి, శ్రీనిధి ద్వారా అర్హత కలిగిన సంఘాలకు రుణాలనువచ్చే జనవరి 31 లోగా టార్గెట్ ప్రకారం రుణాలను పంపిణీ చేపట్టాలని తెలిపారు. 250 కోట్ల రుణాలు పంపిణీ టార్గెట్ ఉందని, లక్ష్యానికి అనుగుణంగా పంపిణీ చేయాలని తెలిపారు. అదే విధంగా రుణాల పంపిణీ తో పాటు రికవరీ వంద శాతం చేయాలని తెలిపారు.క్షేత్ర స్థాయి సిబ్బందితో సమీక్షించాలని, రికవరుల పై ప్రత్యేక శ్రద్ధ కనబరాచాలని తెలిపారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్



శ్రీనివాస్ రెడ్డి, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి సురేందర్, డి. పి. ఎం. రవీందర్ పాల్గొన్నారు.

# దిల్ రాజు సత్కరించిన ఆగ్రో ఇండస్ట్రీస్ కార్పొరేషన్ చైర్మన్

**బాన్సువాడ ఆర్ సి డిసెంబర్ 18 తెలంగాణ పత్రిక** తెలంగాణ రాష్ట్ర సినిమాటోగ్రఫీ



చైర్మన్ గా పదవీ బాధ్యతలు స్వీకరించిన దిల్ రాజును బుధవారం ఆగ్రో ఇండస్ట్రీస్ కార్పొరేషన్ ఛైర్మన్ కాసుల బాలరాజ్ కలిశారు. ఆయనతో పాటు కాంగ్రెస్ సీనియర్ నేత వడ్డేపల్లి సుభాష్ రెడ్డి ఉన్నారు. ఈ సందర్భంగా దిల్ రాజును పుష్పగుచ్చం అందజేసి శాలువతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# రాష్ట్ర బీసీ రాజ్యాధికార సమితి కార్యవర్గ సభ్యులుగా యెల్లె బాబురావు నియామకం..



(గంభీరావుపేట తెలంగాణ పత్రిక డిసెంబర్ 18) మంగళవారం రోజున హైదరాబాద్ లోని కేంద్ర బిసి రాజ్యాధికార సమితి కార్యాలయం లో రాష్ట్ర అధ్యక్షులు దాసు సురేష్ సమక్షంలో పలువురు బీసీ నాయకులు చేరినారు ఇట్టి కార్యక్రమం లో బిసి రాజ్యాధికార సమితి కార్యవర్గ సభ్యులు రాజన్న సిరిసిల్ల జిల్లా కన్వీనర్ మేర్గు నాగభూషణం రాష్ట్ర నాయకులు యెల్లె బాలకృష్ణ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు అనంతరం మండలం కు చెందిన బీసీ నాయకులు యెల్లె బాబురావు యెల్లె దేవేందర్ యెల్లె గంగారాం మేర్గు రమేష్ శ్రీగాధ గణేష్ యెల్లె దేవేందర్ సామలేటి రాజేందర్ బిసి రాజ్యాధికార సమితి లొ చేరారు వీరందరికి అధ్యక్షులు దాసు సురేష్ కండువా కప్పి పార్టీ లోకి ఆహ్వానించినారు యెల్లె బాబురావు కు బీసీ రాజ్యాధికార సమితి లొ కార్యవర్గ సభ్యులు గా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా పలువురు బీసీ నాయకులు యెల్లె బాబురావును అభినందిస్తూ హర్షం వ్యక్తం చేశారు

# ఉచిత క్యాన్సర్ నిర్ధారణ కార్యక్రమం

**- ప్రజలు అందరూ క్యాన్సర్ నిర్ధారణ వైద్య పరీక్షలు చేయించుకోవాలి**

**- వనపర్తి జిల్లాకు ఖరీదైన వైద్య పరికరాలు తెచ్చి క్యాన్సర్ వైద్య పరిక్షలు ఉచితం**

**- వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**



వనపర్తి జిల్లా ప్రతినిధి డిసెంబర్ 18 తెలంగాణ పత్రిక యం.ఎన్.జె క్యాన్సర్ ఆసుపత్రి ద్వారా వనపర్తి జిల్లాలో ఏర్పాటు చేసిన ఉచిత క్యాన్సర్ నిర్ధారణ కార్యక్రమాన్ని ప్రారంభించిన జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి జిల్లాలో క్యాన్సర్ అనుమానిత మహిళలకు హైదారాబాద్ లోని ప్రముఖ యం.ఎన్.జె క్యాన్సర్ ఆసుపత్రి ద్వారా ఉచిత క్యాన్సర్ నిర్ధారణ పరీక్షల కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి బుధవారం ఉదయం మున్సిపల్ కార్యాలయంలో అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్,మున్సిపల్ చైర్మన్ పి మహేష్,సన చారిటబుల్ ట్రస్టు వ్యవస్థాపకులు సురభి సత్తయ్య, సురభి నర్సమ్మ లతో కలిసి ప్రారంభోత్సవం చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సన చారిటబుల్ ట్రస్ట్ సహకారంతో యం.ఎన్.జే క్యాన్సర్ హాస్పిటల్ యాజమాన్యం కోట్ల రూపాయల విలువ చేసే మామోగ్రమి యంత్రాలను బుధవారం రోజు జిల్లాకు తీసుకురావడం జరిగిందన్నారు. మున్సిపల్ పారిశుధ్య మహిళా సిబ్బంది,ఇతర గ్రామాల్లోని క్యాన్సర్ అనుమానిత మహిళలను 102 వాహనం ద్వారా ఇక్కడికి తీసుకురావడం జరిగిందని అందరూ క్యాన్సర్ నిర్ధారణ వైద్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. అదేవిధంగా బి.పి.షుగర్,టి.బి వంటి పరీక్షలు సైతం ఇక్కడే ఉచితంగా నిర్వహిస్తారని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ పి.మహేష్ వనపర్తి జిల్లాకు ఖరీదైన వైద్య పరికరాలు తెచ్చి ఉచితంగా క్యాన్సర్ వైద్య పరిక్షలు నిర్వహించినందుకు యం.ఎన్.జే క్యాన్సర్ హాస్పిటల్ యాజమాన్యానికి, సన చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు కృతజ్ఞతలు తెలిపారు.సన చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు సురభి సత్తయ్య మాట్లాడుతూ సన చారిటబుల్ ట్రస్ట్ అనేది తన నలుగురి కుటుంబ సభ్యుల పేర్లతో సత్తయ్య,ఆదర్శ్,నర్సమ్మ, అభిలాష్ పెట్టడం జరిగిందని తెలియజేశారు. సన చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపక సభ్యురాలు,ఆదాయపు పన్ను శాఖ ప్రధాన కమిషనర్ సురభి నర్సమ్మ మాట్లాడుతూ మహిళలు కుటుంబం పై పెట్టే దృష్టి తన ఆరోగ్యం పై పెట్టరని అందువల్ల ఆరోగ్యం క్షీణించాక బాధ పడుతుంటారన్నారు.తన తల్లి క్యాన్సర్ వ్యాధితో 1996 లో మరణించిందని,అందుకే మహిళలకు ఆరోగ్య పరంగా సహాయం చేయాలనే ఉద్దేశంతో సన చారిటబుల్ ట్రస్ట్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు.జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. శ్రీనివాసులు,కలక్టర్ సతీమణి డా. నిపున్ కుమార్,మున్సిపల్ వైస్ చైర్మన్ పి.కృష్ణ,యం.ఎన్.జే హాస్పిటల్ సూపరింటెండెంట్ డా.



ప్రసాద్,ప్రోగ్రాం ఆఫీసర్ డా. సాయినాథ్ రెడ్డి,డా.రామచంద్ర రావు, కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ స్థాయి బాక్సింగ్ పోటీలకు గాయత్రి విద్యార్థి ఎంపిక



పెద్దపల్లి జిల్లా ప్రతినిధి, డిసెంబర్–18 (తెలంగాణ పత్రిక): పెద్దపల్లి గాయత్రి డిగ్రీ, పీజీ కళాశాలకు చెందిన పీజీ సెకండియర్ చదువుతున్న అప్పన్నపేట గ్రామానికి చెందిన పిడుగు శ్రీకాంత్ ప్రతిష్ఠాత్మకమైన ఆల్ ఇండియా సౌత్ జోన్ యూనివర్సిటీ స్థాయి బాక్సింగ్ పోటీల్లో ఎంపిక కావడం గర్వంగా ఉందని కళాశాల అధినేత అల్లెంకి శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలియజేశారు. డిసెంబర్ 25,2024 నుండి జనవరి 05/2025 వరకు పంజాబ్ లో జరిగే పోటీలకు హాజరు అవుతున్నారని, శ్రీకాంత్ కు కళాశాల అన్ని రకాలుగా సహకరిస్తుందని తెలిపారు. క్రీడారంగంలో గాయత్రి కళాశాల విద్యార్థులు దక్కించుకుంటున్న ఈ గుర్తింపు విద్యా, క్రీడా రంగాలలో స్ఫూర్తి దాయకంగా నిలిచేలా చేస్తుందన్నారు. అదేవిధంగా ప్రిన్సిపల్ అధ్యాపకులు, విద్యార్థులు అతని విజయవంతమైన ప్రదర్శన కోసం ఆసక్తికరంగా ఎదురుచూస్తున్నారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ జే.రవీందర్ అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# మెరుగైన విద్యుత్ కొరకు చర్యలు..



**- పీసీసీ సభ్యులు పెండెం రామానంద్**

నర్సంపేట డిసెంబర్ 18( తెలంగాణ పత్రిక ప్రతినిధి)నర్సంపేట పట్టణంలో మెరుగైన విద్యుత్ కు నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సహకారంతో నర్సంపేట పట్టణంలో మెరుగైన విద్యుత్ కు చర్యలు చేపడుతున్నామని తెలంగాణ రాష్ట్ర పీసీసీ సభ్యులు పెండెం రామానంద్ అన్నారు..ఈ సందర్భంగా పీసీసీ సభ్యులు పెండెం రామానంద్ మాట్లాడుతూ... నర్సంపేట పట్టణం ద్వారకపేట రోడ్డులోని బాలాజీ (కె ఎస్ ఆర్) మహిళా డిగ్రీ కళాశాల పరిధిలో నూతన ట్రాన్స్ ఫారం, దాదాపు 10 కరెంటు స్తంభాలు ఏర్పాటు చేయాలని ఈరోజు బుధవారం నాడు ఏ ఈ, విజయ్ భాస్కర్ తో కలిసి స్థలాన్ని పరిశీలించడం జరిగిందని, పట్టణంలోని 24వార్డుల్లో ఇప్పకే విద్యుత్ అంతరాయం కలగకుండా చర్యలు చేపడుతూ మెరుగైన విద్యుత్ ను ప్రజలకు అందిస్తున్నామని అంతే కాకుండా విద్యుత్ ట్రాన్స్ ఫారలు, విద్యుత్ స్తంభాలు అవసరం ఉన్న చోట నిర్మాణాలు చేపట్టడానికి విద్యుత్ డి ఈ, ఏ ఈ సహకారంతో ముందుకెళ్తూ నిర్మాణ పనులు చేపడతామని హామీ ఇవ్వడం జరిగింది..ఈ కార్యక్రమంలో విద్యుత్ అధికారులు, విద్యుత్ కార్మికులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, వార్డు ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# గుడుంబా విక్రయిస్తున్న ఇరువురు తహాసిల్దార్ ముందు బైండోవర్



సుల్తానాబాద్, డిసెంబర్–18 (తెలంగాణ పత్రిక): గుడుంబా విక్రయిస్తున్న ఇరువురు వ్యక్తులను అదుపులోకి తీసుకొని తహసిల్దార్ ముందు బైండోవర్ పరిచినట్లు ఎక్సైజ్ సీఐ గురునాథ్ రాథోడ్, ఎస్సై కె ఎస్ ఎస్ ఎన్ రాజు లు తెలిపారు. కాల్వ శ్రీరాంపూర్ మండలం లోని మల్యాల గ్రామానికి చెందిన బొల్లి సమ్మమ్మ గత నెలలో గుడుంబా అమ్ముతూ పట్టుబడగా తహసిల్దార్ ముందు హాజరు పరచడంతో ఒక లక్ష పూచికత్తుపై బైండోవర్ అయి,తిరిగి మరల గుడుంబా అమ్మి బైండోవర్ వుల్లంగించినందుకు నోటీసులు ఇవ్వడం జరిగిందని తెలిపారు. అలాగే అదే గ్రామానికి చెందిన పల్లపు ఓదేలు గుడుంబా అమ్ముతూ పట్టుబడడంతో తహసిల్దార్ ముందు హాజరుపరచగా ఒక లక్ష రూపాయల పూచికత్తుపై బైండోవర్ అయినట్లు తెలిపారు. ఈ సందర్భంగా సుల్తానాబాద్ ఎక్సైజ్ సీఐ గురునాథ్ రాథోడ్ మాట్లాడుతూ, ఇకముందు మండలంలో ఎవరైనా గుడుంబా తయారుచేసిన, అమ్మినా ఎక్సైజ్ పోలీసులకు సమాచారం అందివ్వాలని, గుడుంబా విక్రయదారులు తయారుదారుల పై చట్టపరంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సై చిరంజీవి సిబ్బంది రమణ, బీర్బల్, అరవింద్, దేవేంద్ర,లు పాల్గొన్నారు.

# మృతుడు బొడ్రాతి ధర్మరాజు కుటుంబని పరామర్శించిన రాజేంద్రప్రసాద్ యాదవ్



వనపర్తి జిల్లా శ్రీరంగాపూర్ మండలం డిసెంబర్ 18 (తెలంగాణ పత్రిక):శ్రీరంగాపూర్ మండల కేంద్రానికి చెందిన బొడ్రాతి ధర్మరాజు నాయుడు నిన్న అనారోగ్యంతో నిమ్స్ హాస్పిటల్'లో మృతిచెందారు. విషయం తెలుసుకున్న వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎం.రాజేంద్రప్రసాద్ యాదవ్ శ్రీరంగాపూర్ మండల్ మాజీ జెడ్పిటిసి సభ్యులు కాంగ్రెస్ నాయకులు ఈరోజు ఉదయం మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి ఇంత చిన్న వయసులో ఇలా అకాల మరణం చెందడం చాలా బాధాకరమని కుటుంబ సభ్యుల వారిని ఓదారుస్తూ వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని ఇచ్చారు. ఈ కార్యక్రమంలో శ్రీరంగాపూర్ కాంగ్రెస్ పార్టీ టౌన్ అధ్యక్షులు బి. కుమ్మరిగోవిందు, శ్రీరంగాపూర్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు గంగాధర్, మండల సోషల్ మీడియా సోప్పరి రమేష్, తదితరులు పాల్గొన్నారు

# 25 క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న మార్కెట్ చైర్మన్ పాలయి శ్రీనివాస్



నర్సంపేట డిసెంబర్ 18( తెలంగాణ పత్రిక ప్రతినిధి) నర్సంపేట పట్టణం యందు వ్యవసాయ మార్కెట్ కార్యాలయం నందు చైర్మన్ పాలయి శ్రీనివాస్ ముఖ్య అతిథిగా పాల్గొనగా డిసెంబర్ 25 క్రిస్మస్ వేడుకలు ప్రభుత్వం ఏర్పాటు చేయడం సందర్భంగా నర్సంపేట నియోజకవర్గం అన్ని మండలాలలో జరుగు క్రిస్మస్ వేడుకల సందర్భంగా వరంగల్ రోడ్డు చర్చి రూబిన్ ఫాస్టర్ ఆధ్వర్యంలో క్రిస్మస్ వేడుక కేకు కట్ చేయగా శాలువాతో సత్కరించడం జరిగింది .ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్న వారు నర్సంపేట ఎమ్మార్వో మరియు ఇతర పాస్టర్లు పాల్గొన జరిగిందిజిల్లా అధ్యక్షులు కే ఆనంద్ రాజు నర్సంపేట డివిజన్ అధ్యక్షులు బోడ రవికుమార్ నర్సంపేట డివిజన్ అధ్యక్షులు రెవ పివి రూబెన్ నర్సంపేట డివిజన్ ట్రెజరర్ రెవ వై మిల్టన్ కానాపురం మండల కమిటీ జాన్ స్వామి తదితరులు పాల్గొన్నారు.

# అన్న ప్రసాద వితరణ కార్యక్రమం...

**- దాతలుగా :వాంకుడోత్ స్వరూప అమిత్ కుమార్‌లు**



నర్సంపేట డిసెంబర్ 18( తెలంగాణ పత్రిక ప్రతినిధి)దాత : వాంకుడోత్ స్వరూప అమిత్ కుమార్ నర్సంపేట లో 24 వ మండల పూజ మహోత్సవం సందర్భంగా ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి దేవాలయం లో బీజేపీ రాష్ట్ర నాయకులు వాంకుడోతూ స్వరూప అమిత్ కుమార్ అన్నప్రసాద వితరణ కార్యక్రమన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమనికి ముఖ్య అతిథిగా ఉమ్మడి వరంగల్ జిల్లా మాజీ అధ్యక్షులు ఎడ్ల అశోక్ రెడ్డి, నర్సంపేట కాంటెస్టెడ్ ఎం ఎల్ ఏ అభ్యర్థి కంభం పాటి పుల్లారావు,దేవాలయ కమిటీ అధ్యక్షులు సైపా సురేష్, పెండ్యాల యాదగిరి, మాజీ పట్టణ అధ్యక్షులు నాగరాజ్ సింగ్, మాజీ పట్టణ అధ్యక్షులు జిల్లా ప్రచార కార్యదర్శి బాల్నే జగన్, ఓబీసీ జిల్లా ప్రధాన కార్యదర్శి పంజాల రాము, దళిత మోర్చా నాయకులు పృద్వి రాజ్,ఖానాపూర్ మండల అధ్యక్షులు అబోతు రాజు, శేఖర్,బుసని ,తదితరులు పాల్గొన్నారు.

# మాలల అసెంబ్లీ ముట్టడిని విజయవంతం చేయాలని నియోజకవర్గ అధ్యక్షులు దగ్గుపాటి బాబురావు



తెలంగాణ పత్రిక హుజూర్ నగర్ నియోజకవర్గ ఇన్చార్జి డిసెంబర్ 18 అసెంబ్లీ ముట్టడికి మాలలు అంతా తరలిరావాలని నియోజకవర్గ అధ్యక్షులు దగ్గుపాటి బాబురావు పిలుపునిచ్చారు. సూర్యాపేట జిల్లా అధ్యక్షులు వేణు బలరాం పిలుపుమేరకు రాష్ట్ర వ్యాప్తంగా ఎస్సీ వర్గీకరణ పై హలో మాల చలో అసెంబ్లీ ముట్టడి కి హుజూర్ నగర్ నియోజకవర్గ మాల మహానాడు సోదరులు నేడు పెద్ద ఎత్తున అసెంబ్లీ ముట్టడికి సిద్ధం కావాలి అన్నారు

# ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షునిగా ఈదునూరి వెంకన్న ఎన్నిక

నర్సంపేట డిసెంబర్ 18( తెలంగాణ పత్రిక ప్రతినిధి) నెక్కొండలోని బుధవారం అంబేద్కర్ భవన్లో జరిగిన ఎమ్మార్పీఎస్ సమావేశంలో ముఖ్య అతిథులుగా జాతీయ నాయకులుప్రణీదీప్ మాదిగ, విజయ్ మాదిగ, రాష్ట్ర నాయకులు మారంపల్లి. కొమ్మాలుమాదిగ కట్ట రాజశేఖర్ మాదిగమ తదితరులు హాజరై మండల కమిటీని ఎన్నుకోవడం జరిగింది జరిగింది. మండలంలోని 21 గ్రామాలలో గల దళితులు 15 గ్రామాల దళితులు హాజరై ఈదునూరి.వెంకన్నను ఏకగ్రీవంగా మండల అధ్యక్షులు ఎన్నుకోవడం జరిగింది. ఎమ్మార్పీస్ మండల ప్రధాన కార్యదర్శిగా కొంగర కార్తీక్ ను ఎన్నుకోవడం జరిగింది. మండల ఉపాధ్యక్షులుగా ఏడంపాక స్వామి,బిర్ర యాకయ్య బిర్రు.కమలహాసన్,చెరుకు వెంకటాద్రి,అలువాల లక్ష్మణ్ తదితరులు ఎన్నుకోవడం జరిగింది. కమిటీ సభ్యులు మరియు ఆర్గనైజర్ లో సలహాదారులుగా ఇటికాల ఇటికాల భార్గవ్ కందికే వీరస్వామి గందికే వెంకటయ్య, అడుగుల జనార్దన్ ఎన్ని కోవడం జరిగింది. జిల్లా కమిటీకి మాజీ ఎంపీటీసీ సభ్యులు ఈదునూరి. ప్రభాకర్ జంజాల. యాకోబును తదితరులు ఎన్నుకోవడం జరిగింది.

# రైతులకు గిట్టుబాటు ధర, బోనస్ చెల్లించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

**- నియోజకవర్గ కన్వీనర్ వరంగల్ డీసీసీ అధికార ప్రతినిధి తక్కల్లపల్లి రవీందర్ రావు**

నర్సంపేట డిసెంబర్ 18( తెలంగాణ పత్రిక ప్రతినిధి)ఖానాపూర్ మండలం అశోక్ నగర్ గ్రామంలో ఏం ఏ సి ఎస్ కి చెందిన కాకతీయ రైతు సంఘం మరియు అయోధ్యనగర్ గ్రామంలో ఏం ఏ సి ఎస్ అయోధ్య నగర్ రైతు సంఘం ఆధ్వర్యంలో వరి కొనుగోలు కేంద్రాన్ని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి ఆదేశానుసారం కొనుగోలు కేంద్రాలను పరిశీలించి సెంటర్ ఇన్చార్జిలకు తగు సూచనలు ఇచ్చిన రవీందర్ రావు.ఈ సందర్భంగా తక్కల్లపల్లి రవీందర్ రావు మాట్లాడుతూ... రైతులు తాము ఆరుగాలం కష్టపడి పండించిన ధాన్యానికి మద్దతు ధర రావాల్సిన అవసరం ఉందని,అందుకే తెలంగాణ రాష్ట్రం లోని కాంగ్రెస్ ప్రభుత్వం గడిచిన ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం రైతులకు క్వింటాకు 2320 రూపాయల గిట్టుబాటు ధరను చెల్లిస్తోందని,దానితో పాటు ఒక



క్వింటాకు 500 రూపాయల బోనస్ ను ఇస్తోందని అన్నారు. రైతులు తాము పండించిన వరి ధాన్యాన్ని స్థానిక సంఘాల ద్వారా ఏర్పాటు చేయబడిన కొనుగోలు కేంద్రాలలో విక్రయించుకోవాలని, అలాగే ప్రభుత్వం ప్రకటించిన 500 రూపాయల బోనస్ ను పొందాలని కోరారు. తెలంగాణలో రాష్ట్రం లోని కాంగ్రెస్ ప్రభుత్వం రైతు పక్షపాతిగా పనిచేస్తుందని,అందుకే రాష్ట్రం లోని రైతులందరికీ 2లక్షల లోపు ఉన్న ఋణాలను ప్రభుత్వం మాఫీ చేసిందని, రైతులందరూ అర్థం చేసుకొని కాంగ్రెస్ ప్రభుత్వానికి అండగా నిలవాలని కోరారు. రైతులు వరి ధాన్యాన్ని ప్రభుత్వ నిబంధన ప్రకారం తేమ శాతం, తాలు, చెత్తాచెదారం లేకుండా చూసుకోవాలని విజ్ఞప్తి చేశారు.ఇట్టి కార్యక్రమంలో అశోకనగర్ గ్రామ పార్టీ అధ్యక్షులు ఎల్ది శ్రీనివాస్ గౌడ్ ఏ ఏం సి డైరెక్టర్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ గట్టి సారంగపనిఅయోధ్య నగర్ గ్రామ పార్టీ అధ్యక్షులు గుండ్ల యాకన్న సొసైటీ డైరెక్టర్ జాడి అచ్యుత్ మాజీ వార్డ్ మెంబర్ పొనుగోటి ప్రవీణ్ రావు యూత్ అధ్యక్షులు కూస మునీందర్ బీసీ సెల్ అధ్యక్షులు కాదురు సారయ్య ఎస్ సి సెల్ అధ్యక్షులు జాడి వెంకటేష్ కర్ల రాజేందర్ ఈసం నరసయ్య బుర్ర మురళి వాడపల్లి రాజు ఆలకుంట రాజు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# బడి బయట విద్యార్థుల గుర్తింపుకు ప్రత్యేక సర్వే



**- ఒక్క విద్యార్థి కూడా బడి బయట ఉండవద్దు**

**- 6- 14 సంవత్సరాల విద్యార్థులందరూ పాఠశాలలో ఉండాలి**

**- అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్**

సిరిసిల్ల, డిసెంబర్18.(తెలంగాణ పత్రిక):బడి బయట ఉన్న విద్యార్థుల గుర్తింపుకు ప్రత్యేక సర్వే నిర్వహించాలని అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ ఆదేశించారు. జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో జిల్లా విద్యాశాఖ , కార్మిక శాఖ, ఉమెన్ అండ్ చైల్డ్ వెల్ఫేర్ శాఖ , పోలీసు శాఖలతో అదనపు కలెక్టర్ బుధవారం ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలో ఈ నెలలో చేపట్టనున్న బడి బయటి విద్యార్థుల సర్వే పై ప్రత్యేక సూచనలు చేశారు. ప్రతి పాఠశాలలో ఒక నెల కంటే ఎక్కువగా గైరహాజరు అయిన విద్యార్థులను గుర్తించి వారిని బడి బయట విద్యార్థులుగా ( ఓ ఎస్ సీ ) గుర్తించాలని తెలిపారు. 15 సంవత్సరాల నుండి 19 సంవత్సరాల వయస్సు మధ్య ఉన్న విద్యార్థులు విద్యను ఆపివేస్తే వారికి ఓపెన్ స్కూల్ సొసైటీ ద్వారా విద్యాభ్యాసం కొనసాగించడానికి ప్రేరేపించాలని సూచించారు. విద్యార్థులు బడికి రాకపోవడానికి గల కారణాలను తెలుసుకోవాలని, అలాగే విద్యార్థులందరినీ పాఠశాలలు ఆకర్షించే విధంగా ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు కృషి చేయాలని పిలుపు నిచ్చారు. జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరము బడిబాటి విద్యార్థుల గుర్తింపుకు సర్వే నిర్వహిస్తారని, అది డిసెంబర్, జనవరి నెలల్లో నిర్వహించాల్సి ఉందని పేర్కొన్నారు. ఉపాధ్యాయులు, అధికారులు సంబంధిత ఆవాసములో ఉండే తల్లిదండ్రులు, అంగన్వాడీ టీచర్లు, రిటైర్డ్ ఉద్యోగులు, యువజన సంఘాలు, భాగస్వాములు చేసుకోవాలని, గ్రామ పంచాయతీ కార్యదర్శులు కూడా వీరికి సహకరించాలని ఆదేశించారు. సర్వే చేపట్టే విధానం, దానికి అవసరమైన ప్రొఫార్మాలను, సూచనలను జిల్లా విద్యాశాఖ అధికారి ఈ సమావేశంలో ఇతర అధికారులకు తెలియజేశారు. ఇటుక బట్టి ప్రాంతాలను, పని ఆవాసాలను, వలస వచ్చే కార్మికులు ఎక్కువగా ఉండే ప్రదేశాలను గుర్తించి అక్కడ ప్రత్యేక సర్వే చేయాలని సూచించారు. గత ఏడాది దాదాపు 420 మంది గుర్తించి సమీప స్కూళ్లు, వర్క్ సైట్ స్కూల్ లలో చేర్పించామని వివరించారు. ఇక్కడ జిల్లా విద్యాధికారి జగన్ మోహన్ రెడ్డి, జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మీ రాజం, కార్మిక శాఖ అధికారి నజీర్ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

# పెరుగుతున్న ధరలకు అనుగుణంగా ఇటుక పార్టీ కార్మికుల కూలీరేట్లను పెంచాలి

**- ఐఎఫ్టియు జిల్లా అధ్యక్షులు గంగుల దయాకర్ డిమాండ్**

నర్సంపేట డిసెంబర్ 18(తెలంగాణ పత్రిక ప్రతినిధి)నర్సంపేటలోని న్యూ డెమోక్రసీ పార్టీ కార్యాలయంలో డివిజన్ వ్యాప్తంగా ఉన్నటువంటి ఇటుక బట్టి కార్మికులతో ఐ ఎఫ్ టి యు నర్సంపేట ఏరియా అధ్యక్షులు కామ్రేడ్ బరిగల కుమార్ అధ్యక్షతన జనరల్ బాడీసమావేశం జరిగింది.. ఈ సందర్భంగా ఐఎఫ్టియు జిల్లా అధ్యక్షులు గంగుల దయాకర్ మాట్లాడుతూ... ప్రస్తుత పరిస్థితుల్లో నిత్యవసర వస్తువుల ధరలు ఆకాశాన్ని అంటే రీతిలో పెరిగిపోతున్నాయని మట్టిని నమ్ముకుని మట్టి నీళ్లు తాగుతూ కోడికూతకు ముందుగానే లేసి మట్టి పిసికి ఇటుక తయారికి ఒక రూపాన్ని ఇస్తున్నటువంటి కార్మికుల కూలి రేట్లు మాత్రం పెరగడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు ప్రస్తుతం ఎండనక వాననక చలికి గజ గజ వనికి పోతూ శ్రమ చేస్తున్నటువంటి కార్మికుల శ్రమలను యజమాన్యాలు గుర్తించకుండా తీరమైన నిర్లక్ష్య వైఖరిని అవలంబిస్తూ వారు పని చేసే ప్రాంతాలలో కలిసి సౌకర్యాలు కూడా మెరుగుపరచకుండా ఉంటున్నారని ఇప్పటికైనా ఇటుక పట్టి యజమాన్యాలు కార్మికుల శ్రమకు తగ్గట్టుగా దేశ అత్యున్నత న్యాయస్థానం అయినట్లు సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు అనుగుణంగా సమాన పనికి సమాన వేతనాలు చట్టాన్ని అమలు చేయాల్సిన బాధ్యత అవసరం యజమాన్యాల మీద ఉందని లేబర్ అధికారులు ఆయా యజమాన్యాలతో మాట్లాడి కార్మికులకు రావాల్సినటువంటి సౌకర్యాలను కల్పిస్తూ ప్రస్తుతం పెరుగుతున్నటువంటి ధరలకు అనుగుణంగా వారి కూలి రేట్లు కూడా పెంచాల్సినటువంటి తీసుకోవాల్సిన అవసరం ఉందని అందుకు కార్మికులు ఐక్యంగా రాబోయే కాలంలో సమిష్టి ఉద్యమాలకు పోరాటాలకు సిద్ధం కావాలని అన్నారు పనిచేసే ప్రాంతాలలో కార్మికులకు ఎటువంటి ప్రమాదాలు జరగకుండా యజమాన్యాలు సౌకర్యాలు కల్పించాల్సిన బాధ్యత ఉందని అన్నారుకోడికూతకు ముందుగా లేచి శ్రమ చేస్తున్న కార్మికుడికి లాభాలు రాకుండా ఉంటున్నాయని అదే కార్మికుల శ్రమశక్తి తోటి పనిచేస్తున్నటువంటి దయ మాన్యాలు మాత్రం లక్షలాది రూపాయలని పోగు చేసుకుంటున్నారని విమర్శించారు ఇప్పటికైనా యజమాన్యాలు కార్మికుల శ్రమకు తగ్గ శ్రమకు గుర్తించి వేతనాలు పెంచాల్సినటువంటి అవసరం ఉందని వాళ్ళు పని చేసే పని ప్రాంతాలలో కనీస సౌకర్యాలను మెరుగుపరచాలని వైద్య



సౌకర్యాలు తాగునీటి సౌకర్యాలు కల్పించాల్సిన అవసరం ఉందని సూచించారు .ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు నాయకులు గొర్రె ప్రదీప్ బ్రిక్స్ అండ్ ట్రాక్టర్ వర్కర్స్ యూనియన్ నాయకులు సంగిసురేష్ చొప్పరి.రాజు దేవేందర్ కుమారు చొప్పరి రమేష్ .రవి. బిక్షపతి యోగేశ్వర్ .రాంబాబు .శ్రీనివాస్ ఎం రమేష్.నందం .కనకయ్య

# అయ్యప్ప దేవాలయంలో 35వ మహా అన్నదాన ప్రసాద వితరణ

నర్సంపేట డిసెంబర్ 18( తెలంగాణ పత్రిక ప్రతినిధి) నర్సంపేట పట్టణం యందు బుధవారం రోజున శ్రీ శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప దేవాలయ ప్రాంగణం యందు ఆలయ సేవ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ శింగిరికొండ మాధవశంకర్ గుప్తా ఆదేశాల మేరకు ఆలయ అధ్యక్షులు సైఫా సురేష్ కమిటీ బృందం చేతుల మీదుగా ఈరోజు దాతలుగా ఓం సాయి రియల్ ఎస్టేట్ నర్సంపేట ఓ డి సి ఎం ఎస్ చైర్మన్ గుగులోతు రామస్వామి రుద్ర ఓంప్రకాష్ మల్లేశ్వరి బార్ధాన్ అసోసియేషన్ నర్సంపేట శింగిరికొండ ఉపేందర్ ఓద్దుల కరుణాకర్ రెడ్డి కవిత ఏ కృష్ణ హైమా దంపతుల కూతురు శ్రావణి జన్మదినం వాంకుడోత్ అమిత్ కుమార్ స్వరూప బిజెపి రాష్ట్ర నాయకురాలు పోటు రవీందర్ రెడ్డి సాంబలక్ష్మి, భార్గవ ఇండస్ట్రీస్ శనిగరం, శ్రీ రామలింగేశ్వర ఈత పరపతి సంఘం మాదన్నపేట చెరువు అధ్యక్షులు తోటకూరి రాజు గిరగాని సాంబయ్య గౌడ్ టింగల్ కారు గణేష్ పాండ్ వరంగల్ సిద్ధ రవీందర్ దీప్తి మాదూరి పావని వేణు కడప వెంకటేశ్వర సునితరామస్వామి, యాదగిరిరావు నరసింహారెడ్డి రాజేష్ ప్రభాకర్ వాసు సాంబ రెడ్డి సోమలింగం రాజు దగ్గు రవీందర్రావు వెంకటేశ్వరరావు జయపాల్ రెడ్డి అడుప కృష్ణ సైప సురేష్ కొల్లూరి లక్ష్మీనారాయణ కమటాల బుచ్చయ్య సభ్యులు కృష్ణారెడ్డి కొండం వీరేంద్ర స్వామి బూరగాని సారయ్య గోలి కుమారస్వామి లు నూతన వస్త్రాలు ధరించి స్వామివారి అభిషేక పూజలో పాల్గొనగా ఆలయ అర్చకులు ఫ్రాన్స్ చే ఆశీర్వచన జరుపగా నైవేద్యం శిరస్సుపై ధరించి పదినిమిట్టాంబడి పై జోతులు వెలిగిస్తూ టెంకాయలు సమర్పించగా నైవేద్యం స్వామివారికి సమర్పణ చేయగా మాలదర స్వాములకు భక్తులకి మహా అన్నదాన ప్రసాద వితరణ చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్న వారు ఆలయ చైర్మన్ శింగిరికొండ మాధవశంకర్ గుప్తా ఆలయ అధ్యక్షులు సైఫా సురేష్ ప్రధాన కార్యదర్శి చింతల కమలాకర్ రెడ్డి కోశాధికారి దొడ్డ రవీందర్ గుప్తా మాదారపు చంద్రశేఖరం శ్రీరాం ఈశ్వరయ్య భూపతి లక్ష్మీనారాయణ శ్రీరాముల శంకరయ్య బండారుపల్లి చెంచారావు దొడ్డ వేణు మల్యాల రాజు ఆకుల ప్రభాకర్ భరత్ తీరం రవీందర్



రెడ్డి డాక్టర్ రవీందర్ ఆలయ కమిటీ అర్చకులు గురుస్వాములు గుమస్తా దేశి రాము, శ్రీధర్ మర్రి రాజు లక్ష్మీ వంటశాల బృందం దాతల కుటుంబ సభ్యులు బంధుమిత్రులు పలు గ్రామాల భక్తులు పాల్గొన్నారు.

# రాత్రి దొంగలు రెండు చోట్ల చోరీలు



నిజామాబాద్ (తెలంగాణ పత్రిక) జిల్లా ప్రతినిధి డిసెంబర్:18 నగరంలో మంగళవారం రాత్రి దొంగలు రెండు చోట్ల చోరీలకు పాల్పడ్డారు. పెద్దపోస్టాఫీస్ సమీపంలోని ఓ మెడికల్ షాపులో దొంగతనం చేశారు. ఒకటోటౌన్ పరిధిలోని ఖలీల్వాడిలోని ఓ ల్యాబ్‌లో చోరీ చేశారు. గౌతమి పాథోలాజికల్ ల్యాబ్‌లోకి దొంగలు చొరబడి రూ. 10వేల నగదు ఎత్తుకెళ్లారు. ల్యాబ్ యజమాని బుధవారం ఉదయం షాపుకు వెళ్లగా చోరీ జరిగినట్లు గుర్తించి పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఒకటో టౌన్ ఎస్సై మొగులయ్య ఘటనా చేరుకుని పరిశీలించి దర్యాప్తు చేపట్టారు.

# ఇందిరమ్మ ఇండ్ల సర్వే పారదర్శకంగా చేయాలి..

**- రోడ్లపై కాలువ కట్టలపై చెరువు కట్టలపై ఇండ్లు తొలగించిన వారికి మొదటి ప్రాధాన్యత ఇవ్వాలి**

తెలంగాణ పత్రిక హుజూర్ నగర్ నియోజకవర్గ ఇన్చార్జి డిసెంబర్ 18హుజూర్ నగర్ నియోజకవర్గ కేంద్రంలోని ఫణిగిరిగుట్ట వద్ద పేదల కొరకు నిర్మిస్తున్న ఇండ్లను నాణ్యతతో నిర్మించాలని ఫణిగిరి గుట్ట ఇండ్ల సాధన కమిటీ అధ్యక్షులు యల్క సోమయ్య గౌడ్ ప్రభుత్వాన్ని కోరారు. బుధవారం హుజూర్నగర్ ఆర్డిఓ వి శ్రీనివాసులు కు తదితర సమస్యలతో కూడిన వినతి పత్రం అందజేసిన అనంతరం వారు మాట్లాడుతూ. సుమారు 11 సంవత్సరాలుగా పట్టణంలో సొంత గూటి కోసం నిరీక్షిస్తున్న పేదలకు ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయబోతుందని కోటి ఆశలతో ఎదురుచూస్తున్నారని, వారి ఆశలు అడియాశలుగా మారుతున్న పరిస్థితులు పేదలను ఆందోళనకు గురి చేస్తున్నాయని పట్టణంలో అర్హులను గుర్తించేందుకు నిర్వహిస్తున్న సర్వే పారదర్శకంగా చేపట్టాలని అర్హులను వదిలేసి అనర్హులకు సర్వే నిర్వహిస్తున్నారని అర్హత కలిగిన ఏ పేద కుటుంబానికి అన్యాయం చేయొద్దని కచ్చితంగా సర్వే నిర్వహించాలని, గత ప్రభుత్వం అభివృద్ధి పేరుతో రోడ్డుకు ఇరువైపులా ఉన్న ఇండ్లను కాలువ కట్ట పై చెరువు కట్టలపై ఉన్న ఇండ్లను నిర్ధాక్షణంగా కూల్చిన అర్హత కలిగిన వారికి ఇండ్ల మంజూరులో మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని, సర్వే నిర్వహిస్తున్న అధికారులు రేషన్ కార్డు లేదని సర్వే చేయుటలో నిర్లక్ష్యం వహిస్తున్నారని గత ప్రభుత్వం రేషన్ కార్డులు ఇవ్వని కారణంగా అనేక నూతన వధూవరులకు రేషన్ కార్డులేక తల్లిదండ్రుల కార్డు నుండి తొలగించిన మరల కార్డులు ఇవ్వని పరిస్థితి లేకపోలేదు వీటన్నిటిని పరిగణలోకి తీసుకొని రేషన్ కార్డు లేని వారిని గుర్తించి ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయాలని, ప్రస్తుతం నిర్మిస్తున్న ఇండ్లు నాణ్యతతో నిర్మించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సాధన కమిటీ కార్యదర్శి మందడి



విశాల సభ్యులు ఉపతల వెంకన్న నందిపాటి సైదులు నకిరే కంటి నాగరాణి ఐద్రింకల జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యానికి మిల్లర్లు వెంటనే డబ్బులు చెల్లించాలి

బుధవారం కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్లో రైస్ మిల్లర్స్ సోసియేషన్ సభ్యులతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 2022-23 రబీ సీజన్ వేలం వేసిన ధాన్యానికి సంబంధించి మిల్లర్లు వెంటనే డబ్బులు చెల్లించాలని ఆదేశించారు. ఈ విషయంలో రైస్ మిల్లర్లు నిర్లక్ష్యం వహించరాదని సూచించారు. లేనిపక్షంలో చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని చెప్పారు. ఈ విషయంలో సహకరించిన మిల్లర్లకే రాబోయే రోజుల్లో ధాన్యం ఇవ్వడం జరుగుతుందని కలెక్టర్ చెప్పారు.

# కన్నుల పండువగా అయ్యప్ప అభిషేక మహోత్సవం





సుల్తానాబాద్,డిసెంబర్-18 (తెలంగాణ పత్రిక):సుల్తానాబాద్ మండల కేంద్రంలో కొలువుదీరిన శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి దేవాలయంలో బుధవారం ఉదయం స్వామివారి మూల విరాట్టుకు ఆలయ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో కన్నుల పండువగా అభిషేక మహోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అర్చకులు సద్దనపు రవీందర్ ఆచార్యుల సారథ్యంలో అయ్యప్ప స్వామి నామస్మరణ, అష్టోత్తర శతనామావళి, సంకీర్తనలతో శరణు ఘోష చేస్తూ స్వామివారికి పంచామృత సహిత ఫలాభిషేకం, అలంకారం, పుష్పార్చన, ధూప దీప నైవేద్యం, మహా హారతి, మంత్రపుష్పం గావించి అనంతరం భక్తులకు ఆశీర్వాదం, తీర్థప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో భక్తులు, అయ్యప్ప మాలాధారులు, దేవాలయ అభివృద్ధి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# సంగీత భానుడి అస్తమయం

తన మహోన్నత ప్రతిభా పాటవాలతో దేశ విదేశాల్లో కోట్లాది మంది మనసుల్ని గెలుచుకున్న సంగీత భానుడు అస్తమించాడు. భారత శాస్త్రీయ వాయిద్య కళను ప్రపంచానికి చేరువ చేసిన మ్యూజిక్ మాస్ట్రో, తబలా వాయిద్య మాంత్రికుడు ఉస్తాద్ జాకీర్ హుస్సేన్ నిష్క్రమణతో తబలా మూగబోయింది. తోడు వాయిద్యంగా ఉన్న తబలాకు ప్రత్యేక గుర్తింపుతెచ్చిన అద్వితీయ ప్రతిభావంతుడు ఇక లేరన్న వార్త ప్రపంచవ్యాప్తంగా ఉన్న సంగీత ప్రియులను శోకసంద్రంలో ముంచింది. ఆల్‌టైం గ్రేట్ తబలా విద్వాంసుడిగా పేరొందిన ఉస్తాద్ అల్లారఖా ఖాన్ కుమారుడైన జాకిర్ హుస్సేన్ అల్లారఖా ఖురేషికి పసిబిడ్డగా ఉన్నప్పుడే తబలాతో ఏర్పడిన అనుబంధం, అంతకుమించిన అకుంఠిత దీక్ష, అద్వితీయ ప్రతిభ%ౌ% ఆయనను సంగీత ప్రపంచంలో శిఖరాగ్రాన నిలిపాయి. శాస్రీయ వాయిద్య కళాకారులకిచ్చే బిరుదైన 'ఉస్తాద్' అని కాకుండా%ౌ% జాకీర్ బారు అని పిలవాలని కోరుకోవడం ఆయన వినమ్రతకు, విశ్వమానవ సౌభ్రాతృత్వానికి నిదర్శనం. ఆసుపత్రి నుంచి ఇంటికి తీసుకొచ్చినప్పుడు ముస్లిం సంప్రదాయం ప్రకారం తండ్రి కొడుకు చెవిలో 'కల్మా' చదివి, పేరు పలికి లోపలికి తీసుకెళ్లాలి. ఉస్తాద్ అల్లా రఖా తన కొడుకు చెవిలో తబలా జతులు వినిపించాడట. ఇదేమిటని భార్య ప్రశ్నిస్తే%ౌ% 'నా ప్రార్థనలు ఇవే.. నేను ప్రార్థన చేసే విధానం ఇదే' అన్నాడట. తనకు గురువుల నుంచి సంక్రమించిన జ్ఞానాన్ని కొడుకుకు పంచాలన్న ఆయన తపన%ౌ% తండ్రికి మాట రాకూడదన్న పట్టుదల జాకీర్‌ను జగద్విఖ్యాతం చేశాయి. మూడేళ్లకే తబలాను మీటిన ఆ పసివేళ్లు%ౌ% ఏడేళ్లకే అకుంఠిత దీక్షతో సాధన చేశాయి. 12 ఏళ్లకే ప్రదర్శనలిచ్చాయి. అన్ని మతాలు, అన్ని ధోరణుల విద్వాంసులతో అతి సులువుగా కలిసిపోయి తన తబలాను వారి సంగీతానికి జత చేయగలగడం జాకీర్ ప్రతిభకు, సర్వమత సారం ఒక్కటేనన్న ఆధ్యాత్మిక భావనకు తార్కాణం. 'నేను స్కూల్‌కు వెళ్లే దారిలో చర్చిలో సంగీతం వినేవాణ్ణి. గుడిలో వినిపించే భక్తి గీతాలు ఆలపించేవాణ్ణి. ప్రపంచంలో ఏ మతమూ ఇంకో మతంపైన జబర్దస్తీ చేయదు. ఏ మతమైనా చెప్పేది నీ పొరుగు వారిని ప్రేమించమనే' అన్న ఆయన మాటలు%ౌ% మతం పేరుతో విద్వేష విషం చిమ్మే తిరోగమన వాదులకు చెంపపెట్టు. 1989లో ఢిల్లీలో ప్రముఖ నాటక రచయిత సఫ్దర్ హష్మీని కాంగ్రెస్ గూండాలు హత్య చేసినప్పుడు ఆయన సృజనాత్మకంగా నిరసన తెలిపారు. కుల, మతాలకు అతీతంగా అందరినీ ప్రేమించారు. తన స్నేహితుడైన ప్రముఖ సంతూర్ విద్వాంసుడు శివకుమార్ 2022లో మరణించినప్పుడు భౌతికకాయాన్ని భుజాలపై మోసి ప్రేమను చాటుకున్నారు. అందరూ వెళ్లిపోయినా%ౌ% చితిపక్కన విచారంగా నిలబడి కన్నీళ్లు పెట్టుకున్న ఫొటోలు వైరల్‌గా మారాయి. 'ఇదీ నిజమైన ఇండియా%ౌ% స్నేహానికి కుల, మత భేదాలు లేవు' అన్న నెటిజన్ల వ్యాఖ్యలు అక్షర సత్యం కదా! అందుకేనేమో%ౌ% క్రిస్టియన్ అయిన కథక్ నృత్యకారిణి ఆంటోనియా మిన్నెకోలాను వివాహం చేసుకున్నారు. తండ్రి అల్లారఖాకు అనారోగ్యం కారణంగా 19 ఏళ్ల వయసులో తొలిసారి అమెరికా వెళ్లి పండిట్ రవిశంకర్‌కు సహవాయిద్యం అందించే అవకాశం దక్కింది. ఆయనతోపాటు అలీ అక్బర్ ఖాన్, బీమ్‌సేన్ జోషి, మంగళంపల్లి బాలమురళీకృష్ణ, శివకుమార్ శర్మ వంటి భారతీయ సంగీత ప్రముఖులతోనే కాక అంతర్జాతీయ దిగ్గజాలందరితోనూ చేసిన జుగల్ బందీలు అజరామరంగా నిలిచాయి. పలు సినిమాలకు సౌండ్ ట్రాక్స్ అందించడం, నటించడమే కాకుండా%ౌ% మిస్టర్ అండ్ మిసెస్ అయ్యర్ వంటి చిత్రాలకు సంగీత దర్శకత్వం వహించారు. 'వా%ఎ% తాజ్' వంటి ప్రకటనలతో దేశంలో ప్రతి ఇంటికీ చేరువయ్యారు. పద్మశ్రీ, పద్మభూషణ్, పద్మవిభూషణ్, సంగీత నాటక అకాడమీ, గ్రామీ వంటి లెక్కలేనన్ని పురస్కారాలను అందుకున్నారు. హిందూ, ముస్లిం శాస్త్రీయ సంగీత భాగస్వామ్యాన్ని స్థిరంగా ప్రచారం చేయడంతోపాటు కొనసాగాలని కోరుకున్న కళా స్రష్ట. గాత్ర సంగీతమైనా, వాయిద్య సంగీతమైనా, జుగల్ బందీ అయినా, వ్యక్తిగత ప్రదర్శన ఇచ్చినా, ఫ్యూజన్ అయినా%ౌ% తనదైన శైలిలో రక్తికట్టించే ఆయన తబలా వాయిద్యం%ౌ% గాలిలో ఊగే గుబురు జుత్తు%ౌ% జనం కళ్లలో ఎప్పుడూ కదలాడుతూనే ఉంటాయి. వచ్చే ఏడాది ముంబైలో వరుసగా సంగీత కచేరిలిచ్చేందుకు సిద్ధమైన ఆ బహుముఖ ప్రజ్ఞాశాలి ఇంతలోనే అస్తమించడం సంగీత ప్రపంచానికి తీరని లోటు. సంగీతానికి భాష అంటూ ఉంటే అది ప్రేమ, ఐక్యత అని చాటిచెప్పిన జాకీర్ భారు ఎన్నటికీ సంగీత ప్రపంచంలో మకుటాయమానంగా వెలుగొందుతూనే ఉంటారు. కొత్త వెలుగులను అన్వేషించే భావి తరాలకు స్ఫూర్తి ప్రదాతగా నిలుస్తారు.

# మాదకద్రవ్యాల నియంత్రణకు క్షేత్ర స్థాయిలో సమన్వయంతో పని చేయాలి

**- జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**

**- విద్యా సంస్థలలో యాంటి డ్రగ్స్ పై వ్యాస రచన పోటీల నిర్వహణ**





సిరిసిల్ల, డిసెంబర్18.(తెలంగాణ పత్రిక):మాదకద్రవ్యాల నియంత్రణకు క్షేత్ర స్థాయిలో సమన్వయంతో పని చేయాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా స్థాయి నార్కో సమన్వయ సమావేశాన్ని ఎస్పీ అఖిల్ మహజాన్ తో కలిసి సంబంధిత అధికారులు, పంచాయతీ కార్యదర్శులతో రివ్యూ నిర్వహించారు. జిల్లాలో నమోదవుతున్న ఎన్.డి.పి.ఎస్ కేసులు, గంజాయి సాగు నివారణ చర్యలు, మాధక ద్రవ్యాల వాడకం నియంత్రణ చర్యలు, మాదక ద్రవ్యాల నివారణ కోసం శాఖల వారీగా చేపట్టాల్సిన కార్యక్రమాలు, డ్రగ్స్ వినియోగం వల్ల కలిగే నష్టాల గురించి చేయాల్సిన విస్తృత ప్రచారం వంటి పలు అంశాలను సుదీర్ఘంగా చర్చించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడుతూ,మాదకద్రవ్యాల నియంత్రణ ప్రతి ఒక్కరి బాధ్యత అని, గ్రామస్థాయి నుంచి డ్రగ్స్, గంజాయి సమస్య పరిష్కారం కోసం అధికారులు సమన్వయంతో పని చేయాలని కలెక్టర్ సూచించారు. డ్రగ్స్ గురించి ఫీల్డ్ లెవల్ నుంచి సమాచారం అందాలని, ప్రతి గ్రామం నుంచి పంచాయతీ కార్యదర్శి గంజాయి సమస్య పరిష్కారం పై సమాచారం అందించాలని, గ్రామంలో ఎవరు గంజాయి కి బానిసలు అవుతున్నారు మొదల వివరాలు అందించాలని కలెక్టర్ తెలిపారు. గంజాయి సంబంధించి ఎటువంటి సమాచారం ఉన్నా స్థానిక పోలీస్ అధికారులకు సమాచారం అందించాలని, మీ వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని తెలిపారు. పాఠశాలలో డ్రగ్స్, గంజాయి నివారణ పై వ్యాస రచన పోటీలు, పేయింటింగ్ పోటీలు ప్రతి నెలా నిర్వహించాలని అన్నారు. డ్రగ్స్ నియంత్రణ పై అవగాహన కార్యక్రమాలు విస్తృతంగా నిర్వహించాలని కలెక్టర్ సూచించారు. మాదకద్రవ్యాలు, గంజాయి, డ్రగ్స్ నియంత్రణకు జిల్లాలో సంబంధిత శాఖ అధికారులను పక్కా కార్యాచరణతో కృషి చేయాలని అన్నారు. జిల్లా వ్యాప్తంగా ఎక్కడైనా బెల్ట్ షాపు లు ఉంటే జిల్లా ఎక్సైజ్ అధికారి 8712658827 నెంబర్ కు సమాచారం అందించాలని, బెల్ట్ షాపులను తొలగించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. విద్యా సంస్థల్లో నిర్వహించే పేరెంట్ టీచర్స్ సమావేశాలలో డ్రగ్స్ వల్ల కలిగే నష్టాలు, డ్రగ్స్ గంజాయి వంటి మత్తు పదార్థాలకు బానిసలుగా మారితే వచ్చే పరిణామాలు, మాదకద్రవ్యాల బానిసత్వం నివారణకు ప్రభుత్వం సిరిసిల్ల రాజీవ్ నగర్ బస్తీ దవఖానలో ఏర్పాటు చేసిన డి అడిక్షన్ సెంటర్ మొదలగు అంశాలను వివరించాలని, పేరెంట్స్ చుట్టుపక్కల ఎవరైనా పిల్లలు మాదక ద్రవ్యాలకు అలవాటు పడినట్లు తెలిస్తే వెంటనే సమాచారం అందజేయాలని కలెక్టర్ సూచించారు. డ్రగ్స్ వల్ల కలిగే విపరీత పరిణామాల పై అవగాహన వివరిస్తూనే సమాంతరంగా వాటి నియంత్రణకు వివిధ శాఖల అధికారులు సమన్వయంతో కృషి చేయాలని, మాదక ద్రవ్యాల రవాణా, సాగు, వినియోగం నివారణకు పటిష్ట చర్యలు తీసుకోవాలని అన్నారు. ఎస్పీ అఖిల్ మహజాన్ మాట్లాడుతూ,సిరిసిల్ల జిల్లాలో డ్రగ్స్ మాదకద్రవ్యాల నియంత్రణకు పక్కా నిఘా ఏర్పాటు చేశామని, గత సంవత్సర కాలంగా మాదకద్రవ్యాలకు సంబంధించి 95 కేసులో నమోదు చేసి దీనికి సంబంధించిన 214 పైగా వ్యక్తులను అరెస్టు చేయడం జరిగిందని ఎస్పీ తెలిపారు. డ్రగ్స్ నివారణ కోసం సిరిసిల్ల జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు .మాదక ద్రవ్యాలు, గంజాయి, డ్రగ్స్, గుడెంబా సంబంధించి పౌరులకు ఎటువంటి సమాచారం ఉన్నా వెంటనే కంట్రోల్ రూమ్ నెంబర్ 8712656426 కు తెలియజేయాలని , సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని తెలిపారు. గ్రామ స్థాయి నుంచి డ్రగ్స్, గంజాయి అలవాటు ఉన్నట్లు ఏదైనా అనుమానం కలిగితే వెంటనే తమకు సమాచారం అందించాలని, మా దగ్గర అవసరమైన మేర డ్రగ్స్ నిర్ధారణ కిట్లు, నార్కోటిక్స్ గుర్తించే డాగ్స్ అందుబాటులో ఉన్నాయని వెంటనే పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ సమావేశంలో ఆర్.డి.ఓ. సిరిసిల్ల వెంకట ఉపేందర్ రెడ్డి, ఇన్చార్జి డి.పి.ఓ. శేషాద్రి, డి.ఏ.ఓ. అఫ్జలి బేగం, డి.ఐ.ఈ.ఓ. శ్రీనివాస్, జిల్లా ఎక్సైజ్ అధికారి పంచాక్షరి, విద్యా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# విధుల పట్ల నిర్లక్ష్యం వహించిన చింతపల్లి ఎంపీడీవో కు షోకాజ్ నోటీసు జారీ

**- ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తుల పరిశీలన పకడ్బందీగా చేయాలి**

**- జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి**

**- ఇందిరమ్మ ఇండ్ల పథకానికి టోల్ ఫ్రీ నెంబర్ 18004251442**





తెలంగాణ పత్రిక,నల్లగొండ డిసెంబర్ 18: ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తుల పరిశీలనలో నిర్లక్ష్యం వహించడం, కిందిస్థాయి సిబ్బందికి యాప్ వివరాల నమోదుపై అవగాహన కల్పించనందుకు గాను నల్గొండ జిల్లా,చింతపల్లి ఎంపీడీవో సుజాతకు షోకాజ్ నోటీస్ జారీ చేయాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠీ ఆదేశించారు. బుధవారం జిల్లా కలెక్టర్ చింతపల్లి మండలం, ఘూసిరాం తండా, నసర్లపల్లి గ్రామాలలో ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తుల పరిశీలన కార్యక్రమాన్ని తనిఖీ చేశారు. ముందుగా జిల్లా కలెక్టర్ మండలంలోని ఘూసిరాం తండాలో ఇందిరమ్మ ఇండ్ల కోసం దరఖాస్తు చేసుకున్న దరఖాస్తు దారు ఇండ్ల కు వెళ్లి సర్వే బృందం యాప్ లో నమోదు చేసిన వివరాలను సెల్ఫోన్ ద్వారా పరిశీలించారు. రమావత్ శంకర్, కోర్ర సరిత తదితర దరఖాస్తుదారుల ఇళ్లను పరిశీలించి అక్కడ వివరాల నమోదు చేస్తున్న ఫీల్డ్ అసిస్టెంట్ దరఖాసుదారుల ఇంటితో సహా తీసుకున్న ఫోటో,అలాగే ఇంటి ధృవపత్రాల అప్లోడింగ్ వివరాలను అడగగా, ఫోటో అప్లోడ్ చేయకపోవడం, ధ్రువపత్రాలు లేక తాత్కాలిక అప్లోడ్ చేయడాన్ని గమనించిన జిల్లా కలెక్టర్ క్షేత్రస్థాయిలో సిబ్బందికి యాప్ పరిశీలనపై ముందే అవగాహన ఎందుకు కల్పించలేదని,సర్వే పై గ్రామంలో ముందే ప్రజలకు చెప్పకపోవడం పై ఎంపిడిఓపై ఆగ్రహం వ్యక్తం చేసి షోకాజ్ నోటీస్ జారీ చేయాల్సిందిగా ఆదేశించారు. ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తుల పరిశీలనకు సర్వే బృందాలు వచ్చినప్పుడు గ్రామాలలో తప్పనిసరిగా దరఖాస్తు దారు ఇంటి వద్ద ఉండాలని, ఇంటి ముందు నిలబడి ఫోటోతో సహా యాప్ లో అప్లోడ్ చేసేలా ఫోటో దిగాలని,అంతేకాక ఇంటికి సంబంధించిన ధ్రువపత్రాలు, ఆధార్ తదితర దృవపత్రాలను సిద్ధంగా ఉంచుకోవాలని పునరుద్ఘాటించారు. సర్వే బృందాలకు ఏ రోజు సర్వే నిర్వహించే ఇండ్ల దరఖాస్తుల వివరాల డాటాను మాత్రమే అప్లోడ్ చేయాల్సిందిగా గృహ నిర్మాణ శాఖ ప్రాజెక్టు డైరెక్టర్ రాజ్ కుమార్ ను ఆదేశించారు. మాస్టర్ డేటాను సర్వే బృందాలకు ఇవ్వడం వల్ల వారు అయోమయానికి గురయ్యే అవకాశం ఉంటుందని, అందువల్ల సంబంధిత గ్రామానికి సంబంధించి ,ఆ రోజు సర్వే నిర్వహించే ఇళ్లకు సంబంధించిన వివరాలు మాత్రమే ఆరోజు అప్లోడ్ చేయాలన్నారు. గతంలో ఏదైనా కారణం చేత ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరణ సందర్భంగా దరఖాస్తు చేసుకో లేకపోయిన వారు ఇప్పుడు ఎంపీడీవో కార్యాలయాలు, మున్సిపల్ కార్యాలయాలలో ఏర్పాటుచేసిన ప్రజా పాలన మీ-సేవ కేంద్రాలలో దరఖాస్తు చేసుకోవాలని కలెక్టర్ కోరారు. అనంతరం జిల్లా కలెక్టర్ ఇదే మండలం నసర్లపల్లి గ్రామంలో సైతం ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తుల సర్వే ను పరిశీలించారు. దరఖాస్తు దారు లక్ష్మమ్మ ఇంటికి వెళ్లి ప్రభుత్వం మంజూరు చేసిన ఇల్లా? ఆర్ సి సి న లేక పెంకుటిళ్ల అనే వివరాలను అడిగి తెలుసుకున్నారు. సర్వే బృందం వచ్చినపుడు లక్ష్మమ్మ అందుబాటులో లేకపోవడంతో ఆమెను పిలిపించి ఫోటో దింపాలని సర్వే బృందానికి సూచించారు. ఇందిరమ్మండ్ల దరఖాస్తుల పరిశీలనకు సంబంధించి ఏవైనా సందేహాలు తలెత్తినట్లయితే జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన టోల్ ఫ్రీ నెంబర్ 18004251442 నెంబర్ కు ఫోన్ చేసి తెలియజేయాలని కలెక్టర్ ప్రజలకు తెలిపారు. అలాగే అధికారులు, ఎంపీడీవోలు, మండల ప్రత్యేక అధికారులు, సిబ్బంది దరఖాస్తుల పరిశీలనకు సంబంధించిన సందేహాలను ఈ నెంబర్ కు ఫోన్ చేసి నివృత్తి చేసుకోవచ్చని కలెక్టర్ తెలిపారు. దేవరకొండ ఆర్డిఓ రమణారెడ్డి, గృహ నిర్మాణ శాఖ పిడి రాజ్ కుమార్, సర్వే బృందాలు జిల్లా కలెక్టర్ వెంట ఉన్నారు.

# మోడీ ప్రభుత్వంలో మైనార్టీల హక్కులకు భరోసా లేని పరిస్థితి

**- పోరాటాలతోనే మైనారిటీలకు హక్కులు**

జహీరాబాద్ తెలంగాణ పత్రిక ప్రతినిధి( డిసెంబర్ 18)షేక్ రబ్బానీ ఎంఐఎం పార్టీ మైనారిటీ హక్కుల దినోత్సవన్ని పురస్కరించుకొని ఎంఐఎం పార్టీ ఝరాసంగం మండల అధ్యక్షులు షేక్ రబ్బానీ మాట్లాడుతు భారతదేశంలో పోరాటాలతోనే మైనార్టీ హక్కులను సాధించవచ్చు అని రాష్ట్ర అధ్యక్షుడు బారిస్టర్ అసదుద్దీన్ ఓవైసీ చెప్పేవారని అన్నారు. నాగరికత ఎంత అభివృద్ధి చెందినా, ఇంకా చాలా దేశాల్లో మానవ హక్కులకు, ముఖ్యంగా మైనారిటీల హక్కులకు పూర్తి భరోసా లేని పరిస్థితి ఉంది. భారత్ లాంటి దేశాల్లో సైతం మానవ హక్కుల హననం కొనసాగుతోంది. కేంద్రంలో నరేంద్ర మోదీ అధికార పగ్గాలు చేపట్టాక ఈ ధోరణి మరింతగా పెరిగిపోయింది. అతిపెద్ద ప్రజాస్వామిక దేశమని చెప్పుకొంటున్న భారత్‌లో కొనసాగుతున్న మానవ హక్కుల హననంపై ఐక్యరాజ్యసమితి వంటి అంతర్జాతీయ సంస్థలు అక్షింతలు వేసినా పాలకుల్లో చలనం లేకపోవడం విడ్డూరం. ఏ దేశ స్వాతంత్ర్య, అభివృద్ధి ఫలాలైనా ప్రాథమికంగా అన్ని వర్గాలు, అన్ని సముదాయాల ప్రజలకు నిష్పక్షపాతంగా, న్యాయంగా అందినప్పుడే స్వాతంత్ర్యానికి, అభివృద్ధికి ఒక అర్థముంటుందిభిన్న కులాలు, మతాలు, సముదాయాలకు ఆలవాలమైన మన దేశంలో అన్ని సమాజాల వారికి, ముఖ్యంగా ముస్లిం మైనారిటీలకు హక్కులు, అభివృద్ధి ఫలాలు అందుతున్నాయా అంటే, సమాధానం కోసం నీళ్ళు నమలాల్సిందే. దేశ జనాభాలో సుమారు 30 కోట్ల వరకూ ముస్లిం జనాభా ఉంది. వీరిలో 60 శాతం మంది నేటికీ దారిద్ర్యరేఖ దిగువన దుర్భరమైన జీవనం గడుపుతున్నారు. దీనికి ప్రధాన కారణం విద్యా లేమి. 2001లో ముస్లింలలో నిరక్షరాస్యత 42.5 శాతం ఉంటే అది ఇప్పుడు 42.7 శాతం ఉంది. అంటే రెండు దశాబ్దాల తరువాత కేవలం 0.2 శాతం మాత్రమే పెరుగుదల నమోదైంది. వివిధ పథకాలు, కార్యక్రమాల కింద ముస్లింలలో అక్షరాస్యతను పెంచడానికి ప్రభుత్వం వేల కోట్ల రూపాయలు ఖర్చు చేస్తోందని చెప్పుకుంటున్నా ఇలాంటి దయనీయ స్థితికి కారణాలేమిటన్న ప్రశ్నకు సరియైన సమాధానం లేదు. దీన్ని బట్టి మైనారిటీల విద్యాభివృద్ధికి ప్రభుత్వాలు ఎంత గొప్పగా కృషి చేస్తున్నాయో అర్థం చేసుకోవచ్చు. పాఠశాలకు వెళ్ళి మధ్యలో బడి మానేస్తున్న పిల్లల జాబితాలో కూడా ముస్లింల పిల్లలే అధికంగా ఉంటున్నారు. వారు తమ పిల్లలను చదివించుకోలేక పోవడానికి ఆర్థిక వెనుకబాటు మరో కారణం. ఏదో ఒక రకంగా అష్టకష్టాలు పడి ఉన్నత చదువులు చదివినా ఉద్యోగాలు దొరకడం అంత సులభం కాదు. ప్రభుత్వ రంగంలోనే కాదు, ప్రైవేట్ రంగంలో కూడా వారికి ఉద్యోగాలు లభించవు.



కొన్ని విభాగాలు అనధికారికంగా ముస్లింలకు ఉద్యోగాలు ఇవ్వరాదన్న విధానాన్ని పాటిస్తున్నట్లు తెలుస్తోంది. ఐఏఎస్లో మూడు శాతం, ఐఎఫ్ఎస్లో 1.8 శాతం, ఐపిఎస్లో నాలుగు శాతం, రైల్వేలలో 4.5 శాతం, పోలీస్ శాఖలో ఆరు శాతం, ఆరోగ్య శాఖలో నాలుగు శాతం, రవాణా శాఖలో 6.5 శాతం, న్యాయ శాఖలో 7.8 శాతం మాత్రమే ముస్లింలకు ప్రాతినిధ్యం ఉంది. ఇక రాజకీయ ప్రాతినిధ్యానికొస్తే 245 మంది రాజ్యసభ సభ్యులకు 24 మంది, 545 మంది లోక్సభ సభ్యులకు కేవలం 27 మంది మాత్రమే ముస్లిం మైనారిటీలున్నారు. దేశం మొత్తం మీద 4 వేల పైచిలుకు శాసనసభ్యులుంటే, కనీసం 4 వందల మంది కూడా ముస్లిం శాసనసభ్యులు లేరు. సుమారు పదిహేను రాష్ట్రాల శాసనసభల్లో కూడా ముస్లింల ప్రాతినిధ్యం లేదు. ఇప్పటికైనా పాలకవర్గాలు కళ్ళు తెరిచి ముస్లింలకు న్యాయవంతమైన, రాజ్యాంగబద్ధమైన వారి హక్కును వారికి అందించడానికి ప్రయత్నించాలి. సచార్ నివేదికను అమలుపరిస్తే గొప్ప మేలు చేసినవారవుతారు. ముస్లింలు కూడా, ఎవరో ఏదో చేస్తారని ఎదురుచూడకూడకుండా, తమకు కావలసింది, తమకు దక్కాల్సింది సాధించుకునే దిశగా సామాజిక చైతన్యంతో, నిర్దిష్టమైన ప్రణాళికతో ముందుకు కదలాలి. ప్రజాప్రాతినిధ్య చట్టాల్లో తమ వాటా కోసం కార్యాచరణ రూపొందించుకోవాలి. రాజ్యాంగం ప్రసాదించిన ప్రాథమిక, మౌలిక హక్కుల సాధనకు, జనాభా ప్రాతిప్రదికన సామాజిక, రాజకీయ, ఆర్థిక, ప్రైవేట్, పబ్లిక్ జీవన రంగాలన్నిటిలో అందరితో పాటు ముస్లింల ప్రాతినిధ్యానికి ప్రభుత్వాలు అవకాశాలు కల్పించాలి. మైనారిటీ అత్యాచార నిరోధక చట్టం తీసుకురావాలి. ముస్లింల వ్యక్తిగత చట్టాల పరిరక్షణకు హామీ ఉండాలి. వక్ఫ్ ఆస్తులను రక్షించాలి. ఉద్యోగ ఉపాధి రంగాలతోపాటు, జనాభా ప్రాతిపదికన రాజకీయ రిజర్వేషన్లు అమలు చేయాలి. హక్కులు సాధించుకోడానికి దేశంలోని విశాల హృదయులు, లౌకికవాదులు, ప్రజాస్వామ్య ప్రేమికులు, హక్కుల నేతలు, బహుజనులతో కలిసి ప్రభుత్వాలపై ఒత్తిడి తీసుకురావాలి. అసదుద్దీన్ ఓవైసీ పోరాటంలో మనమందరం పాలిబాగస్థులుగా కేవలం మైనార్టీల హక్కులు కాకుండా సమాజంలో ఎవరైతే హక్కుల ఉల్లాంగానకు గురైన బాధితులందరు ఏకంగా పోరాడితేనే హక్కులు మన హక్కులకు రక్షణ ఉంటుందని షేక్ రబ్బాని పిలుపునిచ్చారు.

# ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక

నస్పూర్, డిసెంబర్ 18 (తెలంగాణ పత్రిక):మంచిర్యాల జిల్లా నస్పూర్ మున్సిపాలిటీ మూడవ వార్డు కృష్ణ కాలనీలో బుధవారం ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక కొరకు తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు అయిన తర్వాత కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టో లో హామీ ఇచ్చిన 6 గ్యారంటీ పథకాల్లో ఇందిరమ్మ ఇండ్లు పథకానికి వచ్చిన అప్లికేషన్లను పరిశీలించి లబ్ధిదారులను ఎంపిక చేయడం జరుగుతుంది. కావున ఇందిరమ్మ ఇండ్ల కోసం ధరకాస్తు చేసుకున్న లబ్ధిదారులు నస్పూర్ మున్సిపాలిటీ కృష్ణ కాలనీ 3వ వార్డు ప్రజలు మీ ఇంటి వద్దనే మీరు అందుబాటులో ఉంటూ.. మన వార్డు కి ఎంక్వైరీ కి వచ్చే వార్డు ఆఫీసర్స్ కు సహకరించవలసిందిగా కోరుకుంటున్నామని కాంగ్రెస్ నాయకులు ఆడపు శ్యామల, చిందం మల్లేష్, ఎండి రహీం, రాగిడి రాజు, మాదాసు సృజన, సుజాత



తదితరులు అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు ఆపిసర్ తాల్లపెల్లి గోపి, ఉడుత స్వరూప పాల్గొన్నారు.

# ఇల్లు లేని నిరుపేదలు ఇందిరమ్మ ఇండ్లతో లబ్ధి పొందాలి...

## -ఇందిరమ్మ ఇండ్ల సర్వే పర్యవేక్షించిన ఎంపీడీవో జయరాం నాయక్.

తెలంగాణ పత్రిక ప్రతినిధి 20 మహబూబ్నగర్ జిల్లా నవాబుపేట మండల పరిధిలోని గ్రామాలలో ఇందిరమ్మ ఇండ్ల సర్వే యాప్ ద్వారా సర్వే నిర్వహిస్తున్న లోకి రేవు ఇప్పటూరు కారూరు చెన్నారెడ్డిపల్లె మల్లారెడ్డి పల్లె లో మండల అధికారులు ఎంపీడీవో జయరాం నాయక్ ఎపిఓ జ్యోతి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. సర్వే తీరును పారదర్శకంగా నిర్వహించాలని యాప్ లో ఏమైనా సమస్యలు ఏర్పడినట్లైతే సంబంధిత ఈ డిస్టిక్ మేనేజర్ ను సంప్రదించి సమస్యలను నివృత్తి చేసుకొని ఇందిరమ్మ కమిటీలకు సమాచారం అందించి సర్వే నిర్వహించాలన్నారు. సర్వే నిర్వహణకు వచ్చిన సర్వేయర్లకు ప్రజలు సంబంధిత పత్రాలు అందించి సహకరించాలన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన



ఇందిరమ్మ ఇళ్ల పథకం సర్వే శరవేగంగా సాగుతుందని. క్షేత్రస్థాయిలో అసలైన లబ్ధిదారులను గుర్తిస్తున్నామన్నారు. అర్హులైన నిరుపేదలకు లబ్ధి చేకూరాలని తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల ప్రక్రియ పారదర్శకంగా జరగాలని సూచించారు.

# బ్రహ్మా కుమారి ఆధ్వర్యంలో సిల్వర్ జూబ్లీ వార్షికోత్సవం...

కోరుట్ల డిసెంబర్ 18.(తెలంగాణ పత్రిక )కోరుట్ల మండలంలోని కల్లూరు గ్రామంలో ఉన్నటువంటిప్రజాపిత బ్రహ్మకుమారి ఐశ్వర్య విశ్వవిద్యాలయం లోని. భోలేనాథ్ బండారి. మందిరాన్ని ప్రారంభించిన. హైదరాబాద్ జోన్. ఇంచార్జ్ రాజయోగిని, బ్రహ్మకుమారి కుల్దీప్, అక్కయ్య మరియు కరీంనగర్ ఇన్చార్జ్. విజయ అక్క. వీరుడికి ఇరువురికి సాంప్రదాయ బద్ధంగా ఆహ్వానం పలికి. ఆ యొక్క మందిరానికి ఆహ్వానించిన రాజేశ్వరి అక్కయ్య స్థానిక గ్రామ తాజా మాజీ సర్పంచ్ వన తడుపుల అంజయ్య. అనంతరం యొక్క పూజా మందిరాన్ని ప్రారంభించిన. పై విషయాన్ని. గ్రామ సర్పంచ్ వివరిస్తూ ఈరోజు సాయంత్రం కూడా కార్యక్రమాలు ఉన్నాయని. మరియు రేపు ఉదయం. విశ్వ కళ్యాణ భవనాన్ని పూర్తిస్థాయిలో ప్రారంభం చేస్తారని. ఈ కార్యక్రమానికి, కోరుట్ల శాసనసభ్యులు కల్వకుంట్ల డాక్టర్ సంజయ్, మరియు ముఖ్య అతిథులు అందరూ వస్తున్నారని. కావున చుట్టుప్రక్కల



గ్రామాల. ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాల విజయవంతం చేయగలరు.

# ఇంటింటి సర్వేను పరిశీలించిన ఆర్డీవో

పాలకుర్తి డిసెంబర్19 (తెలంగాణ పత్రిక):పాలకుర్తి మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ వద్ద ఇందిరమ్మ ఇంటింటి సర్వే ను స్టేషన్ ఘనుపూర్ ఆర్డీవో డి.యస్ వెంకన్న పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పాలకుర్తి తహసీల్దార్ శ్రీనివాస్,పాలకుర్తి ఎంపీడీవో ఆవులరాములు,ఆర్ఐరాకేష్,పాలకుర్తిపంచాయతీసక్రెటరీవెంకటేశ్వర చారి,సిబ్బంది పాల్గొన్నారు.



# ద్విచక్ర వాహనం అదుపుతప్పి ప్రమాదం...

## -పరిస్థితి విషమం ఎంజీఎం కు తరలింపు

హుజురాబాద్ డిసెంబర్ 18 (తెలంగాణ పత్రిక)కరీంనగర్ జిల్లా జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని వ్యవసాయ మార్కెట్ కమాన్ వద్ద కోరపల్లి రోడ్డులో ద్విచక్ర వాహనం అదుపుతప్పి రోడ్డు పక్కన గల కరెంటు పోలుకు ఢీకొనగా వీణవంక మండలం ఘన్ముకుల గ్రామానికి చెందిన పిన్రెడ్డి శ్రీనివాస్ రెడ్డి అనే 50 సంవత్సరాల వ్యక్తి తలకు తీవ్ర గాయాలు కాగా గమనించిన వాహనదారులు వెంటనే 108 అంబులెన్స్ కు ఫోన్ చేయగా జమ్మికుంట నుండి 108 అంబులెన్స్ హుటాహుటినా బయలుదేరి శ్రీనివాస్ రెడ్డిని జమ్మికుంట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. వెంటనే ప్రథమ చికిత్స చేసిన డాక్టర్లు మెరుగైన వైద్యం కొరకు వరంగల్ ఎంజీఎం ఆసుపత్రికి తరలించారు..



# నిర్దేశిత సమయంలో ఇందిరమ్మ ఇండ్ల సర్వే పూర్తి చేయాలి

## - జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా
## - ప్రతి రోజూ పంచాయతీ కార్యదర్శి కనీసం 25 ఇండ్ల దరఖాస్తుల సర్వే నిర్వహణ
## - డిసెంబర్ 31 లోగా సర్వే పనులు పూర్తి చేయాలి
## - నెట్వర్క్ ప్రాబ్లమ్స్ ఎదురైతే ఆఫ్ లైన్ ద్వారా నమోదు చేయాలి
## - ఇందిరమ్మ ఇండ్ల సర్వే పై సమీక్ష నిర్వహించిన కలెక్టర్

సిరిసిల్ల, డిసెంబర్18.(తెలంగాణ పత్రిక): రాజన్న సిరిసిల్ల జిల్లా సిరిసిల్ల జిల్లాలో నిర్దేశిత సమయంలో ఇందిరమ్మ ఇండ్ల సర్వే పూర్తి చేయాలనీ జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అన్నారు. బుధవారం జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఇందిరమ్మ ఇండ్ల సర్వే పై సంబంధిత అధికారుల, పంచాయతీ కార్యదర్శులతో రివ్యూ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడుతూ, సిరిసిల్ల జిల్లాలో ప్రజాపాలన దరఖాస్తుల ద్వారా ఇందిరమ్మ ఇండ్ల కోసం మనకు 1లక్షా 7వేల 398 దరఖాస్తులు వచ్చాయని, ఇప్పటి వరకు వీటిలో 15వేల 510 దరఖాస్తుదారుల ప్రస్తుత నివాసం ఇందిరమ్మ యాప్ లో క్యాప్చర్ చేయడం జరిగిందని అన్నారు. ప్రతి రోజూ పంచాయతీ కార్యదర్శి 25 ఇండ్లు మేరకు ఇందిరమ్మ ఇండ్ల సర్వే పూర్తి చేయాలని, గ్రామాల్లో అవసరమైతే అదనపు లాగిన్లు తీసుకుని సర్వే వేగవంతం కావాలని, ఏవైనా సమస్యలు ఎదురైతే తమ దృష్టికి తీసుకురావాలని అన్నారు. అనంతరం జిల్లాలోని మండలాల్లో వివిధ గ్రామాల్లో జరుగుతున్న సర్వే వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. సెల్ టవర్ నెట్వర్క్ ప్రాబ్లమ్స్ ఎదురైతే ఆఫ్ లైన్ ద్వారా కూడా నమోదు చేయవచ్చని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల సర్వే వేగవంతంగా పూర్తి చేయాలని, నిర్దేశిత సమయం డిసెంబర్ 31 లోగా సర్వే పనులు పూర్తి కావాలని కలెక్టర్ అధికారులను



ఆదేశించారు. ఈ సమావేశంలో ఇన్చార్జి జిల్లా పంచాయతీ అధికారి శేషాద్రి, ఎం.పి.డి.ఓ లు, పంచాయితి కార్యదర్శులు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత క్యాన్సర్ నిర్ధారణ కార్యక్రమం ప్రారంభం

జిల్లాలో క్యాన్సర్ అనుమానిత మహిళలకు హైదారాబాద్ లోని ప్రముఖ యం.ఎన్. జె క్యాన్సర్ ఆసుపత్రి ద్వారా ఉచిత క్యాన్సర్ నిర్ధారణ పరీక్షల కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి బుధవారం ఉదయం మున్సిపల్ కార్యాలయంలో అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్,మున్సిపల్ చైర్మన్ పి మహేష్,సన చారిటబుల్ ట్రస్టు వ్యవస్థాపకులు సురభి సత్తయ్య, సురభి నర్సమ్మ లతో కలిసి ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సన చారిటబుల్ ట్రస్ట్ సహకారంతో యం.ఎన్.జే క్యాన్సర్ హాస్పిటల్ యాజమాన్యం కోట్ల రూపాయల విలువ చేసే మామోగ్రమి యంత్రాలను ఈరోజు జిల్లాకు తీసుకురావడం జరిగిందన్నారు. మున్సిపల్ పారిశుధ్య మహిళా సిబ్బంది, ఇతర గ్రామాల్లోని క్యాన్సర్ అనుమానిత మహిళలను 102 వాహనం ద్వారా ఇక్కడికి తీసుకురావడం జరిగిందని అందరూ క్యాన్సర్ నిర్ధారణ వైద్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. అదేవిధంగా బి.పి. షుగర్, టి.బి వంటి పరీక్షలు సైతం ఈరోజు ఇక్కడే ఉచితంగా నిర్వహిస్తారని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ పి. మహేష్ వనపర్తి జిల్లాకు ఖరీదైన వైద్య పరికరాలు తెచ్చి ఉచితంగా క్యాన్సర్ వైద్య పరిక్షలు నిర్వహించినందుకు యం.ఎన్.జే క్యాన్సర్ హాస్పిటల్ యాజమాన్యానికి, సన చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు కృతజ్ఞతలు తెలిపారు. సన చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు సురభి సత్తయ్య మాట్లాడుతూ సన చారిటబుల్ ట్రస్ట్ అనేది తన నలుగురి కుటుంబ సభ్యుల పేర్లతో సత్తయ్య, ఆదర్శ్, నర్సమ్మ, అభిలాష్ పెట్టడం జరిగిందని తెలియజేశారు. సన చారిటబుల్ ట్రస్ట్



వ్యవస్థాపక సభ్యురాలు, ఆదాయపు పన్ను శాఖ ప్రధాన కమిషనర్ సురభి నర్సమ్మ మాట్లాడుతూ మహిళలు కుటుంబం పై పెట్టే దృష్టి తన ఆరోగ్యం పై పెట్టరని అందువల్ల ఆరోగ్యం క్షీణించాక బాధ పడుతుంటారన్నారు. తన తల్లి క్యాన్సర్ వ్యాధితో 1996 లో మరణించిందని, అందుకే మహిళలకు ఆరోగ్య పరంగా సహాయం చేయాలనే ఉద్దేశంతో సన చారిటబుల్ ట్రస్ట్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. శ్రీనివాసులు, కలక్టర్ సతీమణి డా. నిపున్ కుమార్, మున్సిపల్ వైస్ చైర్మన్ పి.కృష్ణ, యం.ఎన్.జే హాస్పిటల్ సూపరింటెండెంట్ డా.ప్రసాద్, ప్రోగ్రాం ఆఫీసర్ డా.సాయినాథ్ రెడ్డి, డా.రామచంద్ర రావు, కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

# గౌడ సమస్యల సాధనకై నిరంతరం కృషి చేస్తా

## -జై గౌడ ఉద్యమం నియోజకవర్గ యూత్ విభాగం అధ్యక్షుడు తాటిపాముల ప్రశాంత్ గౌడ్

తెలంగాణ పత్రిక కామారెడ్డి జిల్లా ప్రతినిధి డిసెంబర్ 18: గౌడ సమస్యల సాధనకై నిరంతరం కృషి చేస్తానని జై గౌడ ఉద్యమం ఎల్లారెడ్డి నియోజకవర్గ యూత్ విభాగం అధ్యక్షుడు తాటిపాముల ప్రశాంత్ గౌడ్ అన్నారు. కామారెడ్డి జిల్లా కేంద్రంలోని జై గౌడ ఉద్యమం కార్యాలయంలో కామారెడ్డి జిల్లా అధ్యక్షుడు రంగోల మురళి గౌడ్ నాయకత్వంలో జై గౌడ ఉద్యమం ఎల్లారెడ్డి నియోజకవర్గ యూత్ విభాగం అధ్యక్షుడిగా బుధవారం నియాకవ పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హత కలిగిన ప్రతి గీత కార్మికునికి లైసెన్సులను అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జై గౌడ ఉద్యమం కామారెడ్డి జిల్లా ప్రధాన



కార్యదర్శి అంకన్న గారి శ్రీనివాస్ గౌడ్, నాయకులు ఇందూరి సిద్దా గౌడ్ ,అన్నగోని నర్సాగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# సినీ ఫక్కీలో...గోల్డ్ షాపులో తుపాకీతో బెదిరించి ఆభరణాలు చోరీ..



కాకినాడలో పట్టపగలు ఒక దొంగ తుపాకీతో హల్చల్ చేసి బంగారం షోరూమ్లోకి చొరబడి ఉద్యోగిని బెదిరించి ఆభరణాలు దోచుకెళ్లిన వైనం..!!.సమాచారం తెలుసుకున్న పోలీసులు వెంటనే స్పందించి ఏటివార రోడ్డులోని అటవీశాఖ కార్యాలయం సమీపంలో నిందితుడిని అదుపులోకి తీసుకొని,అతడి వద్ద నుంచి తుపాకీతో పాటు బంగారు ఆభరణాలు స్వాధీనం చేసుకున్నారు. నిందితుని వద్ద డమ్మీ తుపాకిగా గుర్తించి స్వాధీనం చేసుకుని వన్ టౌన్ పోలీసులు విచారణ చేస్తున్నారు.

# కార్మికుల నిరసన.. ఎంపిడివోకు వినతిపత్రం అందజేసిన కార్మికులు

తంగళ్ళపల్లి తెలంగాణ పత్రిక డిసెంబర్ 18 గ్రామపంచాయతీ కార్మికులు సమస్యల పరిష్కారం కోసం చలో హైదరాబాద్ ధర్నా కార్యక్రమానికి వెళ్లిన కార్మికులను అరెస్టు చేసిన సందర్భంగా తంగళ్ళపల్లి ఎంపీడీవో కార్యాలయం ముందు కార్మికుల నిరసన కార్యక్రమం చేపట్టారు. అనంతరం ఎంపిడివో కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ...గ్రామ పంచాయతీ యూనియన్ అధ్యక్షులు బుర్ర శ్రీనివాస్ మరియు రమేష్ చంద్ర మాట్లాడుతూ ...... రాజన్న సిరిసిల్ల జిల్లాలో ఉన్న గ్రామపంచాయతీ కార్మికుల సమస్యల పరిష్కారం కై డిసెంబర్ 17 తేదీన చలో హైదరాబాద్ ధర్నా కార్యక్రమానికి వెళ్లిన సందర్భంగా పోలీసులు అక్రమంగా నేరస్తులను అరెస్టు చేసినట్టు చేశారు.. గ్రామపంచాయతీ కార్మికులు తమ పెండింగ్ జీతాలు పని భద్రత పనిలో చనిపోతే ప్రమాద బీమా మరియు పిఎఫ్ ఈఎస్ఐ ఇతర సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని కార్యక్రమాలు చేసుకుంటే దాన్ని కూడా పోలీసుల చేత ప్రభుత్వాలు అణిచివేసే ప్రయత్నం చేస్తున్నాయి గ్రామాల్లో గ్రామపంచాయతీ కార్మికులు ఎన్నో ఏళ్ల నుండి వెట్టిచాకిరికి గురవుతున్న జీతాలు సరి అందక కుటుంబాలతో బ్రతుకు నెట్టుకొస్తున్నవి ఎన్నో మార్లు గత ప్రభుత్వానికి మొరపెట్టుకున్న చెవిటి వాడి ముందు శంఖం ఊదినట్లే జరిగింది. ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం గడిచి సంవత్సరం



అయిపోయి వారోత్సవాలు జరుపుకుంటున్న సందర్భంలో కూడా గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పట్టించుకోవడం లేదు గ్రామపంచాయతీ కార్మికులు కరోనా సమయంలో అయితేనేమి గ్రామ పరిశుభ్రత విషయంలో అయితే గ్రామస్తులు ప్రజల ఆరోగ్య విషయంలో వాళ్ళు చేస్తున్న కృషిని చాలా అద్భుతమైనది. గ్రామపంచాయతీ కార్మికులు సేవలు చేస్తుంటే ప్రభుత్వాలు అవార్డులు అందుకుంటున్నాయి . ప్రభుత్వాలకు అవార్డులు కార్మికులకు కష్టాలు ఇదేనా ప్రభుత్వం కార్మికుల పట్లే చూపే విధానం అని ప్రశ్నిస్తూన్నము ఇకనైనా కార్మికుల సమస్యలు తక్షణమే పరిష్కరించాలని లేనియెడల కార్మికులందరూ పెద్ద ఎత్తున నిరసనలు ధర్నాలు చేపట్టి ప్రభుత్వం దిగివచ్చే వరకు పోరాటం చేస్తూ ముందుకు పోతామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కంసాని రవీందర్, పి.రాజు తదితరులు పాల్గొన్నారు.

# 10వ తరగతి లో ఉత్తమ ఫలితాలు సాధించేలా కార్యాచరణ

**-జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**
**- పదో తరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించాలి**
**- ప్రతి రోజూ విద్యార్థులకు పరీక్షలు నిర్వహించాలి.**



పెద్దపల్లి జిల్లా ప్రతినిధి, డిసెంబర్-18 ( తెలంగాణ పత్రిక): రాబోయే మార్చి నెలలో జరిగే పదవ తరగతి పరీక్షలలో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించేలా కార్యాచరణ అమలు చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శీహర్షతెలిపారు.బుధవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో జిల్లాలోని ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో సమీకృత జిల్లా కలెక్టరేట్‌లోనిర్వహించినరివ్యూసమావేశంలోపాల్గొన్నారు. పదవ తరగతి విద్యార్థులకు ప్రత్యేకతరగతుల నిర్వహణ పై కలెక్టర్ సుదీర్ఘంగా సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,రాబోయే మార్చి నెలలో జరిగే పదవ తరగతి పరీక్షల కోసం ఇప్పటినుండి ప్రణాళిక సిద్ధం చేసుకుని విద్యార్థుల స్థాయిని పెంచి వారి సామర్థ్యాల ప్రకారం మంచి ఫలితాలు సాధించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో ప్రతిరోజు ఉదయం సాయంత్రం ప్రత్యేక తరగతులు నిర్వహించాలని, విద్యార్థులకు ప్రతిరోజు ఏదో ఒక సబ్జెక్టులో పరీక్ష పెట్టాలని, రాబోయే మూడు నెలల పాటు ప్రతి పదవ తరగతి విద్యార్థి పాఠశాలకు వచ్చే విధంగా చూసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఉన్నత పాఠశాలలోనే హెడ్ మాస్టర్ ప్రతి సబ్జెక్టు ఉపాధ్యాయులు పిల్లలను దత్తత తీసుకొని పదవ తరగతి పరీక్షలకు ప్రిపేర్ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఆరు, ఏడు తరగతుల విద్యార్థుల కోసం చివరి రెండు పీరియడ్లు రెమిడీయల్ క్లాసెస్ నిర్వహించాలని, ముఖ్యంగా రీడింగ్ స్కిల్ పెంచాలని, 8, 9వ తరగతి విద్యార్థులకు కనీస అభ్యాసన సామర్థ్యాలను పెంచాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి డి.మాధవి, జిల్లా సమగ్ర శిక్ష సమన్వయకర్త పిఎం షేక్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# కుష్టు వ్యాధి నిర్మూలనపై అవగాహన కార్యక్రమం

**-జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అన్నా ప్రసన్న కుమారి.**



పెద్దపల్లి జిల్లా ప్రతినిధి, డిసెంబర్-18 (తెలంగాణ పత్రిక): జాతీయ కుష్టు వ్యాధి నిర్మూలన కార్యక్రమంలో భాగంగా సమగ్ర జిల్లా అధికారుల కార్యాలయ సముదాయం లోని సమావేశ మందిరము నందు జిల్లాలోని పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు,ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో పనిచేయుచున్న లెప్రసీ నోడల్ పర్సన్స్, డాటా ఎంట్రి ఆపరేటర్స్ కు కుష్టు వ్యాధి నిర్ధారణ చేసే పద్దతులు, మెళకువలు,"నికుష్ట 2.0" యాప్ లో డాటా ఎంట్రీ ఎలా చేయాలనే అంశాలపైన శిక్షణ కార్యక్రమము లెప్రా సొసైటీ, హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో నిర్వహించామని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి, డాక్టర్ అన్నా ప్రసన్న కుమారి అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఎవరికైనా శరీరం పై రంగు మారిన మచ్చలు ఉంటే సమీప ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, ఆయుష్మాన్ ఆరోగ్య మందిరం, పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో సంప్రదించేలా ప్రజలలో అవగాహన కల్పించాలని, శిక్షణలో పాల్గొన్న వారిని ఆదేశించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో లేప్రా సొసైటీ నుండి కామేశ్వరరావు, ప్రోగ్రామ్ అధికారి,నరసింహ స్వామి, శిక్షకుడు పాల్గొని శిక్షణ అందించారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారులు, డి.పి.ఎం.ఓ లు, లెప్రసీ నోడల్ పర్సన్లు(సూపర్ వైజర్లు) డాటా ఎంట్రీ ఆపరేటర్స్ పాల్గొన్నారు.

# గన్రెడ్డిపల్లి సింగిల్ విండో లో జరిగిన అవినీతిపై విచారణ



సుల్తానాబాద్,డిసెంబర్-18 (తెలంగాణ పత్రిక):సుల్తానాబాద్ మండలం గన్రెడ్డిపల్లి సింగిల్ విండో భవనం కోసం స్థలం కొనుగోలు పేరిట పాలకవర్గం అవినీతికి పాల్పడ్డ వైనంపై వార్తా పత్రికల్లో వచ్చిన కథనాలకు కలెక్టర్ కోయ శ్రీహర్ష స్పందించారు. చైర్మన్, పాలకవర్గం రూ.39 లక్షలకు మూడున్నర గుంటల భూమి కొనుగోలు చేసి రూ.44 లక్షలకు కొన్నట్లు పత్రాలు సృష్టించి రూ.5 లక్షల సింగిల్ విండో సొమ్మును కాజేయడమే కాకుండా, భూమి విక్రయించిన సందెవేని శ్రీనివాస్ ను బెదిరించి మరో రూ.2లక్షలు తీసుకోవడాన్ని సీరియస్ గా తీసు కోవాలని, విచారణకు డీసీవో కార్యాలయ సూపరింటెండెంట్ వెంకటేశ్వర్లును ఆదేశించారు. ఈ మేరకు విచారణాధికారి వెంకటేశ్వర్లు గన్రెడ్డిపల్లి విండో కార్యాలయంలో విచారణ చేపట్టారు. భూమి విక్రయించిన సందెవేని శ్రీనివాస్ నుంచి వివరాలు సేకరించి ఆధారాలతో వాంగ్మూలం తీసుకొని, సీఈవో నబియొద్దీన్ రూ.2లక్షలు సందెవేని శ్రీనివాస్ వద్ద తీసుకుని, చైర్మన్ సందీప్ రావుకు ఇచ్చినట్లు విచారణలో అంగీకరించాడు. అలాగే బాధితుడు శ్రీనివాస్ నుంచి చైర్మన్ సందీప్ రావు తన గుమస్తా అయిన నర్సయ్యపల్లికి చెందిన అమ్ముల శ్రీనివాస్ ద్వారా తీసుకున్న రూ.5లక్షల విషయమై మరుసటిరోజు విచారణలో తెలుస్తానని విచారణాధికారి వెంకటేశ్వర్లు తెలిపారు. కాగా, ఈ వ్యవహారంపై బీసీ యువజన సంఘం రాష్ట్ర కన్వీనర్ తంగళ్లపల్లి రాజ్ కుమార్ ఇటీవల సహకారశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు ఫిర్యాదు చేసిన విషయం గమనార్హం.

# ఎన్టీఆర్ ఘాట్ జోలికి వస్తే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కి రాజకీయ సమాధి తప్పదు..



మల్లాపూర్ మండల డిసెంబర్ 18(తెలంగాణ పత్రిక):నిన్న అసెంబ్లీ లో చిట్ చాట్ లో భాగంగా ఎన్టీఆర్ ఘాట్ కూల్చి కొత్త అసెంబ్లీ కట్టాలి అని అనటం అయన దురాహంకారం అని తెలుగుదేశం పార్టీ యువ నాయకుడు మోత్కురి రాజేంధర్ గౌడ్ అన్నారు. మల్లాపూర్ మండల్ వి.వి.రావుపేట్ గ్రామంలో రాజేందర్ గౌడ్ మాట్లాడుతూరాజగోపాల్ రెడ్డి లా పూటకో పార్టీ మార్చిన చరిత్ర వేరే ఎవరికి లేదు.ఎన్టీఆర్ అంటే పేరు కాదు ఒక చరిత్ర అని అది తెలుసుకోవాలని మొన్నటి కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి రావటానికి తెలంగాణ తెలుగుదేశం పార్టీ కూడా ఒక కారణం అని గుర్తుంచుకొని కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మాట్లాడాలి అని హితవు పలికారు.మరోసారి ఎన్టీఆర్ ఘాట్ టీడీపీ పార్టీ విషయం లో అనుచిత వ్యాఖ్యలు చేస్తే ఎవరికైన రాజకీయ భూస్థాపితం తప్పదు అని హెచ్చరించటం జరిగింది.ఎన్టీఆర్ అంటే ఒక ప్రాంత నాయకుడు కాదు ఎన్టీఆర్ గురుంచి తెలుసుకొని నోరు ఉంది కదా అని ఏది దొరికితే అది మాట్లాడితే రోడ్డు మీద తిరుగుతే అడ్డుకుంటాం అన్నారు.

# హైదరాబాద్ మెరుగైన వైద్యం అందించాలి ఎమ్మెల్యే జారె



(తెలంగాణ పత్రికా ప్రతినిధి ఖమ్మం జిల్లా డిసెంబర్ 18) రాజధాని నగరం హైదరాబాదులో వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్న అశ్వారావుపేట నియోజకవర్గానికి సంబంధించిన పాయం జెస్సిక, వంకా మహేష్ పాశం సత్యం మరియు మరికొందరినిపరామర్శించి డాక్టర్ల ద్వారా ఆరోగ్య వివరాలు తెలుసుకొని మెరుగైన వైద్యం అందించాల్సిందిగా సూచిస్తున్న ఎమ్మెల్యేజారె ఆదినారాయణ గారు

# సిపిఆర్ ప్రక్రియపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలి





**-అదనపు కలెక్టర్ డి.వేణు**
**- లైఫ్ సేవింగ్ టెక్నిక్ సి.పి.ఆర్**
**- సిపిఆర్ శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న అదనపు కలెక్టర్**

పెద్దపల్లి జిల్లా ప్రతినిధి, డిసెంబర్-18 (తెలంగాణ పత్రిక): ప్రజల ప్రాణాలు సంరక్షించేందుకు ఉపయోగపడే సిపిఆర్ ప్రక్రియపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని అదనపు కలెక్టర్ డి.వేణు అన్నారు.బుధవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఎన్.డి.ఆర్.ఎఫ్ ఇన్స్పెక్టర్ బబ్లు విశ్వాస్ ఆధ్వర్యంలో కలెక్టరేట్ లోని వివిధ శాఖల ఉద్యోగులకు నిర్వహించిన సిపిఆర్ శిక్షణా కార్యక్రమంలో అదనపు కలెక్టర్ డి.వేణు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ డి.వేణు మాట్లాడుతూ, సిపిఆర్ ప్రక్రియ పై ప్రతి ఉద్యోగి అవగాహన కలిగి ఉండాలని అన్నారు. ఎన్.డి.ఆర్.ఫ్ సిబ్బంది విపత్కర పరిస్థితుల్లో సేవలు అందిస్తారని అన్నారు. ఇటీవల కాలంలోఆకస్మికంగా గుండెపోటు వచ్చి చాలామంది మరణిస్తు న్నారని, యువకులు కూడా గుండెపోటుతో మరణించడం విషాదకరమని, ఆకస్మిక గుండెపోటు సమయంలో సిపిఆర్ చేయడం వల్ల ప్రాణాలు సంరక్షించే అవకాశాలు 50 శాతం మెరుగవుతాయని అన్నారు.సిపిఆర్ చేసే విధానం, దానివల్ల కలిగే ప్రయోజనాలను వివరిస్తూ ఎన్.డి.ఆర్.ఎఫ్ అవగాహన కల్పిస్తున్నారని, ప్రతి ఒక్కరూ సిపిఆర్ పై అవగాహన పెంచుకొని ఇతరులకు తెలియజేయాలని, సిపిఆర్ చేసి ఒక మనిషిని కాపాడడం వల్ల వారి కుటుంబానికి సైతం మేలు చేసిన వారవుతామని తెలిపారు.సిపిఆర్ చేసే విధానంపై కార్యక్రమంలో విపులంగా ఎన్.డి.ఆర్.ఎఫ్ ఇన్స్ పెక్టర్ బబ్లూ విశ్వాస్ వివరించారు. దేశంలో జరిగే విపత్కర పరిస్థితుల్లో ఎన్.డి.ఆర్.ఎఫ్ బృందాలు పనిచేస్తాయని అన్నారు. అపస్మారక దశలో ఉన్న వ్యక్తిని ముందుగా సమతులంగా ఉన్న నేలపై వెల్లకిలా పడుకో బెట్టాలని, తర్వాత ఆ వ్యక్తి గడ్డాన్ని కొద్దిగా ఎత్తి పట్టుకోవాలని, దీనివల్ల శ్వాసక్రియ సాఫీగా సాగే వీలుందని, ఆ పై తల దగ్గరబెట్టి ఊపిరి తీసుకుంటున్నది లేనిది నిర్ధారణ చేసుకోవాలని, ఊపిరి తీసు కోవడం లేదని తెలిసిన తర్వాత ముక్కు రెండు రంధ్రాలను మూసివేసి నోట్లో నోరు ఉంచి గాలి ఊదాలనీ, ప్రాణం ఉన్నట్లు కదలిక కానీ, ఊపిరి తీసుకోవడం లేని సందర్భంలో ఛాతీపై ఒత్తిడి కలిగించేందుకు సిద్ధం కావాలని, ఛాతీ ఎముక క్రిందుగా మధ్యలో రెండు చేతులను ఉంచి క్రిందికి నొక్కడం, పైకి వదలడం చేయాలనీ, ఒకవైపు సి.పి.ఆర్ చేస్తూనే మరో ప్రక్క అంబులెన్స్ వాహనం తెప్పించాలని, సి.పి.ఆర్ లో చేతితో కంప్రెషన్ మొదలు పెట్టిన తర్వాత 100 నుండి 120 వరకు ప్రతి నిమిషానికి చేయాలనీ, ఇలా అంబులెన్స్ వచ్చే వరకు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, సంబంధితఅధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థిని లక్ష్మీ భవాని కీర్తికి మెరుగైన వైద్యం అందించాలి - మాజీ ఎంపీ నామ డిమాండ్



(తెలంగాణ పత్రిక ప్రతినిధి ఖమ్మం జిల్లా డిసెంబర్ 18) ఖమ్మం జిల్లా బీసీ గురుకుల పాఠశాలలో చదువుతున్న లక్ష్మీ భవాని కీర్తి అనే విద్యార్థిని ఎలుకల దాడికి గురై గాయాలపాలైన ఘటనపై మంగళవారం ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు ఒక పత్రికా ప్రకటన విడుదల చేశారు. విద్యార్థిని ఆరోగ్య పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని తక్షణమే మెరుగైన వైద్యం అందించాలని నామ డిమాండ్ చేశారు. గురుకుల హాస్టళ్లలో విద్యార్థులకు సరైన మౌలిక వసతులు, మంచి ఆహారం అందకపోవడం వల్ల విద్యార్థులు అనారోగ్య సమస్యలను ఎదుర్కొంటున్నారని, ఎలుకలు కొరికి విద్యార్థులు ఆస్పత్రిపాలవడం అత్యంత బాధకరమని ఆవేదన వ్యక్తం చేశారు. గురుకుల హాస్టళ్లలో శుభ్రత, ఆహారం నాణ్యతపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టాలని, విద్యార్థుల ఆరోగ్యం, భద్రత విషయంలో నిర్లక్ష్యం తగదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి హాస్టళ్లలో మౌలిక వసతులు మెరుగుపరచాలని, విద్యార్థుల కోసం పటిష్టమైన ఆరోగ్య భద్రతా చర్యలు తీసుకోవాలన్నారు.

# మంత్రి పొంగులేటి క్యాంప్ కార్యాలయంలో సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ





(తెలంగాణ పత్రిక ప్రతినిధి ఖమ్మం జిల్లా డిసెంబర్ 18) ఖమ్మం రూరల్ మండలంలో 54 మంది లబ్ధిదారులకు రూ. 15,89,500 విలువ చేసే చెక్కుల పంపిణీ తిరుమలాయపాలెం మండలంలో 35మంది లబ్ధిదారులకు రూ. 13,43,000 చెక్కుల పంపిణీ చెక్కులను అందచేసిన క్యాంప్ కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి, రాష్ట్ర నాయకురాలు మద్దినేని బేబి స్వర్ణ కుమారి ఖమ్మం : తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఖమ్మం క్యాంప్ కార్యాలయంలో మంగళవారం సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ చెక్కులను మంత్రి పొంగులేటి క్యాంప్ కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకురాలు మద్దినేని బేబి స్వర్ణ కుమారి లబ్ధిదారులకు అందించారు. ఖమ్మం రూరల్ మండలంలో 54 మంది లబ్ధిదారులకు రూ. 15,89,500 విలువ చేసే చెక్కులను, తిరుమలాయపాలెం మండలంలో 35మంది లబ్ధిదారులకు రూ. 13,43,000 చెక్కులను పంపిణీ చేశారు. మొత్తంగా 89మంది లబ్ధిదారులకు రూ. 29,32,500 విలువ చేసే చెక్కులను అందించారు. ఈ కార్యక్రమంలో మద్దులపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బైరు హరినాథ్ బాబు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కళ్లెం వెంకట్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కర్లపూడి భద్రకాళి, తిరుమలాయపాలెం మాజీ ఎంపీపీ మంగీలాల్ , ఒకటవ డివిజన్ కార్పొరేటర్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

# కన్నుల పండువగా అయ్యప్ప అభిషేక మహోత్సవం



సుల్తానాబాద్,డిసెంబర్-18 (తెలంగాణ పత్రిక):సుల్తానాబాద్ మండల కేంద్రంలో కొలువుదీరిన శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి దేవాలయంలో బుధవారం ఉదయం స్వామివారి మూల విరాట్టుకు ఆలయ అభ్యుద్ధి కమిటీ ఆధ్వర్యంలో కన్నుల పండువగా అభిషేక మహోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అర్చకులు సద్దనపు రవీందర్ ఆచార్యుల సారథ్యంలో అయ్యప్ప స్వామి నామస్మరణ, అష్టోత్తర శతనామావళి, సంకీర్తనలతో శరణు ఘోష చేస్తూ స్వామివారికి పంచామృత సహిత ఫలాభిషేకం, అలంకారం, పుష్పార్చన, ధూప దీప నైవేద్యం, మహా హారతి, మంత్రపుష్పం గావించి అనంతరం భక్తులకు ఆశీర్వాదం, తీర్థప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో భక్తులు, అయ్యప్ప మాలాధారులు, దేవాలయ అభివృద్ధి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# పాలకుర్తి లో దొంగల బీభత్సం...



పాలకుర్తి, డిసెంబర్19(తెలంగాణ పత్రిక):పాలకుర్తి మండల కేంద్రంలోని జనగామ రోడ్డుకు గల చారగొండ్ల మల్లయ్య కాలనిలోనీ బోడ లలిత అనే మహిళ ఇంట్లో ఎవరు లేని సమయంలో రాత్రి గడ్డపారతో తాళం పగులగొట్టి 20 తులాల బంగారం, యాబై వేలా నగదు ఎత్తుకెళ్లిన గుర్తుతెలియని దొంగలు.సంఘటన స్థలానికి చేరుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న పాలకుర్తి పోలీసులు.

# క్రీడలతో స్నేహ సంబంధాలు..

### -కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, ఎస్పీ అఖిల్ మహాజన్
### -జిల్లాస్థాయి సీఎం కప్ పోటీలు ప్రారంభం



సిరిసిల్ల, డిసెంబర్18.(తెలంగాణ పత్రిక)క్రీడలతో స్నేహ సంబంధాలు పెంపొందుతాయని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, ఎస్పీ అఖిల్ మహాజన్ పేర్కొన్నారు. సీఎం కప్ పోటీల్లో భాగంగా ఇటీవల గ్రామస్థాయి, మండల స్థాయి ఆటలు ఇటీవల నిర్వహించగా, బుధవారం జిల్లా స్థాయి పోటీల కార్యక్రమాన్ని కలెక్టర్, ఎస్పీ కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించి, క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. అనంతరం వాలీ బాల్ కలెక్టర్, ఎస్పీ ఆడి క్రీడాకారులను ఉత్తేజ పరిచారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లోని క్రీడాకారుల ప్రతిభను వెలుగులోకి తీసుకు వచ్చి, వారిని జాతీయ, అంతర్జాతీయ స్థాయి పోటీల్లో రాణించేలా తీర్చిదిద్దేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నదని తెలిపారు. ఇక్కడ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నాగుల సత్యనారాయణ, సిరిసిల్ల మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ స్వరూప రెడ్డి, జిల్లా యువజన అండ్ స్పోర్ట్స్ అధికారి రాందాస్, సిరిసిల్ల మున్సిపల్ కమిషనర్ లావణ్య ఎస్ .జి .ఎఫ్ సెక్రటరీ మరియు ప్రభుత్వ ప్రైవేటు వ్యాయామ ఉపాధ్యాయులు కూడా ఇందులో పాల్గొనడం జరిగింది .

# విద్యార్థిని అభినందించిన గురువులు...



చొప్పదండి, తెలంగాణ పత్రికడిసెంబర్ 18లి చొప్పదండి మండలంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల సైనిక్ స్కూల్ రుక్మాపూర్ విద్యార్థి కాడేట్ రామడుగు సిద్దార్థ నేషనల్ డిఫెన్స్ అకాడమీలో ఎయిర్ ఫోర్స్ వింగ్ కు ఎంపికైన సందర్బంగా సిద్దార్థను, తల్లిదండ్రులు రామడుగు మల్లయ్య, జమున లను డైరెక్టర్ కె సి రావు, ప్రిన్సిపాల్ కాళహస్తి శాలువాలతో సత్కరించి అభినందిస్తూ శుభాకాంక్షలు తెలిపారు . సిద్దార్థ మాట్లాడుతూ నేను కష్టపడి చదివిన దానికి తోడు గురువుల ప్రోత్సాహం తో నేను ఈ స్థాయికి ఎదిగానని అన్నారు.డైరెక్టర్,ప్రిన్సిపాల్ మాట్లాడుతూ సిద్దార్థ సక్సెస్ ను విద్యార్థులందరు స్ఫూర్తిగా తీసుకొని రాణించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ కర్నల్ కేసీ రావు, ప్రిన్సిపాల్ జి . కాళహస్తి, కె . శ్రీనివాస్ ఎస్ వీ పీ , ప్రమోద్ రాజు జేవీపీ ,పేరెంట్స్ కమిటీ చైర్మన్ భూత్కూరి శంకర్,మెంబెర్స్ సంపత్, సదానందం,సిబ్బంది పాల్గొన్నారు.

# అయ్యప్ప దేవాలయం లో ఘనంగా పడునెట్టాండి మహా పడి పూజ



చొప్పదండి, తెలంగాణ పత్రిక, డిసెంబర్ 18 చొప్పదండి పట్టణానికి చెందిన కత్తి రమేష్ గౌడ్ చేపట్టిన మహపడిపూజ కార్యక్రమం శ్రీ వెంకటేశ్వర మణికంఠ అయ్యప్ప దేవాలయంలో అర్చకులు బ్రహ్మశ్రీ ఫాలోజ్ చరణాచార్యులు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా అయ్యప్ప దేవాలయంలో కత్తి సాయి చరణ్ కన్నె స్వామి చేత దివ్య పదునేట్ట%శీ%బడి మహా పడిపూజ కార్యక్రమం అభిషేకాలు, పేటతుళ్ళి ఆటలు, భజన కార్యక్రమలతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షుడు బొడిగె వెంకటేష్, ప్రధాన కార్యదర్శి చేపూరి సత్యనారాయణ, కోశాధికారి దండె సత్యానందం, ఉపాధ్యక్షుడు ఎన్న%శీ% మునిందర్, బొడిగె వెంకన్న, మునిగాల సుధాకర్, ఎలిగేటి రాములు, పోరండ్ల భాస్కర్, మునిసిపల్ వైస్ చైర్పర్సన్ ఇప్పనపెల్లి విజయలక్ష్మి సాంబయ్య, నలుమాచు రామకృష్ణ, దండె రవిందర్, పుసాల భూమేష్ భజన కళాకారులు, స్వాములు, భక్తులు పాల్గొన్నారు.

# కోరుట్ల సి.ఐ,ఎస్సై లను మర్యాద పూర్వకంగా కలిసిన యూత్ కాంగ్రెస్ నాయకులు...



కోరుట్ల ,డిసెంబర్ 18(తెలంగాణ పత్రిక )తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా జరిగిన యూత్ కాంగ్రెస్ ఎన్నికల్లో గెలిచిన జగిత్యాల జిల్లా,కోరుట్ల నియోజక వర్గ యూత్ కాంగ్రెస్ నాయకులు బుధవారం రోజున కోరుట్ల సీఐ,ఎస్సైలను మర్యాద పూర్వకంగా కలిశారు...ఈ సందర్భంగా గా కోరుట్ల సీఐ,ఎస్సై లు యూత్ కాంగ్రెస్ ఎన్నికల్లో గెలిచిన యూత్ కాంగ్రెస్ నాయకులకు శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం యూత్ కాంగ్రెస్ నాయకులు సీఐ, ఎస్సై లకు శాలువాతో సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల జిల్లా జనరల్ సెక్రటరీ కట్కం చంద్ర శేఖర్, మూసీన్,కోరుట్ల నియోజక వర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పెంట ప్రణయ్,నియోజక వర్గ ప్రధాన కార్యదర్శులు కరిపెల్లి అజయ్, కాశిరెడ్డి వెంకట్ రెడ్డి, కడకుంట్లా గంగాధర్,కోరుట్ల మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇంద్రాల హరీష్,ఉపాధ్యక్షులు ముక్కెర రాజేష్,ఎం.డీ రీజ్వన్ పాషా, చిట్యాల సందీప్ ,ప్రధాన కార్యదర్శి కడకుంట్ల నాగరాజు,యూత్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు

# రైతుల సమస్యలపై చర్చించిన మార్కెట్ డైరెక్టర్ల సమావేశం...

### -వ్యవసాయ మార్కెట్లోని వసతులపై ప్రత్యేక శ్రద్ధ.



తెలంగాణ పత్రిక ప్రతినిధి 19 బుధవారం మహబూబ్నగర్ జిల్లా. నవాబుపేట మండలరైతుల సమస్యలపై మార్కెట్ లోని కనీస వసతులపై నూతన వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ల సమావేశం బుధవారం చైర్మన్ లింగం వైస్ చైర్మన్ తులసి రామ్ నాయక్ ల ఆధ్వర్యంలో సమావేశమయ్యారు.నవాబుపేట వ్యవసాయ మార్కెట్ రైతుల సమస్యలపై చర్చించారు.మార్కెట్లో ఉన్నటువంటి కనీస వసతులు రైతులకు టాయిలెట్ల విషయం ప్రహరీ గోడ నిర్మాణము మరియు మార్కెట్లో ఎల్ ఈ డి లైట్స్ అమర్చే విషయం రైతులకు త్రాగునీరు విషయలపై చర్చించారు.అన్ని సమస్యలను త్వరితగతిన పరిష్కరించే విధంగా చైర్మన్ హర లింగం వైస్ చైర్మన్ తులసి రామ్ నాయక్ మార్కెట్ కార్యదర్శి రమేష్ మరియు నూతనంగా ఎన్నుకోబడ్డ డైరెక్టర్లు కమిటీ సభ్యులందరి సమక్షంలోతీర్మానించడం జరిగింది.

# అంతర్ రాష్ట్రాలకు మరో క్రీడా కెరటం..



మల్లాపూర్ డిసెంబర్ 18(తెలంగాణ ప్రతిక): కేరళ రాష్ట్రం తిరువనంతపురం లో జరిగే దక్షిణాది అంతర్రాష్ట్రవిశ్వవిద్యాలయాల వాలీబాల్ పోటీలకు శాతవాహన యూనివర్సిటీ వాలీబాల్ జట్టుకు మల్లాపూర్ మండల వి.వి.రావుపేట్ గ్రామానికి చెందిన రాగేల్లి రాకేష్ ఎంపికైనాడు అంతరాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనందుకు యువకుడిని గ్రామస్తులు మరియు పలువురు అభినందించారు.

# అర్హులైన పేదలందరికీ ఇండ్లు కట్టించి ఇవ్వాలి.



కోరుట్ల డిసెంబర్ 18(తెలంగాణ పత్రిక )కోరుట్ల పట్టణంలో అర్హులైన నిరుపేదలకు ప్రభుత్వం ఇండ్ల స్థలాలు కట్టించి ఇవ్వాలని ప్రభుత్వాన్ని సిపిఐ నేతలు చెన్న విశ్వనాథం, సుతారి రాములు కోరారు బుధవారం రోజున సి ప్రభాకర్ భవన్లో ఆరులైన పేదలందరికీ ఇండ్లు కట్టించి ఇవ్వాలని పేదల తోటి ఆర్డిఓ కార్యాలయం వరకు ప్రదర్శనగా వెళ్లి సబ్ కలెక్టర్కు వినతి పత్రం అందించారు ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, ప్రభుత్వపరంగా ఇందిరమ్మ ఇండ్ల పేరున సర్వే నిర్వహిస్తున్న సరియైన లబ్ధిదారులను ఎంపిక చేయుటలో నిర్లక్ష్యం చేయవద్దని పారదర్శకంగా ఉండాలని, వివరించారు గత ప్రభుత్వం లో పాదయాత్రల పేరున ప్రతి వార్డులో మాజీ ఎమ్మెల్యే విద్యాసాగర్ రావు సర్వే జరిపి 1500 మంది అరులైన వారు ఉన్నారని వారి సర్వేలో తేల్చి చెప్పారు వారందరికీ డబల్ బెడ్ రూమ్ లు ఇస్తామని కేవలం డ్రా తీసి 80 మంది వరకే ఇచ్చేసి చేతులు దులిపేసినారు ఆ ప్రభుత్వ వ్యతిరేకతతో ఓట్లలో తగిన విధంగా గుణపాఠం చెప్పారని వివరించారు కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే ఇందిరమ్మ ఇండ్ల పేరున సర్వే జరిపి ఇల్లు కట్టించి ఇస్తామని స్థలము ఉంటే ఐదు లక్షలు ఆర్థిక సాయం ఇస్తామని ప్రకటించింది సంవత్సరం గడిచిన ఇంతవరకు సరియైన లబ్ధిదారులు గుర్తించుటలో ప్రభుత్వం విఫలం చెందారని పేర్కొన్నారు సిపిఐ పట్టణ ఆధ్వర్యంలో కోరుట్ల పట్టణంలో ఉన్నటువంటి పేదలందరికీ ఇండ్ల స్థలాలు ఇవ్వాలని తాము గుర్తించిన వారికి ఆరులైన పేదలుగా సర్వే జరిపి ఇవ్వాలని కోరారు ప్రధానంగా పట్టణంలోని వేసుకొని గుట్ట అర్బన్ కాలనీ మాదాపూర్ రోడ్డు కాలనీ నక్కల గుట్ట కాలనీ అన్నమయ్య గుట్ట బీసీ కాలనీ లలో చాలామందికి గత ప్రభుత్వాలు పట్టాలి ఇచ్చి వదిలేసినారు పట్టాలు తీసుకున్నవారు అక్కడ ఇండ్లని కొంతమంది నిర్మాణం చేయకుండా అమ్ముకుంటున్నారు కాబట్టి ఆ కాలనీలలో సమగ్ర సర్వే జరిపి పుల్ల కోసం ఎదురుచూస్తున్న వారందరికీ ఆ స్థలము లను అర్హులైన పేదలకు కట్టుకొనుటకు లేదా కట్టించి ఇవ్వాలని కోరారు ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి వెన్న సురేష్ మాజీ కార్యదర్శి ఎద్దండి భూమయ్య, సిపిఐ సీనియర్ నాయకులు ఎండి మౌలానా జిల్లా కార్యవర్గ సభ్యులు మునుగోరి హనుమంతు, ఎస్ దేవదాస్,రామిల్ల రాంబాబు,పట్టణ కార్యదర్శి ఏ న్నం రాధా సాంబార్ మహేష్, అందే రామయ్య, ఎండి సమీర్ తదితరులు పాల్గొన్నారు

# ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు పంపిణీ చేసిన కాంగ్రెస్ నాయకులు



వనపర్తి జిల్లా చిన్నంబావి మండల ప్రతినిధి18చిన్నంబావి మండలంలోని అమ్మాయిపల్లి గ్రామానికి చెందిన బాధిత లబ్దిదారులకు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు రామచంద్రారెడ్డి,కృష్ణప్రసాద్ యాదవ్,బీచుపల్లియాదవ్ లు సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందచేశారు.చెక్కులు అందుకున్న వారిలో ఆరోరా అరవై వేలు,రామకృష తొమ్మిదివేలు,శ్రీలత తొమ్మిదివేలఐదువందలు,ఈశ్వరయ్య పదకొండువేల ఐదు వందలు,స్వామి ఏడువేలఐదు వందల రూపాయల చెక్కును అందుకున్నారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ పేదల ఆపద్బాంధవుడిలాగా ముఖ్యమంత్రి సహాయనిది చెక్కులు అందిస్తున్నారని మంత్రి జూపల్లి సహకారముతో బాధితులకు చెక్కులు అందచేశామన్నారు.కార్యక్రమంలో పెబ్బేటి తేజారెడ్డి,వడ్డేమాన్బిచ్చన్న,మోహన్రెడ్డి,ప్రభుగౌడ్,కిరణ్,స్వామి,పార్థసారథి,రాకేష్,పరశురాముడు,తదితరులు పాల్గొన్నారు.

# సమగ్ర శిక్ష ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలి

### -గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ స్వతంత్ర అభ్యర్థి ప్రసన్న హరికృష్ణ



తెలంగాణ పత్రిక కామారెడ్డి జిల్లా ప్రతినిధి డిసెంబర్ 18:సమగ్ర శిక్ష ఉద్యోగులను రెగ్యులరైస్ చేయాలని గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ స్వతంత్ర అభ్యర్థి ప్రసన్న హరికృష్ణ డిమాండ్ చేశారు. మొదటగా కామారెడ్డి పట్టణానికి వచ్చినటువంటి స్వతంత్ర ఎమ్మెల్సీ అభ్యర్థి ప్రసన్న హరికృష్ణను జై గౌడ ఉద్యమం కామారెడ్డి జిల్లా అధ్యక్షుడు రంగోల మురళి గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. కామారెడ్డి జిల్లా కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయం వద్ద చేపట్టిన సమగ్ర శిక్ష ఉద్యోగుల నిరవధిక సమ్మెకు బుధవారం సంఘీభావం తెలిపి తన సంపూర్ణ మద్దతును ప్రకటించారు . ఈ సందర్భంగా ప్రసన్న హరికృష్ణ మాట్లాడుతూ విద్యాశాఖ లో భాగంగా పని చేస్తూ, గత ఎనిమిది రోజులుగా నిరవధిక సమ్మె చేస్తున్న సమగ్ర శిక్ష ఉద్యోగులు చట్టబద్ధంగా నియమించబడ్డారన్నారు. వారిని రెగ్యులరైస్ చేయండి లేదంటే పే స్కేల్ అమలు చేయాలని కోరారు. లేదా ప్రభుత్వ ఉద్యోగులకు ఉన్నటువంటి అన్ని వసతులు కల్పించాలన్నారు. వీరి న్యాయమైన డిమాండ్ లను ప్రభుత్వం అమలు చేయాలని డిమాండ్ చేశారు. 2023 లో ఇదే సమగ్ర శిక్ష ఉద్యోగులు చేస్తున్న సమ్మెను విరమింపజేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇప్పుడు వీరి సమస్యలను పరిష్కరించాలని లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సమగ్ర శిక్ష ఉద్యోగులు పాల్గొన్నారు.

# తెలుగు బాప్టిస్ట్ చర్చ్ ధర్మసాగర్ ఆధ్వర్యంలో ఘనంగా క్రిస్మస్ సంబరాలు



ధర్మసాగర్ డిసెంబర్ 18 (తెలంగాణ పత్రిక): హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండల కేంద్రంలో తెలుగు బాప్టిస్ట్ చర్చ్ ఆధ్వర్యంలో పాస్టర్ బొడ్డు ప్రభుదాస్ సభా అధ్యక్షతన సుస్మిత గార్డెన్స్ లో బుధవారం క్రిస్మస్ సంబరాలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బైబిల్ కాలేజ్ ప్రిన్సిపల్ అంతర్జాతీయ ప్రసంగీకులు పాస్టర్ ప్రేమ్ జిత్ విచ్చేసి క్రీస్తు పుట్టుక దాని ప్రాముఖ్యత క్రిస్మస్ పండగ యొక్క అంతరార్థం గురించి బోధించి విశ్వాసులకు క్రిస్మస్ వేడుకలకు వచ్చిన పురవాసులకు క్రీస్తు పుట్టుక శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. తదుపరి కేక్ కట్ చేసి విశ్వాసులకు పంపిణీ చేయడం జరిగినది. ఈ సందర్భంగా పాస్టర్ బొడ్డు ప్రభుదాసు వారి కుటుంబ సభ్యులు 150 మంది పేద వృద్ధ వితంతు మహిళలకు పురుషులకు క్రిస్మస్ కానుకగా దుప్పట్లు బట్టలు పంపిణీ చేసి ప్రేమ విందు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కూనూరు రాజు ధర్మసాగర్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గుర్రపు రాజేంద్రప్రసాద్ మాజీ ఎంపిటిసి రొండి రాజు మాజీ పిఎసిఎస్ డైరెక్టర్ బొడ్డు లెనిన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు బొడ్డు ప్రదీప్ కుమార్ జాలిగెపు లక్ష్మి తెలుగు బాప్టిస్ట్ చర్చ్ సంఘ కాపరి పాస్టర్ శ్రీధర్ మండలంలోని వివిధ గ్రామాల పాస్టర్లు మోజెస్ శ్రీకాంత్ రమేష్ సతీష్ జయప్రకాష్ గ్రామంలోని పేదలు వితంతువులు మహిళలు విశ్వాసులు పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కారం కై పంచాయితీ కార్మికుల నిరసన



వనపర్తి జిల్లా చిన్నంబావిమండలప్రతినిధి,తెలంగాణపత్రిక18 తమ సమస్యల పరిష్కారంపై తలపెట్టిన ధర్నాకార్యక్రమానికి తరలివెళ్తున్న గ్రామ పంచాయితీ కార్మికులనుఅడ్డుకోవడంతో మండల కేంద్రంలోని వాల్మీకి చౌరస్తా వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అసెంబ్లీ సమావేశాల్లో తమ సమస్యలపై చర్చ జరగాలని,మల్టీపర్పస్ విధానము రద్దు,ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని,జీవో నెం51 రద్దు చేసి 60 ప్రకారంగా వేతనాలు చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.కార్యక్రమంలో పంచాయితీ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్య కేంద్రంలో సమయపాలన ఏది..?



కేసముద్రం ప్రతినిధి, డిసెంబర్ 18(తెలంగాణ పత్రిక) : నీరుటి జలంధర్,పొలంలో పనిచేస్తుంటే కాలుకు దెబ్బ తగిలిందని,వాపు వచ్చి నొప్పి ఉంటే కేసముద్రం ప్రభుత్వ దావకానకు మధ్యాహ్నం 3:30.సమయంలో వెళ్లడం జరిగిందని ఆ సమయానికి వైద్యులు సిబ్బంది ఎవరు ఆస్పత్రిలో లేరని సాయంత్రం నాలుగు వరకు వైద్యం కోసం ఎదురుచూసామని ఆ సమయానికి ఎవరూ రాలేదని ఎదురుచూ సి వెళ్లిపోవడం జరిగిందని వారు ఆరోపిస్తున్నారు. సోమవారం ఏల్లయ్య స్టేషన్,శ్రీను నాయక్ సబ్ స్టేషన్ స్టేషన్ తండకు చెందిన వారు కూడా హాస్పిటల్ కి రావడం జరిగిందని, మధ్యాహ్నం మూడున్నరలోపే వైద్యులు సిబ్బంది ఎవరు లేకుండా వెళ్లిపోవడం, వల్ల ప్రమాదవశాత్తు గాయపడి, అనారోగ్యంతో ఆసుపత్రికి వచ్చినవారికీచికిత్స.చేసి ఇంజక్షన్లు వేసి మందులు ఇవ్వకుండా సంబంధిత సిబ్బంది అంద రూ తాళాలు వేసి వెళ్లిపోవడం జరిగిందని వారు తెలిపారు.



## పాత్రికేయుడిపై దుర్భాషలాడిన

# కామారెడ్డి డి.ఎస్.పి



తెలంగాణ పత్రిక కామారెడ్డి జిల్లా ప్రతినిధి డిసెంబర్ 18: కామారెడ్డి జిల్లా కేంద్రంలోని డిఎస్పీ కార్యాలయంలో విలేకరులను చిన్నచూపు చూడడం ఆ సార్ కు పరిపాటిగా మారింది. స్టేషన్ కి వెళ్లే రిపోర్టర్ల ను లెక్కచేయకుండా, మీకేంపని మీరు ఎందుకువచ్చారు. నీతో నాకు పని ఏంటి..? రిపోర్టర్లుగా మీరు రావడం బాగుండదు ఇది నాసర్కిల్‌నా ఏరియా మీరెవరు నన్ను వివరాలు అడిగేందుకు అంటున్న కామారెడ్డి డి.ఎస్.పి? వివరంగాకి వెళితే విలేఖరి ఓకేసు వివరాలను తెలుసు కొనేందుకు డిఎస్పీ వెళ్లడం జరిగింది. ఈ యొక్క ఘటన పాత్రికేయుడిని డీఎస్పీ ఇష్టం వచ్చినట్లు తిట్టినట్లు సోమవారం జరిగింది. సదాశివనగర్ మన తెలంగాణ మండల రిపోర్టర్ గా పనిచేస్తున్న మొహమ్మద్ రఫిక్ఓ కేసువిషయంలో డీఎస్పీ వద్దకు వెళ్లాడు.పరిచయం చేసుకునే క్రమంలో నువ్వు ఎవరైతే నాకేంటి రా..? అంటూ వివిధ రకాల అసభ్య పదా జాలతో దూషించారు. దీంతో విలేకరి రఫిక్ తీవ్ర మనోవేదనకు గురయ్యారు. ఈ విషయమై తెలంగాణ స్టేట్ జర్నలిస్టు యూనియన్, ఎన్ యు జె(ఐ) ఆధ్వర్యంలో జిల్లా ఎస్పీ కార్యాలయంలో జిల్లా ఎస్పీ,అడిషనల్ ఎస్పీ నరసింహారెడ్డికి ఫిర్యాదు చేశారు. ఈసందర్భంగా సదరు విలేకరులు వారు మాట్లాడుతూ పోలీసులు విలేకరులను చిన్నచూపు చూస్తున్నారని అన్నారు. ప్రజాస్వామ్యంలో విలేకరుల పాత్ర కీలకమని, సమాజంలో జరిగే అన్యాయాన్ని వెలుగులోకి తెచ్చేవారే పాత్రికేయులని అన్నారు. కామారెడ్డి డి.ఎస్.పి, సీనియర్ రిపోర్టర్ పై అనుచిత వాక్యాలు చేయడం సరికాదన్నారు.కామారెడ్డి డిఎస్పీపై చట్టరీత్యా తీసుకోవాలని డిమాండ్‌చేశారు. ఏవిలేకరులు ఫోన్ చేసినాఇష్టం వచ్చినట్టు మాట్లాడు తున్నారని వారు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు బొక్కల వేణు, రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఇలియాస్, కార్యదర్శి రావులపల్లి మధు, స్టేట్ కౌన్సిల్ మెంబర్ తెడ్డుసాయిలు,శ్రావణ్ రఫిక్, అంజలి రెడ్డి,నర్సాగౌడ్, మహేష్ గౌడ్, బాలాజీ, రాము, వినోద్, శ్రవణ్ , రాజ్ కుమార్, ఆనంద్ తదితర జర్నలిస్టులు ఉన్నారు.

# సంక్షోభంలో రియల్ రంగం!



హైదరాబాద్ : హైదరాబాద్ నగరంలో రియల్ ఎస్టేట్ వ్యాపారం కాస్త నెమ్మదించినట్లుగా అర్థం అవుతోంది. కారణాలు ఏవైనా చాలా వరకు ప్రాజెక్టులు సైతం పెండింగులో ఉన్నట్లు తెలుస్తోంది. చాలా రియల్ ఎస్టేట్ కంపెనీలు కూడా కొన్ని ప్రాజెక్టుల నిర్మాణంలో వేగం తగ్గించినట్లుగా పరిస్థితిని చూస్తుంటే అర్థం చేసుకోవచ్చు. అనుకున్నంత ఫాస్ట్‌గా పనులు జరగడం లేదు. అయితే.. దీనికి పలు కారణాలు వినిపిస్తున్నాయి. అందులో ప్రధానంగా మనీ రొటేషన్ అయ్యే పరిస్థితులు ప్రతికూలంగా మారడమే కారణం అని చాలా మంది అంచనాకు వచ్చారు. ఆర్బీఐ వడ్డీ రేట్లు పెంచక ముందు హైదరాబాద్‌లో ఇళ్లకు చాలా వరకు డిమాండ్ ఉండేది. పెద్ద సంఖ్యలో బుక్సింగ్ కూడా అయ్యాయి. కానీ.. ద్రవ్యోల్బణం పేరుతో వడ్డీ రేట్లను 9 కన్నా పైస్థాయికి చేర్చడంతో చాలా మంది కొనుగోలు దారులు ఆస్తుల కొనుగోలుకు ముందుకు రావడం లేదు. దాంతో వేచి చూడడమే మంచిదని అనుకుంటున్నారు. దీనికితోడు హైడ్రా సైతం కాస్త సంకటంగా మారినట్లుగా ప్రచారం ఉంది. హైడ్రా పరిణామాలతో కూడా చాలా మంది ఆస్తులు కొనుగోలు చేసేందుకు భయపడుతున్నారన్న టాక్ ఉంది. గత నెలరోజులుగా పరిస్థితుల్లో కొద్దికొద్దిగా మార్పులు వస్తున్నాయని చెబుతున్నారు. కానీ.. వాస్తవ పరిస్థితులు మాత్రం అందుకు భిన్నంగా ఉన్నాయనే అర్థం అవుతోంది. మునుపటి పరిస్థితులు రావాలన్నా.. మునుపటి డిమాండ్ చూడాలన్నా ఇంకా సమయం పడుతుందని రియల్ ఎస్టేట్ రంగం నిపుణులు అంచనా వేస్తున్నారు. రియల్ రంగం ఊపందుకుందని, ఏ మాత్రం తగ్గలేదని ప్రభుత్వం చెబుతూ వస్తోంది. అయితే.. రిజిస్ట్రేషన్లు జరుగుతున్న తీరును బట్టి చూస్తుంటే అది నిజమని అనిపిస్తున్నా.. వాస్తవ పరిస్థితులు ఆస్తులు కొనుగోలు చేసే వారి సంఖ్య మాత్రం తగ్గిందని తెలుస్తోంది.

# ఆ ఇద్దరికి నో ఎంట్రీ బోర్డు?

మహబూబ్‌నగర్: పదేళ్లపాటు ఏకచత్రాధిపత్యంగా పాలించిన బీఆర్ఎస్‌కి ఉమ్మడి పాలమూరు జిల్లాలో ఓటర్లు కోలుకోలేని షాక్ ఇచ్చారు. ఉమ్మడి జిల్లాలోని 14 నియోజకవర్గాల్లో ఆ పార్టీ కేవలం రెండు సీట్లకే పరిమితం అయ్యింది. కేవలం గద్వాల,
ఆలంపూర్ అసెంబ్లీ సెగ్మెంట్లలో మాత్రమే గులాబీ జెండా ఎగిరి జిల్లాలో పరువు దక్కించుకుంది. గద్వాల నుండి బండ్ల కృష్ణమోహన్ రెడ్డి, అలంపూర్ నుంచి అనూహ్యంగా బరిలో నిలిచిన విజయుడు విజయం సాధించా రు. అయితే గెలిచిన తర్వాత గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. దీంతో జిల్లా బీఆర్ఎస్‌లో ఒకే ఒక్కడుగా విజయుడు మిగిలిపోయారు. ఇక ఎమ్మెల్సీ అభ్యర్థిగా గెలిచిన చల్ల వెంకట్రామిరెడ్డి సైతం బీఆర్ఎస్లోనే ఉండిపోయాడు. మిగిలిపోయిన ఈ ఇద్దరు కూడా ముహూర్తం చూసుకుని కాంగ్రెస్‌లోకి మారుతారన్న ప్రచారం జరిగింది.
ముహూర్తం కుదరలేదో? మరే ఇతర కారణాలో తెలియదు కానీ వారి పార్టీ మార్పు వ్యవహారం అక్కడితోఆగిపోయిందిగడచిన అసెంబ్లీ ఎన్నికల్లో అలంపూర్ నియోజ కవర్గం నుండి కాంగ్రెస్ అభ్యర్థిగా బరిలో నిలిచిన సంపత్ కుమార్‌కు ఓటమి తప్పలేదు. తన అనుచరుడైన విజయుడుని అనూహ్యంగా బరిలో ఉంచి సంపత్ కుమార్ ఓటమికి కారణమయ్యారు చల్ల వెంకట్రామిరెడ్డి. కానీ రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రావడంతో ఆయన గెలిపించుకున్న అభ్యర్థి దమ్మీగా ఉండిపోవాల్సి వస్తుందంట. తాను ఎమ్మెల్సీగా ఉండి తన అనుచరుడు ఎమ్మెల్యేగా ఉన్నప్పటికీ నియోజకవర్గంలో తమకు సరైన గుర్తింపు లేదని వెంకటరామిరెడ్డి మధనపడుతు న్నారంటఆలంపూర్ ఎన్నికలలో పోటీ చేసి ఓటమిపాలైన ఏఐసీసీ కార్యదర్శి సంపత్‌కుమార్ తన ఓటమికి ప్రధాన బాధ్యుడు ఎమ్మెల్సీ చల్లా వెంకట్రా మిరెడ్డి అని ఆగ్రహంతో ఉన్నారంట.. అందుకే వారిద్దరినీ కాంగ్రెస్‌లో చేర్చుకోకుండా అడ్డం పడుతున్నారంట. ఈ క్రమంలో నియోజకవర్గంలో జరుగుతున్న పలు అభివృద్ధి కార్యక్రమాలు, ఇతరాత్ర వ్యవహారాలకు సంబంధించి సంపత్‌కుమార్ పెత్తనమే నడుస్తుంది. నియోజకవర్గం యాంత్రాంగం మొత్తం సంపత్‌కుమారే ఎమ్మెల్యే
అన్నట్లు వ్యవహరిస్తుంది.అయినప్పటికీ ఏదో రకంగా కాంగ్రెస్‌లో చేరడానికి బీఆర్ఎస్ ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలు ప్రయత్నాలు చేసి విఫలం అయ్యారు. నియోజకవర్గంలో కాంగ్రెస్ శ్రేణులు తమ పార్టీకి ఎమ్మెల్యే లేడు అన్నలోటు తెలియకుండా అధకారిక కార్యక్రమాలలో పాల్గొంటుండగా.. బీఆర్ఎస్ శ్రేణులు తమ పార్టీ ఎమ్మెల్యే ఉన్నప్పటికీ.. ఏమి చేయలేని నిస్సహాయ స్థితిలో ఉన్నారు. ఆ క్రమంలో కొంతకాలంగా ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ మౌనంగా ఉండి పోవడంతో నియోజకవర్గ ప్రజలు వారి తీరుపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

# అన్నదమ్ములతో రొమాన్స్ చేయబోతున్న శ్రీలీల..?

సినిమాతో టీలీవుడ్ లోకి ఎంట్రీ ఇచ్చిన బ్యూటీ శ్రీలీల. ఈ సినిమాతో ఆమె ఫేత్ మారిపోయిందనే చెప్పాలి. ఆ తర్వాత ధమాకా చిత్రంతో మరోసారి తన సత్తా చాటింది శ్రీలీల. ఈ సినిమా తర్వాత ఆమె పేరు మారుమోగింది. అమ్మడు డ్యాన్స్, క్యూట్ నెస్ తో ఆడియన్స్ ఫిదా అయ్యారనే చెప్పాలి. ఎలాంటి తడబాటు లేకుండా అందంగా డ్యాన్స్ చేసింది కూడా శ్రీలీల. ధమాకా చిత్రం బ్లాక్ బస్టర్ హిట్ అయింది. ఆ తర్వాత శ్రీలీల టాలీవుడ్ లో మోస్ట్ వాంటెండ్ హీరోయిన్ గా ఎదిగిపోయింది. ధమాకా సినిమా తర్వాత శ్రీలీలకు కాస్త ఫ్లాప్ లు రుచి చూపించాయి . అయినప్పటికీ మహేష్ బాబు సరసన గుంటూరుకారం చిత్రంలో నటించ అవకాశం కూడా దక్కింది. శ్రీలీలకి అది బిగ్గెస్ట్‌ఆఫర్ అనడంలో ఎలాంటి సందేహం లేదు.కానీ ఆ సినిమా కూడా ఆశించిన స్థాయిలో ఫేమ్ ను సంపాదించి పెట్టలేదు. దీనితో శ్రీలీల కెరీర్ జోరు తగ్గుతోంది అనుకున్నారు అంతే. అదే సమయంలో ఏకంగా పుష్ప 2 సినిమాలో తన డ్యాన్స్ తో ప్రతి ఒక్కరిని మరోసారి మెస్మరైజ్ చేసింది. ఈ ఐటెం సాంగ్ శ్రీలీల కెరీర్ కి బూస్టప్ ఇచ్చిందని చెప్పవచ్చు. నేషనల్ వైడ్ గా శ్రీలీలకి పాపులారిటీ వచ్చేసింది. పుష్ప సినిమాలోసమంత తన డ్యాన్స్‌తో,నటనతో ఎంతో మందిని ఆకట్టుకుంది. ఇప్పుడు ఏకంగా శ్రీలీల ఆ ఆఫర్ ను కొట్టేసి తన రేంజ్ ను పెంచుకుంది. ఇదిలా ఉంటే ఇప్పుడు శ్రీ లీల తదుపరి చిత్రాల



గురించి క్రేజీ న్యూస్ బయటకి వస్తుంది.
అఖిక్ అక్కినేని కెరీర్ ఆరంభం నుంచి ఒక్క హిట్ కూడా లేదనే చెప్పాలి. చివరగా ఈయన నటించిన ఏజెంట్ సినిమా కూడా బాక్సాఫీస్ వద్ద భోల్తా కొట్టింది. దీనితో అఖిల్ కొంత గ్యాప్ తీసుకున్నాడు. ఆ తర్వాత తన నెక్ట్స్ సినిమా కోసం రెడీ అవుతున్నాడు. వినరో భాగ్యము విష్ణుకథ సినిమా దర్శకుడు మురళి కిషోర్ దర్శకత్వంలో ఈ హీరో తన తదుపరి సినిమా ఉండబోతుందని టాక్.

# 2025 లో రిపీటెడ్ కాంబినేషన్స్ !

సక్సెస్ ఫుల్ కాంబినేషన్లు అంటే అంచనాలు పతాక స్థాయిలో ఉంటాయి. ఈసారి ఎలాంటి వండర్స్ క్రియేట్ చేస్తారని అభిమానులంతా ఆసక్తిగా ఎదురు చూస్తుంటారు. తాజాగా 2025 లో అలాంటి రిపీటెడ్ కాంబినేషన్స్ కనిపిం చబోతున్నాయి. ఈ కాంబినేషన్లో రిలీజ్ కు కూడా పెద్దగా సమయం పట్టకపోవచ్చు. దాదాపు అదే ఏడాది ఆ చిత్రాలు ప్రేక్షకుల ముందుకొచ్చే అవకాశం ఉంది. ఆ వివరాల్లోకి వెళ్తే... ఐకాన్ స్టార్ అల్లు అర్జున్-త్రివిక్రమ్ నాల్గవసారి చేతులు కలుపుతున్నారు. గతంతో ఈ కాంబినేషన్ లో రిలీజ్ అయిన సన్నాఫ్ సత్యమూరి, అలవైకుంఠపురములో చిత్రాలు మంచి విజయం సాధించిన సంగతి తెలిసిందే. దీంతో ఈ ద్వయం డబుల్ హ్యాట్రిక్ పై కన్నేసింది. ఈసారి బన్నీ పాన్ ఇండియా ఇమేజ్ ని దృష్టిలో పెట్టుకుని గురూజీ సినిమా చేస్తున్నట్లు వినిపిస్తుంది. నటసింహ బాలకృష్ణ-బోయపాటి శ్రీను కూడా 4వసారి కలిసి పనిచేస్తున్నారు. అఖండ తాండవం,అంటూ ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు. ఈ కాంబోలో ఇప్పటికే సింహ,లెజెండ్ , అఖండ,చిత్రాలు సంచలనం విజయాలు నమోదు చేసాయి. ఈ ద్వయం డబుల్ హ్యాట్రిక్ కోసం గట్టిగానే శ్రమి స్తుంది. అలాగే మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ - సుకుమార్ రెండవసారి కలిసి పనిచేస్తున్నారు. ఆర్సీ 17 ప్రాజెక్ట్ గా పట్టాలెక్కుతుంది. వచ్చే ఏడాది ఈ ప్రాజెక్ట్ సెట్స్ కి వెళ్తుంది. గతంలో ఇదే కలయికలో తెరకెక్కిన-రంగస్థలం-ఏ స్థాయి విజయాన్ని అందుకుందో తెలిసిందే.
నటుడిగా రామ్ చరణ్ ని మరో మెట్టు పైకి ఎక్కించిన చిత్రమిది. దీంతో తాజా సినిమాపై అంచనాలు పీక్స్ లో ఉన్నాయి. పైగా సుకుమార్ ఇప్పుడు పాన్ ఇండియా దర్శకుడు కావడంతో అంచనాలు ఊహకే అందడం లేదు. అలాగే నేచురల్ స్టార్ నాని కూడా శ్రీకాంత్ ఓదెలతో రెండవ సారి సినిమా చేస్తున్నాడు. ఈ ప్రాజెక్ట్ ఆన్ సెట్స్ లో ఉంది. అంచనాలు భారీగా ఉన్నాయి. గతంలో ఇద్దరు దసరా, సినిమా చేసి పాన్ ఇండియాలో రిలీజ్ చేసిన సంగతి తెలిసిందే.

# పట్టు చీరలో సంయుక్త..

మాలీవుడ్ బ్యూటీ సంయుక్త మీనన్ కు టాలీవుడ్ సినీ ఇండస్ట్రీలో ఎలాంటి క్రేజ్ ఉందో అందరికీ తెలిసిందే. తెలుగులో చేసింది తక్కువ సినిమాలే అయినా మంచి ఫేమ్ సంపాదించుకున్నారు. తనకంటూ ప్రత్యేక ఫ్యాన్ బేస్ ను సొంతం చేసుకున్నారు. వరుస హిట్స్ అందుకోవడం వల్ల గోల్డెన్ బ్యూటీ అనే ట్యాగ్ ను దక్కించుకున్నారు. ఆ తర్వాత వరుస చిత్రాల్లో నటించారు. తన యాక్టింగ్ తో అందరినీ మెప్పించారు. మూడేళ్ల క్రితం ఎరిడ చిత్రంతో కోలీవుడ్ లోకి ఎంట్రీ ఇచ్చారు. ఆ తర్వాత ఏడాది తెలుగు సినీ ప్రియులకు పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ భీమ్లా నాయక్ మూవీతో పలకరించారు సంయుక్త. అందులో టాలీవుడ్ హల్క్ రానా భార్యగా కనిపించి మెప్పించారు. తన అందం, అభినయంతో అలరించారు. ఆ తర్వాత నందమూరి కళ్యాణ్ బింబిసారలో హీరోయిన్ గా ఛాన్స్ కొట్టేశారు. ఆ సినిమాతో మంచి హిట్ ను తన ఖాతాలో వేసుకున్నారు. అదే ఏడాది గాలిపట -2 మూవీతో శాండల్ వుడ్ లోకి కూడా సంయుక్త ఎంట్రీ ఇచ్చారు. ఇక బింబిసార హిట్ తో తెలుగులో వరుస అవకాశాలు అందుకున్నారు. సార్ మూవీతో ఆమె కెరీర్ మలుపు తిరిగిందనే చెప్పాలి. అందులో తన నటనతో ఫిదా చేశారు. ఆ తర్వాత సాయి దుర్గ తేజ్ విరూపాక్షతో కెరీర్ లోనే ది బెస్ట్ హిట్ ను అందుకున్నారు. అనంతరం డెవిల్ లో నటించినా..అనుకున్న స్థాయిలో హిట్ సాధించలేకపోయారు. ఇప్పుడు చేతి నిండా సినిమాలతో బిజీగా ఉన్నారు. యంగ్ హీరో నిఖిల్ తో స్వయంభూ సినిమా చేస్తున్నారు. శర్వానంద్, బెల్లంకొండ శ్రీనివాస్ తో చెరో చిత్రంలో యాక్ట్ చేస్తున్నారు. వాటితో పాటు మరికొన్ని మూవీలను లైన్ లో పెట్టినట్లు తెలుస్తోంది. అయితే సినిమాలతో బిజీగా ఉన్నా.. సోషల్ మీడియాలో ఫుల్ యాక్టివ్ గా ఉంటారు. ఎప్పటికప్పుడు పర్సనల్ తోపాటు కెరీర్ విషయాలను షేర్ చేసుకుంటూ ఉంటారు. కొత్త కొత్త పిక్స్ ను పోస్ట్ చేస్తుంటారు. ఎక్కువగా చీరల్లో దిగిన ఫోటోస్ ను షేర్ చేస్తుంటారు. ట్రెడిషనల్ గా కనిపిస్తూనే మాయ చేస్తుంటారు. సింపుల్ అండ్ ప్లైయిన్ శారీస్ లో ఎక్కువగా ఫోటో షూట్ చేసి తన ఫ్యాన్స్ కు ట్రీట్స్ ఇస్తుంటారు అమ్మడు. తాజాగా కొత్త పిక్స్‌ను షేర్ చేశారు. బనారస్ చీరలో అందాలు ఆరబోశారు. హెయిర్ లీవ్ చేసుకుని రకరకాల పోజులు ఇచ్చారు. సింపుల్ మేకప్ తో అందరినీ ఫ్లాట్ చేశారు. తన నవ్వు, చూపుతో మైండ్ బ్లాక్ చేశారు. సంయుక్త పిక్స్ నెట్టింట తెగ చక్కర్లు కొడుతుండగా.. ఫోటోలు చాలా బాగున్నాయని నెటిజన్లు చెబుతున్నారు. లైకులు కొడుతూ షేర్ చేస్తున్నారు. సో గోర్జియస్ సంయుక్త మేడం జీ అంటూ కామెంట్లు పెడుతున్నారు.





Editor, Printer,Publisher and Owned by B.VENKATESHAM, Printed at RAMANI WEB OFFSET PRINTERS, H.No. 8-82/11/1,Auto Nagar, Village: Bommakal, Mdl and District: Karimnagar - 505001, Telangana State. Published at H No.9-10/7A, Krishna Nagar, Bommakal Vill, Mdl and Dist : Karimnagar - 505001,Telangana State. Editor : B.VENKATESHAM, Cell : 8941110143

# వ్యక్తి సర్వతోముఖ వికాసానికి మార్గం పుస్తకం

## “పుస్తకాలు దీపాలవంటివి వాటి వెలుతురు మనో మాలిన్యమనే చీకటిని తొలగిస్తుంది.”

### - “డాక్టర్ బి ఆర్ అంబేడ్కర్”

పుస్తకం మూడు అక్షరాలే అయిన ఎంతో మంది కలలకు, ఉజ్వల జీవితాలకు ఆధారం. పుస్తక పఠనం మనిషిలో విజ్ఞానాన్నిపెంచుతుంది . పుస్తకం సామాన్యుని ఆయుధం. “చిరిగిన చొక్కా అయినా తొడుక్కో కానీ ఒక మంచి పుస్తకం కొనుక్కో.“ అన్నారు కందుకూరి వీరేశలింగం పంతులు. ఆ మాటలు నేటికి పుస్తక ప్రియుల చేవుల్లో మార్మోగుతూనే ఉంటాయి. ఒక మంచి పుస్తకం వేయి మంది మిత్రులతో సమానమని అన్నారు మరో మహానుభావుడు. ఎందరో మహాను భావులు పుస్తక పఠనం విశిష్టతను ప్రయోజనాలను తెలియచేశారు.

**పుస్తకం ఓ మంచి నేస్తం**

ఒంటరి తనములో తోడుగా ఉండే ఓ మంచి స్నేహితుడు పుస్తకం. “పుస్తకం ఓ మంచి నేస్తం “.పుస్తకం అమ్మలా లాలిస్తుంది. నాన్నలా ఆదరిస్తుంది. గురువులా హితబోధ చేస్తుంది. బాధపడే వారిని ఓదార్చుతుంది.అలసిన మనసుల ను సేద తీరుస్తుంది.అందుకే పుస్తకం అనితరమైన ఆయుధంగా నేస్తంగాఅన్ని తరాలను అలరిస్తోంది. జీవితంలో విజ్ఞానాన్ని సంపాదించుకొని ఉన్నత స్థాయికి ఎదగడానికి దోహదపడే సాధనంపుస్తకం. పుస్తకం మనోవికాసానికి మార్గదర్శి మనోవికాసానికి మార్గనిర్దేశానికి “గురువుగా” ఉపయోగపడుతుంది. పుస్తక ప్రచురణ ప్రారంభమయిన తర్వాత మానవ జీవన గమనంలో విప్లవాత్మక మార్పులు చోటు చేసుకున్నాయి.

ఉదయం టీ తాగితే వచ్చే హాయి పుస్తక పఠనం తో అంత హాయి వస్తుంది అంటారు పుస్తక ప్రియులు . పుస్తక ప్రియులకు అన్నిటిని మరిపించే విజ్ఞాన, వినోద, వికాస భాండాగారం పుస్తకం. జీవితములో ఉన్నత స్థాయికి ఎదిగిన వారి విజయ రహస్యం పుస్తకం. వారు ఎదిన క్రమంలో అనుభవాలు ఎదురుకొన్నకష్టాలను అక్షర రూపంలో అందించి ధైర్యాన్ని ఇస్తుంది పుస్తకం. పుస్తక పఠనం వల్ల సామాజిక అవగాహన సమస్యల పరిష్కార శక్తి యుక్తి ఇనుమడిస్తుంది. సమయానుకూల స్పందనను మెరుగైన ప్రజా సంబంధాల దృఢత్వంతో. మానవీయ విలువలు రక్షించబడుతాయి.” నా బార్య బిడ్డల కన్న పుస్తకమే నాకు ఎక్కువ నా ప్రాణం పుస్తకం” అని ఆంభేడ్కర్ అన్నారు. పుస్తకాలకు ఆయన అంత విలువ నిచ్చే వారు.

ప్రస్తుతం అన్ని వయసుల వారు పుస్తకాలకు దూరమై టి ‘విచూస్తూ, వీడియో గేమ్స్ ఆడుతూ మానవ సంబంధాలు లేకుండా ఒంటరి జీవితానికి అలవాటు పడడం శోచనీయం. ఎప్పుడు సోషల్ మీడియాలో వుంటు కాలం గడిపే దుస్థితిలో కూరుకు పోవడం వల్ల ఒత్తిడికి లోనవుతున్నారని అనేక అధ్యయనాలు తెలుపుతున్నాయి. పుస్తకాలను మ్యూజియంలో పెట్టుకొనిచూడడం తప్ప చదవడానికి ఆసక్తి చూపడం లేదు.

**పుస్తక పఠనంవిజ్ఞాన వికాసం**

ఓ మంచి పుస్తకం చదవడంలో ఉన్న ఆనందం అనుభవంతో తెలిసివస్తుంది. పుస్తకాన్ని చదవడంతో మనోవికాసం కలిగి నూతన ఆలోచనలు జనిస్థాయి. పుస్తకం అజ్ఞాన్ని తొలిగించి విజ్ఞాన్నిఅంది స్తుంది . గురువులా బోధిస్తుంది .ఒంటరితనంలో స్నేహితుడి లాగా అక్కున చేర్చుకుంటుంది. బాధపడేవారిని ఓదారుస్తుంది .అలసిన మనసుకు సేద తీరుస్తుంది .అందుకే పుస్తకం పఠనం తరాల తరాల సంస్కృతిని అందిస్తుంది. మానవ నాగరికత చరిత్ర వారసత్వం జాతి ఔన్నత్యం పట్ల అవగాహనకు పుస్తక పఠనం “వారధిగా” నిలవడం గమనార్హం. ప్రపంచ పుస్తక దినోత్సవం పురస్కరించుకొని పుస్తక పఠనం ఒక సామాజిక ఉద్యమంగా కొనసాగాల్సిన అవసరం ఉంది.

మంచి పుస్తకం జీవితాన్ని మారుస్తుంది ఉన్నాయి.సమకాలీన సమాజంలో సామాజిక’ సాంకేతిక మార్పులు ఎన్ని వచ్చిన పుస్తక ప్రియులు పుస్తకాన్ని వదలలేదు.సినిమాలు’ టివి లు ‘ఇంటర్నెట్ మొబైల్’ మాయలు దరి చేరిన పుస్తకం విలువ తగ్గలేదు. రచయిత కాఫ్కా “మనల్ని గుచ్చి గాయపరిచి ఇబ్బంది పెట్టే రచనలు చదవాలి. మంచి పుస్తకం మనలో దాగి వున్న ప్రతిభను సృజనను తట్టి లేపాలి.పుస్తక పఠనం మనలో గడ్డ కట్టిన సముద్రాన్ని గొడ్డలి లాగా పగుల కొట్టాలి” అంటాడు ప్రముఖ “రచయిత కాఫ్కా.” పుస్తక పఠనం ఆరోగ్యానికి మేలు”లిపుస్తక పఠనం ఆరోగ్యానికి మేలు చేస్తుంది. మేధస్సు సక్రమంగా పనిచేస్తుంది పాజిటివ్ ఆలోచనలు ప్రేరేపిస్తుంది .నెగెటివ్ దృక్పథాన్ని అరికడుతుంది.

**పుస్తక పఠనం బహుళ ప్రయోజనాలను**

**నూతన ఆలోచనలు సృజన శక్తి తాత్వికత**

శాస్త్రీయత విశ్లేషణ పరిశీలన పరిశోధన పరిష్కారం సామర్థ్యం నూతన ఆవిష్కరణలకు దోహదపడుతుంది. విశ్లేషణా సామర్థ్యాలను. పెంపొందిస్తుంది. పుస్తకంపఠనం ఒత్తిడిని తగ్గిస్తుంది అనవసర ఆలోచనలు నియంత్రిస్తుంది .శారీరక మానసిక ఆరోగ్యం చేకూరుతుంది .ఒత్తిడి నుండి విముక్తి చెందాలంటే రాత్రి పడుకునే ముందు సాహిత్యానికి సంబందించిన పుస్తకాలు చదవడం మంచిది.శారీరక మానసిక ఆరోగ్యం సిద్ధిస్తుంది .అలాగేఏకాగ్రత చేకూరి ఒంటరి తననాన్ని దూరం చేస్తుంది.ఎదిగే పిల్లలకు ఒక్కో వయసులో ఒక్కో తరహా పుస్తకం అవసరం. ప్రారంభంలో బొమ్మలు కథలు పుస్తకాలు మొదలుపెట్టి నాగరికతలు “పరికరాలు ‘సాహస గాథలు ‘ మహనీయుల జీవిత చరిత్రలు ‘శాస్త్రవేత్తలు’ శాస్త్రవేత్తల ‘పరిశోధనలు “మొదలగు అంశాల మీద అవగాహన చైతన్యం కలిగించడానికి అవసరమయ్యే పుస్తకాలు చదివే అలవాటు జీవన విధానములో బాగం కావాలి...

ఏప్రిల్ 23న ప్రపంచ పుస్తక దినోత్సవం. ప్రపంచ వ్యాప్తంగావేరు వేరు (విభిన్న) తేదీలలో జరుపుకుంటున్నప్పటికి ఇన్ని ప్రత్యేకతలు వున్న ఏప్రిల్ 23 వ తేదీని ప్రపంచ పుస్తక దినోత్సవం పాటించాలని 1955 లో యునెస్కో ప్రకటించింది.

అంతే కాకుండా ప్రపంచ పుస్తక కాపీ హక్కుల దినంగా జరుపాలని రచయితలు ప్రచురణ కర్తలు పాఠకులు ఉపద్యాయులను ఈ రోజు గౌరవించాలని సూచించింది. ప్రపంచవ్యాప్తంగా అన్ని దేశాలలో “పుస్తక మహోత్సవాన్ని” నిర్వహిస్తారు ఏప్రిల్ 23వ తేదీన ప్రపంచ పుస్తక దినోత్సవం పాటించాలని పారిస్ లో 1955లో జరిగిన యునెస్కో సాధారణ సమావేశములో 23 ఏప్రిల్ ను ప్రపంచ పుస్తక కాపీ రైట్ దినోత్సవం గా ప్రకటించింది.

**భారత్ లో చదువరుల సంఖ్య ఎక్కువ**

ప్రపంచంలోపుస్తకాలు చదివే (పాఠకులు) చదువరుల సంఖ్యమీధ జరిపిన సర్వే లో భారతదేశంలో చదివే వారు ఎక్కువ ఉన్నట్టు తేలింది. ఈ సర్వే పలు ఆసక్తికర విషయాలు వెల్లడించింది. ప్రపంచంలో అందరికన్నా ఎక్కువపుస్తకాలు చదివే వారు భారతీయులే . భారతీయులు వారానికి సగటున 10.2 గంటలపాటుపుస్తక పఠనం చేస్తారని దశాబ్ధం కింద చేసిన ఒక అధ్యయనములో తేలింది. 2013 నాటి సర్వే ప్రకారం పుస్తక పఠనం సమయం 10.4 గంటలకు పెరిగింది.

టీ’వీలు సినిమాలు ఇంటర్నెట్ వినియోగం మారుతున్న జీవనశైలివల్ల పుస్తక పఠనము పై మోజు తగ్గలేదు.పుస్తక పఠనం లో భారత్ టాప్ లో వుండడం గర్వించదగిన అంశం( గమనార్హం) పుస్తక పఠనం చేసే వారి సంఖ్య మరింత పెరగాలని పుస్తక ప్రియులు కోరుకుంటున్నారు. ప్రస్తుత టెక్నాలజీ యుగంలో ఉరుకుల పరుగుల జీవితంలో పుస్తక పఠనం తగ్గిపోయింది ఆన్లైన్లో చదువుతున్నారు .పుస్తకాలు పట్టుకుని పఠనం చేయడం మర్చిపోతున్నారు . అందుకే కొన్ని స్వచ్ఛంద సంస్థలు తమకు తోచినట్టుగాపుస్తక పఠనం పట్ల ప్రజల్లో ఆసక్తి కలిగించే ప్రయత్నం చేస్తున్నాయి. అందులో భాగంగా పుస్తక ప్రదర్శన పుస్తక పఠనం వల్ల కలిగే ప్రయోజనాలపై సెమినార్లు సదస్సులు వివిధ ప్రతిభ పాటవ పోటీలు నిర్వహించడం గమనార్హం.

**ప్రభుత్వం పౌరసమాజం**

పౌరసమాజం’ స్వచ్ఛంద సంస్థలు ధార్మిక సంస్థలు ‘మహిళా సంఘాలు ‘యువజన సంఘాలు విద్యార్థి సంఘాలు’ ఉద్యోగ సంఘాలు’ గ్రంధాలయాలస్థాపనకు నిర్వహణకు పూనుకోవాలి.పఠనంతో పరిజ్ఞాన పరివ్యాప్తిలో క్రియాశీలక భాగస్వాములుకావాలి.పుస్తకాలు చదివే లక్షణం వాతావరణం ప్రజల్లో కలిగించాలి.పుస్తకాలు కొని చదివే సంస్కృతిని పెంపొందించడం. పుస్తకాలు ప్రపంచానికి చేసిన సేవలు గుర్తు చేసుకోవడం కొత్త తరాలను పుస్తక పఠనం వైపు ఆకర్షించడం ప్రపంచ పుస్తక పఠన దినోత్సవం సందర్భంగా యునెస్కో ఆశయాలసాధన దిశగాకృషి జరగాలి. కేంద్ర ‘రాష్ట్ర’ స్థానిక ప్రభుత్వాలు పౌర గ్రంధాలయాలు స్థాపనకు పూనుకోవాలి. పాటశాల కళాశాల స్థాయిలో లైబ్రరీ లలో డిజిటల్ టెక్నాలజీ ఆధునిక సమాచార సౌకర్యాలను ఏర్పాటు చేయాలి.ఆధునిక టెక్నాలజీ ఉపయోగించి మౌలిక సదుపాయాలు కల్పించాలి. పాఠకులకు మెరుగైన సేవలు అందించాలి. మానవ వనరుల సర్వతో ముఖాబివృద్ధికిదోహదపడే బహుముఖ చర్యలుచేపట్టి విజ్ఞాన భారత్ నిర్మాణానికి పటిష్ట కార్యాచరణ ప్రణాళిక తో సగ్రమైన చర్యలకు.సంసిద్ధం కావాలని ఆశిద్దాం..



(డిసెంబర్ 19బి29 తేదీ వరకు 37వ హైదరాబాద్ బుక్ ఫేర్)
(పుస్తకాల పండుగ సందర్భంగా రాసిన ఆర్టికల్)
నేదునూరి కనకయ్య, అధ్యక్షులు - తెలంగాణ ఎకనామిక్ ఫోరం

# పడకలు.. పరికరాలు.. ప్లాంటు ఎప్పుడో?

ధర్మపురి: ఓ వైపు ప్రముఖ పుణ్యక్షేత్రం, మరోవైపు నియోజకవర్గ కేంద్రం కావడంతో.. ప్రభుత్వం ధర్మపురిలో అత్యాధునిక వైద్య సేవలందించేందుకు ప్రాధాన్యత ఇస్తుంది. అయితే ఆసుపత్రిలోని సేవలపై నిఘా లేకపోవడంతో సిబ్బంది మొక్కుబడిగా వ్యవహరిస్తున్నారనే విమర్శలున్నాయి. పలుమార్లు ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు తనిఖీలు చేసినా.. మార్పు లేదు. ప్రభుత్వం మాతాశిశు కేంద్రం నిర్మించినా.. వైద్యులు, సిబ్బందిని నియమించకపోవడంతో సేవలు అందుబాటులోకి రాలేదు. ఇక్కడి సామాజిక ఆసుపత్రిలో గతేడాది 50 పడకల ఆసుపత్రిగా అప్‌గ్రేడ్ చేసినా.. అత్యవసర సేవలు ఏమాత్రం ఉండటం లేదు. కుక్కకాటు, కోతులు దాడిచేసినా.. జగిత్యాల ఏరియా ఆసుపత్రికి వెళ్తున్నారు. కనీసం ఎక్స్‌రేప్లాంటు, గర్భిణుల పరీక్షలకు సంబంధించిన పరికరాలు లేవని స్థానికులు వాపోతున్నారు. ఇక్కడ వైద్యులతో కలిసి 53మంది పనిచేయాల్సి ఉండగా.. 20 మంది మాత్రమే విధుల్లో ఉంటున్నట్లు చెబుతున్నారు. రూ.కోటి వ్యయంతో నిర్మిస్తున్న ఆసుపత్రి మూడో అంతస్తు భవన నిర్మాణ పనులు నత్తనడకన సాగుతున్నాయి. కరోనా సమయంలో సుమారు రూ.కోటి వ్యయంతో ఏర్పాటుచేసిన



ఆక్సిజన్ ప్లాంటును గతేడాది ప్రారంభించినా.. సాంకేతిక లోపంతో పనిచేయడంలేదు. ఈ ఆసుపత్రి పరిధిలో ధర్మపురి, వెల్గటూర్, బుగ్గారం, బీర్‌పూర్ మండలాలుండగా.. నిత్యం 150 మంది ఓపీ రోగులు వస్తుంటారు. గతేడాది 10 ఐసీయూ బెడ్ల ప్లాంటును ధర్మపురి ఆసుపత్రికి మంజూరు చేశారు. ఇది ప్రతిపాదనల్లోనే ఉంది.

# అవార్డులు సరే... ప్రోత్సాహక నిధులేవి?



వేములవాడ: గ్రామీణ ప్రాంత ప్రజలకు ఆధునిక వైద్య సేవలందిస్తూ మంచి గుర్తింపు పొందింది. వైద్యులు కూడా వివిధ రకాల శస్త్రచికిత్సలను విజయవంతంగా నిర్వహిస్తున్నారు. మరోవైపు రోజూ వచ్చే రోగుల సంఖ్య కూడా ఎక్కువగానే ఉంటుంది. వీటన్నింటి ఫలితంగా వేములవాడ ప్రాంతీయ ఆసుపత్రి రాష్ట్ర స్థాయిలో మూడేళ్లుగా ప్రతిష్ఠాత్మక కాయకల్ప అవార్డును సొంతం చేసుకుంది. రాష్ట్రంలో దాదాపు వంద ఆసుపత్రులు ఉండగా మూడంచెల విధానంలో ఏటా ఈ అవార్డును సొంతం చేసుకోవడం గమనార్హం. అయితే ఈ అవార్డుకు సంబంధించిన నిధులు రాకపోవడం సిబ్బందిని నిరుత్సాహపరుస్తుంది. వేములవాడ ప్రాంతీయ ఆసుపత్రిని ఆధునిక హంగులతో నిర్మించారు. వంద పడకలు ఉన్న ఈ ఆసుపత్రిలో అత్యాధునిక వైద్య పరికరాలతో రోగులకు వైద్య సేవలందిస్తున్నారు. సాధారణ శస్త్రచికిత్సలతోపాటు నేత్ర,ఆర్థో, మోకీళ్ల మార్పిడి, కాన్పులు, గర్భ సంచిలోగడ్డలతొలగింపు తదితర శస్త్ర చికిత్సలు రోజూజరుగుతుంటాయి.24 గంటల్లో 23 వివిధ శస్త్ర చికిత్సలు నిర్వహించి ఆసుపత్రి వైద్యులు రికార్డు నెలకొల్పారు. ఐపీ నెలకు దాదాపు 10 వేల వరకు ఉంటుంది. ఆసుపత్రిఅభివృద్ధికి ఉపయోగపడతాయి ఆసుపత్రి ఏటా కాయకల్ప అవార్డుకు ఎంపిక కావడం సంతోషంగా ఉంది. కానీ అవార్డుకు ప్రకటించిన ప్రోత్సాహక నిధులు మాత్రం రావడం లేదు. నిధులు విడుదలైతే ఆసుపత్రిలో అభివృద్ధి పనులకు ఉపయోగించేందుకు అవకాశం ఉంది. కాయకల్ప అవార్డు ఎంపికకు బృందం సభ్యులు మూడంచెల విధానంలో పరిశీలిస్తారు. ఆసుపత్రిలో రోగులకు అందుతున్న సేవలు, పరిసరాల నిర్వహణ, పరిశుభ్రత, వ్యర్థాల సేకరణ, సిబ్బంది పని తీరు, విద్యుత్తు వినియోగం, పచ్చదనానికి ప్రాధాన్యం వంటి అంశాలను పరిశీలనకు తీసుకుని మార్కులు వేసి నివేదిక ఇస్తారు. ఈ నివేదిక ఆధారం గా అవార్డుకు ఎంపిక చేస్తారు. వేములవాడ ప్రాంతీయ ఆసుపత్రిని రాష్ట్ర బృందం తనిఖీ చేసింది. ఈ తనిఖీల్లో వచ్చిన మార్కుల ఆధారంగా రాష్ట్రంలోనే మొదటి స్థానంలో నిలిచింది.అవార్డుకు ఎంపిక కావడంతో నగదు ప్రోత్సాహకం రూ.15 లక్షలు ప్రకటించింది. మూడేళ్లుగా కాయకల్ప అవార్డుకు ఎంపికైనా ప్రభుత్వం ప్రకటించిన నిధులు మాత్రం రావడం లేదు. ఇప్పటికైనా ప్రభుత్వం విడుదల చేయాలని పలువురు కోరుతున్నారు.

# నిజామాబాద్‌లో దొంగల హల్‌చల్




నిజామాబాద్ (తెలంగాణ పత్రిక) జిల్లా ప్రతినిధి డిసెంబర్:18:నగరంలో మంగళవారం రాత్రి దొంగలు రెండు చోట్ల చోరీలకు పాల్పడ్డారు. పెద్దపోస్టాఫీస్ సమీపంలోని ఓ మెడికల్ షాపులో దొంగతనం చేశారు. ఒకటోటౌన్ పరిధిలోని ఖలీల్‌వాడిలోని ఓ ల్యాబ్‌లో చోరీ చేశారు. గౌతమి పాథోలాజికల్ ల్యాబ్‌లోకి దొంగలు చొరబడి రూ. 10వేల నగదు ఎత్తుకెళ్లారు. ల్యాబ్ యజమాని బుధవారం ఉదయం షాపుకు వెళ్లగా చోరీ జరిగినట్లు గుర్తించి పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఒకటో టౌన్ ఎస్సై మొగులయ్య ఘటనా చేరుకుని పరిశీలించి దర్యాప్తు చేపట్టారు.

## రాష్ట్ర స్థాయి బయో సైన్స్ టాలెంట్ టెస్ట్ కు సిద్దులకుంట పాఠశాల విద్యార్థిని ఎంపిక



నిర్మల్ జిల్లా ప్రతినిధి-తెలంగాణ పత్రిక-డిసెంబర్ 18:- బుధవారం నిర్మల్ జిల్లా కేంద్రం లో తెలంగాణ బయో సైన్స్ ఫోరమ్ ఆధ్వర్యంలో నిర్వహించిన బయో సైన్స్ టాలెంట్ టెస్ట్ లో సోన్ మండలంలోని జిల్లా పరిషత్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల సిద్దుల కుంట కి చెందిన 10 వ తరగతి విద్యార్థిని యం. సంపద ప్రతిభ కనబరచి, ప్రథమ స్థానం పొంది, త్వరలో హైదరాబాద్ లో జరుగనున్న తెలంగాణ రాష్ట్ర బయోసైన్స్ 2024 టాలెంట్ టెస్ట్ కి ఎంపిక అయింది. ఎంపిక అయిన %వీ%. సంపద ని జడ్పిహెచ్ఎస్ కుంట పీజీ హెచ్ఎం హరీశ్రెడ్డి, గైడ్ టీచర్ నరేందర్ మరియు జెడ్ పి ఎస్ ఎస్ సిద్దుల కుంట పాఠశాల టీచర్లు మరియు విద్యార్థులు అభినందించారు.

# అయ్యప్ప స్వాములు ఇరుముడి కార్యక్రమంలో పాల్గొన్న బిఆర్ఎస్ నాయకులు...




చంద్రుగొండ మండలం డిసెంబర్ 18.(తెలంగాణ పత్రిక). భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, అశ్వారావుపేట నియోజకవర్గం చంద్రుగొండ మండలం అన్నారం తండా గ్రామంలో జరుగుతున్న అయ్యప్ప స్వాముల ఇరుముడి కార్యక్రమం మహోత్సవంలో పాల్గొని స్వాములు ఆశీర్వాదం తీసుకున్న చంద్రుగొండ మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు.. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి కొనగండ్ల వెంకటరెడ్డి, గుంపెన సొసైటీ వైస్ చైర్మన్ నల్లమోతు వెంకటనారాయణ, గుంపెన సొసైటీ మాజీ చైర్మన్ మేడా మోహన్ రావు, మండల రైతు సమన్వయ సమితి నాయకులు నరుకుళ్ళ వాసు, మండల యువజన అధ్యక్షుడు గుగులోత్ ప్రవీణ్, ప్రకాష్ నాయక్, తిప్పనపల్లి గ్రామ శాఖ అధ్యక్షుడు కళ్లెం వెంకటేశ్వర్లు, కొడెం రాంబాబు, హరి సింగ్, శివ, సేవ్య, ఉగ్గం శీను, తదితరులు పాల్గొన్నారు.

# యాసంగి పంట ప్రణాళిక ఖరారు

నల్గొండ :నల్గొండ జిల్లాలో యాసంగి పంటల సాగునకు సంబంధించి వ్యవసాయశాఖ కార్యాచరణ ప్రణాళిక ఖరారు చేసింది. 2024-25లో 5,83,620 ఎకరాల్లో రైతులు సాగు చేస్తారని అంచనా వేసింది. ఈ మేరకు అవసరమైన ఎరువులు, విత్తనాలను అందుబాటులో ఉంచింది. జిల్లాలో 90 శాతం చెరువులు, సాగర్, మూసీ, జలాశయాలు వర్షాకాలంలో పూర్తిగా నిండాయి. ఈ నేపథ్యంలో భూగర్భ జలమట్టం పెరిగింది. బోర్లు, బావుల్లో సాగుకు సరిపోను నీరు లభిస్తుంది.

## మేల్కొంటేనే పచ్చదనం!

# మొక్కల పెంపకం లక్ష్యం ఖరారు

పెద్దపల్లి:అటవీ విస్తీర్ణం పెంచేందుకు ప్రభుత్వం అవసరమైన చర్యలు తీసుకుంటోంది. ఏటా ఆర్భాటంగా లక్షల్లో మొక్కలు నాటుతున్నా.. సంరక్షణను గాలికొదిలేస్తున్నారు. రూ.కోట్ల నిధులు ఖర్చైనప్పటికీ ప్రభుత్వ ఆశయం నెరవేరడం లేదు. 2025-26 ఏడాదికి సంబంధించి మొక్కల పెంపకం లక్ష్యాన్ని నిర్ణయించారు. విత్తన దశలోనే నిర్లక్ష్యం నెలకొంది. నర్సరీల్లో మౌలిక వసతులు కొరవడి వేసవి ఎండ వేడిమి తట్టుకోలేక ఎండిపోతున్నాయి. గత అడ్డంకులు అధిగమిస్తేనే హరిత కల ఫలించనుంది. మొక్కల కొరత లేకుండా ఊరికొక నర్సరీ ఉంది. అక్కడ నీడ కోసం పైకప్పు ఏర్పాటు చేయడం లేదు. చుట్టూ కంచె లేక మొక్కలు పశువులకు మేతగా మారుతున్నాయి.



# తడి, పొడి చెత్తను వేరుచేసి పారిశుధ్య సిబ్బందికి సహకరించాలి

## మున్సిపల్ చైర్మన్ ఎన్సి రాజమౌళి, కమీషనర్ గోల్కొండ నర్సయ్య

గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, డిసెంబర్ 18, (తెలంగాణ పత్రిక): గజ్వేల్ మున్సిపాలిటీ పరిధిలో తడి, పొడి చెత్తను వేరుచేసి పారిశుద్ధ్య సిబ్బందికి అందజేసి సహకరించాలని గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ చైర్మన్ ఎన్సీ రాజమౌళి గుప్త, కమిషనర్ గోల్కొండ నర్సయ్యలు పేర్కొన్నారు. తడి, పొడి, హానికరమైన చెత్తపై బుధవారం గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని 20 వ వార్డులో మున్సిపల్ చైర్మన్ ఎన్సి రాజమౌళి గుప్త, కమీషనర్ గోల్కొండ నర్సయ్యలు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చెత్త సేకరణలో భాగంగా ప్రతి ఇంటికి తిరుగుతూ తడి, పొడి, హానికరమైన చెత్తపై 20వ వార్డు ప్రజలకు అవగాహన కల్పించారు. అలాగే ప్రజలకు తడి, పొడి, హానికరమైన చెత్త వల్ల కలిగే ప్రయోజనాల గురించి వివరించారు. ప్రతి ఒక్కరు వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, పరిశుభ్రత కోసం ప్రతి వారం రెండు గంటలు శ్రమదానం తప్పనిసరిగా చేయాలని సూచించారు. తడి, పొడి చెత్తను వేరుచేసి మున్సిపల్ స్వచ్ఛ వాహనానికి అందించి సిబ్బందికి




సహకరించాలని అన్నారు. హానికరమైన చెత్తను వేరు చేసిన వారిని మున్సిపల్ చైర్మన్, కమీషనర్లు శాలువాతో సన్మానించి అభినందించారు. వెస్మ సిఓఆర్పిలు, 20వ వార్డు కౌన్సిలర్ గోపాల్ రెడ్డి, వార్డు అధ్యక్షులు శ్రీనివాస్, సానిటరీ ఇన్స్పెక్టర్ రవీందర్, వార్డు సభ్యులు నరేష్, వార్డు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# పట్టణానికి దూరం... ప్రయాణికులకు భారం..!

**- గజ్వేల్ మోడ్రన్ బస్టాండ్ పట్టణానికి మరో ఊరంత దూరం**
**- రూ. 5 కోట్ల ప్రజాధనంతో నిర్మాణం చేసి వృధాగా వదిలేసిన మోడ్రన్ బస్టాండ్!**
**- దూరంగా నిర్మించడంతో నిరుపయోగంగా మారిన వైనం!**
**- ప్రజలకు అందుబాటులో బస్ స్టేషన్ నిర్మించాలని ప్రయాణికుల డిమాండ్.!**



**గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, డిసెంబర్ 18, (తెలంగాణ పత్రిక):** అభివృద్ధి చెందుతున్న గజ్వేల్ పట్టణంలో ప్రయాణికుల సౌకర్యం కోసం అధునాతన సౌకర్యాలతో ఐదు కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించిన మోడ్రన్ బస్ స్టేషన్ నిరుపయోగంగా మారింది. పట్టణానికి సుమారు మూడు కిలోమీటర్ల దూరంలో ఈ బస్ స్టేషన్ ఉండడమే ఈ పరిస్థితికి కారణంగా తెలుస్తోంది. గత బిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో గజ్వేల్ పట్టణంలో సమీకృత మార్కెట్ నిర్మాణం కోసం గజ్వేల్ పట్టణ కేంద్రం నడిబొడ్డులో ప్రయాణికులకు అనుకూలంగా ఉన్న పాత బస్ స్టేషన్ ను కూల్చివేసి తూప్రాన్ రోడ్డులో ఆరెకరాల విస్తీర్ణంలో ఐదు కోట్ల రూపాయల వ్యయంతో ఎనిమిది బస్ బేలతో నూతనంగా అదునాతన సౌకర్యాలతో ఎక్స్ప్రెస్ మోడ్రన్ బస్టాండ్ ను నిర్మించారు. అయితే బస్ స్టేషన్ కు ప్రయాణికులు ఎవరూ రాకపోవడంతో నిర్మాణం జరిగినప్పటినుంచి నేటివరకు ఈ మాడ్రన్ బస్ స్టేషన్ వినియోగానికి నోచుకోలేదు. ఈ పరిస్థితికి కారణాలు ఏంటని ఆరా తీస్తే గజ్వేల్ పట్టణ కేంద్రానికి సుమారు మూడు కిలోమీటర్ల దూరంలో మోడ్రన్ బస్ స్టేషన్ నిర్మించడంతో పట్టణ ప్రజలు, సమీప గ్రామాల ప్రజలు, ప్రయాణికులు ఎవరూ ఆసక్తిని




కనబరచడం లేదు. ప్రయాణికులకు అనుకూలంగా గజ్వేల్ పట్టణం నడుమ ఈ మోడ్రన్ బస్ స్టేషన్ ను నిర్మిస్తే బాగుండేదని పలువురు ప్రయాణికులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. గజ్వేల్ పట్టణంకు మరో ఊరంత దూరంలో ప్రయాణికులకు నిరుపయోగంగా మారిన మోడ్రన్ బస్ స్టేషన్ పై "తెలంగాణ పత్రిక" అందిస్తున్న ప్రత్యేక కథనం..! గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో గజ్వేల్ పట్టణంలో సమీకృత మార్కెట్ నిర్మాణం కోసం పట్టణ కేంద్రం నడిబొడ్డులో ఉన్న పాత బస్ స్టేషన్ ను కూల్చివేసి తూప్రాన్ రోడ్డులో ఆరు ఎకరాల విస్తీర్ణంలో ఐదు కోట్ల రూపాయల వ్యయంతో ఎనిమిది బస్సు బేలతో అధునాతన సౌకర్యాలతో ఎక్స్ప్రెస్ మోడ్రన్ బస్ స్టేషన్ ను నిర్మించారు. ప్రయాణికుల సౌకర్యం కోసం మరుగుదొడ్లు, ఆర్టీసీ సిబ్బంది కోసం విశ్రాంతి గదులు, బస్ పాస్ కౌంటర్ తో పాటు వ్యాపార, వాణిజ్య అవసరాలకోసం బస్ స్టేషన్ లో 13 షెట్టర్లను కూడా నిర్మించారు. ఈ మోడ్రన్ బస్ స్టేషన్ ను మాజీమంత్రి, ప్రస్తుత సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు గత సంవత్సరం అక్టోబర్ 3న అనుకోకుండా ఆగమేఘాలపై ప్రారంభించారు. ఆనాటి నుండి బస్ స్టేషన్ కు ప్రయాణికుల రాకపోకలు లేకపోవడంతో నాటి నుండి నేటి వరకు మోడ్రన్ బస్ స్టేషన్ ప్రయాణికులు వినియోగించు కోవడం లేదు. ఈ పరిస్థితిపై ఆరా తీస్తే గజ్వేల్ పట్టణ కేంద్రానికి సుమారు మూడు కిలోమీటర్ల దూరంలో బస్ స్టేషన్ నిర్మించడంతో పట్టణ ప్రజలు, సమీప గ్రామాల ప్రజలు, ప్రయాణికులు ఆసక్తిని కనపరచడం లేదనే అభిప్రాయం గజ్వేల్ పట్టణానికి వచ్చి వెళ్లే ప్రజల నుండి వ్యక్తం అవుతోంది. జన సమూహంలేని ప్రదేశంలో బస్ స్టేషన్ ను నిర్మించడంతో ప్రజలకు, ప్రయాణికులకు, విద్యార్థులకు, ఉద్యోగులకు అందుబాటు లేకపోవడంతో బస్ స్టేషన్ ప్రస్తుతం వృధాగా మారిపోయిందని పలువురు ప్రయాణికులు పేర్కొంటున్నారు. తూప్రాన్ రోడ్ లో పట్టణము అంతగా విస్తరించకపోవడంతో నిర్మానుష్యంగా ఉండడమే కాకుండా వ్యవసాయ బావులు, తోటలు, చెట్లు పొదలతో ఆ ప్రాంతం



అడవులను తలపింప చేస్తుందని, చీకటి పడిందంటే అటువైపు వెళ్ళాలంటేనే భయం వేస్తుందని పలువురు ప్రజలు వాపోతున్నారు. ప్రజల సౌకర్యం కోసం బస్ స్టేషన్ ను ప్రయాణికులకు చేరువలో గల ప్రాంతంలో నిర్మించకుండా నిర్మానుష్య ప్రాంతంలో నిర్మించడంతో ప్రయాణికులు అంత దూరం వెళ్లేందుకు జంకుతూ అనాసక్తి చూపుతున్నారు. ఒకవేళ మోడ్రన్ బస్ స్టేషన్ కు వెళ్లాలనుకున్న వారికి ఆటోలను ఆశ్రయించాల్సిన పరిస్థితి ఏర్పడిందని ప్రయాణికులు పేర్కొంటున్నారు. ఈ క్రమంలో గజ్వేల్ ప్రజ్ఞాపూర్ గత డిపో మేనేజర్ సురేఖ ప్రస్తుత డిపోమేనేజర్ పవన్ లు ప్రయాణికులను ఆకర్షించి మోడ్రన్ బస్ స్టేషన్ ను వినియోగంలోకి తీసుకరావడానికి తీసుకున్న చర్యలు, చేసిన ప్రయత్నాలు ఫలించలేదు. మోడ్రన్ బస్ స్టేషన్ చూడడానికి తప్ప వాడడానికి ఎందుకూ పనికి రాకుండా పోయిందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అదేవిధంగా గజ్వేల్ పట్టణంలో గెస్ట్ హౌస్ ని కూల్చివేసిన ప్రాంతంలో సుమారు 2.56 కోట్ల రూపాయలతో నిర్మిస్తున్న బస్ బే పనులు సంవత్సర కాలంగా నత్తనడకన కొనసాగుతున్నాయి. ఈ క్రమంలో గజ్వేల్ పట్టణానికి వచ్చి పోయే ప్రయాణికులు బస్సుల కోసం రోడ్లపై నిలబడడి, తీవ్ర ఇబ్బందులను ఎదుర్కోవాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి. పట్టణ కేంద్రంలో బస్ స్టేషన్ లేకపోవడంతో బస్సులు రోడ్డు పక్కన నిలుపుతుండడంతో ట్రాఫిక్ సమస్యలు రోజురోజుకీ అధికమవుతున్నాయి. తరచూ గొడవలు జరుగుతున్నాయి. ప్రయాణికులకు అందుబాటులో బస్ స్టేషన్ నిర్మిస్తే ఉపయోగంగా ఉండేదిగజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ పరిధిలోకి మల్లన్న సాగర్ ముంపు గ్రామాల ప్రజలు వచ్చి నివసించడంతో గజ్వేల్ పట్టణం భారీగానే విస్తరించింది. ఈ క్రమంలో గజ్వేల్ మోడ్రన్ బస్ స్టేషన్ ను ప్రజలకు, విద్యార్థులకు, ఉద్యోగస్తులకు అందుబాటులో ఉండే విధంగా ముట్రాజ్ పల్లి రోడ్డులో గాని, విద్యా సముదాయాలు, ప్రభుత్వ కార్యాలయాలు ఉన్న సంగాపూర్ రోడ్డులో గాని నిర్మిస్తే బాగుండేదని, దీంతో పట్టణంలోని అన్ని వర్గాల ప్రజలకు అందుబాటులో ఉండేదనే అభిప్రాయాలను పలువురు ప్రయాణికులు వ్యక్తం చేస్తున్నారు. గతంలో తూప్రాన్ రోడ్డులో బస్ స్టేషన్ నిర్మాణానికి శంకుస్థాపన చేసినప్పుడే పట్టణానికి రెండు మూడు కిలోమీటర్ల దూరంలో బస్ స్టేషన్ ఉండడం సరికాదని, ఈ నిర్ణయం సరైంది కాదని రాజకీయ పార్టీలు, ప్రజా, విద్యార్థి సంఘాల నుండి పలు రకాల విమర్శలు వెల్లువెత్తాయని పలువురు గుర్తు చేస్తున్నారు. మరి కొందరు మాతా శిశు సంక్షేమ ఆసుపత్రిని నిర్మించిన ప్రదేశంలో




మోడ్రన్ బస్ స్టేషన్ ను, మోడ్రన్ బస్ స్టేషన్ నిర్మించిన ప్రదేశంలో మాతా శిశు సంక్షేమ ఆసుపత్రి నిర్మిస్తే ఎంతో బాగుండేదని, మోడ్రన్ బస్ స్టేషన్ కు వెచ్చించిన ఐదు కోట్లు మిగిలేవని గజ్వేల్ పట్టణ ప్రజలతో పాటు సమీప గ్రామాల ప్రజలు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

**బస్ స్టేషన్ నిర్మాణంలో గత ప్రభుత్వం ఘోరంగా విఫలం**

గజ్వేల్ నియోజకవర్గం అభివృద్ధి పనులలో భాగంగా గజ్వేల్ పట్టణంలో నిర్మించిన అన్ని ప్రభుత్వ భవనాల నిర్మాణాలలో గత ప్రభుత్వం విజయవంతం అయినప్పటికీ గజ్వేల్ మోడ్రన్ బస్ స్టేషన్ నిర్మాణంలో ముందు చూపు లేకుండా వ్యవహరించి ఘోరంగా విఫలమైందని పలువురు ప్రయాణికులు ఆరోపిస్తున్నారు. ప్రజల రద్దీని పట్టించుకోకుండా, ప్రజలు లేని, ప్రయాణికులు రాని ప్రాంతంలో పట్టణ కేంద్రంలో నివసించే ప్రజలకు అందుబాటులో లేని ప్రదేశంలో బస్ స్టేషన్ నిర్మించడం ద్వారానే మోడ్రన్ బస్ స్టేషన్ ప్రస్తుతం వృధాగా మారి వెలవెల బోతుందనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. తూప్రాన్ రోడ్ లో అత్యాధునిక హంగులతో నిర్మించిన మోడ్రన్ బస్ స్టేషన్ కి ప్రయాణికులు ఎవరు రావడంలేదని గజ్వేల్ ప్రజ్ఞాపూర్ ఆర్టీసీ డిపో మేనేజర్ పవన్ పేర్కొంటున్నారు. బస్ స్టేషన్ ని వినియోగంలో తీసుకురావడానికి శాయశక్తుల ప్రయత్నిస్తున్నామని, అందుకు తీసుకుంటున్న చర్యలు ఏమాత్రం ఫలించడం లేదని స్పష్టం చేస్తున్నారు. పట్టణానికి దూరంగా ఉండడంతో ప్రయాణికులు ఆసక్తి చూపడం లేదని, దాని కారణంగానే మోడ్రన్ బస్ స్టేషన్ కి బస్సులు నడపలేకపోతున్నామని ఆయన స్పష్టం చేశారు.

# పరీక్షలు సమీపిస్తున్నాయి..! జాగ్రత్తగా చదువుకోవాలి..!

**- ఇష్టపడి చదివి అనుకున్న లక్ష్యాన్ని సాధించాలి**
**-అపరిచిత వ్యక్తుల మాటలు నమ్మి నిండు జీవితాలను పాడుచేసుకోవద్దు**
**- విద్యార్థి దశ నుండే ట్రాఫిక్, రోడ్డు నిబంధనలు పాటించాలి**
**- రాంగ్ సైడ్ డ్రైవింగ్ అత్యంత ప్రమాదకరం**
**- గజ్వేల్ పోలీస్ ఇన్స్పెక్టర్ సైదా**




**గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, డిసెంబర్ 18, (తెలంగాణ పత్రిక):** విద్యార్థులకు పరీక్షలు సమీపిస్తున్నాయని, జాగ్రత్తగా చదువుకోవాలని, ఇష్టపడి చదివి అనుకున్న లక్ష్యాన్ని సాధించాలని, అపరిచితుల వ్యక్తుల మాటలు నమ్మి విలువైన జీవితాలను పాడు చేసుకోవద్దని, విద్యార్థి దశ నుండి ట్రాఫిక్, రోడ్డు నిబంధనలు పాటించాలని, రాంగ్ సైడ్ డ్రైవింగ్ అత్యంత ప్రమాదకరమని గజ్వేల్ పోలీస్ ఇన్స్పెక్టర్ సైదా పేర్కొన్నారు. జిల్లా పరిషత్ హై స్కూల్ ఆర్అండ్ఆర్ కాలనీ గజ్వేల్ విద్యార్థిని, విద్యార్థులకు, బాలికలకు, మహిళల రక్షణకు ఉన్న చట్టాల గురించి సైబర్ నేరాల గురించి, గుడ్ టచ్ బాడ్ టచ్, సోషల్ మీడియా సెల్ ఫోన్ రోడ్డు నిబంధనలు ట్రాఫిక్ నిబంధనలు తదితర అంశాల గురించి బుధవారం అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ ఇన్స్పెక్టర్ సైదా గజ్వేల్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ మురళిలు గజ్వేల్ డివిజన్ షీటీమ్ బృందంతో కలిసి ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడారు. కమ్యూనిటీ పోలీసింగ్ లో భాగంగా పోలీస్ కమిషనర్ ఆదేశానుసారం బాలికల, మహిళల రక్షణకు ఉన్న చట్టాల గురించి, జరుగుతున్న సైబర్ నేరాల గురించి అవగాహన కల్పించడం జరుగుతుందని అన్నారు. సెల్ ఫోన్ వినియోగం దాని పర్యవసానాలు, బాల్య వివాహాలు దాని యొక్క పరిణామాలు, ఇవిటీజింగ్ గుడ్ టచ్, బాడ్ టచ్ తదితర అంశాల గురించి, సోషల్ మీడియా దాని పరిణామాలు, సైబర్ క్రైమ్స్, సైబర్ సెక్యూరిటీ, మైనర్ డ్రైవింగ్, డయల్ 100 ప్రాముఖ్యత, సమాజ రుక్మతల గురించి, సమాజంలో జరుగుతున్న నేరాలు, వాటి నుండి ఎలా రక్షణ పొందాలి అనే అంశాల గురించి, సెల్ఫ్ కాన్ఫిడెన్స్ సెల్ఫ్ డిఫెన్స్, మహిళల పిల్లల రక్షణకు ఉన్న చట్టాల గురించి, డ్రగ్స్, గంజాయి, మత్తు పదార్థాలు వాడటం వల్ల జరిగే పరిణామాల గురించి సైబర్ ఆన్లైన్ మోసాలు, ఆన్లైన్ లోన్, న్యూడ్ కాల్స్ గురించి, సోషల్ మీడియా వల్ల జరుగుతున్న నష్టాలు, లాభాల గురించి తదితర అంశాలపై, చట్టాల గురించి విద్యార్థిని విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఎవరైనా వేధించిన రోడ్డుపై వెళ్లేటప్పుడు అవహేలనగా మాట్లాడిన ఉద్దేశపూర్వకంగా వెంబడించిన వెంటనే డయల్ 100 సిద్దిపేట షీటీమ్ వాట్సప్ నెంబర్ 8712667434, మహిళా పోలీస్ స్టేషన్ సిద్దిపేట 8712667435



నెంబర్లకు ఫోన్ చేసి సమాచారం అందించాలని సూచించారు. సమాచారం అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచుతామని తెలిపారు. విద్యార్థి దశ నుండే ట్రాఫిక్, రోడ్డు నిబంధనలు పాటిస్తే ప్రమాదాల నివారణకు కృషి చేయవచ్చని తెలిపారు. మోటార్ సైకిల్ వాహనదారులు తప్పకుండా హెల్మెట్ ధరించాలని, రాంగ్ సైడ్ డ్రైవింగ్ చేయవద్దని, అధిక స్పీడుకు నిర్ణీత స్పీడుకు కేవలం పది నిమిషాలు తేడా మాత్రమే ఉంటుందని, ఒక్క రోడ్డు ప్రమాదం కుటుంబాన్ని చిన్నాభిన్నం చేస్తుందని, మరణం లేని కారణం అంటే రోడ్డు ప్రమాదం మాత్రమేనని, ట్రాఫిక్ నిబంధనలు రోడ్డు నిబంధనలు పాటించి క్షేమంగా గమ్యస్థానాలకు చేరుకోవాలని, ఇంటి వద్ద భార్య పిల్లలు ఎదురు చూస్తారు, అది గమనిస్తూ డ్రైవింగ్ చేసుకోవాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ దయాకర్, ఉపాధ్యాయులు, గజ్వేల్ డివిజన్ షీటీమ్ బృందం ఏఎస్ఐ శ్రీరాములు, మహిళా కానిస్టేబుల్ లావణ్య, కానిస్టేబుళ్లు మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## డిప్యూటీ తాసిల్దార్ లక్ష్మీకాంత్, ఆర్ ఐ రాఘవేంద్ర రావు లకు ఘనసన్మానం




**ఎబ్బేరు, డిసెంబర్ 18 (తెలంగాణ పత్రిక)** పెబ్బేరు మండలం తహసీల్దారు కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న డిటి లక్ష్మీకాంత్ తెలంగాణ రెవెన్యూ సర్వీస్ అసోసియేషన్ వనపర్తి జిల్లా అధ్యక్షుడిగా ఎన్నిక అదేవిధంగా ఉపాధ్యక్షులుగా ఆర్ ఐ రాఘవేందర్ రావు, నియామకం అయిన సందర్భంగా బుధవారం రోజు పెబ్బేరు తహసిల్దార్ కార్యాలయం లో ఎమ్మార్వో లక్ష్మి ఆధ్వర్యంలో సిబ్బంది మదన్, సురేష్, శ్రీనివాసులు, పరమేష్ గ్రామ రెవెన్యూ సహాయకులు రమేష్, ఓంకార్ తదితరులు కలిసి డీటీ లక్ష్మీకాంత్, ఆర్ ఐ రాఘవేందర్ రావు లను ఘనంగా సన్మానం చేయడం జరిగింది.

## కుట్టు మిషన్ శిక్షణ పొందిన మహిళలకు ధ్రువ పత్రాలు అందజేత



పెబ్బేరు డిసెంబర్18 (తెలంగాణ పత్రిక)పెబ్బేరు మున్సిపాలిటీలో కుట్టు శిక్షణ పొందిన వారికి ధ్రువపత్రాలు పంపిణీ చేసిన స్వామి రామానంద తీర్థ గ్రామీణ సంస్థ ట్రైనర్ సాయి లక్ష్మీ కుట్టు శిక్షణ పొందిన వారు సొంతంగా కుట్టు కేంద్రాలు ఏర్పాటు చేసుకుని స్వయంగా ఆర్థికాభివృద్ధి సాధించాలని కోరారు ఈ కార్యక్రమంలో విహారి కృష్ణ [illegible] శిక్షణ పొందిన మహిళలు జ్యోతి,జి కుమారి శ్రీ, సరోజ,శారద,సువర్ణ,పుష్పలత,మంజుల తదితరులు పాల్గొన్నారు.

# నల్ల చెరువును సందర్శించిన జిల్లా కలెక్టర్

**-నల్ల చెరువు కట్టను పట్టణ ప్రజలకు,ఉదయం,సాయంత్రం కాలి నడక,వ్యాయామం కొరకు అభివృద్ధి చేయాలి**
**-పిల్లలు ఆడుకునేందుకు వీలుగా ఆట వస్తువులు,రెండు దిక్కుల అందమైన మొక్కలు వంటివి ఆభివృద్ధి చేయాలి**
**-వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**



**వనపర్తి జిల్లా ప్రతినిధి డిసెంబర్ 18 తెలంగాణ పత్రిక** వనపర్తి పట్టణంలోని నల్ల చెరువును పట్టణ ప్రజలకు నడక,వ్యాయామం చేసుకునేందుకు వీలుగా అభివృద్ధి చేయాల్సిందిగా జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు.బుధవారం ఉదయం అదనపు కలెక్టర్ లోకల్



బాడీస్ సంచిత్ గంగ్వార్,మున్సిపల్ ఛైర్మన్ పి.మహేష్,మున్సిపల్ అధికారులతో కలిసి నల్ల చెరువును సందర్శించారు.పట్టణ ప్రజలకు, ఉదయం,సాయంత్రం కాలి నడక, వ్యాయామం చేసుకునేవిధంగా కట్టను అభివృద్ధి చేయాలని అందుకు అవసరమైన డి.పి.ఆర్.ను సిద్ధం చేసి ప్రతిపాదనలు ఇవ్వాల్సిందిగా మున్సిపల్ అధికారులను ఆదేశించారు.బ్రిడ్జి పై నుండి భారీ వాహనాలు నడవకుండా గేట్ పెట్టాలని సూచించారు.ప్రజలు నడకతో పాటు వ్యాయామం చేసుకునే విధంగా ఓపెన్ జిమ్, పిల్లలు ఆడుకునేందుకు వీలుగా ఆట వస్తువులు,రెండు దిక్కుల అందమైన మొక్కలు వంటివి అభివృద్ధి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్,మున్సిపల్ ఛైర్మన్ మహేష్,మున్సిపల్ కమిషనర్ పూర్ణ చందర్,వైస్ ఛైర్మన్ కృష్ణ, మున్సిపల్ డి.ఈ యునస్,ఏ.ఈ తదితరులు పాల్గొన్నారు.

# పలు గ్రామాలలో నూతన అంగన్వాడి కేంద్రాలకు భూమి పూజ చేసిన కేకే..

**గంభీరావుపేట తెలంగాణ పత్రిక డిసెంబర్ 18** రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలంలోని కొత్తపల్లి లింగన్నపేట మల్లారెడ్డిపేట శ్రీగాద గ్రామలలో నూతనంగా మంజూరైన అంగన్వాడి కేంద్రాల నిర్మాణానికి సిరిసిల్ల కాంగ్రెస్ పార్టీ ఇ%శీ%న్చార్జి కేకే మహేందర్ రెడ్డి భూమి పూజ బుధవారం చేశారు. అనంతరం కేకే మహేందర్ రెడ్డి మాట్లాడుతూ ముచ్చర్ల తండా ప్రత్యేక గ్రామపంచాయతీ భవన నిర్మాణానికి 20 లక్షల రూపాయలు లింగన్నపేట హెల్త్ సబ్ సెంటర్ కి 20 లక్షల రూపాయలు మంజూరు చేశారని మల్లారెడ్డిపేటలో8.5 లక్షల తో సిసి రోడ్డు నిర్మాణం రాజేశ్వరరావు నగర్ కాలనీలో 18.5 లక్షలతో సిసి రోడ్ల నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం మొత్తం మండలానికి ఒక కోటి 40 లక్షలు మంజూరు చేశారని ఇందుకుగాను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమంలో సిడిపిఓ శ్రావణి ఎంపీడీవో రాజేందర్ ఎంపీఓ రాజేశ్వర్ గౌడ్ బీసీ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి పర్శ హన్మ%శీ%డ్లు,సూపర్వైజర్ రేణుక, మండల ఏఎంసీ ఛైర్మన్ కొమిరిశెట్టి విజయ మండల కాంగ్రెస్ అధ్యక్షులు హమీద్ జిల్లా ఉపాధ్యక్షులు కొమ్మిరి శెట్టి తిరుపతి ఏఎంసి డైరెక్టర్లు అజా%శీ% కోటలింగం రాజనర్సు మండల కాంగ్రెస్ యూత్



అధ్యక్షుడు గంగి స్వామి ఉపాధ్యక్షుడు దేశెట్టి రాజశేఖర్ కొత్తపెల్లి గ్రామ శాఖ అధ్యక్షుడు మేడ భాస్కర్ సోషల్ మీడియా వారియర్ గౌరీ శంకర్ బంగ్లా రాజు గౌడ్ జంగం రాజు అజ్మీర భాస్కర్ శ్రీనివాస్, పంతం సురేష్ తో పాటు పలు గ్రామాల కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర స్థాయి సీఎం కప్ బాక్సింగ్ పోటీలకు ఎంపికైన అభ్యర్థులను అభినందించిన నల్గొండ జిల్లా డివైఎస్ఓ నర్సిరెడ్డి

**తెలంగాణ పత్రిక,మిర్యాలగూడ డిసెంబర్18:** సీఎం కప్ నల్గొండ జిల్లా బాక్సింగ్ సెలక్షన్స్ మిర్యాలగూడ లోని రాజీవ్ గాంధీ స్టేడియం డీఎస్ఎ బాక్సింగ్ హాల్ నందు బుధవారం నిర్వహించడం జరిగినది.ఇట్టి టోర్నమెంట్లో నల్గొండ జిల్లా నుంచి రాష్ట్ర స్థాయికి ఎంపిక అయిన బాలికల అండర్ 14 విభాగంలో ఎస్ కే ఫరియా అండర్ 17 విభాగం లో నందిని నిహారిక అండర్ 14 బాయ్స్ డి.దేవా పి. రిషి కపూర్ పి.నవదీప్ అండర్ 17 బాయ్స్ గుణాకర్ పి.జశ్వంత్ సీనియర్ విభాగంలో ఎండి జునేత్ డిసెంబర్ 27 నుంచి జనవరి 2 వరకు తెలంగాణ రాష్ట్ర స్థాయి సీఎం కప్ బాక్సింగ్ పోటీలకు ఎంపికైన టీముని నల్గొండ జిల్లా డి వై ఎస్ ఓ నర్సిరెడ్డి వీరందరినీ అభినందిస్తూ రాష్ట్రస్థాయిలో మెడల్స్ సాధించాలని కోరారు ఇట్టి కార్యక్రమంలో నల్గొండ జిల్లా బాక్సింగ్ శిక్షకులు రవీందర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# బాసర గోదావరి బ్రిడ్జిపై నిత్యం నిఘా ఉంచుతాం

## -ఎస్పీ జానకి షర్మిలఆత్మహత్యల నివారణకు అన్ని చర్యలు తీసుకుంటాం

**నిర్మల్ జిల్లా ప్రతినిధి తెలంగాణ పత్రిక డిసెంబర్ 18:-** బాసర గోదావరి నదిపై ఉన్న బ్రిడ్జి పైనుండి చాలామంది ఆత్మహత్యలు చేసుకునేందుకు వచ్చి తమ ప్రాణాలను గోదావరిలో దూకి వదులుకుంటారు. అలా అని సంవత్సరంలో ఒకటో రెండో జరుగుతాయి అని అంటే అది తప్పే అవుతుంది ప్రతి సంవత్సరం పదుల సంఖ్యలో బాసర వద్ద నిర్మించిన వంతెన దక్షిణ భారతదేశంలోనే ప్రఖ్యాతిగాంచిన శ్రీ జ్ఞాన సరస్వతి దేవి కొలువైన పుణ్యక్షేత్రంగా పిలువబడే చోటు అది. అయినప్పటికీ దగ్గర ప్రాంతాల వారు ఆత్మహత్యలు చేసుకునేందుకు బ్రిడ్జి పై నుండి గోదావరిలోకి దూకి ప్రాణాలు వదులుకునేందుకు సిద్ధమవుతారు. కానీ అలా జరగడం లేదు రెండు రాష్ట్రాల ప్రజలు, అక్కడికి వచ్చిన భక్తుల్లో మరి కొంతమంది అలా కావాలని చిన్న చిన్న సమస్యలకు గోదావరిలోకి దూకి ఆత్మహత్యలు చేసుకోవడం వల్ల బాసర పేరు ప్రతిసారి వార్తల్లో నిలుస్తూ ఉంటుంది. అందులో ముఖ్యంగా ఆత్మహత్యల విషయంలోనే ఎక్కువగా వినిపిస్తూ ఉంటుంది. అలా చాలామంది బ్రిడ్జి పై నుండి దూకి ఆత్మహత్య చేసుకుంటున్న నేపథ్యంలో ఆత్మహత్యలకు కేరాఫ్ అడ్రస్ గా బాసర బ్రిడ్జి నిలుస్తుందని అందుకు అధికారులు కట్టుదిట్టమైన భద్రతా చర్యలు చేపట్టాలని చాలా ఏళ్లుగా బాసర గ్రామ ప్రజలతోపాటు చుట్టుపక్క గ్రామాల ప్రజల సైతం అధికారులకి విన్నవిస్తూ వచ్చారు. అయినా ఫలితం లేకపోవడంతో బుధవారం నిర్మల్ జిల్లా ఎస్పీ డాక్టర్ జానకి షర్మిల ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకొని అటువైపుగా ఆలోచన చేసే విధంగా భరోసానిచారు అందులో భాగంగానే ఈ వార్త కథనం. వార్త పత్రికలు, ఛానల్ లలో వచ్చిన కథనాలకు చలించిన నిర్మల్ జిల్లా ఎస్పి జానకి షర్మిల బాసర గోదావరి నది బ్రిడ్జ్ ని భైంసా ఏఎస్పి అవినాష్ కుమార్, ముధోల్ సీ.ఐ మల్లేష్, బాసర ఎస్సై గణేష్ లతో కలసి స్థానిక పోలీస్ స్టేషన్ లో పోలీస్ అధికారులతో కలిసి జిల్లా ఎస్పి జానకి షర్మిల రివ్యూ సమావేశం నిర్వహించారు. తను చార్జ్ తీసుకున్న గత సంవత్సరం నుండి బాసర బ్రిడ్జ్ పై ఆత్మహత్యలు నన్ను కదిలించాయని. అందుకు ప్రభుత్వ సహాయంతో బాసర బ్రిడ్జిపై ఇరు వైపులా సుమారు ఆరు ఫీట్ల జాలిలు, సిసి కెమెరా లు ఏర్పాటు చేసి బాసర పోలీస్ స్టేషన్ కి అనుసంధానం చేస్తామని జిల్లా ఎస్పీ జానకి షర్మిల తెలిపారు. 24/7 ఇద్దరు మహిళా కానిస్టేబుల్ లతో పాటు రెండు ద్విచక్ర వాహనాలు బాసర బ్రిడ్జ్ పై బ్లూకోట్ సిబ్బందిని నియమిస్తామన్నారు. ఎల్లవేళలా గజ ఈతగాళ్ల అందుబాటులో ఉంచి ఆత్మహత్యల నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటామని తెలిపారు. బాసర బ్రిడ్జి పై సగభాగం నిజామాబాద్ జిల్లా పరిధిలో ఉండటం తో నిజామాబాద్ సీపి తో మాట్లాడి వారి సమన్వయం తో ఆత్మహత్యల నివారణకు నిర్మల్ జిల్లా పోలీస్ యంత్రాంగం కట్టుబడి ఉందని జిల్లా ఎస్పీ జానకి షర్మిల తెలిపారు.ఆచరణలోకి రాలేని ఆదేశాలుఇలా బాసర గోదావరి పై ఉన్న బ్రిడ్జిపై ఆత్మహత్యల నివారణకు గతంలో నిర్మల్ జిల్లా కి కలెక్టర్ గా విధులు నిర్వహించిన ముషారఫ్ అలీ సారుకి ఉన్నప్పుడు బాసర గ్రామస్తులు వినతి పత్రాన్ని సమర్పించారు. దాంతో ఈ సమస్యను ప్రభుత్వానికి నివేదిక ద్వారా పంపిస్తామని తెలపడంతో ప్రభుత్వ అధికారుల నుండి సైతం ఆత్మహత్యల నివారణ కొరకు తీసుకునే అంశాలను జోడిస్తూ ఆదేశాలు జారీ చేశారు ఆ విషయాన్ని తన ఉన్నప్పుడే చేయాల్సి ఉన్నప్పటికీ ఆచరణలోకి రాలేకపోయింది. ఆయన బదిలీ అనంతరం వచ్చిన కలెక్టర్ వరుణ్ రెడ్డి ఇరువైపులా 6 ఫీట్ల ఎత్తుతో ఇనుపకంచెను ఏర్పాటు చేయాలని ప్రజల అభీష్టం మేరకు ఆత్మహత్యల నివారణ కొరకు ప్రభుత్వం నుండి వచ్చిన ఆదేశాల అనుసారం ఏర్పాట్లు చేయాలని 2023లోనే సూచించారు. కానీ అది ఆచరణకు నోచుకోకపోవడంతో ఆ తర్వాత వచ్చిన అధికారులు కూడా అటువైపుగా ఆలోచించలేకపోయారు. కానీ ఇలాంటి కార్యక్రమాలు నిర్మల్ పోలీస్ మేమున్నామని చెబుతూ ఆ ఏర్పాట్లను తాము





చేసేందుకు సిద్ధంగా ఉన్నామని చెబుతూ బుధవారం నిర్మల్ జిల్లా ఎస్పీ జానకి షర్మిల తీసుకున్న నిర్ణయంపై పలు గ్రామాల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## అడిషనల్ డీసీపీ యస్. మల్లారెడ్డికి ఎస్పీగా పదోన్నతి



సిద్దిపేట జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 18 (తెలంగాణ పత్రిక): సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ లో అడిషనల్ డీసీపీ శాంతిభద్రతలుగా విధులు నిర్వహిస్తున్న యస్.మల్లారెడ్డికి ఎస్పీగా పదవున్నతిపై రాచకొండ ట్రాఫిక్ డిసిపిగా నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ సందర్భంగా పదోన్నతి పొందిన ఎస్పీ మల్లారెడ్డి బుధవారం పోలీస్ కమిషనర్ డాక్టర్ బి.అనురాధను మర్యాదపూర్వకంగా కలుసుకొని పూలమొక్కను అందజేశారు. ఎస్పీగా పదోన్నతి పొందినందుకు మల్లారెడ్డిని సీపీఅభినందించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ మల్లారెడ్డి అడిషనల్ డీసీపీగా 2023 ఆగస్టు 02 నుండి నేటి వరకుసిద్దిపేట పోలీస్ కమిషనరేట్లో విధులు నిర్వహించడం జరిగిందన్నారు. విధినిర్వహణలో అంకితభావంతో నిక్కచ్చిగా విధులు నిర్వహిస్తూ మంచి గుర్తింపు పొందడం జరిగిందన్నారు. పదోన్నతులతో పాటు బాధ్యతలు పెరుగుతాయని, అప్పగించిన పనులను సమర్థవంతంగా నిర్వహించే అధికారులు విధుల్లో రాణిస్తారని తెలిపారు.

# తెలంగాణలో చారిత్రాత్మకమైన రోజు.. కొత్త చట్టానికి నాంది

**హైదరాబాద్-తెలంగాణ పత్రిక బ్యూరో:-** తెలంగాణలో ఇది చారిత్రాత్మకమైన రోజు. భూమి చుట్టూ మనిషి జీవితం.. పేదరికాన్ని దూరం చేసేది భూమి. కంటికి రెప్పలా కాపాడాల్సిన గత ప్రభుత్వం హక్కులను కొల్లగొట్టారని రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. బుధవారం అసెంబ్లీలో తెలంగాణ భూ భారతి(తెలంగాణ రికార్డ్ ఆఫ్ ల్యాండ్ 2024) బిల్లును ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ఆర్వోఆర్ 1971 ని అమల్లోకి తీసుకొచ్చి 49 ఏండ్ల పాటు అమలు చేసిందన్నారు. అసైన్డ్ ల్యాండ్స్ మొదలుకొని అనేకం కాంగ్రెస్ తీసుకొచ్చిందన్నారు. వేలాది పుస్తకాలు చదివిన మేధావి తీసుకొచ్చిన చట్టం, ధరణి ద్వారా లక్షలాది సమస్యలు ఉత్పన్నమయ్యాయి. అధికారులు పరిష్కరించాల్సిన సమస్యలు కూడా కోర్టుకే వెళ్లాల్సి వచ్చిందన్నారు. భూ యజమానులకు తెలియకుండానే హక్కులు మార్చేశారు. సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కలు ప్రభుత్వం ఏర్పడకముందు చేసిన పాదయాత్రలో అనేక సమస్యలు గుర్తించారు. ఎన్నికల ప్రచారంలో చెప్పినట్లుగా ధరణి పోర్టల్ ని బంగాళాఖాతంలో కలిపేస్తున్నామన్నారు. ఇందిరమ్మ రాజ్యాన్ని తెచ్చుకున్నారని, ఒక్క గుంట భూమి ఉన్న వారు కూడా తమను నమ్మారని, వారి నమ్మకాన్ని నిలబెట్టేందుకుగాను ఆర్వోఆర్ 2020ను




పూర్తిగా ప్రక్షాళన చేసి భూభారతిని రూపొందించామని చెప్పారు. తాము ఆగస్టు 2న ముసాయిదాను ప్రవేశపెట్టడమేగాక ప్రత్యేకంగా 40 రోజుల పాటు వెబ్ సైట్‌లో పెట్టి ప్రజాప్రతినిధులు, కవులు, మేధావులు, రిటైర్డ్ అధికారుల సూచనలు స్వీకరించామన్నారు. మాజీ మంత్రి హరీష్ రావు 7 పేజీలు, వినోద్‌రావు 5 పేజీల సలహాలు ఇచ్చారని గుర్తు చేశారు. 33 జిల్లాల్లో ప్రత్యేక చర్చావేదికలు నిర్వహించి అందరి అభిప్రాయాలు తీసుకున్నామని చెప్పారు. 18 రాష్ట్రాలలోని ఆర్వోఆర్‌లను అధ్యయనం చేసి, ఉత్తమ విధానాలను క్షుణ్ణంగా పరిశీలించి వాటిని భూభారతిలో పొందుపరిచామని మంత్రి తెలిపారు.

# జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ నందు ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు

## సెమీ క్రిస్మస్ వేడుకలలో పాల్గొన్న జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్




**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి డిసెంబర్ 18 (తెలంగాణ పత్రిక)**హేమచంద్రపురం నందు గల జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్లో సెమీ క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ పాల్గొన్నారు. జిల్లా ఎస్పీ తో పాటు అడిషనల్ ఎస్పీ ఆపరేషన్స్ టి.సాయి మనోహర్ కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఏఆర్ డిఎస్పి సత్యనారాయణ ఆధ్వర్యంలో ఏఆర్ అధికారులు మరియు సిబ్బంది సమక్షంలో ప్రార్ధనలు నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ముందుగా క్రైస్తవ సోదరులందరికి




శుభాకాంక్షలు తెలియజేశారు.క్రిస్మస్ ఏసుక్రీస్తు జననానికి గుర్తుగా ప్రపంచవ్యాప్తంగా వందల కోట్ల మంది ప్రజలు జరుపుకునే మతపరమైన,సాంస్కృతిక పండుగ అని అన్నారు.ప్రతి ఏటా క్రిస్మస్ పండుగను క్రైస్తవులంతా అంగరంగ వైభవంగా జరుపుకుంటారని తెలిపారు.ఈ సెమీ క్రిస్మస్ వేడుకలలో పాల్గొనడం చాలా ఆనందంగా ఉందని తెలిపారు.అన్ని మతాల ప్రజలు మతసామరస్యాన్ని పాటిస్తూ పండుగలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని సూచించారు.అనంతరం సెమీ క్రిస్మస్ సందర్భంగా ఏర్పాటు చేసిన కేకును కట్ చేసి అనందాన్ని పంచుకున్నారు.ఈ వేడుకలలో ఎస్బి ఇన్స్పెక్టర్ శ్రీనివాస్,ఆర్ఐలు నరసింహారావు,కృష్ణారావు,లాల్ బాబు మరియు ఇతర పోలీసు అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# ట్రాఫిక్ రూల్స్ పాటించకపోతే కేసులు నమోదు చేస్తాం

## - డిఎస్పి రాజశేఖర్ రాజు

నల్గొండ జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్ ఆదేశానుసారం మిర్యాలగూడ డి.ఎస్.పి రాజశేఖర్ రాజు, టూ టౌన్ సీఐ నాగార్జున ఆధ్వర్యంలో బుధవారం మిర్యాలగూడ పట్టణంలోని డాక్టర్స్ కాలనీలో ట్రాఫిక్ నియంత్రణ చర్యలో భాగంగా డాక్టర్స్ కాలనీలో పర్యటించారు.ట్రాఫిక్ అంతరాయం కలగకూడదని డాక్టర్స్ కాలనీలో ప్రతి ఒక్క హాస్పిటల్ నిర్వాహకులు మెడికల్ షాప్ వారు ట్రాఫిక్ రూల్స్ పాటించాల్సిందేనని లేనియెడల కేసులు నమోదు చేస్తామన్నారు.డాక్టర్స్ కాలనీలో హాస్పిటల్ నిర్వాహకులు, మెడికల్ షాపు వారు రోడ్ల పై ఏర్పాటు చేసినటువంటి బోర్డులను ట్రాఫిక్ ఎస్ఐ బండి మోహన్ యాదవ్ పోలీస్ సిబ్బందితో కలిసి తొలగించారు. అత్యవసర పరిస్థితిలో అంబులెన్స్ డాక్టర్స్ కాలనీలోకి రావాలి అంటే వాహనాలను రోడ్లపై నిలుపుదల చేయటం వల్ల తీవ్ర ఇబ్బందులు తలెత్తుతున్నాయని,ఎవరైనా ట్రాఫిక్



నిబంధనలను అతిక్రమించి బోర్డులను ఏర్పాటు చేసిన, వాహనములను రోడ్లపై పార్కు చేసినట్లయితే కఠిన చర్యలు ఉంటాయని కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. వారి వెంట ట్రాఫిక్ సిబ్బంది చంద్రశేఖర్ క్రాంతికుమార్ నాగరాజు సుమన్ అక్రమ్ పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అయ్యప్ప స్వాములు ఇరుముడి కార్యక్రమంలో పాల్గొన్న బిఆర్ఎస్ నాయకులు...

**చంద్రుగొండ మండలం డిసెంబర్ 18.(తెలంగాణ పత్రిక).** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, అశ్వారావుపేట నియోజకవర్గం చంద్రుగొండ మండలం అన్నారం తండా గ్రామంలో జరుగుతున్న అయ్యప్ప స్వాముల ఇరుముడి కార్యక్రమం మహోత్సవంలో పాల్గొని స్వాములు ఆశీర్వాదం తీసుకున్న చంద్రుగొండ మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు.. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి కొనగండ్ల వెంకటరెడ్డి, గుంపెన సొసైటీ వైస్ చైర్మన్ నల్లమోతు వెంకటనారాయణ, గుంపెన సొసైటీ మాజీ చైర్మన్ మేడా మోహన్ రావు, మండల రైతు సమన్వయ సమితి నాయకులు నరుకుళ్ళ వాసు, మండల యువజన అధ్యక్షుడు గుగులోత్ ప్రవీణ్, ప్రకాష్ నాయక్, తిప్పనపల్లి గ్రామ శాఖ అధ్యక్షుడు



కళ్లెం వెంకటేశ్వర్లు, కొడెం రాంబాబు, హరి సింగ్, శివ, సేవ్య, ఉగ్గం శీను, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ మండల పరిషత్ అభివృద్ధి అధికారుల ఏకగ్రీవ ఎన్నిక

**హన్మకొండ జిల్లా ప్రతినిధి : డిసెంబర్ 18(తెలంగాణ పత్రిక)**హనుమకొండ జిల్లా అధ్యక్షులుగా పెద్ది ఆంజనేయులు



యంపిడిఓ పరకాల, ప్రధాన కార్యదర్శిగా జూలూరు ప్రవీణ్ కుమార్ యంపిడిఓ హసన్పర్తి.హనుమకొండ జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వాహణాధికారి యం.విద్యాలత ఆధ్వర్యంలో జిల్లా పరిధిలోని 11 గురు యంపిడిఓలు కలిసి ఏకగ్రీవంగా పెద్ది ఆంజనేయులు యంపిడిఓ పరకాల ను కుడా అధ్యక్షులుగా జూలూరు ప్రవీణ్ కుమార్ ను ప్రధాన కార్యదర్శిగా , యం. శ్రీనివాస్ రెడ్డి ఉపాధ్యక్షులుగా నందం విజయకుమార్ కోశాధికారిగా రామడుగు లక్ష్మీ ప్రసన్న ఆర్గనైజింగ్ కార్యదర్శి గా గుండె బాబు మరియు కమటం అనిల్ కుమార్ లు కార్యవర్గ సభ్యులు గా ఏకగ్రీవంగా ఎన్నుకోగా ఎన్నికల అధికారి యం. విద్యాలత 2024-25 నుండి 25-26 మూడు సంవత్సరాల వరకు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ప్రకటించారు.ఈ సందర్భంగా ముఖ్య



కార్యనిర్వహణాధికారి మాట్లాడుతూ గ్రామ పంచాయతీల అభివృద్ధిలో యంపిడీఓల పాత్ర కీలకం అని అందరూ కష్టపడి పని చేసి జిల్లాను ఉన్నత స్థాయిలో నిపాలని కోరారు.నూతనంగా అధ్యక్షుడిగా ఎన్నికైన పెద్ది ఆంజనేయులు మాట్లాడుతూ ఎన్నికల సహృధ్భావ వాతావరణంలో సజావుగా నిర్వహించినందుకు కృతజ్ఞతలు తెలుపుతూ అందరం కష్టపడి పని చేసి జిల్లా కలెక్టర్ గారికి మంచి పేరు రావడానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ ఎన్నికల్లో సహయ ఎన్నికల అధికారిగా హనుమకొండ జిల్లా ఉప ముఖ్య కార్యనిర్వహణాధికారి బి. రవి వ్యవహరించారు ఈ కార్యక్రమంలో శాయంపేట యంపిడీఓ ఫనిచంద్ర, నడికుడ యంపిడిఓ శ్రీనివాస్, భీందేవరపల్లి యంపిడీఓ వీరేశం, జిల్లా పరిషత్ హన్మకొండ కార్యాలయ పర్యవేక్షకులు బి. రాంబాబు, జి. సునిల్, జి. రామ్మోహన్, వి. సురేష్ పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి బయో సైన్స్ టాలెంట్ టెస్ట్ కు సిద్దులకుంట పాఠశాల విద్యార్థిని ఎంపిక

**నిర్మల్ జిల్లా ప్రతినిధి -తెలంగాణ పత్రిక-డిసెంబర్ 18:-** బుధవారం నిర్మల్ జిల్లా కేంద్రం లో తెలంగాణ బయో సైన్స్ ఫోరమ్ ఆధ్వర్యంలో నిర్వహించిన బయో సైన్స్ టాలెంట్ టెస్ట్ లో సోన్ మండలంలోని జిల్లా పరిషత్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల సిద్దులకుంట కి చెందిన 10 వ తరగతి విద్యార్థిని యం. సంపద



ప్రతిభ కనబరచి, ప్రథమ స్థానం పొంది, త్వరలో హైదరాబాద్ లో జరుగనున్న తెలంగాణ రాష్ట్ర బయోసైన్స్ 2024 టాలెంట్ టెస్ట్ కి ఎంపిక అయింది. ఎంపిక అయిన %వీ%. సంపద ని జడ్పిహెచ్ఎస్ కుంట పీజీ హెచ్ఎం హరీష్రెడ్డి, గైడ్ టీచర్ నరేందర్ మరియు జెడ్ పి ఎస్ ఎస్ సిద్దుల కుంట పాఠశాల టీచర్లు మరియు విద్యార్థులు అభినందించారు.

## మినీ జాబ్ మేళాలో 96 మంది అభ్యర్థులు ప్రాథమిక ఎంపిక

### జిల్లా ఉపాధి కల్పనా అధికారి ఎ రవికృష్ణ

**మంచిర్యాల జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 18 (తెలంగాణ పత్రిక):-** జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఐటిఐ కళాశాల ఆవరణలో నిర్వహించిన మినీ జాబ్ మేళాలో జిల్లాలోని 96 మంది నిరుద్యోగ అభ్యర్థులు ప్రాథమికంగా ఎంపికయ్యారని జిల్లా ఉపాధి కల్పనా అధికారి ఎ రవికృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు. మెడ్ ప్లస్ - కరీంనగర్ సంస్థ లో 220 పోస్టులకు ఇంటర్వ్యూలు నిర్వహించగా, 187 మంది నిరుద్యోగ అభ్యర్థులు హాజరయ్యారని, వీరిలో అర్హత గల 96 మంది అభ్యర్థులు ప్రాథమికంగా ఎంపికయ్యారని తెలిపారు. నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించేందుకు నిర్వహిస్తున్న జాబ్ మేళాలను సద్వినియోగం చేసుకొని జీవితంలో ఎదిగి అద్భుతమైన భవిష్యత్తును నిర్మించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఐటిఐ కళాశాల శిక్షణ అధికారి దత్తాత్రి, మెడ్ ప్లస్ సంస్థ ప్రతినిధులు రాజు, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

**నిజామాబాద్ (తెలంగాణ పత్రిక) జిల్లా ప్రతినిధి డిసెంబర్:18** నగరంలో మంగళవారం రాత్రి దొంగలు రెండు చోట్ల చోరీలకు పాల్పడ్డారు. పెద్దపోస్టాఫీస్ సమీపంలోని ఓ మెడికల్ షాపులో దొంగతనం చేశారు. ఒకటోటౌన్ పరిధిలోని ఖలీల్‌వాడిలోని ఓ ల్యాబ్‌లో చోరీ చేశారు. గౌతమి పాథోలాజికల్ ల్యాబ్‌లోకి దొంగలు చొరబడి రూ. 10వేల నగదు ఎత్తుకెళ్లారు. ల్యాబ్ యజమాని బుధవారం ఉదయం షాపుకు వెళ్లగా చోరీ జరిగినట్లు గుర్తించి పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఒకటో టౌన్ ఎస్సై మొగులయ్య ఘటనా చేరుకుని పరిశీలించి దర్యాప్తు చేపట్టారు.




# మెడికల్ షాప్ లో చోరీ....

**నిజామాబాద్ (తెలంగాణ పత్రిక) జిల్లా ప్రతినిధి డిసెంబర్:18**నగరంలో మంగళవారం రాత్రి దొంగలు రెండు చోట్ల చోరీలకు పాల్పడ్డారు. పెద్దపోస్టాఫీస్ సమీపంలోని ఓ మెడికల్ షాపులో దొంగతనం చేశారు. ఒకటోటౌన్ పరిధిలోని ఖలీల్‌వాడిలోని ఓ ల్యాబ్‌లో చోరీ చేశారు. గౌతమి పాథోలాజికల్ ల్యాబ్‌లోకి దొంగలు చొరబడి రూ. 10వేల నగదు ఎత్తుకెళ్లారు. ల్యాబ్ యజమాని బుధవారం ఉదయం షాపుకు వెళ్లగా చోరీ జరిగినట్లు గుర్తించి పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఒకటో టౌన్ ఎస్సై మొగులయ్య ఘటనా చేరుకుని పరిశీలించి దర్యాప్తు చేపట్టారు.

# తడి పొడి చెత్తను వేరుచేసి సిబ్బందికి అందజేయాలి

## మున్సిపల్ చైర్మన్ ఎన్సి రాజమౌళి, కమిషనర్ గోల్కొండ నర్సయ్య

గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, డిసెంబర్ 18, (తెలంగాణ పత్రిక): తడి, పొడి, హానికరమైన చెత్తపై బుధవారం గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని 12వ వార్డులో మున్సిపల్ చైర్మన్ ఎన్సి రాజమౌళి గుప్త, మున్సిపల్ కమీషనర్ గోల్కొండ నర్సయ్యలు సిబ్బందితో కలిసి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా చైర్మన్, కమీషనర్ ఇరువురు మాట్లాడుతూ చెత్త సేకరణలో భాగంగా ప్రతి ఇంటికి తిరుగుతూ తడి, పొడి, హానికరమైన చెత్తపై 12వ వార్డ్ ప్రజలకు అవగాహన కల్పించినట్లు పేర్కొన్నారు. ప్రజలకు తడి, పొడి, హానికరమైన చెత్త వల్ల కలిగే ప్రయోజనాలపై వివరించినట్లు, ప్రతి ఒక్కరు వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని సూచించినట్లు స్పష్టం చేశారు. ప్రతివారు పరిశుభ్రత కోసం వారానికి రెండు గంటలు శ్రమదానం చేయాలని చెప్పినట్లు తెలిపారు. ఈ సందర్భంగా హానికరమైన చెత్తను వేరు చేసిన వారిని వారు శాలువాకప్పి సన్మానించి అభినందించినట్లు



తెలిపారు. 12వ వార్డ్ కౌన్సిలర్ అత్తెల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ చెత్తను రోడ్డుపై, మురికి కాలువలో, ఖాళీ ప్రదేశాలలో వేయరాదని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సానిటరీ ఇన్స్పెక్టర్ రవీందర్,12 వ వార్డు సభ్యులు, వెస్మ సిఓఆర్పిలు, వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# మద్యం సేవించి వాహనాలు నడిపిన పదహారు మందికి ఎనిమిదివేల జరిమాన

గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, డిసెంబర్ 18, (తెలంగాణ పత్రిక):గజ్వేల్ ట్రాఫిక్ పోలీసుల వాహన తనిఖీలలో మద్యం సేవించి వాహనాలు నడిపిన పదహారు మందికి బుధవారం గజ్వేల్ జ్యుడిషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ ప్రియాంక ఎనిమిది వేల రూపాయల జరిమానా విధించినట్లు గజ్వేల్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ మురళి తెలిపారు. గజ్వేల్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ మురళి సిబ్బందితో గత కొన్ని రోజుల క్రితం గజ్వేల్ పట్టణంలో పిడిచెడ్ రోడ్, క్యాసారం ఎక్స్ రోడ్, తూప్రాన్ రోడ్, ముట్రాజ్ పల్లి రోడ్,సంగాపూర్ రోడ్, ఔటర్ రింగ్ రోడ్ పరిసర ప్రాంతాలలో వాహనాలు తనిఖీ చేయగా పదహారు మంది వ్యక్తులు మద్యం సేవించి వాహనాలు నడుపుతుండగా పట్టుకొని బ్రీత్ ఎనలైజర్తో తనిఖీ చేయగా మద్యం సేవించి ఉన్నారని రిపోర్టు రాగా బుధవారం గజ్వేల్ జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ ప్రియాంక ఎదుట హాజరుపరచగా విచారణ చేసి పదహారు మందికి ఎనిమిది వేల రూపాయల జరిమాన విధించారని ఆయన




పేర్కొన్నారు. ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ మురళి మాట్లాడు తూ మద్యం సేవించి వాహనాలు నడపవద్దని, రోడ్డు, ట్రాఫిక్ నిబంధనలు పాటించే వాహనాలు నడపాలని, రోడ్డు ప్రమాదాల నివారణ గురించి మాత్రమే ప్రతిరోజు డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ నిర్వహించడం జరుగుతుందని అన్నారు.

# జస్టిస్ షమీమ్ అక్తర్‌కు ఘన స్వాగతం

హనుమకొండ జిల్లా ప్రతినిధి : డిసెంబర్ 18 (తెలంగాణ పత్రిక)ఎస్సీ వర్గీకరణ అంశంపై విచారణ చేపట్టేందుకు జిల్లా కు వచ్చిన రాష్ట్ర హైకోర్టు విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ షమీమ్ అక్తర్ కు బుధవారం జిల్లా అధికారులు ఘనంగా స్వాగతం పలికారు. హనుమకొండ లోని హరిత కాకతీయ హోటల్ కు వచ్చిన రాష్ట్ర ప్రభుత్వం నియమించిన ఏకసభ్య కమిషన్ జస్టిస్ షమీమ్ అక్తర్ కు హనుమకొండ, వరంగల్ జిల్లాల అదనపు కలెక్టర్లు వెంకట్ రెడ్డి, సంధ్యారాణి మొక్కలను అందించి స్వాగతించారు. ఎస్సీ వర్గీకరణ అంశంపై హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్ లో గురువారం ఉమ్మడి వరంగల్ జిల్లా కు సంబంధించి ప్రజలు, వివిధ వర్గాల నుండి వినతులు, అభిప్రాయాలను జస్టిస్ షమీమ్ అక్తర్ సేకరిస్తారని జిల్లా అధికారులు తెలిపారు.



# జిల్లాస్థాయి జూనియర్ బాల బాలికలు కబడ్డీ ఎంపిక

## కబడ్డీ అసోసియేషన్ కార్యదర్శి ఇంచార్జి ఆత్రం ధర్మారావు

కొమురంభీమ్ ఆసిఫాబాద్ డిసెంబర్ 18,తెలంగాణ పత్రిక :కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 20 తేదీ గురువారం రోజున స్పోర్ట్ మోడల్ స్కూల్ గర్ల్స్ ఆసిఫాబాద్ మైదానంలో జూనియర్ విభాగంలో బాలబాలికలకు జిల్లా స్థాయి కబడ్డీ ఎంపిక పోటీలు నిర్వహిస్తున్నట్లు కబడ్డీ అసోసియేషన్ కార్యదర్శి ఇంచార్జ్ ఆత్రం ధర్మారావు తెలియజేశారు,ఈ క్రీడా పోటీలు 20 సంవత్సరముల లోపు 12.01.2005 తరువాత జన్మించిన బాలూరు 70%ఎస్త్ర% బాలికలు 65కేజీ అర్హులని వారు వివరించారు, ఈ పోటీలలో ఎంపికైన జట్లు బాలికలు ఈనెల 22 నుండి 25తేదీ వరకు హకీంపేట్ శమీర్ పేట్,జిల్లా మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలో స్పోర్ట్ స్కూల్ ప్రాంగణంలో బాలురు 27నుండి 30 ప్రెస్టన్ స్కూల్ గౌండ్ జనగా%శీ% నిర్వహించే రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు జిల్లా నుండి ప్రాతినిధ్యం వహిస్తారని ఈ సందర్భంగా వారు తెలియజేశారు, ఈ ఎంపిక పోటీలలో పాల్గొనే క్రీడాకారులు వారి యొక్క వయసు ధ్రువీకరణ పత్రాలతో పాటు ఆధార్ కార్డు, స్కూల్ బోనఫైడ్ తో 100 రూపాయలు ఎంట్రీ ఫీజు తీసుకొని ఉదయం 11.00 గంటలకు పి ఇ టి టేకం. చంద్రశేఖర్ కి రిపోర్టు చేయాలని అన్నారు,ఇతర వివరముల కొరక 9441734946, 75691 83304 నంబర్లకు సంప్రదించగలరని వారు సూచించారు.

## ఆశయం ఘనం.. ఆచరణలో విఫలం!

# మూతపడిన స్టీల్ బ్యాంకు పథకం



జనగామ:పర్యావరణానికి మేలు చేయడంతో పాటు, పట్టణ పేద మహిళల కు ఉపాధి మార్గం చూపించే ఆశయంతో ప్రారంభించిన ఓ పథకం మూలకు చేరింది. పట్టణ మహిళల ఆర్థిక ప్రగతికి మెప్మా ఆధ్వర్యంలో వారి సొంత, కొత్త వ్యాపారాలకు రుణాలిస్తున్నారు. ఇటు ఆదాయం, అటు పర్యావరణానికి హితంగా ఉండేలా ప్రారంభించిన 'స్టీల్ బ్యాంకు' పథకం ఉమ్మడి జిల్లాలో ఆచరణలో విఫలమైంది. పట్టణ ప్రాంతాలకు సమస్యగా మారిన ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించేందుకు నిషేధాజ్ఞలు విధించి జరిమానాలు వడ్డిస్తున్నారు. విందులు, ప్రత్యేక సందర్భాల్లో ప్లాస్టిక్ ప్లేట్లు, గ్లాసుల వాడకం ద్వారా ఒకసారి వాడి పడేసే ప్లాస్టిక్ వ్యర్థాలు అధికంగా పోగవుతున్నాయి. ఈ సమస్యను పరిష్కరించడానికి పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ(మెప్మా) ఆధ్వర్యంలో ఉభయతారకంగా ఉండేలా 'స్టీల్‌బ్యాంకు' పథకాన్ని ప్రవేశపెట్టారు. ప్లాస్టిక్ వస్తువుల స్థానంలోనే గతంలో మాదిరిగా స్టీలు, ఇండాలియం(అల్యూమినియం) గిన్నెలు, కంచాలు, గ్లాసుల వినియోగాన్ని ప్రోత్సహించేందుకు దీనిని ప్రారంభించారు. ఈ పథకం ద్వారా ఒక వేడుకలో 8కిలోల ప్లాస్టిక్ వాడకం తగ్గుతుందని పరిగనలోకి రావడం తో కేంద్ర, రాష్ట్ర ఆర్థిక సర్వే సంస్థల నుంచి ప్రశంసలు సైతం దక్కాయి. జనగామ పరిధిలో మహమ్మద్ స్లమ్‌లెవల్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నర్మద, రజియాలు 17 రకాల వస్తువులతో స్టీల్ బ్యాంకును సెప్టెంబరు 2023లో ప్రారంభించారు. మున్సిపాలిటీ, ఇతర ప్రభుత్వ శాఖల నుంచి, మెప్మా సంఘాల నుంచి సహకారం అందలేదు. రవాణా, కూలీలకు చెల్లింపులు భారమయ్యాయి. దీంతో ఒకటి రెండు వేడుకలకు మినహా స్టీల్ సామగ్రిని సరఫరా చేయలేకపోయారు. రుణ భారం మీదపడింది. జయశంకర్ భూపాలపల్లిలో కేంద్రాన్ని ప్రారంభించలేదు. మహబూబా బాద్‌లో కొన్నాళ్లపాటు నడిచినా ప్రస్తుతం మనుగడలో లేదు. వరంగల్ కార్పొరేషన్ పరిధిలో కాజీపేట బ్యాంకు సామగ్రిని క్యాంటీన్ నిర్వహణలో వాడుతున్నారు.కొత్త వ్యాపారాలకు రుణాలిస్తున్నారు. ఇటు ఆదాయం, అటు పర్యావరణానికి హితంగా ఉండేలా ప్రారంభించిన 'స్టీల్ బ్యాంకు' పథకం ఉమ్మడి జిల్లాలో ఆచరణలో విఫలమైంది. పట్టణ ప్రాంతాలకు సమస్యగా మారిన ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించేందుకు నిషేధాజ్ఞలు విధించి జరిమానాలు వడ్డిస్తున్నారు. విందులు, ప్రత్యేక సందర్భాల్లో ప్లాస్టిక్ ప్లేట్లు, గ్లాసుల వాడకం ద్వారా ఒకసారి వాడి పడేసే ప్లాస్టిక్ వ్యర్థాలు అధికంగా పోగవుతున్నాయి. మరో రెండు చోట్ల ఖాయిలా పడ్డాయి. పట్టణ సమాఖ్య నుంచి, రూ. 1.50 లక్షలు రుణం తీసుకుని కేంద్రాన్ని ఏర్పాటు చేశాము. ఆశించిన సహకారం లేదు. దీంతో నిర్వహణ భారమైంది. ఆదాయం లేకున్నా, నెలనెలా వడ్డీతో పాటు కిస్తీ చెల్లించాల్సి వస్తోంది.

రుణం రద్దు చేసి ఆదుకోవాలని జనగామ స్టీల్‌బ్యాంకు నిర్వాహకురాలు నర్మద తెలిపారు.ఆశించిన మేర సులభతర సేవలకు అవకాశం లేకపోవడం ఇబ్బందిగా మారింది. ఇతర జిల్లాల్లో మాదిరి ఇక్కడా నిరుపయోగంగా ఉన్న స్టీల్ బ్యాంకు సామగ్రిని మహిళా శక్తి క్యాంటీన్‌కు సరఫరా చేసే అవకాశాన్ని కల్పించాలని జిల్లా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్తామని జనగామ మెప్మా పీడీ హర్షవర్ధన్ వివరించారు.ఇలా ప్రారంభమైంది.. మహాత్మా గాంధీజాతీయ నిధి(ఎంజీఎన్ఎఫ్) ఆధ్వర్యంలోరాష్ట్రంలో పురపాలికలున్న జిల్లా కేంద్రాల్లో స్టీలు సామగ్రి(స్టీల్ బర్తన్) బ్యాంకులను ఏర్పాటు చేశారు. మొదటి దశలో రూ. 1.50 లక్షల నుంచి రూ. 1.75 లక్షల వరకు పెట్టుబడిని రుణ రూపేణ సమకూర్చారు.. ఇందులో భాగంగా గత సంవత్సరంజనగామ, మహబూబాబాద్ జిల్లా కేంద్రాల్లోని పురపాలికల్లో ఒక్కొక్కటి,వరంగల్,హనుమకొండ జిల్లాల పరిధిలో మూడు బ్యాంకులను ప్రారంభించారు. నిర్వహణకు ఆసక్తి కలిగిన మహిళా సంఘాలను ఎంపిక చేసి, తక్కువ వడ్డీకి రుణం మంజూరు చేశారు.

## బడి బయట విద్యార్థుల గుర్తింపుకు ప్రత్యేక సర్వే

# ఒక్క విద్యార్థి కూడా బడి బయట ఉండకూడదు

### - 6- 14 సంవత్సరాల విద్యార్థులందరూ పాఠశాలలో ఉండాలి-జిల్లా ఇన్చార్జి కలెక్టర్ సత్య శారదా దేవి-విద్యార్థులను బడికి పంపడం ప్రతి ఒక్కరి బాధ్యత

హనుమకొండ జిల్లా ప్రతినిధి : డిసెంబర్ 18 (తెలంగాణ పత్రిక) :6-14 సంవత్సరాల విద్యార్థులందరూ పాఠశాలల్లో చేరే విధంగా చూడాలని, పాఠశాలలో నమోదయి బడికి రాకుండా ఉండే విద్యార్థులను కూడా గుర్తించాలని జిల్లా ఇన్చార్జి కలెక్టర్ డాక్టర్ సత్య శారదా దేవి తెలిపారు. జిల్లా కలెక్టరేట్లో జిల్లా విద్యాశాఖ, కార్మిక శాఖ, ఉమెన్ అండ్ చైల్డ్ వెల్ఫేర్ శాఖ , పోలీసు శాఖలతో జరిపిన ప్రత్యేక సమావేశంలో కలెక్టర్ జిల్లాలో ఈ నెలలో చేపట్టనున్న బడి బయటి విద్యార్థుల సర్వే పై ప్రత్యేక సూచనలు చేశారు. ప్రతి పాఠశాలలో ఒక నెల కంటే ఎక్కువగా గైరహాజరు అయిన విద్యార్థులను గుర్తించి వారిని బడి బయట విద్యార్థులుగా (ఓ ఎస్ సి) విద్యార్థులుగా గుర్తించాలని ఆమె తెలిపారు. 15 సంవత్సరాల నుండి 19 సంవత్సరాల వయస్సు మధ్య ఉన్న విద్యార్థులు విద్యను ఆపివేస్తే వారికి ఓపెన్ స్కూల్ సొసైటీ ద్వారా విద్యాభ్యాసం కొనసాగించడానికి ప్రేరేపించాలని తెలిపారు. ముఖ్యంగా విద్యార్థులు బడికి రాకపోవడానికి గల కారణాలను తెలుసుకోవాలని, అలాగే విద్యార్థులందరినీ పాఠశాలలు ఆకర్షించే విధంగా ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు కృషి చేయాలని ఆమె తెలిపారు. జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరము బడిబాటి విద్యార్థుల గుర్తింపుకు సర్వే నిర్వహిస్తారని , అది డిసెంబర్ నెలలో మరియు జనవరి నెలలో నిర్వహించాల్సి ఉన్నందున సర్వే చేయవలసినటువంటి విద్యాశాఖకు సంబంధించిన ఉపాధ్యాయులు, క్లస్టర్ రిసోర్స్ పర్సనల్ సంబంధిత ఆవాసములో ఉండే తల్లి తండ్రులను, అంగన్వాడీ టీచర్లను,



రిటైర్డ్ ఉద్యోగులను, యువజన సంఘాలను, భాగస్వాములు చేసుకోవాలని, గ్రామ సచివాలయ కార్యదర్శులు కూడా వీరికి సహకరించాలని జిల్లా కలెక్టర్ సత్యసారదా దేవి తెలిపారు. సర్వే జరుగు విధానాలను, సర్వే జరుగుటకు అవసరమైన ప్రొఫార్మాలను, సూచనలను జిల్లా విద్యాశాఖ అధికారి ఈ సమావేశంలో ఇతర అధికారులకు తెలియజేశారు. ఇటుక బట్టీ ప్రాంతాలను, పని ఆవాసాలను, వలస వచ్చే కార్మికులు ఎక్కువగా ఉండే ప్రదేశాలను గుర్తించి అక్కడ ప్రత్యేక సర్వే చేయాలని సూచించారు . ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీమతి డి.వాసంతి , గుణాత్మక విద్య సమన్వయ అధికారి ఏ. శ్రీనివాస్, జిల్లా సంక్షేమ అధికారి జయంతి, పోలీసు కమిషనరేట్ నుండి పి.వెంకన్న, మండల విద్యాశాఖ అధికారులు , తదితరులు ఈ సమీక్ష కార్యక్రమంలో పాల్గొన్నారు.

# అంతర్జాతీయ వలసదారుల దినోత్సవం




నిర్మల్ జిల్లా ప్రతినిధి-తెలంగాణ పత్రిక-డిసెంబర్ 18:- డిసెంబర్ 18.వ తేదీని అంతర్జాతీయ వలసదారుల దినోత్సవం కావడంతో నిర్మల్ ప్రెస్ క్లబ్ లో ప్రవాసి మిత్ర లేబర్ యూనియన్ ఆద్వర్యంలో సమావేశం ఏర్పాటు చేసుకున్నారు. నేడూ అంతర్జాతీయంగా భారత్ నుండి పెద్ద ఎత్తున విద్య ఉపాధి కోసం పౌరులు వలస వెళ్ళడమే గాక దేశ అభివృద్ధిలో విదేశి మరక ద్రవ్యం సముపర్జించడంలో ప్రపంచంలోనే ప్రథమ స్థానంలో నిలపడం జరిగింది. ఎస్ ఎన్ రెడ్డి సీపీఐ నాయకులు ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడుతూ.. ఇటీవల కాలంలో తెలంగాణ నుండి పెద్ద ఎత్తున్న గల్ఫ్ దేశాలకు వలస పోవడమే కాక ఇటీవల కాలంలో కొత్తగా ఇజ్రాయెల్, జపాన్, జర్మనీ, పోలండ్, ఇటలీ,మాల్టా లాంటి దేశాలకు వలసలు మొదలయ్యాయి అని స్వదేశ్ పేర్కొంటూ, ఏమిగ్రేషన్ ఆక్ట్ 1983 చట్టానికి కీలక సవరణలు చేయాలని, గల్ఫ్ దేశాల్లో అకస్మిక మరణాల పట్ల తీవ్ర విచారం వ్యక్తం చేస్తూ, ప్రవాసి బారతీయ భీమా యోజన పిబిబివై కార్మికులందరికీ అందరికీ వర్తింప జేయాలని, సహజ మరణం చేర్చాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. ప్రవాసి మిత్రా లేబర్ యూనియన్ రాష్ట్ర నాయకులు స్వదేశ్ పరికిపండ్ల మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాల నుండి పట్టణాలకు, దేశంలో వలసలు ఒక రాష్ట్రం నుండి మరొక రాష్ట్రానికి పెద్ద ఎత్తున జరిగే అంతర్ రాష్ట్ర వలసల వల్ల ఉపాధి అవకాశాలు మెరుగుపడగా, మన దేశం నుండి గల్ఫ్ దేశాలకు 90 లక్షలు వరకు వలస బాట పట్టారు, మన తెలంగాణా నుండి దాదాపు 15 లక్షల మంది గల్ఫ్ ఇసిఆర్, ఇరవై దేశాల్లో ఉన్నారు, నేడు వాతావరణ మార్పుల ప్రభావం వల్ల ఈ అసంఘటిత, నిర్మాణ రంగ, వలస కార్మికులు ఆరోగ్యలపై తీవ్ర దుష్పరిణామాలు రాబోయే రోజుల్లో ఎదుర్కొంటారు, కావున ప్రపంచ వ్యాప్తంగా "జస్ట్ ట్రాన్సిషన్ " అనే అంశం, క్లైమేట్ చేంజ్ అనే విషయంలో కార్మికులను చైతన్య పరచవలసిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు.ఇటీవల మన తెలంగాణలో చేపట్టిన ఇంటింటి సర్వేలో విదేశాలకు వలస వెళ్ళిన వారి వివరాలు సేకరించడం గొప్ప విషయం అని ఆయన అన్నారు, గల్ఫ్ రీటాని అబ్దుల్ గల్ఫ్ నుండి ఘర్ వాపస్ వచ్చిన వారికి పునరావాసం పునరేకీకరణ పథకాలు అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గల్ఫ్ కార్మికుల సంక్షేమం కోసం చేపట్టిన 4 ప్రధాన నిర్ణయాలను కొమ్ము గీత వివరించారు, యూనియన్ నాయకులు మోహన్, లావణ్య, లక్ష్మి నాయకులు, గల్ఫ్ కార్మిక కుటుంబాలు పాల్గొన్నారు.గల్ఫ్ కార్మికులు దురదృష్టవశాత్తు ప్రాణాలు కోల్పోతే వారి కుటుంబానికి 5 లక్షల రూపాయలు పరిహారం. గల్ఫ్ కార్మికుల స్థితిగతుల అధ్యయనానికి అడ్వైజరీ కమిటీ ఏర్పాటు.ప్రజా భవన్ లో కొనసాగుతోన్న ప్రజావాణి కార్యక్రమంలో గల్ఫ్ కార్మికుల కుటుంబాల కోసం ప్రత్యేకంగా "ప్రవాసి ప్రజావాణి" కౌంటర్ ఏర్పాటు.ప్రభుత్వ రెసిడెన్షియల్ స్కూళ్ల అడ్మిషన్లలో గల్ఫ్ కార్మికుల పిల్లలకు ప్రాధాన్యం ఇవ్వడం కీలక పరిణామం అని అన్నాడు.

# అక్కరకు రాని ఘన వ్యర్థాల సేకరణ కేంద్రాలు

కొత్తగూడెం:పాతకొత్తగూడెం, బూడిదగడ్డ ఏరియాల్లో నాలుగేళ్ల క్రితం ఘన వ్యర్థాల సేకరణ కేంద్రాలను (డీఆర్‌సీసీ) అం దుబాటులోకి తీసుకొచ్చారు. ఒక్కోదాని ఏర్పాటుకు రూ. 36 లక్షల వరకు ఖర్చు చేశారు. వీటిల్లో పొడి (ఘన వ్యర్థాలు) చెత్తను వేరుచేసి విక్రయించడం, తడి వ్యర్థాలను వర్మి కంపోస్టుగా తయారు చేసి విక్రయించాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. 16.10 చదరపు కిలో మీటర్లు విస్తరించి ఉన్న ప్రథమశ్రేణి 'గూడెం' పురపాలకంలో 36 వార్డులున్నాయి. ప్రతి వార్డు నుంచి 'స్వచ్ఛ ఆటో'లో ఇంటింటికి చెత్త సేకరిస్తున్నారు. రోజుకు 30 నుంచి 40 మెట్రిక్ టన్నుల చెత్త ఉత్పత్తవుతోంది. డంపింగ్ యార్డులతో పాటు డీఆర్‌సీసీ కేంద్రాలకు సుమారు 18 నుంచి 24 మెట్రిక్ టన్నుల పొడి చెత్త, 14మెట్రిక్ టన్నుల తడి చెత్తను తరలిస్తున్నారు. అధికారుల అంచనా ప్రకారం 8 మెట్రిక్ టన్నుల ప్లాస్టిక్, ఇతర ఘన వ్యర్థాలు వెలువడుతున్నాయి. స్వచ్ఛ ఆటో కార్మికులు సేకరించే ఘన వ్యర్థాలు కిలోకు కేంద్రం వారు రూ. 5 చెల్లిస్తున్నారు. తిరిగి దుకాణాలకు రెండు, మూడు రెట్లకు విక్రయిస్తున్నారు. సేకరించిన వ్యర్థాలు,ఆదాయం తాలూకు లెక్కాపత్రాల్లేకపోవడంతో నిర్వా హక సిబ్బంది పురపాలక ఖజానాకు చిల్లులు పొడుస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. "తడి, పొడి చెత్తను వేరు చేసి ఇచ్చిన ట్రాలీల కార్మికులకు డీఆర్‌సీసీల్లో మార్కెట్ ధరనే చెల్లిస్తున్నారు. డీఆర్‌సీసీ కేంద్రాల్లో ఏ రోజుకారోజు ప్లాస్టిక్,



ఘనవ్యర్థాలను సేకరించి మార్కెట్ రేటుకు విక్రయిం చడం ద్వారా పురపాలకానికి ఆదాయాన్ని పెంచాలి. తడి చెత్తతో వర్మి కంపోస్టు తయారు చేయాలి. కానీ, అక్కడి కంపోస్టు బెడ్లు చాలా వరకు ఖాళీగా దర్శనమిస్తున్నాయి. కేవలం రెండు, మూడింట్లో మా త్రమే వర్మికం పోస్టు తయారు చేస్తున్నారు. పట్టణ స్వచ్ఛతతో పాటు పురపాలకానికి ఆదాయ వనరుగా మారాల్సిన కేంద్రాలపై పర్యవేక్షణ కొరవడుతోంది. ఆదాయ వివరాలను పట్టించుకునే వారు లేరు. ఇప్పటికైనా డీఆర్‌సీసీలను గాడిలో పెట్టి మరికొందరికి ఉపాధి కల్పించాలనే డిమాండ్ వినిపిస్తోంది.

# సమగ్ర కులగణనకు కసరత్తు



నల్గొండ: సమగ్ర కులగణన చేపట్టేందుకు నల్గొండ, సూర్యాపేట, యాదాద్రి జిల్లాల అధికార యంత్రాంగం ఏర్పాట్లు చేస్తోంది. ఇప్పటికే దీనిపై రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడంతో ఒకట్రెండు రోజుల్లో మార్గదర్శకాలు వెలువడనున్నాయని సంబంధిత వర్గాలు వెల్లడించాయి. ప్రణాళిక శాఖ ఆధ్వర్యంలో జరిగే ఈ భారీ క్రతువును రెండు నెలల్లో పూర్తి చేయాలని సర్కారు భావిస్తోంది. ఈ దిశగా మూడు జిల్లాల ఉన్నతాధికారులు క్షేత్ర స్థాయి సిబ్బందిని కార్యోన్ముఖులను చేస్తున్నారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ సమయంలో గత భారాస ప్రభుత్వం 2014లో సమగ్ర కుటుంబ సర్వే నిర్వహించింది. జనాభా దామాషా ప్రకారం ఉద్యోగ, ఉపాధి, రాజకీయ రంగాల్లో రిజర్వేషన్లు ఉండాలని గత కొన్నాళ్ల నుంచి బీసీ, ఎస్సీ, ఎస్టీ సంఘాలు డిమాండ్ చేస్తున్న నేపథ్యంలో పదేళ్ల అనంతరం మరోసారి సమగ్ర కులగణన చేపట్టనుండటం విశేషం. కులగణనలో క్షేత్రస్థాయి సిబ్బంది ప్రతి కుటుంబం కులంతో పాటు వారి ఆర్థిక, సామాజిక, రాజకీయ స్థితిగతులు, విద్యా, ఉద్యోగం తదితర పరిస్థితులను సేకరించనున్నారు. వీటన్నింటినీ క్రోడీకరించి సమగ్ర నివేదికను జిల్లాల వారీగా ప్రభుత్వానికి నివేదించనున్నారు. బీసీల్లోని ఉపకులాలను సైతం ఈ సర్వేలో పొందుపరచనున్నారు. దీని ద్వారానే రానున్న పంచాయతీ ఎన్నికల్లో రిజర్వేషన్లు, స్థానిక సంస్థల్లో బీసీల కోటాను నిర్ధారించనున్నారు. ప్రస్తుతం మూడు జిల్లాల్లోనూ మొత్తం జనాభాలో సుమారు 52 శాతం బీసీ జనాభా ఉంది. ఉమ్మడి జిల్లాలో అనాదిగా ఆధిపత్య వర్గాల అండ లేకపోవడంతో బీసీలకు రాజకీయంగా సరైన ప్రాధాన్యం దక్కడం లేదని ఏళ్ల నుంచి ఆయా సంఘాలు విమర్శిస్తున్నాయి. ఈ సర్వే ద్వారా బీసీ లెక్క తేలితే దా ని ఆధారంగా రాజకీయ అవకాశాలు లభిస్తాయని వారు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. నోడల్ ఏజెన్సీగా ఉన్న ప్రణాళిక శాఖలో తగినంత సిబ్బంది లేకపోవడంతో ఈ సర్వే జరిగే రెండు నెలల పాటు ఇతర శాఖల నుంచి పలువురిని డిప్యుటేషన్ మీద తీసుకోనున్నట్లు తెలిసింది. సర్కారు నుంచి మార్గదర్శకాలు విడుదలైన వెంటనే క్షేత్రస్థాయిలో పని మొదలుపెట్టాలని ఇప్పటికే ఉన్నతాధికారులకు ఆదేశాలు అందాయి. ఈ నేపథ్యంలో ఒకట్రెండు రోజుల్లో దీనిపై ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి ఉన్నతాధికారులు దిశానిర్దేశం చేయనున్నట్లు సమాచారం.

# విధుల పట్ల పల్లె దవఖాన డ్యూటీ డాక్టర్ల నిర్లక్ష్యం..!!

## వైద్యం కోసం పల్లె దవాఖానకు వచ్చిన రోగులు వెను తిరగాల్సిందేనా.

**- పల్లె దవాఖానాలకు ఎవరు పట్టించుకోని నిర్లక్ష్యపు రోగం వచ్చింది..?- జిల్లా వైద్యాధికారి పర్యవేక్షణ కరువు..!!**



టేక్మాల్ డిసెంబర్ 18:తెలంగాణ పత్రిక: ప్రజా సంక్షేమమే తమ ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం కోట్లాది రూపాయలు ఖర్చు చేసి అనేక అనేక సదుపాయాలు మందులు సరఫరా చేసి పేద ప్రజల ఆరోగ్యాలను కాపాడేందుకు అన్ని సౌకర్యాలు ప్రభుత్వం సమకూర్చుతుంది. కోట్లాది రూపాయలను ఖర్చు చేస్తూ.. పల్లె దవఖానాలను నిర్మిస్తూ వాటికి తగిన సిబ్బందిని నియమిస్తూ, ప్రజలకు అవసరమైన సదుపాయాలు మందులను అందిస్తున్న పల్లె దవాఖానా డ్యూటీ డాక్టర్లు నిర్లక్ష్యం కారణంగా ప్రభుత్వ లక్ష్యం నీరుగారుతుందిని చెప్పవచ్చు. పలుమార్లు పత్రికల్లో వార్తలు వచ్చిన నేపథ్యంలో తమకేమీ పట్టినట్టుగా పల్లె దవఖాన డ్యూటీ డాక్టర్ల పనితీరులో మాత్రం మార్పు రావడంలేదు. ప్రజల ఆరోగ్యాన్ని మాత్రం గాలి కొదిలేస్తున్నారు. ఉన్నతాధికారుల మాత్రం పట్టించుకోవడంలేదు. దీంతో గ్రామీణ ప్రాంతాల ప్రజలు తమ బాధలు ఎవరికి చెప్పుకోవాలో తెలియక అయోమయంలో ఉన్నామని ఆవేదన వ్యక్తం చేశారు.మెదక్ జిల్లా టేక్మాల్ మండల వ్యాప్తంగా ఎలకుర్తి, పాల్వంచ, ధనూర, బోడ్మట్ పల్లి ఎల్పుగొండ, సూరంపల్లి, తంప్లూర్ ,టేక్మాల్, ఎనిమిది గ్రామాలలో పల్లె దవాఖానాలు ఉండగా గ్రామాలలో 5000 వేల మంది జనాభాకు ఒక పల్లె దవాఖానాలను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసి గ్రామీణ ప్రాంతాల ప్రజలకు వైద్య సేవలు అందించాలన్న ఉద్దేశంతోనే రాష్ట్ర ప్రభుత్వం పల్లె దవాఖానాలు ఏర్పాటు చేసి అక్కడ డాక్టర్లును నియమించారు. కానీ బుధవారం టేక్మాల్ మండలంలో పాల్వంచ, ఎల్ల కుర్తి, సూరంపల్లి ఎల్పుగొండ పల్లె దవఖాన డ్యూటీ డాక్టర్ల తమ విధులకు దుమ్మా కొట్టి నిర్లక్ష్యం చూపుతున్నారు. పల్లె దవఖాన వద్ద డాక్టర్ల రాక కోసం రోగులు ఎదురుచూసి వెను తిరగాల్సిందేనా. పల్లె దవాఖానా లకు రాకుండా డాక్టర్లు పల్లెల్లో విధులుండగా పట్టణాలలో ఉంటూ పల్లె దవాఖానా విధులకు దుమ్మా కొట్టి ప్రజల వైద్యాన్ని గాలికి వదిలేసి వారి సొంత పనుల్లో బిజీ బిజీగా ఉంటున్నారని ప్రజల నుండి ఆరోపణలు బలంగానే ఉన్నాయి. ఈ నిర్లక్ష్యపు రోగానికి మందు లేనట్లేనా పల్లె దవాఖానాలను ఆశా వర్కర్లు, ఏఎన్ఎంలతో పల్లె దవఖానలు తెరిపించి వారికి పరిమితం చేసి విధుల్లో సైతం దుమ్మా కొడుతూ యథావిధిగా వ్యవరించడం పట్ల గ్రామీణ ప్రాంత ప్రజలు మండిపడు తున్నారు. పల్లె దవఖాన డాక్టర్లు ఒక్కొక్కరు వంతుల వారీగా ఒక్క రోజు విధులు నిర్వహించాలని పల్లె దవాఖానా డాక్టర్లకు మండల వైద్యాధికారి డ్యూటీలు వేస్తున్నారని పల్లె దవఖాన డ్యూటీ డాక్టర్లు అంటున్నారు. బుధవారం ఎల్లకుర్తి, పాల్వంచ, సూరంపల్లి ఎల్పుగొండ పల్లె దవఖానల డాక్టర్లు తమ విధులకు దుమ్మా కొట్టారు. దీంతో పల్లె దవాఖానాలకు నిర్లక్ష్యం రోగం అంటుకుంది. పట్టించుకునే వైద్య శాఖ అధికారులే లేరా. రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి గారి ఇలాఖలోనే ఇలా ఉంటే ఎలా మరి రాష్ట్రంలో మరి. ఎలా ఉంటుందో అని స్థానిక ప్రజలు మండిపడుతున్నారు. పల్లె దవాఖానకు ఎవరూ పట్టించుకోని రోగం



వొచ్చింది. పట్టించుకునే అధికారుల లేరా. గ్రామాలలో పల్లె దవాఖా నాలలో డ్యూటీ డాక్టర్లు లేక పేషంట్లు వెనుతిరిగి ప్రైవేట్ ఆర్ఎంపి పీఎంపి వైద్యులను ఆశ్రయించి కూలి నాలి చేసిన కొంత డబ్బులు సంపాదించి కుటుంబ నెట్టుకొస్తూ జీవనం సాగిస్తున్నారు. చేసేది ఏమీ లేక ప్రైవేట్ దవాఖానలను ఆశ్రయించి తమ జేబులను కాలి చేసుకుం టున్నారు. ప్రైవేటు ఆర్ఎంపీ వైద్యులు అందిన కాడికి దోచుకొని తమ జేబులు ఖాళీ చేస్తున్నారని మేము నష్టపోతున్నామని స్థానిక ప్రజల ఆవేదన వ్యక్తంచేశారు. పల్లె దవఖానలో డాక్టర్లు లేక పోవడంతో రోగులు నిరాశ నిస్పృహాలకు లోనై వెనుదిరిగి వెళుతున్నారు. ఉన్నా సిబ్బంది డాక్టర్ లేదని చెప్పడంతో రోగులు పల్లె దవాఖానకు రాలేక పోతున్నామని స్థానికులు అంటున్నారు. ప్రభుత్వ ఆదేశాలను తుంగలో తొక్కి తమ విధులకు ఇష్టానుసారంగా డ్యూటీ డాక్టర్లు హాజరవుతున్నారు. అక్కడున్న సిబ్బందిని అడిగితే మా డాక్టర్ మండల కేంద్రాంలో డ్యూటీ లో ఉన్నారంటూ పొంతన లేని సమాధానం ఇస్తున్నారు. గ్రామీణ ప్రాంత ప్రజల నాడి వారికి దొరికి ఎవరు ఏ అధికారి ఏమి చేయలేదన్న ధీమాతో ప్రభుత్వ ఉద్యోగాన్ని పార్ట్ టైం ఉద్యోగంగా మార్చేస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ స్పందించి పల్లె దవాఖానాలను అకాస్మికంగా సందర్శించి తనిఖీ చేసి నిర్లక్ష్యపు పల్లె దవఖాన డాక్టర్లపై విచారణ చేపట్టి శాఖపరమైన చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

## రోడ్డు ప్రమాదంలో విద్యార్థిని దుర్మరణం





తెలంగాణ పత్రిక ఖమ్మం వైరా (డిసెంబర్ 18)వైరా రోడ్ ప్రమాదంలో విద్యార్థిని మృతి చెందిన ఘటన రింగ్ రోడ్డు సెంటర్ మజీద్ కాంప్లెక్స్ సమీపంలో బుధవారం చోటుచేసుకుంది స్థానికులు పోలీసులు తెలిపిన వివరాలు మేరకు రఘునాథపాలెం మండలం కోవచెలక గ్రామానికి చెందిన చెరుకూరి హర్షశ్రీ(14) వైరా లోని గురుకుల పాఠశాలలో ఎనిమిదో తరగతి చదువుతుంది తండ్రి చెరుకూరి వీరబాబు 17వ తారీఖు నాడు అయ్యప్ప తిరుమల సందర్భంగా ఇంటికి వచ్చిన విద్యార్థిని తిరిగి ప్రయాణం బాలిక మేనమామ శ్రీకాంత్ ద్విచక్ర వాహనంపై కోయచెలక గ్రామం నుంచి వైరాలోని గురుకుల పాఠశాల వస్తున్న క్రమంలో వైరా రింగ్ రోడ్డు సమీపంలో మున్సిపాలిటీ ట్రాక్టర్ ను ఓవర్ టెక్ చేస్తున్నాను క్రమంలో ద్విచక్ర వాహనానికి ఒక్కసారిగా బ్రేక్ పని చేయక పోవడంతో వెనక కూర్చున్న హర్ష శ్రీ ఒక్కసారిగా కింద పడటం ఖమ్మం నుంచి వెనకాల వస్తున్న లారీ కింద పడటంతో లారీ బాలికను కొంతమేరకు ఈడ్చుకొని వెళ్లడంతో బాలిక మృతి దీనితో బాలిక అక్కడికే మృతి చెందడం జరిగింది మూడు నిమిషాలు అయితే గురుకుల పాఠశాల కి చేరుకునేదని ఇంతలో అనంత లోకాలకు వెళ్లడంతో చూసి స్థానికులు దిగ్భ్రాంతి కి గురయ్యారు

## ఆర్థిక ఇబ్బందులతో వ్యక్తి మృతి



మేడిపల్లి, భీమారం. డిసెంబర్ 18 తెలంగాణ పత్రిక : మేడిపల్లి మండలం కొండాపూర్ గ్రామానికి చెందిన తాల నరేష్ (38) భార్య లత, ఇద్దరు కూతుర్లు, ఒక కొడుకు శాన్వి (7), జస్విక (2), అక్షయ్ (4) ఆర్థిక ఇబ్బందులతో పురుగుల మందు త్రాగి చనిపోయాడని పోలీసులు తెలిపారు.

## కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి క్షమాపణ చెప్పాలి

**- తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి ఒగ్గురాజు డిమాండ్**

చేర్యాల, డిసెంబర్ 18 (తెలంగాణ పత్రిక): కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మాట్లాడిన మాటలకు బేషరతుగా క్షమాపణ చెప్పాలని తెలుగుదేశం పార్టీ తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి ఒగ్గురాజు డిమాండ్ చేశారు. తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడైన నందమూరి తారకరామారావు (ఎన్టీఆర్) ఘాట్ తొలగించాలని మాట్లాడడం చాలా సిగ్గుచేటు అన్నారు. ఎన్టీఆర్ చిరస్మరణీయమైన అభివృద్ధి కార్యక్రమాలు సంక్షేమ కార్యక్రమాలు బీద ఎస్సీ ఎస్టీ బీసీ బడుగు బలహీనమైనటువంటి వర్గాల వారిని రాజకీయ చైతన్యవంతులుగా తీర్చిదిద్దినటువంటి నాయకుడు ఎన్టీఆర్ అన్నారు. అంతేకాకుండా అట్టడికి వర్గాలకు సామాన్య ప్రజానీకానికి రెండు రూపాయల కిలో బియ్యం మొట్టమొదటిగా ఇవ్వడమే కాకుండా పక్కా ఇల్లు నిర్మించి ఇచ్చిన నాయకుడు ఇలా చెప్పుకుంటూ పోతే ఆయన చరిత్ర ఎంతో ఘనీయమైనది దాన్ని మరచిపోయి మతిస్థిమితం లేకుండా మాట్లాడడం తగదన్నారు. మీకు కూడా నాయకుల ఘాటు లుగా ఉన్నవాటిని తొలగించాలని ఇతర పార్టీ నాయకులు మాట్లాడితే మీరు ఊరుకుంటారా.. అధికారం ఉన్నప్పుడు ప్రతిపక్షాలను గాని, ఇతర ఏ పార్టీల నైనా గౌరవిస్తే అధికార పార్టీకి ఆ గౌరవం దక్కుతుందన్నారు. మాకు పైన మినిస్టర్లు ఉన్నారు.. మేం చేసింది శాసనము అని నోటికొచ్చినట్లు మాట్లాడటం సభ్యత సంస్కారం కాదన్నారు. తెలుగుదేశం పార్టీ ఎన్టీఆర్ ఘాట్ వద్ద పార్టీ కార్యకర్తలు నాయకులు ఎంతో ఆవేదన చెందుతున్నారని.. కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి తక్షణమే బే శరతుగా క్షమాపణ చెప్పి అన్న మాటలను వెనక్కి తీసుకోవాలని హెచ్చరించారు.



## ఛలో రాజ్ భవన్ కార్యక్రమంలో పాల్గొన్న పలువురు



హనుమకొండ జిల్లా ప్రతినిధి : డిసెంబర్ 18 (తెలంగాణ పత్రిక)ఎఐసిసి పిలుపుమేరకు టీపీసీసి ఆధ్వర్యంలో చలో రాజ్ భవన్ కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు వేం నరేందర్ రెడ్డి వర్ధన్నపేట శాసన సభ్యులు కే ఆర్ నాగరాజు ఆధ్వర్యంలో పాల్గొన్న హనుమకొండ జిల్లా కిసాన్ జిల్లా అధ్యక్షులు పింగిలి వెంకట్ రెడ్డి. టిపిసిసీసీ లీగల్ సెల్ వైస్ చైర్మన్ నిమ్మాని శేఖర్ రావు. డిసిసి ఉపాధ్యక్షులు పిన్నింటి అనిల్ రావు. మాజీ మార్కెట్ డైరెక్టర్ వీసం సురేందర్ రెడ్డి. మార్కెట్ డైరెక్టర్ పల్లె దయాకర్ మాజీ ఎంపీటీసీ సభ్యులు రేణుకుంట్ల అశోక్ కాంగ్రెస్ నాయకులు పంజాల పరమేశ్వర్. తదితరులు పాల్గొన్నారు.

## వరి నారు దశలో సస్యరక్షణ చర్యలు తప్పనిసరి

**- వ్యవసాయ విస్తరణ అధికారి నాగార్జున**



తొగుట, డిసెంబర్18 (తెలంగాణ పత్రిక): దుబ్బాక నియోజకవర్గం తొగుట మండలం పెద్ద మాసాన్ పల్లి, బండారుపల్లి గ్రామాల్లో వరి నారు దశలో సస్యరక్షణ చర్యలు తప్పనిసరి తొగుటజి – వ్యవసాయ విస్తరణ అధికారి నాగార్జున బుధవారం రోజున పెద్ద మాసాన్ పల్లి. బండారుపల్లి గ్రామాల్లో బుదవారం వరి నారు మడులను సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వ్యవసాయ విస్తరణ అధికారి నాగార్జున మాట్లాడుతూ వరి నారు దశలో సస్యరక్షణ చర్యలు చేపట్టాలి అని రైతులకు సూచించారు .ఉదయాన్నే నీళ్లు పెట్టి సాయంత్రం నీళ్లను తీసేయాలి నారు పై మంచు పడకుండా నారు పైన కవర్ పైన కప్పుకోవాలి. నారు పై అక్కడక్కడ తుప్పు పట్టిన మచ్చలాగా కనిపించినట్లయితే జింక్ సల్ఫేట్ రెండు గ్రాములు లీటర్ నీటికి కలిపి పిచికారి చేసుకోవాలి అదేవిధంగా నారు ఎర్రబడినట్లయితే మ్యానుకోజెబ్ ం కార్బన్ డైజిమ్ పొడిని రెండు గ్రాములు లీటర్ నీటికి కలిపి పిచికారి చేసుకోవాలి .నారు పెరుగుదలకు 19:19:19 ద్రవ పోషకాలు 10 గ్రాముల లీటరు నీటికి కలిపి పిచికారీ చేయాలి లేదా ఎకరం నారుకి కిలో పొటాష్ చల్లుకోవాలి. వరి నారు దశలో ఆకుల అంచుల్లో కాండం తొలుచు పురుగు గుడ్లని గమనించి వాటి నివారణకు వేప నూనెతో పిచికారి చేసుకోవాలి. నారు పికే వారం రోజులు ముందు ఎకరానికి సరిపడే నారుమడికి 900 గ్రాముల కార్బోఫ్యూరాన్ 3జీ గుళికలను చల్లుకున్నట్లయితే వరిలో కాండం తొలుచు పురుగు నివారించవచ్చునని తెలిపారు.

## ఆలయాల నిర్మాణానికి అందరూ ముందుకు రావాలి

# సనాతన ధర్మాన్ని కాపాడాలి

**నమః శివాయ... ఆదర్శచార్యులు..**

కేసముద్ర ప్రతినిధి, డిసెంబర్ 18( తెలంగాణ పత్రిక)కేసముద్రం గ్రామంలో ప్రతిష్టాత్మకంగా నిర్మించబోతున్న శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి మరియు శివాలయం మరియు సరస్వతి దేవి దేవాలయాల నిర్మాణానికి గాను చందాలు వసూలు చేయడం జరుగుతున్న ది చందాలో భాగంగా ఆరెందుల నమః శ్శివాయ.. వారి యొక్క తండ్రి జ్ఞాపకార్థం కీర్తిశేషులు. వీరభద్రా చారి జ్ఞాపకార్థం ఈ మూడు దేవాలయాల నిర్మాణానికి గాను ఆలయ నిర్మాణానికి మరియు అనంతరం నీటి వసతులు కల్పించాలని మంచి సంకల్పంతో బోరు వేయిస్తానని చందా బుక్ ద్వారా హామీ ఇవ్వడం జరిగింది.చందా బుక్ లో రాయడం జరిగింది. అలాగే వారితో పాటు విలేజ్ పురోహితులు కందాలపు ఆదర్శ చార్యులు తండ్రి శ్రీనివాసచార్యులు వీరు ఆలయ నిర్మాణానికి 2500వేల రూపాయలు ఆలయాల నిర్మాణానికి విరాళం ఇవ్వడం జరిగింది. అనంతరం వీరు ఇరువురు మాట్లాడుతూ ఆలయ నిర్మాణాలకు విశ్వబ్రా హ్మణ సంఘ సభ్యులు మరియు గ్రామ ప్రజలు ఆలయాల నిర్మాణానికి ప్రతి ఒక్కరూ సహాయ సహకారాలు అందించాలని మన సొనా తన ధర్మాన్ని కాపాడుకోవాలని ఇది మన మన గుడి మన ఊరు గుడి అని అందరూ భావించాలని అలా అనుకున్నప్పుడే ఏదైనా సాధ్యం అవుతుందని ఈ గుడి నిర్మాణానికి కృషి చేస్తున్న కమిటీ సభ్యులకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరుకుంటున్నామని తెలిపారు.ఇంకా మునుమందు ఆలయ నిర్మాణానికి ఎంతో తోడ్పాటు అందిస్తామని అన్నారు. ఆలయాల నిర్మాణానికి సహకారాలు అందిస్తున్న వారికి వారి కుటుంబ సభ్యులకు వీరబ్రహ్మేంద్రస్వామి వారి ఆశీస్సులు ఎల్లప్పుడు ఆ కుటుంబానికి ఉండాలని అష్టైశ్వర్యాలు భోగభాగ్యాలు సిరిసంపదల అనుగ్రహం వారికి లభించాలని విశ్వబ్రాహ్మణ సంఘ కమిటీ సభ్యులు కోరుకుంటున్నారు.



## నేషనల్ ఆగ్రో ఫౌండేషన్ ఆధ్వర్యంలో కేరళ కు సిరిసిల్ల జిల్లా వాసులు





చందుర్తి మండలం.తెలంగాణ పత్రిక.డిసెంబర్ 18.మృత్య కార్మికుల కోసం ప్రధాని మోదీ ప్రవేశ పెట్టిన ప్రధాన మంత్రి మత్స్య సంపద యోజన కార్యక్రమం కేరళ రాష్ట్రంలోని కూచి లో మూడు రోజుల పాటు జరిగింది.రాజన్న సిరిసిల్ల జిల్లా ముదిరాజ్ మృత్య కార్మికులు ఈ కార్యక్రమం లో పాల్గొన్నారు. చేపల పెంపకం మరియు చేపలు ఎగుమతి, దిగుమతి పలు 10 విషయాలు పై క్లుప్తంగా కార్మికులకు వివరించారు.ఈ సందర్భంగా చందుర్తి మండల ముదిరాజ్ అధ్యక్షులు తుపాకుల రవి మాట్లాడుతూ, కేరళ వెళ్ళడానికి సహకరించిన సిరిసిల్ల కో ఆర్డినేటర్ వంశీ, భూపతి రెడ్డి, మరియు జిల్లా మత్స్య పారిశ్రామిక చైర్మన్ చొప్పరి రాం చంద్రం కు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమం లో తుపాకుల ప్రశాంత్, గడ్డం మల్లేశం, దండు సాయి కుమార్,ఉప్పుల దేవయ్య పాల్గొన్నారు.

## చంద్రుగొండ మార్కెట్ యార్డ్ లో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం



చంద్రుగొండమండలండిసెంబర్18(తెలంగాణపత్రిక)చంద్రు గొండ లోని మార్కెట్ యార్డ్ లో బుధవారం ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా సహకార శాఖ అధికారి ఖుర్షీద్ ప్రారంభించారు. ఆరబెట్టిన ధాన్యాన్ని మాత్రమే కొనుగోలు కేంద్రాలకు తీసుకుని రావాలన్నారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గుంపెన సొసైటీ చైర్మన్ బోయినపల్లి సుధాకర్ రావు, తహసిల్దార్ సంధ్యారాణి, సొసైటీ కార్యదర్శి సున్నం వెంకటేశ్వర్లు, చంద్రుగొండ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు బిఆర్ఎస్ పార్టీ నాయకులు, రైతులు పాల్గొన్నారు.



## పదవ తరగతి విద్యార్థులకు
# స్టడీ మెటీరియల్ పంపిణీ



కేసముద్రం ప్రతినిధి, డిసెంబర్ 18( తెలంగాణ పత్రిక): జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కేసముద్రం స్టేషన్ లో దాత తోడేటి వెంకన్న సహకారంతో జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ ఏ రవీందర్ రెడ్డి, చేతుల మీదుగా పదవ తరగతి విద్యార్థులకు దాదాపు 15 వేల రూపాయల విలువగల స్టడీ మెటీరియల్ పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా విచ్చేసినటువంటి జిల్లా విద్యాశాఖ అధికారి రవీందర్ రెడ్డి, మాట్లాడుతూ విద్య క్షేత్రంలో ఉపాధ్యాయులు విద్యార్థులకు అవ్యజ బంధువుగా ఉండాలని, ప్రతి విద్యార్థి లిటిల్ టీచర్ కాన్సెప్ట్ ను పెంపొందించుకోవాలని, 100% ఫలితాలు సాధించేలా కృషి చేస్తూ బాసర ట్రిబుల్ ఐటీ లో సీటు సంపాదించుకునేలా ప్రతి విద్యార్థి కృషి చేయాలని, విద్యార్థులు ఉపాధ్యాయులు చెప్పినటువంటి పాఠ్యాంశాలను అవగాహన చేసుకుని స్టడీ మెటీరియల్ ను ఉపయోగిస్తూ పదవ తరగతిలో అత్యుత్తమ ఫలితాలను సాధించాలని పేర్కొంటూ, ప్రభుత్వ బడులకు దాతల సహకారం ఎంతో అవసరమని, ఈ సందర్భంగా స్టడీ మెటీరియల్ దాత తోడేటి వెంకన్నను ప్రశంసించడం జరిగింది. అదేవిధంగా మరొక విశిష్ట అతిథిగా విచ్చేసిన మైస శ్రీనివాసులు మాట్లాడుతూ ప్రభుత్వ బడుల్లోనే నాణ్యమైన విద్య అందుతుందని ప్రభుత్వ బడిలో చదివే విద్యార్థులంతా పేద విద్యార్థులని మన అందర్నీ పేదరికం నుంచి గట్టెక్కించడానికి చదువు ఒకటే మార్గమని ప్రతి విద్యార్థి బాగా చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తోడేటి వెంకన్న, జిల్లా సైన్స్ అధికారి బి అప్పారావు ప్రధానోపాధ్యాయులు బి రాజు మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు

# పోలీస్ కస్టడీలో ఉన్న వ్యక్తి ఆత్మహత్య...

నిజామాబాద్ (తెలంగాణ పత్రిక) జిల్లా ప్రతినిధి డిసెంబర్:18 రెంజల్ పోలీస్ స్టేషన్ లో జరిగిన పోలీస్ కస్టడీలో ఉన్న వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటనపై పోలీసు శాఖ చర్యలు చేపట్టింది. కస్టడీలోని వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న ఘటనలో నిర్లక్ష్యంగా వ్యవహరించిన రెంజల్ కానిస్టేబుల్ ప్రసాద్ ను సస్పెండ్ చేస్తూ ఉన్నతాధికారులు బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. కానిస్టేబుల్ సస్పెన్షన్ తో పాటు స్టేషన్ ఎస్ఐ, సిఐ లపై మెజిస్ట్రేరియల్, జ్యుడీషియల్ తో పాటు శాఖపరమైన విచారణకు ఆదేశాలు జారీ చేశారు. డిపార్ట్మెంటల్ విచారణకు తూప్రాన్ డి.ఎస్.పి వెంకట్రెడ్డిని విచారణధికారిగా నియమించారు. ఈ ఘటనలో రెంజల్ సిఐ విజయబాబు తో పాటు ఎస్సై సాయన్న పై విచారణ ప్రారంభించారు. మతిస్థిమితం లేని ఏడేళ్ల బాలికపై ఓ వ్యక్తి అత్యాచారయత్నం చేసిన కేసులో రత్నావత్ రెడ్యా అనే వ్యక్తిపై ఫోక్సో చట్టం కింద కేసు నమోదు చేశారు. రెంజల్ మండలంలోని ఓ గ్రామంలో గత గురువారం రాత్రి మతిస్థిమితం లేని బాలికపై రెడ్యా అనే వ్యక్తి అత్యాచారం చేయడంతో బంధువులు అతనిని చితకబాదారు. స్థానికులు వెంటనే డయల్ 100 కు ఫిర్యాదు చేయడంతో రెంజల్ పోలీసులు అక్కడికి చేరుకున్నారు. స్థానికుల చేతిలో తీవ్ర గాయాల పాలైన రెడ్యా ను ఆసుపత్రిలో చికిత్స అందించి అనంతరం అర్ధరాత్రి తిరిగి పోలీస్ స్టేషన్కు తీసుకువచ్చారు. ఇంటరాగేషన్ అనంతరం ఎస్సై సిఐలు అతని లాకప్ పక్క గదిలో ఉంచి నైట్ డ్యూటీలో ఉన్న కానిస్టేబుల్ కు బాధ్యతలు అప్పగించారు. నైట్ డ్యూటీ లో ఉన్న పోలీసులు నిద్రపోవడంతో నిందితుడు నైట్ ప్యాంటు నాడాతో స్టేషన్లోని కిటికీ ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు సమాచారం. తెల్లవారుజామున నాలుగు గంటలకు ప్రాంతంలో గుర్తించిన పోలీసులు ఉన్నతాధికారులకు సమాచారం అందించి రెడ్యా మృతి దేహాన్ని ఆసుపత్రిలో చేర్పించారు. అప్రమత్తమైన పోలీస్ ఉన్నతాధికారులు స్టేషన్ పరిధిలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా భారీ బలగాలతో




గ్రామానికి చేరుకున్నారు. రెడ్యా పై దాడి చేసిన 11 మందిని నిద్రలోంచి మేలుకొలిపీ అదుపులోకి తీసుకొని గ్రామం నుంచి తరలించారు. వివిధ పోలీస్ స్టేషన్ల లో ఉంచి విచారించిన పోలీసులు ఐదు రోజులు గడుస్తున్న పోవడంతో కోర్టులో హాజరు పరచకపోవడంతో పలు అనుమానాలకు తావిస్తోంది. రెడ్యా మృతదేహాన్ని రెండవ రోజు సాయంత్రం 6 గంటలకు కుటుంబ సభ్యులకు అప్పగించారు. రెడ్యా మృతిపై విచారణ చేపట్టిన మెదక్ జిల్లా తూప్రాన్ డిఎస్పి వెంకట్ రెడ్డి బోధన్ కు చేరుకొని విచారణ చేస్తున్నట్లు సమాచారం. జిల్లా న్యాయమూర్తి పోలీస్ స్టేషన్లో ఆత్మహత్య ఘటనపై జ్యుడిషల్ విచారణకు ఆదేశించడంతో మెజిస్ట్రేయల్ విచారణకు ఆదేశించడంతో మెజిస్ట్రేయల్ విచారణ జరుగుతుంది. ఇప్పటికే పోస్టుమార్టంకు సంబంధించిన నివేదిక ప్రకారం చర్యలు తీసుకునే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది అయితే ఈ పోస్టుమార్టం రిపోర్టు బయటకు రాకుండా పోలీసులు వైద్యులతో మాట్లాడే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపణలు వ్యక్తం అవుతున్నాయి. రెంజల్ పోలీస్ స్టేషన్ లో నిందితుడు ఉరివేసుకున్న ఘటనపై సీఐ ఎస్ఐ సిబ్బందిని ఇన్ ఇంచార్జ్ సిపి సింధు శర్మ మందలించినట్లు తెలిసింది

# శ్రీ చైతన్య, కృష్ణవేణి ఉన్నత పాఠశాలలపై చర్యలు తీసుకొని సీజ్ చేసి, గుర్తింపు రద్దు చేయాలి

### తెలంగాణ విద్యార్థి జన సమితి జిల్లా అధ్యక్షుడు బచ్చలి ప్రవీణ్ కుమార్

మంచిర్యాల జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 18 (తెలంగాణ పత్రిక):–శ్రీ చైతన్య ఉన్నత పాఠశాల, కృష్ణవేణి ఉన్నత పాఠశాల పై చర్యలు తీసుకొని సీజ్ చేసి, గుర్తింపు రద్దు చేయాలని జిల్లాలోని లక్షెట్టిపేట మండలంలోని మండల విద్యాశాఖ అధికారి కార్యాలయంలో బుధవారం తెలంగాణ విద్యార్థి జన సమితి జిల్లా అధ్యక్షుడు బచ్చలి ప్రవీణ్ కుమార్ వినతిపత్రం అందజేశారు. ఆయన మాట్లాడుతూ, శ్రీ చైతన్య, కృష్ణవేణి ఉన్నత పాఠశాలలు ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా జీవో ఎంఎస్ నెంబర్ వన్ ప్రకారం కనీస సౌకర్యాలు, అనుమతులు లేకుండా ఒక అద్దె భవనంలో తరగతి గదులను నిర్వహిస్తున్నారని అన్నారు. పాఠశాలలకు సరైన గ్రౌండ్, ఫైర్, గ్రిల్స్‌కూడా లేని పరిస్థితి అని, విద్యార్థులకు ఏదైనా జరుగుతే దానిని నివారించడానికి కనీసం యంత్రాలు కూడా సరిగా లేని దుస్థితి



ఉందని, పాఠశాలలో అర్హత లేని ఉపాధ్యాయులతో విద్యను బోధిస్తున్నారని తెలిపారు. పాఠశాలల్లో నే స్టేషనరీ సామాన్లు అమ్ముతూ సూపర్ మార్కెట్‌గా వ్యాపారం చేస్తున్నారని, విద్యార్థుల వద్ద నుంచి అధిక ఫీజులు వసూలు చేస్తున్నారని ఆరోపించారు. తక్షణమే ఈ పాఠశాల లపై విచారణ జరిపి చర్యలు తీసుకొని సీజ్ చేసి, గుర్తింపు రద్దు చేయాలని అన్నారు.

## ప్రభుత్వ విద్యాసంస్థల్లో విద్యార్థులకు
# నాణ్యమైన భోజనం అందించాలి

### - లేఅవుట్ లకు అనుమతులు పొందడానికి ప్రభుత్వ నిబంధనలు తప్పక పాటించాలి - అదనపు కలెక్టర్ స్థానిక సంస్థల సంచిత్ గంగ్వార్





వనపర్తి జిల్లా ప్రతినిధి డిసెంబర్ 18 తెలంగాణ పత్రిక లేఅవుట్ లకు అనుమతులు పొందడానికి ప్రభుత్వ నిబంధనలు తప్పక పాటించాలని అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంచిత్ గంగ్వార్ అన్నారు. బుధవారం ఆత్మకూరు మండల పరిధి భార్గవి నగర్ విశ్వ భారతి స్కూల్ సమీపంలో వేసిన లేఔట్ ను అదనపు కలెక్టర్ తనిఖీ చేశారు. అనుమతుల కోసం సదరు లే అవుట్ యజమానులు దరఖాస్తు చేసుకున్న నేపథ్యంలో అదనపు కలెక్టర్ క్షేత్రస్థాయికి వెళ్లి ముందస్తు తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ లే అవుట్‌లోని హద్దులను,ఇతర నిబంధనలను పాటించారా లేదా అని పరిశీలించారు. అదనపు కలెక్టర్ మాట్లాడుతూ లేఅవుట్ లకు అనుమతులు పొందడానికి ప్రభుత్వ నిబంధనలు పాటించాలని సూచించారు. అనంతరం ఆత్మకూరు మండల పరిధిలోని మూలమళ్ళ గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల యాప్ సర్వే ప్రక్రియను పరిశీలించారు. సర్వేయర్లు వేగంగా సర్వే పూర్తి చేయాలని సూచించారు. సర్వేలో వివరాలను ఎలాంటి పొరపాట్లు లేకుండా నమోదు చేయాలని సూచించారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలిఆత్మకూరు లోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం ను అదనపు కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ కేజీబీవీ లోని కిచెన్, వంట సామాగ్రి భద్రపరిచే గదులను తనిఖీ చేశారు. వంట సామాగ్రి స్టాక్ కు సంబంధించిన రిజిస్టర్ లను చెక్ చేశారు. స్టాక్ వచ్చినప్పుడు మెస్ కమిటీ విద్యార్థులు సంతకం చేస్తున్నారా అని ప్రశ్నించారు. స్టాక్ వచ్చినప్పుడు విద్యార్థుల సమక్షంలోనే దించుకోవాలని సూచించారు. వంట సామాగ్రి నాణ్యత,ఎక్స్పైరీ డేట్ పని సరిగా చెక్ చేయాలని చెప్పారు. ప్రభుత్వ విద్యాసంస్థల్లో విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని సూచించారు. విద్యార్థులకు భోజనం వడ్డించే ముందు సూపర్వైజర్లు తిని రుచి చూడాలని,ఆ తర్వాతే విద్యార్థులకు వడ్డించాలని చెప్పారు. రోడ్లు భవనాల శాఖ డిఈ సీతారామస్వామి,నీటిపారుదల శాఖ అధికారులు,విద్యుత్ శాఖ అధికారులు,తాసిల్దార్ చాంద్ పాషా, మున్సిపల్ కమిషనర్ శశిధర్, తదితరులు పాల్గొన్నారు.

# అసెంబ్లీ సమావేశాల్లో గొల్లకురుమల సమస్యల గురించి చర్చించాలి

### - జీఎంపీఎస్ జిల్లా కార్యదర్శి బొల్లం అశోక్
### - నేడు ఇందిరా పార్క్ ముందు నిర్వహించే ధర్నా కరపత్రాల ఆవిష్కరణ



పాలకుర్తి/తొర్రూరు(తెలంగాణ పత్రిక) :ప్రస్తుతం జరిగే శీతకాల అసెంబ్లీ సమావేశాల్లో గొల్లకురుమల సమస్యల గురించి చర్చించాలని గొర్రెలు, మేకల పెంపకందార్ల సంఘం (జీఎంపీఎస్) బొల్లం అశోక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం మండలంలోని కంటాయపాలెం గ్రామంలో సొసైటీ అధ్యక్షుడు కొండ వెంకన్న ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సమావేశంలో నేడు ఇందిరాపార్క్ ముందు నిర్వహించే ధర్నాను జయప్రదం చేయాలని ముద్రించిన కరపత్రాలను గొల్లకురుమ నాయకులతో కలిసి ఆవిష్కరించిన అనంతరం బొల్లం అశోక్ మాట్లాడుతూ నేటి నుంచి అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్నాయని, ఈ సమావేశాలలో గొల్లకురుమల సమస్యల గురించి మాట్లాడి ప్రత్యేక బడ్జెట్ కేటాయించాలన్నారు. ఎన్నికల సందర్భంలో ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని, ప్రభుత్వ భూములను రక్షించి గొర్రెల కాపరులకు మూగజీవాల మేత కోసం కేటాయించాలన్నారు. కుక్కల దాడిలో, ఇతర కారణాలతో చనిపోయిన గొర్రెలకు ఇన్సూరెన్స్ తో సంబంధం లేకుండా గొర్రెల కాపరికి నష్టపరిహారం ప్రభుత్వమే చెల్లించాలని... తదితర డిమాండ్ల సాధనకై నేడు ఇందిరాపార్క్ ముందు నిర్వహించే ధర్నాకు గొల్ల కురుమలు పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గొర్రెలు,మేకల పెంపకందార్ల సంఘం నాయకులు ఆమడగాని యాకయ్య, కొండ బిక్షం, కొండ రాము, లక్ష్మణ్, మద్దుల యాకన్న, డేగ కుమారస్వామి, ఆమడగాని రాజ్ కుమార్, ఉప్పలయ్య, ఆమడగాని ఐలయ్య, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సియం కప్

### తెలంగాణ బ్యాడ్‌మెంటన్ సంఘ అధ్యక్షులు (టి,బి,ఏ), ఏఐసిసి సభ్యులు బొద్దిరెడ్డి ప్రభాకర్ రెడ్డి

పాలకుర్తి/తొర్రూరు (తెలంగాణ పత్రిక):తెలంగాణ సియం కప్ సందర్భముగా హన్మకొండ జిల్లా స్థాయి బ్యాడ్‌మెంటన్ షటిల్ క్రీడా పోటీలు జవహర్‌లాల్ నెహ్రూ ఇండోర్ స్టేడియం లో ఘనంగా జరిగాయి. హన్మకొండ జిల్లా స్థాయి ప్రథమ ద్వితీయ స్థానాల్లో ప్రతిభ కనబరిచిన క్రీడారుల ఆటల ప్రారంభ అథిదిగా తెలంగాణ బ్యాడ్‌మెంటన్ సంఘ అధ్యక్షులు (టి,బి,ఏ), ఏఐసిసి సభ్యులు బొద్దిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి హాజరై క్రీడారుల పరిచయం చేసుకొని వారికి అభినందనలు తెలియపరిచారు. హన్మకొండ జిల్లాస్థాయిలో జరుగు క్రీడల్లో గ్రామ, మరియు మండల స్థాయిలో జరిగిన సియం కప్ క్రీడల్లో గెలుపొందిన ప్రథమ ద్వితీయ క్రీడాకారులు మొత్తం 39 మంది స్త్రీ మరియు పురుషుల అండర్ 15,



అండర్ 19 వయస్సు గలవారు సింగిల్,డబుల్ మరియు మిక్సుడ్ డబుల్ క్యాటగిరీలలో ఎంపికైన వారితో క్రీడలను హన్మకొండ జేయన్‌యస్ లో నిర్వహించి రాష్ట్ర స్థాయి లో పాల్గొనుటకు విజేతలైన జట్లను ఎంపిక చేసారు. ఈ కార్యక్రమంలో బ్యాడ్‌మెంటన్ షటిల్ కోచ్ కూరపాటి రమేశ్ ఆధ్వర్యంలో , జిల్లా యువజన క్రీడల అధికారి గుగులోతు అశోక్ సారధ్యంలో విజయవంతంగా నిర్వహించారు. వివిద మండలాల నుండి పెద్ద ఎత్తున క్రీడాకారులు, తల్లిదండ్రులు ఇతరులు పాల్గొన్నారు.

# సోషల్ మీడియాను అవసరం మేరకు మాత్రమే వాడాలి

### సిద్దిపేట రూరల్ సిఐ శ్రీను

నంగునూరు, డిసెంబర్ 18 (తెలంగాణ పత్రిక):అవసరమైన మేరకు మాత్రమే సోషల్ మీడియా వాడాలని, చదువుకునే సమయంలో ఎలాంటి చెడు ఆలోచనలకు తావు ఇవ్వ వద్దని సిద్దిపేట రూరల్ సిఐ శ్రీను అన్నారు. బుధవారం సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం అక్కెనపల్లిలోని తెలంగాణ ఆదర్శ పాఠశాల విద్యార్థులకు మహిళల రక్షణ చట్టాలు, సైబర్ నేరాల నివారణ, గుడ్ టచ్ బాడ్ టచ్, గంజాయి, మత్తు పదార్థాలు, ఈవ్ టీజింగ్ నూతన చట్టాలపై సిద్దిపేట షీటీమ్ బృందం ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సిద్దిపేట రూరల్ సీఐ శ్రీను మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి ఇష్టపడి చదివితే ఫలితం తప్పకుండా ఉంటుంది అని చెప్పారు. సైబర్ నేరాలపై జాగ్రత్తగా ఉండాలి అన్నారు. పోలీస్ శాఖ ప్రజలకు అందించే సేవలు జిల్లాలో ఏ స్థాయి అధికారులు ఉంటారు తదితర అంశాల విద్యార్థిని విద్యార్థులకు వివరించారు. సోషల్ మీడియా, సైబర్ నేరాల పట్ల జాగ్రత్తగా ఉండాలని, సైబర్ నేరాలు మన తప్పిదాల వల్లే జరుగుతాయని తెలిపారు. గుర్తు తెలియని వ్యక్తులు పంపించే లింకులు ఓపెన్ చేయవద్దు అని చెప్పారు. గూగుల్ పే, ఫోన్ పే ద్వారా డబ్బులు పంపే సమయంలో తగు జాగ్రత్త చర్యలు తీసుకోవాలి అన్నారు. బ్యాంకు అధికారులు వివరాలు ఎప్పుడూ అడగరు అని, బ్యాంకు ఖాతాను ఆధార్ కార్డు, పాన్ కార్డు, ఐడి ప్రూఫ్ తీసుకొని ఖాతా తెరుస్తారని తెలిపారు. మళ్లీ వీటిని ఫోన్లో అడగరని చెప్పారు. ఇలా అడిగి ఎవరైనా ఫోన్ చేస్తే తప్పకుండా సైబర్ నేరమని వెంటనే ఆ ఫోన్ కట్ చేసి వచ్చిన నెంబర్ ను బ్లాక్ చేయాలి అని చెప్పారు. సైబర్ నేరాల బారిన పడకుండా జాగ్రత్త చర్యలు తీసుకోవాలి అని పేర్కొన్నారు. ఎవరైనా సైబర్ నేరాల బారిన పడితే వెంటనే జాతీ




య సైబర్ సెల్ హెల్ప్ లైన్ నెంబర్ 1930 కాల్ చేసి ఫిర్యాదు చేయాలని సూచించారు. షీటీమ్ ప్రాముఖ్యత, నిర్వహించే విధులు, ఫోక్సో చట్టాలు, బాల్య వివాహాలు వాటి పరిణామాలు, ఈవ్ టీజింగ్, గుడ్ టచ్, బాడ్ టచ్, సోషల్ మీడియా పరిణామాలు, సైబర్ సెక్యూరిటీ, మైనర్ డ్రైవింగ్, డయల్ 100 ప్రాముఖ్యత, సమాజంలో జరుగుతున్న నేరాలు వాటి నుండి ఎలా రక్షణ పొందాలి అనే అంశాలపై అవగాహన కల్పించారు. ఆత్మస్థైర్యం, ఆత్మ రక్షణ, మహిళలు, పిల్లల రక్షణకు ఉన్న చట్టాల గురించి వివరించారు. ఎవరైనా వేధించినా, రోడ్డుపై వెళ్లేటప్పుడు అవహేళనగా మాట్లాడినా, ఉద్దేశపూర్వకంగా వెంబడించినా వెంటనే డయల్ 100, లేదా సిద్దిపేట షీ టీమ్ నెంబర్ 8712667434 కాల్ చేసి సమాచారం అందించాలని సూచించారు. సమాచారం అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచుతామని తెలిపారు. ప్రిన్సిపల్ జానయ్య , ఉపాధ్యాయులు, సిద్దిపేట షీటీమ్ బృందం ఏఎస్ఐ కిషన్, కానిస్టేబుళ్ళు మమత, ప్రవీణ్, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# గుండెపోటుతో యువ రైతు మృతి

### - బాధిత కుటుంబాన్ని పరామర్శించిన బిఆర్ఎస్ జీడిపల్లి రాంరెడ్డి



తొగుట, డిసెంబర్18 (తెలంగాణ పత్రిక):దుబ్బాక నియోజకవర్గం తొగుట మండలం వెంకట్రావుపేట గ్రామానికి చెందిన బొగ్గుల రాజు (27) అకాల మరణం చెందడం బాధాకరమని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు జీడిపల్లి రాంరెడ్డి విచారం వ్యక్తం చేశారు. బుధవారం బాధిత కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయం అందించారు.
గ్రామానికి చెందిన యువరైతు బొగ్గుల రాజు వ్యవసాయం చేస్తూ కుటుంబాన్ని పోషించేవాడు మృతునికి భార్య కవిత, కుమారుడు అశ్వంత్ (10) అరణ్య (7) ఉన్నారు. మంగళవారం అర్ధరాత్రి అనారోగ్యానికి గురికావడంతో లక్ష్మక్కపల్లి లోని ఆర్వీఎం ఆసుపత్రికి తరలించారు.
చికిత్స జరుగుతున్న క్రమంలో పలుమార్లు గుండె పోటు రావడంతో చిన్న వయసులోనే మరణించడంతో వారి కుటుంబం ఆగమైపోయింది. రాజుపై ఆధారపడిన భార్య, కుమారుడు, కుమార్తె, గూడు చేదిరిన పక్షుల్లాగా అనాధలయ్యారు. ఈ కార్యక్రమంలో బండారి స్వామి గౌడ్, రాములు, అంజయ్య,ఎంగిలి రాములు, లక్ష్మణ్, స్వామి, కనకరాజు, రాం బాబు తదితరులు పాల్గొన్నారు.